ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారం, సెప్టెంబర్ 2, 2015

WEDNESDAY, THE 2nd SEPTEMBER, 2015

14వ శాసన సభ 5 వ సమావేశం, వాల్యూం–9 నంబరు–3

14th L.A. V – SESSION, VOL—IX NO.-III

శక సంవత్సరం–1937, శ్రావణ –19

19-Sravana , 1937 – S.E.

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు– 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS, NAMPALLY
HYDERABAD - 500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	ః	శ్రీ కె.సత్యనారాయణ రావు
ఉప కారదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి శ్రీ కె.రాజకుమార్ శ్రీ ఆర్.వనితారాణి శ్రీ పి.నరసింహ శ్రీ బి.కమలాకర్ శ్రీమతి డా. వై.కామేశ్వరి శ్రీ ఇ. సంజీవరావు శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)
(ఐదవ సమావేశము : మూడవ రోజు)

బుధవారం, సెప్టెంబర్ 2, 2015
సభ ఉ.గం.**09.00.**లకు ప్రారంభమైనది
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయసూచిక

			పుట సంఖ్య
1.	సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు)	.....	5
2.	వాయిదా తీర్మాన ప్రతిపాదన మరియు తిరస్కృతి (రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన కరువు, రైతు ఆత్మహత్యలు మరియు తాగునీటి ఎద్దడి పై)	.....	5
3.	నక్షత్రపుగుర్తు గల ప్రశ్నలు, సమాధానాలు	.....	5–88
4.	గౌరవ సభాపతిచే ప్రకటన	.....	88
5.	సభా సమక్షంలో ఉంచిన పత్రములు	.....	88
6.	సభాకార్యక్రమం	.....	89–93
7.	జీరో అవర్	.....	93–102
8.	సభకు ప్రభుత్వ బిల్లుల సమర్పణ	.....	103–107
9.	పట్టిసీమ ప్రాజెక్టుపై చర్చ మరియు సభాకార్యక్రమం	.....	108–162
10.	సభ వాయిదా (మధ్యాహ్నం గం. 3.38 ని.లకు)	.....	162

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

14వ శాసన సభ, 5వ సమావేశము

బుధవారం, 02 వ తేది, సెప్టెంబర్, 2015

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైంది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

(సభ ప్రారంభం కాగానే స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ఫోటోను చేతబూని ప్రతిపక్షపార్టీ సభ్యులు సర్వశ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, జ్యోతుల నెహ్రూ, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పి.రాజన్నదొర, వై. విశ్వేశ్వరరెడ్డి, నారాయణ స్వామి, ఆర్.శివప్రసాద రెడ్డి, శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీమతి వి. రాజేశ్వరి, శ్రీమతి వి.కళావతి, శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి గౌరు చరితా రెడ్డి తదితరులు వారి స్థానాలను వదిలి "వెల్" వద్దకు చేరి "జోహార్ వై.ఎస్.ఆర్. జోహార్, జోహార్" "అసెంబ్లీలోని మెంబర్స్ లాంజ్‌లో ఉంచిన వై.ఎస్.ఆర్.ఫోటోను తీసివేయడం అన్యాయమని, మళ్లీ యధాస్థానంలో ఉంచాలి" అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్: మీరు దయచేసి వినండి. మీ వ్యక్తిగత ఇష్టాయిష్టాలు శాసనసభలో ప్రతిబింబించవద్దండి. దయచేసి, withdraw yourself from the Well of the House.

("జోహార్ వైఎస్ఆర్" అంటూ "వెల్" నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులచేత నినాదాలు కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ఃవాయిదా తీర్మానం.

వాయిదా తీర్మానము

రాష్ట్రంలో నెలకొన్న తీవ్రమైన కరువు, రైతు ఆత్మహత్యలు మరియు త్రాగునీటి ఎద్దడి పై శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం - తిరస్కరించడమైనది.

Now, let us take up the Question Hour. Question No. (1540) 24 Deputy Chief Minister, Revenue.

ప్రశ్న నెం. 21 (1396)

సర్వశ్రీ బి.కె.పార్థసారధి, కదిరి బాబురావు, జి.వి.ఆంజనేయులు, కాగిత వెంకటరావు, డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) **గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

అ) రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితి ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించిన జిల్లాల వివరాలు ఏమిటి?

ఇ) రాష్ట్రంలో పరిస్థితిని ఉపశమింపచేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

(ఆ సమయంలో శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి, ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) సభలో లేనందున శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, ఉప ముఖ్యమంత్రి, హోం మరియు విపత్తుల నివారణ శాఖ వారు సమాధానం చెప్పారు)

హోం మరియు విపత్తుల నివారణ శాఖ (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, (పెద్దాపురం) ఉప ముఖ్యమంత్రి):

అ) అవునండి

ఆ) కర్నూలు, చిత్తూరు, అనంతపురము, వై.ఎస్.ఆర్.కడప,ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

ఇ) రాష్ట్రంలో ఉన్న కరువు పరిస్థితులు ఉపశమింపచేయడానికి ప్రభుత్వం క్రింది చర్యలను చేపట్టింది.

i. వ్యవసాయం - 14 పంటల కోసం రూ. 33.52 కోట్లు విత్తన సబ్సిడితో 1.39 లక్షల క్వింటాళ్ళ ప్రత్యామ్నాయ పంట విత్తన ఆవశ్యకతతో 9.1 లక్షల హెక్టార్ల కోసం వ్యవసాయ శాఖ ఒక అగంతుక ప్రణాళికను తయారుచేసింది.

(At this juncture, Members belonging to YSRCP rushed to the podium)

MR SPEAKER: Please withdraw yourselves. Please go back to your seats.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత "వెల్" నుంచి నినాదాల కొనసాగింపు)

No....No... this is very unfair. Please go back to your seats. Please be seated. This is very unfair.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం):

ii. ఉద్యానవనం - రూ. 725.76 కోట్ల ఆర్థిక పెట్టుబడి వ్యయంతో 7000 హెక్టార్లలో హైబ్రిడ్ కూరగాయల సాగును 3510 సాగుకుంటలలో చేపట్టడమయింది. ప్లాస్టిక్ మల్చింగ్ ప్రత్యేకించి 11,334 హెక్టార్లలో కూరగాయలు, మిరప పంటలను ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన (PMKSY) పథకం క్రింద 1 లక్ష హెక్టార్లలలో సూక్ష్మ సేద్యాన్ని (డ్రిప్ & స్ప్రింక్లర్స్) చేపట్టడమయింది. 15,68,500 చదరపు మీటర్లలలో రక్షిత సాగు (పాలి హౌసెస్, షేడ్ నెట్ హౌసెస్ మరియు వాక్ ఇన్ టన్నెల్స్) ను చేపట్టడమవుతున్నది.

iii. గ్రామీణ ఉపాధి - 2015 - 16 సంవత్సరంలో అర్హత గల 100 పని దినాలకు మించి కుటుంబానికి అదనంగా 50 పని దినాలను కల్పించడానికి ఉత్తర్వులు జారీ చేయడమయింది.

iv. గ్రామీణ నీటి సరఫరా - 8 జిల్లాలలోని 3,273 జనావాసాలకు చిత్తూరు (771), అనంతపురం (96) జిల్లాలలోని 867 జనావాసాలలో పశువులకు త్రాగునీటిని రవాణా చేయడమవుతున్నది. ఆరు జిల్లాలలోని 573 జనావాసాలకు త్రాగునీటిని సరఫరా చేయడం కోసం 578 ప్రైవేట్ బోరు బావులను కూడా అద్దెకు తీసుకోవడమయింది.

v. పట్టణ నీటి సరఫరా - 7 జిల్లాలోని 36 యు.ఎల్.బి.లను గుర్తించి, నీటి సరఫరాను పెంచడానికి చర్యలను ప్రారంభించడమయింది.

("జోహార్ వైఎస్ఆర్" అంటూ "వెల్" నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులచేత నినాదాలు కొనసాగింపు)

vi. పశు సంవర్ధక - వ్యక్తిగత రైతులకు 75 శాతం సబ్సిడి పై 1225.00 మెట్రిక్ టన్నుల పశుగ్రాస విత్తనాన్ని సరఫరా చేయడం ద్వారా పశుగ్రాస అభివృద్ధిని చేపట్టడమయింది. 2.45 ఎల్.ఎం.టి.ల అపేక్షిత పశుగ్రాస దిగుబడితో 24,500 హెక్టార్లలో పశుగ్రాస సాగును ప్రోత్సహించడమయింది. చిత్తూరు, నెల్లూరు జిల్లాలలో రైతులకు కిలో ఒక్కింటికి రూ. 4/- ల చొప్పున సబ్సిడి రేటుపై పశుదాణాను పంపిణీ చేయడమవుతున్నది. పశుగ్రాస ఉత్పత్తిని పెంచడానికి అనంతపురం, చిత్తూరు జిల్లాలలో చెరువు గట్లపై పశుగ్రాస సాగు కొనసాగుతున్నది.

* * *

("జోహార్ వైఎస్ఆర్" అంటూ "వెల్" నుంచి ప్రతిపక్షపార్టీ సభ్యులచేత నినాదాలు కొనసాగింపు)

MR SPEAKER: Home Minister garu..... Deputy Chief Minister garu..... please, Question is to be answered by the Deputy Chief Minister, Revenue.

Please be seated, Home Minister garu.....

Question No. 24 (1540) Deputy Chief Minister for Revenue.

(ఆ దశలో శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి, ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ శాఖ) గారు సభకు వచ్చారు)

(INTERRUPTIONS FROM YSRCP MEMBERS)

MR SPEAKER: On the name of your leader, you are disturbing the House. Please go back to your seats. No, it is very unfair on your part. You are stalling the House for no reason. Now, you please go back to your seats.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత "వెల్" నుంచి నినాదాల కొనసాగింపు)

ప్రశ్న నెం**. 24 (1540)**

సర్వశ్రీ/ శ్రీమతి రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, పి.రాజన్నదొర, జ్యోతుల నెహ్రూ.

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేశారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు 7 మండలాల్లోని ప్రజలు ఏ ప్రాంతానికి చెందని వారుగా ఉండి పోయారా;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోవలిసిన దిద్దుబాటు చర్యలేమిటి?

(రెవెన్యూ శాఖ, శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి, (పత్తికొండ) ఉప ముఖ్యమంత్రి) :

అ) అవునండి.

ఆ) లేదండి

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత "వెల్" నుంచి నినాదాల కొనసాగింపు)

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి: ఉమ్మడిగా ఉన్న రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలోని 6 మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విలీనం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని ఆ మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదలాయింపు జరిగింది. కూకనూరు, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, వేలేరుపాడు, భద్రాచలం (పార్షియల్) తెలిపిన మండలాలతో పాటు బూర్గంపహాడ్ (పార్షియల్) మండలంలోని ఆరు గ్రామాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదలాయించారు. బూర్గంపహాడ్ మరియు వేలేరుపాడు మండలంలోని ఆరు గ్రామాలను పశ్చిమ గోదావరి జిల్లాకు అనుబంధం చేసి ప్రత్యేక రెవెన్యూ డివిజన్ క్రింద కూకనూరు కేంద్రంగా కొత్తగా ఏర్పాటు చేశారు. ఎటపాక, కూనవరం, చింతూరు, వరరామచంద్రాపురం మండలాలను తూర్పు గోదావరి జిల్లాకు అనుబంధం చేశారు. ఈ మండలాలతో కొత్తగా ఏర్పాటైన ఎటపాక రెవెన్యూ డివిజన్‌లో చేర్చబడ్డాయి. కొత్తగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్స్ నందు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందితో డివిజన్స్ పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా పశ్చిమ మరియు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆయా డివిజన్లకు కొత్త పోస్ట్‌లను మంజూరు చేయడానికి కూడా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఆయా రెవెన్యూ డివిజన్లలో ప్రత్యేకంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆయా డివిజన్లలో ఉపాధ్యాయుల పోస్ట్‌లను ప్రత్యేక డిఎస్సీ 2014 ద్వారా రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. 285 డి.ఆర్.టి. (District Resource Teacher) లను నియమించడం జరిగింది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులచేత "వెల్" నుంచి నినాదాల కొనసాగింపు)

MR SPEAKER: Please go back to your seats. This type of indiscipline cannot be tolerated.

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి: 260 మంది అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను మండల ప్రజా పరిషత్ పాఠశాలల్లో నియమించడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో కూడా 235 మంది టీచర్లు షెడ్యూల్డు తెగల వారితో పోస్ట్‌ల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అలాగే రెవెన్యూ కార్యాలయాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరిగింది. మిగిలిన నాలుగు మండలాల్లో కూడా జిల్లాలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకుని విడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఆయా డివిజన్లలో మెరుగైన వైద్య

సేవల కోసం పి.హెచ్.సి.లో 18 మంది మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్‌ను (పురుషులు), 6 మంది మల్టిపర్పస్ హెల్త్ అసిస్టెంట్స్ (మహిళలు) ను నియమించడం జరిగింది. అన్ని వైద్యాధికారుల పోస్ట్‌లను కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. చింతూరు నందు సబ్ ట్రెజరీ కార్యాలయం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. అందుకోసం ఇప్పటికే భవనం సమకూర్చబడింది. ఆ కార్యాలయాన్ని ఒక మాసం లోపల ప్రారంభించడం కూడా జరుగుతుంది. దాదాపు రూ. 235.00 లక్షల అంచనా వ్యయంతో చింతూరు మరియు కూనవరంలో పౌష్టికాహార కేంద్రాల ఏర్పాటుకు గాను ప్రభుత్వం అన్ని చర్యలను తీసుకున్నది. నాలుగు మండలాల్లో తాగునీటి కోసం ఆర్.డబ్ల్యూ.యస్. సబ్ డివిజన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సబ్ డివిజన్‌లో ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును మరో ముగ్గురు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను నియమించడం జరిగింది. నిరంతర విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌కో ఎ.డి.ఇ. కార్యాలయాలను చింతూరు నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్యాలయంలో ఒక డివిజనల్ ఇంజనీర్ మరియు ముగ్గురు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లను నియమించడం కూడా జరిగింది. ఆయా డివిజన్లలో కొత్తగా బ్యాంకు శాఖలను ఏర్పాటు చేశాం. చింతూరు, ఎటపాక నందు ఆంధ్రాబ్యాంక్ శాఖలను ఏర్పాటు చేయడం జరిగింది. చింతూరులో ఆర్టీసి బస్ డిపో కోసం పది ఎకరాల భూమిని కూడా కేటాయించడం జరిగింది. చింతూరులో ఆర్టీవో కార్యాలయం కూడా ఏర్పాటు చేయబడుతోంది. విద్యార్థులకు సంబంధించిన సమాచారాన్ని గానీ, వారికి ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్ గానీ, ఉపకార వేతనాలకు సంబంధించి గానీ అన్నింటి సమాచారాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వం కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద వైద్య శిబిరాలను కార్పొరేట్ హాస్పిటల్స్ ద్వారా చింతూరులో ఏర్పాటు చేసి 658 మంది రోగులకు వైద్య సహాయం అందిస్తున్నాం. ప్రత్యేక వైద్య శిబిరాలను కూడా ఆయా మండలాల్లో ఏర్పాటు చేస్తున్నాం. వికలాంగుల శాఖ ద్వారా మూడు చక్రాల సైకిళ్లు, చంక కర్రలు, చెవిటి వారికి వినికిడి పరికరాలను కూడా సరఫరా చేయడం జరిగింది.ప్రజల సౌకర్యం కోసం కూనవరం మరియు చింతూరు మండలాల్లో సదరమ్ క్యాంపులను ప్రభుత్వం నిర్వహించి అర్హులైన 315 మందికి సదరమ్ సర్టిఫికెట్లు అందించడం జరిగింది.

అధ్యక్షా, ఏయే మండలాలైతే రాష్ట్ర విభజనానంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేరినాయో అన్నింటిలో సరైన సౌకర్యాలను పెద్ద యెత్తున శ్రద్ధ వహించి ఏర్పాటు చేయడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(INTERRUPTIONS FROM YSRCP MEMBERS)

MR SPEAKER: Please go back to your seats. I would like to know the reason from the Members belonging to the Opposition Party as to why you

are stalling the House. Yes, Srikanth Reddy Garu and Nehru Garu, do you want to say something? మీరెందుకు సభను స్థంభింపచేస్తున్నారో చెప్పండి?

(ఆ దశలో ప్రతిపక్షపార్టీ సభ్యులు "వెల్" నుంచి బయలుదేరి తమ, తమ స్థానాలకు వెళ్లబోయారు)

(అదే సమయంలో ప్రతిపక్షపార్టీ సభ్యుడు శ్రీ ఆర్.శివప్రసాదరెడ్డి మరియు వైద్య మరియు ఆరోగ్యశాఖ మంత్రి డా.కామినేని శ్రీనివాస్ మధ్య స్వల్ప వాగ్వాదం జరిగింది)

MR SPEAKER: Siva Prasada Reddy garu, please go back to your seat. Please be seated.

(గౌరవ సభాపతి విజ్ఞప్తితో ప్రతిపక్షపార్టీ సభ్యుడు శ్రీ ఆర్.శివప్రసాదరెడ్డి తన స్థానంలో కూర్చున్నారు)

దయచేసి కూర్చోండి. Yes, Minister for Legislative Affairs.....

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడేందుకు గాను మీరు పర్మిషన్ ఇవ్వండి. మాకేమి అభ్యంతరం లేదు. కానీ, వాళ్లు మాట్లాడే ముందు వారు పట్టుకున్న ఫోటోలను తీసివేస్తే బాగుంటుంది. ఫోటోలు గానీ, ప్లకార్డ్స్ గానీ సభలో demonstrate చేయడం మంచిది కాదు. అవన్ని తీసివేసిన తరువాత మీరు మాట్లాడాలనుకున్న అంశాన్ని మాట్లాడండి. దయచేసి ఫోటోలు తీసి మాట్లాడమనండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా.....

MR SPEAKER: What do you want to say Nehru garu?

(INTERRUPTIONS CONTINUED)

Nehru garu, I want to make an appeal to all of you. మీరు మాట్లాడితేనే మీ సభ్యులు కూర్చుంటారు. నెహ్రూ గారు దయచేసి వినండి. మీరు మాట్లాడేటప్పుడు మాత్రమే మీ సభ్యులు కూర్చుంటారు. మిగితా ఎవరు మాట్లాడినా తగువు పడతారు. ఎట్లా అండి ఇట్లైతే? It is very difficult to run the House.

Yes, what do you want to say Nehru garu?..... మాట్లాడండి నెహ్రూగారూ.....

(పోడియం ముందున్న వైఎస్ఆర్సీపీ సభ్యులు వెనుతిరిగి వారివారి స్థానాల ముందు మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర రెడ్డి గారి ప్లకార్డులు ఉంచుకొని కూర్చున్నారు.)

శ్రీ జ్యోతుల నెహ్రు : అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర ప్రజానీకం అంతా కూడా ఒక మానవతా వాదిగా గుర్తించినటువంటి ఒక మహానీయుడు..

(ఈదశలో మైక్ కట్ చేయబడింది.)

మిస్టర్ స్పీకర్ : నో.. ప్లీజ్.. దయచేసి కూర్చోండి. నెహ్రు గారు, ప్లీజ్.. మాట్లాడుదురు కాని.. ప్లీజ్.. మిమ్మల్ని నేను అడుగుతున్నాను మీరు ఇచ్చినటువంటి వాయిదా తీర్మానం కరవు మీద ఇచ్చారు. మీరు సభను అడ్డుకుంటున్నారు, ఎందుకోసం అడ్డుకుంటున్నారో ముందు చెప్పండి?

(ఈదశలో ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం. ఆ సందర్భంగా తమస్థానంలో నిలుచొని ఉన్న ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ జ్యోతులనెహ్రు మైకులేకుండా మాట్లాడుతూ, నేను దేనిమీద మాట్లాడుతానో చెబుతున్నాను కద సార్ అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : ఏమిటీ?

(ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ జ్యోతుల నెహ్రు మైకు లేకుండా మాట్లాడుతూ, దేనిమీద మాట్లాడుతానో చెబుతున్నాను కదా అన్నారు.)

మిస్టర్ స్పీకర్ : దానికి ముందు, మీరు ఇట్లాంటి ప్లకార్డ్స్ సభలో demonstrate చేయడం మంచిది కాదు. రాజశేఖరరెడ్డి గారు అంటే మీకే కాదు అందరికీ ఎంత గౌరవం ఉండాలో, అంత గౌరవం ఉంది. Please do not get into confrontation. కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

దయచేసి కూర్చోండి. మీనాయకులు మానవతా వాది, దేశానికి కూడా నాయకుడు అని మీరంటున్నారు. అలాంటిది వాయిదా తీర్మానం మీ నాయకుడు పేరు మీద ఎందుకు ఇవ్వలేదు? మీరు కరవు మీద ఇచ్చారు. కరవు మీద కాకుండా మీరు వేరే విషయం మాట్లాడుతున్నారు. ఎంతవరకు సమంజసమో మీకు తెలియాలి కదా? నిజంగానే చర్చ కావాలంటే మీరు సరైన విధానంలో మీరు నోటీసు ఏమైనా ఇచ్చారా?

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

ప్లీజ్.. వినండి, నెహ్రూగారు వినండి. మీరు మాట్లాడటానికి నాకేమి అభ్యంతరంలేదు. కాని అసెంబ్లీలో..

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

ప్లీజ్.. నేను చెబుతాను వినండి, తరువాత మాట్లాడండి. సభలో ఒక అంశం ప్రస్తావనకు రావాలంటే, ఒక నోటీసు రూపంలోనో, ప్రశ్న రూపంలోనో, శూన్య గంటలోనో, లేదా చర్చ రూపంలోనో రావాలి. అది మీకు చెప్పాల్సిన అవసరం లేదు. ఏమి లేకుండా 'we take the House for a ride' అని మీరు చెప్పడం ఎంత వరకు సమంజసమో చెప్పండి? డా.వైఎస్. రాజశేఖరరెడ్డిగారి మీద గౌరవం, ప్రేమ మీకు ఉంటే, ఈరోజున వాయిదా తీర్మానం ఇచ్చి ఉండేవారు. కరవు మీద వాయిదా తీర్మానం ఇచ్చారు. ఆ వాయిదా తీర్మానం వదలిపెట్టి మీరు వేరే విషయానికి వస్తామంటున్నారు. ఓకే.. మీ విజ్ఞతకే వదలిపెడుతున్నాను. నెహ్రు గారు.. మాట్లాడండి.

శ్రీ జ్యోతుల నెహ్రు ఃఅధ్యక్షా, ఇక్కడ నేను చెప్పేదేమంటే, అటువంటి మహనీయుడి యొక్క ఆలోచనలను..

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే "జోహార్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు" "జోహార్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు." అంటూ సభలో నినాదాలు, అంతరాయం. అదే సందర్భంలో అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం.)

(ఈ దశలో శ్రీ కె.వెంకట్రావు తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు.)

శ్రీ జ్యోతుల నెహ్రు (మైకు లేకుండా)ఃవినవయ్య; విన్న తరువాత మీరు చెప్పండి. ఇది సంప్రదాయమా అండి?

(ఇరుపక్షాల సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ఃప్లీజ్..

శ్రీ జ్యోతులనెహ్రు (మైకు లేకుండా)ఃఈ రాష్ట్రంలో నెలకొని ఉన్న కరవు పరిస్థితుల దృష్ట్యా, ఈ పరిస్థితులు ఎందుకు ఉత్పన్నమయ్యాయి అనే దానిమీద ఆ మహనీయుని యొక్క ఆలోచనలకు అనుగుణంగా ఈ ప్రభుత్వాలు వ్యవహరించినట్లైతే, ఆ కార్యక్రమాలన్నింటిని ఇప్పటికే మనం పూర్తి చేసుకోగలిగినట్లైతే, ఈనాడు కరవుపై వాయిదా తీర్మానం ఇచ్చే పరిస్థితులు, మాట్లాడుకునే పరిస్థితులు ఉండేవి కాదు.

మిస్టర్ స్పీకర్ ః మీరు వాయిదా తీర్మానం ఇచ్చారు కదా?

శ్రీ జ్యోతులనెహ్రూ: కరవు పరిస్థితులను చర్చించాలనే మేము చెప్పడం జరుగుతుంది. మీరు మమ్మల్ని నమ్మకంలోకి తీసుకోండి.

MR. SPEAKER: Yes..Yes.. తప్పకుండా.

శ్రీ జ్యోతులనెహ్రూ ః మేము రిప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు. మమ్మల్ని నమ్మకంలోకి తీసుకోండి, మేము తగు నిర్ణయం తీసుకుంటామనే పరిస్థితులను కూడా ఈ సందర్భంలో ఒక్కసారి తమకు గుర్తుకు తీసుకురావాలనేదే మాప్రయత్నం, మా ఆలోచన అని మనవి జేసుకుంటున్నాను. ఎందుకంటే రాజశేఖరరెడ్డిగారి చిత్రపటాన్ని ఎవరికీ చెప్పకుండా, తెలియకుండా లాబీలోనుండి తీసిన చిత్రపటాన్ని ఇప్పటి వరకు పెట్టకుండా ఉన్న విషయంపై తీవ్రంగా నిరసిస్తున్నాం. అదే విధంగా కరవుపై సభలో చర్చను ఆమోదిస్తారని వేడుకుంటున్నాం.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ కూన రవికుమార్, శ్రీ చింతమనేని ప్రభాకర్ తదితరులు తమ స్థానం నుండి లేచి నిలుచున్నారు)

MR.SPEAKER : O.K. Please దయచేసి కూర్చోండి.

(ఈసందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ కూన రవికుమార్, శ్రీ చింతమనేని ప్రభాకర్ తదితరులు తమ తమ స్థానాల్లో కూర్చున్నారు)

MR.SPEAKER: Nehru garu and Opposition Members, అందరికీ నా విజ్ఞప్తి ఏమనగా, మీరు వాయిదా తీర్మానం ఇచ్చారు. దానికి సమాధానం చెప్పాను. అందుకు ప్రభుత్వం రేపు చర్చను చేపడతామని చెప్పింది. మొదటి ప్రశ్న దానిపైనే ఉంది. కరవు సమస్యలు, పరిష్కారం రాష్ట్ర ప్రభుత్వానిదీ మీ అందరిదీ కూడా. కరవుపై వాయిదా తీర్మానం ఇచ్చారు సమాధానం చెప్పాను. రెండవది డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గారి గురించి చెప్పారు. సభా సంప్రదాయాలు, నియమాలు మీకు తెలియనివి కావు. ఏ అంశం అయినా సభలోకి తీసుకు రావాలంటే దానికొక పద్ధతి ఉంది. మీరు ఆ పద్ధతులు ఏమీ ఫాలో కాలేదు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

Please take out the photos and then we will proceed. ప్లీజ్.. వినండి మూడవది, Even now, you are alleging the Chair for removing the portrait of Sri Y.S.Rajasekhara Reddy. I never did it against any rules or against any wish.

అది మీరు గుర్తుపెట్టుకోండి. దాని అంశంపై ప్రస్తావన వస్తే మీరు మాట్లాడండి. ట్రెజరీ బెంచెస్ సమాధానం చెబుతారు, నా నియమాలేంటో, నా నిబంధనలేమిటో నేను చెబుతాను. అంతే కానీ, మీ అందరి స్థానాలలో మీ నాయకుడు పేరును, ఆంధ్రప్రదేశ్ ఒకప్పుడు ముఖ్యమంత్రిగా పనిచేసిన డా. వైఎస్ రాజశేఖరరెడ్డిగారి పొటోస్ పెట్టడం సంప్రదాయం కాదు, ముందు తీసేసుకోండి. తరువాత subject లోకి వద్దాం. Please take out the photos and then we will proceed. No. ముందు పోటోలు తీసేయండి, తరువాత మాట్లాడుదాం.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

You cannot do as you like. Please withdraw the photos. Then we will go on to the Business. Please take out the photos. Then we will take up the Business. No.. రోజూ ఇదే పనైంది మీకు.

(అవకాశం ఇవ్వండి సార్ అంటూ ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

Please do not cross the limits. You have to withdraw the photos first, then we will take up the Business. మీ ఇష్టం. మీరు సభ నడవకూడదు అనుకుంటే నేను ఏమీ చేయలేను. సభ నడవాలనుకుంటే సంప్రదాయం పాటించండి. Please withdraw the photos. Then we will see. Please withdraw the photos first.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు " జోహార్ వైఎస్ఆర్, జోహార్ వైఎస్ఆర్ " "వైఎస్ఆర్ అమర్ రహే" "వైఎస్ఆర్ అమర్ రహే" అంటూ సభలో నినాదాలు చేశారు.)

(ఈ దశలో అధికార పక్ష సభ్యులు శ్రీ కె.రవికుమార్ తమస్థానం నుండి లేచారు.)

Please remember, the House cannot run as you wish. We will run the House according to rules and according to conventions. Please withdraw the photos first. Yes, Ravikumar Garu.

శ్రీ కె.రవికుమార్ ః అధ్యక్షా ఈరోజు శాసనసభలో ప్రతిపక్షం వారు వారికి నచ్చిన విధంగా శాసనసభ నడిపించాలనే ఆలోచనతో గత మూడు రోజులుగా ఉన్నారు. వారి నాయకుడు అనుకుంటే, వారు బయటకు పోయి వారెక్కడైనా వారి ఇంటిలో ఫ్లెక్సీలు, ఫోటోలు పెట్టుకోమనండి, లేదా వారికి నచ్చిన విధంగా చేసుకోమనండి. కానీ ఎంతో ప్రతిష్టతతో కూడుకున్నటువంటిది ఈ శాసనసభ. ఈ రాష్ట్రంలో అయిదు కోట్ల ప్రజానీకాన్ని ప్రతిబింబించేది ఈ శాసనసభ. వారి నాయకుడు అని చెప్పి ఇక్కడ ఆయన ప్లకార్డులను ప్రదర్శించడం అభ్యంతరకరం. ముందుగా ప్లకార్డులను తొలగించాల్సిన అవసరం ఉంది. శాసనసభ నిబంధనల ప్రకారం ఎటువంటి ప్లకార్డులను ప్రదర్శించడానికి వీలులేని పరిస్థితులున్నాయి. నిజంగా ప్రతిపక్ష

సభ్యులకు వారి నాయకుని మీద చిత్తశుద్ధి, గౌరవం ఉంటే వారు ఏ కోణంలో వచ్చి మాట్లాడదలచుకున్నారో మీకు నోటీసు ఇవ్వమనండి సార్. తమ అనుమతితో మాట్లాడాలి తప్ప, ఈవిధంగా ప్లకార్డుల ప్రదర్శించడం సభను అడ్డుకోవడం సభ నియమాలకు విరుద్ధం. ఈరోజు రాష్ట్రంలో వర్షాలు లేక నాట్లు వేసుకోడానికి నీళ్ల లేక వేసిన పంటలకు నీళ్లందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ విధంగా సభను అడ్డుకోవడం సభ నియమాలకు విరుద్ధం, దురదృష్టకరం. దయచేసి సభను కొనసాగించేందుకు ప్రతిపక్ష సభ్యులు సహకరించాలి, ప్లకార్డులు తొలగించాలి.

(ప్రతిపక్ష సభ్యులు "జోహార్ వైఎస్ఆర్, జోహార్ వైఎస్ఆర్ " అంటూ పోడియం ముందుకు వచ్చి నినాదాలు చేయసాగారు.)

(అంతరాయం)

3/9-20 AM

(అప్పటికే వెల్‌లోకి మరియు పోడియంలోకి డా.వైఎస్సార్ ఫొటోను పట్టుకుని వచ్చిన ప్రతిపక్ష సభ్యులు వైఎస్సార్ జోహార్ జోహార్ అని, వైఎస్సార్ అమర్ హై అని, అసెంబ్లీ లాంజ్‌లో తీసేసిన వైఎస్సార్‌గారి ఫొటోను పెట్టాలని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ స్పీకర్: వనమాడి వెంకటేశ్వరరావుగారు...

శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, ఈరోజు ప్రతిపక్ష నాయకుల పరిస్థితి చూస్తుంటే చాలా బాధ కలుగుతుంది.

(వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, 3 రోజులు ప్రశ్నోత్తరాల సమయమంతా పోయింది. ముఖ్యమైన విషయాలన్నీ చర్చించకుండా చాలా బాధ కలిగించారు. ఈరోజున ఇక్కడికి స్కూలు పిల్లలు అసెంబ్లీని చూడటానికి వచ్చారు. చూడండి. ఆ స్కూలు పిల్లలు అసెంబ్లీ విధానం ఎలా ఉంటుందో చూడటానికి వచ్చినప్పుడు, ఈ విధానం చూస్తే మన రాష్ట్ర పరిస్థితి ఏవిధంగా ఉందనేది స్కూలు పిల్లలు అర్థం చేసుకుంటున్నారు. ఈరోజున వాళ్లు అసెంబ్లీకి వచ్చింది అసెంబ్లీలో కొన్ని విషయాలు చర్చిస్తారు, మనం దానిని ఆదర్శంగా తీసుకోవాలనే ఆలోచనతో వచ్చిన స్కూలు పిల్లలు కూడా భయపడుతున్నారు, రాష్ట్రంలో ప్రజలు

భయపడుతున్నారు. అదేవిధంగా రాజశేఖర్‌రెడ్డిగారిని బతికుండగానే వాళ్లు ఇబ్బందిపెట్టారు, అదేవిధంగా చనిపోయిన తర్వాత కూడా రాజశేఖర్‌రెడ్డిగారిని వీధిలోకి లాగుతున్నారు. ఈరోజు నేను అసెంబ్లీలో చూశాను. స్పీకర్ల ఫొటోలను లైన్‌గా పెట్టారు చూశాను. కానీ, ఎక్కడా కూడా ముఖ్యమంత్రుల ఫొటోలను పెట్టడం నేను చూడలేదు. కానీ ఈరోజు వీళ్ల విధానాలన్నీ చూస్తుంటే, వాళ్లు ప్రత్యేక హోదా కోసం మాట్లాడినప్పుడు నాకొకటి అనిపిస్తుంది. ప్రత్యేక హోదా కోసం వీళ్లు ధర్నాలు, రాస్తా రోకోలు, బంద్‌లు చేసిన విధానం చూస్తుంటే, వీళ్లు ప్రత్యేక హోదా కోసం చేస్తున్నట్టు లేదు. వాళ్ల హోదా కోసం, వాళ్ల సొంత హోదా కోసమే అన్నీ చేసినట్టుగానే అనిపిస్తుంది.

(వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

వీళ్లందరికీ కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజున మీరు ఏదైతే కార్యక్రమం చేపడుతున్నారో, 3 రోజులుగా ప్రశ్నోత్తరాల సమయమంతా పోయింది. ఈరోజు మేము అనేక ప్రజా సమస్యలపైన చర్చించాలని ఇక్కడికొచ్చాము. ఈరోజున ఈ అసెంబ్లీలో జరుగుతున్న విధానాన్ని బట్టి మేం బాధను వ్యక్తం చేస్తున్నాము. అధ్యక్షా, వీళ్లు రాజశేఖర్‌రెడ్డిగారిని బతికుండగా ఇబ్బంది పెట్టారు, చనిపోయిన తర్వాత కూడా వీధిలోకి లాగుతున్నారు. ఈరోజు వీళ్లు విగ్రహాలు పెట్టారు. రాష్ట్రంలో ఆయన బతికున్నప్పుడు ఆయనకు మంచి పేరుంటే, చనిపోయిన తర్వాత రోడ్లు వైడెనింగ్ చేశారు. రోడ్డు వైడెనింగ్‌లో విగ్రహాలు ఎక్కడబడితే అక్కడ పెట్టి అక్కడ కూడా ప్రజలను వీళ్లు ఇబ్బంది పెట్టారు. రోడ్డు వైడెనింగ్‌లో ఎక్కడబడితే అక్కడ విగ్రహాలు పెట్టారు. ప్రజలందరూ కూడా రోడ్డును వైడెనింగ్ చేయాలని, విశాలంగా రోడ్లు ఉండాలని కోరుకుంటుంటే, రోడ్డు మధ్యలో విగ్రహాలను పెట్టి వీళ్లు ఈరోజు ప్రజలను ఇబ్బంది పెట్టారు. (బెల్) అలాంటి కార్యక్రమాలన్నీ చేసి ఈరోజు ఆయనకున్న మంచిపేరుకు చెడ్డ పేరును తీసుకొస్తున్నారు. ఆయన ఫొటోను ఈరోజు ఎదురుగా పట్టుకుని వీళ్లు వ్యవహారం చేయాలని అనుకొంటున్నారు గానీ, వీళ్లు ప్రజా సమస్యల మీద చర్చించి ముందుకు వెళ్లాలనే ఆలోచనలో లేరు. ఏదైనప్పటికీ కూడా 3 రోజులుగా ప్రశ్నోత్తరాల సమయం పోయింది. (మైకు కట్ చేయబడింది)

(వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: సూర్యారావు గారు.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసినటువంటి రాజశేఖర్ రెడ్డిగారిని ఇవాళ ఆయన జీవితానికి, ఆయన వ్యక్తిత్వానికి పెద్ద మచ్చ తెచ్చే ఒక అవమానకరమైన రీతిలో ఇవాళ ఆయన జీవితాన్ని అపహాస్యం చేస్తున్నారు ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు. వైఎస్సార్ అనేది వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి కాదు అధ్యక్షా, యువజన శ్రామిక రైతు పార్టీ.

వాళ్లు వాళ్ల పార్టీకి ఏమాత్రం కూడా సంబంధం లేనటువంటి ఒక కాంగ్రెస్ పార్టీ నాయకుడైన రాజశేఖర్‌రెడ్డి గారి ఫొటో పెట్టుకుని ఇవాళ వీళ్లు ఇలా చేస్తున్నారు. అధ్యక్షా, ఇక్కడ నాకు చాలా ఆశ్చర్యం వేస్తోంది. పంచెను ఊడదీసి ఈ రాజశేఖర్‌రెడ్డిని రోడ్ల వెంబడి లాక్కువెళ్లాలన్న సోదరీమణి ఇవాళ ఆయన ఫొటో పెట్టుకుని ఇక్కడ ఒక నిరసన ప్రదర్శన చేస్తుంటే ఏమనుకోవాలో అర్థం కావట్లేదు. చాలా ఆశ్చర్యం వేస్తోంది అధ్యక్షా, నిజమే మాకు రాజశేఖర్‌రెడ్డిగారు అంటే చాలా ఇష్టం, కానీ ఆయన చనిపోయిన తరువాత ఆయన టైటిల్ ఏదైతే ఉందో ఆయన వైఎస్సార్ అనే టైటిల్ మీద పుట్టినటువంటి పార్టీ ఇది. పోనీ, ఇవాళ వారికి ఏమైనా ఘనమైన నివాళులు అర్పిస్తున్నారా? యావత్ తెలుగుజాతి అంతా దుఃఖసాగరంలో మునిగిపోయి ఆందోళన చెందటం జరిగే రోజు ఈ సెప్టెంబరు 2వ తారీకు. అలాంటి ఈరోజున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లందరూ ఇడుపులపాయ వెళ్లి, లేకపోతే హైదారాబాదులో కార్యాలయం ఉన్నట్లయితే ఆ కార్యాలయం దగ్గరకు వెళ్లి వారికి నివాళులు అర్పించుకొని రావాలి గానీ, ఈ శాసనసభ యొక్క గౌరవాన్ని, హుందాతనాన్ని ఈ సభకు ఉన్న కొన్ని సంప్రదాయాల్ని తుంగలో తొక్కి, మా ఇష్టానుసారంగా మేము ప్రవర్తిస్తామంటే ఇది సభ్యత కాదు, సంస్కారం కాదు. ఏదైతే ఇవాళ ప్రతిపక్ష ఉపనాయకుడు వారి గురించి ఒక ఆదర్శమూర్తి అన్నటువంటి మాటలు చెబుతున్నారు. వీళ్లకి ఇవాళ కనపడుతున్నాడా ఈ ఆదర్శమూర్తి. ఒకప్పుడు వీళ్లందరూ రాజశేఖర్‌రెడ్డి బ్రతికుండగా ఆయన్ని అపహాస్యం చేసినటువంటి వాళ్లు. ఆయన చావు మీద, ఆయన మరణం మీద, ఆయన శవం మీద పుట్టినటువంటి ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆయనకు సరియైన చోట సరియైన రీతిలో నివాళులు అర్పించకుండా ఇక్కడ ఈవిధంగా ప్రవర్తిస్తున్న తీరును ఈ శాసనసభ హుందాతనాన్ని, గౌరవాన్ని, ప్రతిష్టను ఖననం చేసే రీతిలో వున్న వీరి వ్యవహారశైలిని ఇవాళ యావత్తు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ చూస్తున్నారు. ఇవాళ ఈ ప్రొసీడింగ్స్ అన్నీ చూస్తున్నారు. ఇక్కడే విద్యార్థులు కూర్చొని ఉన్నారు. ఒక కళాశాలకు చెందిన విద్యార్థులు వారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లకి ఈ రాష్ట్రంలో ఏమాత్రం కూడా రాష్ట్ర ప్రయోజనాలు గానీ, రాష్ట్ర పరిస్థితులు గానీ, రాష్ట్రంలో ఉన్న సమస్యలు గానీ, రాష్ట్ర భవిష్యత్ కార్యచరణ మీద కాని చర్చించే వీలు గాని, అవకాశం గాని ఉన్నా వినియోగించుకోకుండా ఈ విధంగా వ్యవహరించటం సబబు కాదని తెలియజేస్తున్నాను.

(వెల్‌లో మరియు పోడియంలో ఉన్న ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

The House is adjourned for 10 minutes.

(The House then adjourned at 9.26 a.m.)

4/9-50 AM

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి 9.52 నిమిషాలకు ప్రారంభమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEKAER: Now, we will go into the Question Hour and Zero Hour. Question No. 1396

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డిః (మైకు లేకుండా) అధ్యక్షా, కరవు మీద చర్చ ఉందన్నారు.

మిస్టర్ స్పీకర్ః చెప్పాము కదా. కరవు మీద రేపు ప్రత్యేక చర్చను చేపడతాం కాబట్టి, దానిని తిరస్కరించడమైనది. Now, we will go into the Question Hour and Zero Hour. Question No.1396...

(ప్రధాన ప్రతిపక్ష ఉపనేత శ్రీ జ్యోతుల నెహ్రూ తమకు మాట్లాడే అవకాశమివ్వమని గౌరవ సభాపతిని కోరారు)

Yes. please.

శ్రీ జ్యోతుల నెహ్రూః అధ్యక్షా, కరవు మీద రేపు చర్చకు తీసుకుంటాం అని మీరు చెప్పినట్లుగానే మేము భావిస్తున్నాం. చర్చకు తీసుకుంటున్నారు కదా అధ్యక్షా.

MR. SPEAKER: Yes. రేపు చర్చకు తీసుకుంటున్నాం. First question కూడా అదే. కొంత దీనిమీద cover అవుతుంది. రేపు detailed గా discuss చేసుకోవచ్చు.

శ్రీ జ్యోతుల నెహ్రూః అధ్యక్షా, First question గురించి Deputy Chief Minister గారు మాట్లాడారు. దానికి answer చెప్పారు, తప్పించి... మా సభ్యులు...

(శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా కోరారు)

MR. SPEAKER: Yes. Minister garu

SRI YANAMALA RAMAKRISHNUDU: Anyway tomorrow we are taking up discussion on drought. Therefore, this question can be converted into short discussion.

MR.SPEAKER: **Question No. 1457 has already covered yesterday.**

Now, we will go into the Question NO. 1444(23). Yes, Minister for Finance.

L.A.Q.No. 1444(23) Starred Notice given by

Sri Gorantla Butchaiah Chowdary,
Sri Bonda Uma Maheswara Rao,
Sri Modugula Venu Gopala Reddy,
Sri Ashok Bendalam,
Sri B.Jayanageswara Reddy,

Will the Chief Minister be pleased to state:

a) The details of Institutions mentioned in the 9th and 10th Schedules of A.P. Reorganisation Act;

b) The details of guidelines followed for division of such institutions;

c) whether it is also a fact that Government is facing problems in the division of those Institutions; and

d) If so, the steps taken by the Government to protect the interests of A.P.?

(**On behalf of Chief Minster)The Minister for General Administration (Sri Yanamala Ramakrishnudu**)

a) Lists are placed on the Table of the House;

b) Section-53 of the A.P. Re-organisation Act, 2014 deals with apportionment of assets and liabilities of Schedule-IX institutions. Expert Committee headed by Mrs. Sheela Bhide, IAS(Retd.) has been appointed, before the State was divided, to give its recommendations on demerger of Schedule-IX Institutions.

There is no specific provision in the A.P. Re-organisation Act dealing with apportionment of assets and liabilities of Schedule-X institutions. There is however, a residuary provision, i.e. section - 64. In view of lack of specific provisions dealing with division of Schedule-X institutions in the Act, there is disagreement between the two States;

c) Yes Sir; and

d) Government of India has been requested to intervene and give suitable directive to Government of Telangana. There are cases pending before the Hon'ble High Court and Hon'ble Supreme Court regarding a few Schedule-X institutions.

9వ షెడ్యూలు

ప్రభుత్వ కంపెనీలు, సంస్థల జాబితా

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రో పారిశ్రామికాభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
3. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ, హైదరాబాదు.
4. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
5. ఆంధ్రప్రదేశ్ జెన్‌కో, హైదరాబాదు.
6. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌కో, హైదరాబాదు.
7. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, హైదరాబాదు.
8. ఎన్ఆర్ఐడిసిఎపి.
9. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
10. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలన చిత్ర, టెలివిజన్ రంగ స్థల అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
11. ఆంధ్రప్రదేశ్ వైద్య సేవల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, హైదరాబాదు.
12. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
13. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
14. ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ మండలి, హైదరాబాదు.
15. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీల సర్వీసుల లిమిటెడ్, హైదరాబాదు.
16. ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
17. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, లిమిటెడ్, హైదరాబాదు.
18. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
19. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ, హైదరాబాదు.
20. ఆంధ్రప్రదేశ్ తోలు పరిశ్రమల అభివృద్ధి సంస్థ (లిడ్‌క్యాఫ్), హైదరాబాదు.
21. ఆంధ్రప్రదేశ్ హస్తకళ అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
22. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వస్త్ర అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ఏపిటిపిసి), హైదరాబాదు.
23. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాగునీటి అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
24. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీల ఆర్థిక సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
25. ఆంధ్రప్రదేశ్ బేవరేజీస్ సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.

26. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల రవాణా సంస్థ, హైదరాబాదు.
27. ఆంధ్రప్రదేశ్ ఫుడ్స్, హైదరాబాదు.
28. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
29. ఆంధ్రప్రదేశ్ రాజీవ్ స్వగృహ సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
30. ఈస్ట్రన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ లిమిటెడ్ , విశాఖపట్టణం, హైదరాబాదు.
31. సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ లిమిటెడ్, తిరుపతి.
32. సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
33. నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్, వరంగల్.
34. ఆంధ్రప్రదేశ్ హెవీ మెషినరీ & ఇంజినీరింగ్ లిమిటెడ్, కొండపల్లి, కృష్ణా జిల్లా.
35. వైజాగ్ అపేరాల్ పార్కు ఫర్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్, హైదరాబాదు.
36. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిష్టియన్ (మైనారిటీలు) ఆర్థిక సంస్థ, హైదరాబాదు.
37. హైదరాబాదు మెట్రో రైల్ లిమిటెడ్, హైదరాబాదు.
38. ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి లిమిటెడ్, హైదరాబాదు.
39. ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఇన్‌క్యాప్) హైదరాబాదు.
40. ఆంధ్రప్రదేశ్ విదేశీ మానవ వనరుల కంపెనీ లిమిటెడ్, (ఓఎంసిఎపి), హైదరాబాదు.
41. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
42. ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధి సంస్థ, హైదరాబాదు.
43. ఆంధ్రప్రదేశ్ గిరిజన విద్యుత్ కంపెనీ లిమిటెడ్ (ట్రిఫ్‌కో), హైదరాబాదు.
44. ఆంధ్రప్రదేశ్ గిరిజన మైనింగ్ కంపెనీ లిమిటెడ్ (ట్రిమ్‌కో), హైదరాబాదు.
45. ఆంధ్రప్రదేశ్ సహకార నూనె విత్తన రైతుల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
46. ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
47. డెక్కన్ మౌలిక సదుపాయాలు, భూ కమతాల లిమిటెడ్, హైదరాబాదు.
48. ఆంధ్రప్రదేశ్ విమానయాన సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
49. ఆంధ్రప్రదేశ్ వాయు మౌలిక సదుపాయాల సంస్థ (ప్రైవేటు) లిమిటెడ్, హైదరాబాదు.
50. ఆంధ్రప్రదేశ్ వాయు పంపిణీ సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
51. ఆంధ్రప్రదేశ్ ఖాదీ, కుటీర పరిశ్రమల మండలి (ఏపికెవిఐబి), హైదరాబాదు.
52. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత నేతకారుల సహకార సొసైటి లిమిటెడ్, (ఆప్కో) హైదరాబాదు.
53. ఆంధ్రప్రదేశ్ జౌళి అభివృద్ధి సంస్థ (అప్టెటెక్స్), హైదరాబాదు.
54. నిజాం షుగర్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్), హైదరాబాదు.

55. ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఎపిఎఫ్‌సిఎస్), హైదరాబాదు.
56. కృష్ణపట్నం అంతర్జాతీయ లెదర్ కాంప్లెక్స్ ప్రైవేటు లిమిటెడ్ (కెపిఐఎల్‌సి), హైదరాబాదు.
57. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార చక్కెర కర్మాగారాల సమాఖ్య లిమిటెడ్ (ఎపిఎస్ఎఫ్‌సిఎస్‌సి), హైదరాబాదు.
58. టెక్స్‌టైల్ పార్కు, పాషా మైలారం, హైదరాబాదు.
59. ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్, హైదరాబాదు.
60. ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాదు.
61. ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి సంస్థ, హైదరాబాదు.
62. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆస్తి పన్నుల మండలి (ఎపిఎస్‌పిటిబి), హైదరాబాదు.
63. ఆంధ్రప్రదేశ్ కల్లు గీతకారుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ (ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంక్షేమ సంస్థ) ~~కాదాయుణ~~, హైదరాబాదు.
64. జంట నగరాల్లో ఉపాధికల్పన, ప్రోత్సాహక, శిక్షణ సంఘం (సెట్విన్), హైదరాబాదు.
65. ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ (ఎస్ఎఎపి), హైదరాబాదు.
66. ఆంధ్రప్రదేశ్ శిక్షణ, ఉపాధికల్పన, ప్రోత్సాహక సంఘం (ఏపిఎస్‌టిఇపి), సికింద్రాబాద్.
67. రాష్ట్ర హోటల్ మేనేజిమెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ సంస్థ, తిరుపతి, చిత్తూరు జిల్లా.
68. రాష్ట్ర హోటల్ మేనేజిమెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ సంస్థ, మెదక్.
69. ఆంధ్రప్రదేశ్ మాంస అభివృద్ధి సంస్థ, హైదరాబాదు.
70. ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రామభివృద్ధి సంస్థ, హైదరాబాదు.
71. ఆంధ్రప్రదేశ్ గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య, హైదరాబాదు.
72. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య, హైదరాబాదు.
73. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
74. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశు వైద్య మండలి, హైదరాబాదు.
75. ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ, హైదరాబాదు.
76. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్‌టి సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్), హైదరాబాదు.
77. ఆంధ్రప్రదేశ్ విద్యా, సంక్షేమ మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ, (ఎపిఇడబ్ల్యుఐడిసి), హైదరాబాదు.
78. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ, హైదరాబాదు.

79. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ, హైదరాబాదు.
80. ఆంధ్రప్రదేశ్ రజకుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
81. ఆంధ్రప్రదేశ్ నాయి బ్రహ్మణ సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
82. ఆంధ్రప్రదేశ్ సాగర్ సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
83. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
84. ఆంధ్రప్రదేశ్ బలిజ సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
85. ఆంధ్రప్రదేశ్ భట్రాజ్ సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
86. ఆంధ్రప్రదేశ్ మేదర సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
87. ఆంధ్రప్రదేశ్ కుమ్మరి సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
88. ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
89. ఆంధ్రప్రదేశ్ కల్లు గీతకారుల సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.

10వ షెడ్యూల్

శిక్షణా సంస్థలు/కేంద్రాల జాబితా

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్, హైదరాబాదు.
2. వెనుకబడిన తరగతుల కోసం ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్, హైదరాబాదు.
3. పరిసరాల పరిరక్షణ శిక్షణ మరియు పరిశోధన సంస్థ, హైదరాబాదు.
4. ఆంధ్రప్రదేశ్ అటవీ అకాడమి, రంగారెడ్డి జిల్లా.
5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సైన్సు, టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ (ఎపిసిఒఎస్‌టి), హైదరాబాదు.
6. ఆంధ్రప్రదేశ్ యొక్క డాక్టర్ ఎంసిఆర్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ, హైదరాబాదు.
7. సుపరిపాలన కేంద్రం, హైదరాబాదు.
8. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంస్థ, హైదరాబాదు.
9. రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణ రాష్ట్ర మండలి, హైదరాబాదు.
10. ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమి, హైదరాబాదు.
11. నీరు, భూమి యాజమాన్యం, శిక్షణ మరియు పరిశోధన సంస్థ, హైదరాబాదు.
12. ఆంధ్రప్రదేశ్ ఎఎంఆర్ గ్రామీణాభివృద్ధి అకాడమి, హైదరాబాదు.
13. శ్రీరామానంద తీర్థ శిక్షణ మరియు పరిశోధన సంస్థ.
14. ఆంధ్రప్రదేశ్ మధ్యనిషేధ, అబ్కారీ అకాడమి.
15. రాష్ట్ర విద్యా విషయక సాంకేతిక విజ్ఞాన యొక్క సంస్థ, హైదరాబాదు.
16. విద్యా విషయక పరిశోధన, శిక్షణ రాష్ట్ర మండలి, హైదరాబాదు.
17. ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్, హైదరాబాదు.
18. గిరిజన సంస్కృతి, పరిశోధన సంస్థ, సంక్షేమ భవన్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు.
19. ఇంటర్మీడియేట్ విద్యామండలి, హైదరాబాదు.
20. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాల ధృవీకరణ ఏజెన్సీ, హైదరాబాదు.
21. ఆంధ్రప్రదేశ్ పశుగణ అభివృద్ధి ఏజెన్సీ, హైదరాబాదు.
22. అటవీ, సహజ వనరుల నిర్వహణ అధ్యయనాల సెంటర్ (సిఇఎఫ్ఎన్ఎఆర్ఎం), రంగారెడ్డి జిల్లా.
23. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ, హైదరాబాదు.
24. ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ, హైదరాబాదు.

25. ఆంధ్రప్రదేశ్ వైద్య, సుగంధి మొక్కల బోర్డు, హైదరాబాదు.
26. ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు, హైదరాబాదు.
27. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, హైదరాబాదు.
28. ఫోరోన్సిక్ సైన్సు లేబరేటరీ, హైదరాబాదు.
29. రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు.
30. ఆంధ్రప్రదేశ్ నెట్‌వర్క్ (ఎస్ఎడిఎన్ఇటి) సొసైటి, హైదరాబాదు.
31. ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ పరిశోధన ల్యాబ్స్, హైదరాబాదు.
32. ఆంధ్రప్రదేశ్ ఉర్దూ అకాడమీ, హైదరాబాదు.
33. ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదవారి సేవలు, హైదరాబాదు.
34. మునిసిపల్ ప్రాంతాలలో దారిద్ర్య నిర్మూలన మిషన్ (ఎంఇపిఎంఎ), హైదరాబాదు.
35. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనాధార ప్రాజెక్టు (పిఎంయు), హైదరాబాదు.
36. నీటి సంరక్షణ మిషన్.
37. గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ, హైదరాబాదు.
38. ఉపాధి ఉత్పాదన మరియు మార్కెటింగ్ మిషన్, హైదరాబాదు.
39. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్, హైదరాబాదు.
40. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటి, హైదరాబాదు.
41. ఏపిఆర్ఇఐ సొసైటి, హైదరాబాదు.
42. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ నైవాసిక ఎడ్యుకేషనల్ సంస్థల సొసైటి (ఏపిఎస్‌డబ్ల్యుఆర్ఇఐ), హైదరాబాదు.
43. రాష్ట్ర వ్యవసాయ నిర్వహణ, మరియు విస్తరణ శిక్షణ సంస్థ (ఎస్ఎఎంఇటిఐ), హైదరాబాదు.
44. భూమి సంరక్షణ శిక్షణా కేంద్రం, హైదరాబాదు.
45. ఆంధ్రప్రదేశ్, హైదరాబాదులో పశుగణ అభివృద్ధి రాష్ట్ర నిర్వహణ సంస్థ (ఎస్ఎంఐఎల్‌డిఏ), హైదరాబాదు.
46. రాష్ట్ర పశుసంవర్ధక శిక్షణ కేంద్రాలు, తూర్పుగోదావరి.
47. మత్స్య పరిశ్రమ సాంకేతిక విధానాల రాష్ట్ర సంస్థ (ఎస్ఐఎఫ్‌టి), కాకినాడ.
48. మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సొసైటి, హైదరాబాదు.
49. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషన్, హైదరాబాదు.

50. హిందీ అకాడమీ, హైదరాబాదు.
51. తెలుగు అకాడమీ, హైదరాబాదు.
52. సంస్కృత అకాడమీ, హైదరాబాదు.
53. ప్రాచ్య, రాతప్రతుల గ్రంథాలయం మరియు పరిశోధన సంస్థ, హైదరాబాదు.
54. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్చివ్‌లు, రిసెర్చి సంస్థ, హైదరాబాదు.
55. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్, హైదరాబాదు.
56. జవహర్‌లాల్ నెహ్రు ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
57. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, తిరుపతి.
58. ద్రవిడియన్ విశ్వవిద్యాలయం, కుప్పం.
59. తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
60. డాక్టర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
61. ఆర్‌విఎం (ఎస్ఎస్ఎ) అథారిటి, హైదరాబాదు.
62. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల ప్రెస్, హైదరాబాదు.
63. రాష్ట్ర కేంద్రీయ గ్రంథాలయం, హైదరాబాదు.
64. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు, హైదరాబాదు.
65. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య, హైదరాబాదు.
66. ఆంధ్రప్రదేశ్ జాతీయ హరిత దళం, సికింద్రాబాద్
67. వ్యాధి నివారక ఔషధ సంస్థ డైరెక్టరేటు, హైదరాబాదు.
68. ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ (ఐఇజి) ఏపి సొసైటీ ఫర్ నాలెడ్జి నెట్ వర్క్స సంస్థ, హైదరాబాదు.
69. జాతీయ పట్టణ నిర్వహణ జాతీయ సంస్థ (ఎన్ఐయుఎం), హైదరాబాదు.
70. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు, హైదరాబాదు.
71. వక్ఫ్ సర్వే కమీషనర్, హైదరాబాదు.
72. మైనారిటీల విద్యాభివృద్ధి కేంద్రం, హైదరాబాదు.
73. డైరటల్ మారిఫ్, ఓయు, హైదరాబాదు.
74. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ, హైదరాబాదు.
75. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సొసైటి, హైదరాబాదు.
76. విస్తరణ శిక్షణ కేంద్రం, రాజేంద్రనగర్.
77. విస్తరణ శిక్షణ కేంద్రం, హసన్‌పర్తి.

78. విస్తరణ శిక్షణ కేంద్రం, బాపట్ల.
79. విస్తరణ శిక్షణ కేంద్రం, సామర్లకోట.
80. విస్తరణ శిక్షణ కేంద్రం, శ్రీకాళహస్తి.
81. ఆంధ్రప్రదేశ్‌లో రాజీవ్ విద్యా, ఉపాధి, కార్యక్రమం (ఆర్ఇఇఎంఎపి), హైదరాబాదు.
82. గ్రామీణ అభివృద్ధి సర్వీసుల సొసైటి, హైదరాబాదు.
83. సామాజిక తనిఖీ, జవాబుదారీ తనం, పారదర్శకత సొసైటీ, హైదరాబాదు.
84. స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్, హైదరాబాదు.
85. ఆంధ్రప్రదేశ్ సర్వే శిక్షణ సంస్థ, హైదరాబాదు.
86. షెడ్యూల్డ్ కులాల కోసం అంబేద్కర్ పరిశోధన, శిక్షణా సంస్థ, హైదరాబాదు.
87. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల కమీషన్, హైదరాబాదు.
88. విక్టోరియా మెమోరియల్ హోం (నైవాసిక పాఠశాల), హైదరాబాదు.
89. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ నైవాసిక విద్యా సంస్థల సొసైటి (గురుకులం), హైదరాబాదు.
90. గిరిజనుల కోసం డా॥ వైఎస్ఆర్ స్టడీ సర్కిల్ (పిఇటిసి), సికింద్రాబాద్.
91. ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్, సికింద్రాబాద్.
92. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహామండలి, హైదరాబాదు.
93. రాష్ట్ర బాలల హక్కుల రక్షణ రాష్ట్ర కమీషన్, సికింద్రాబాద్.
94. అంధ ఉపాధ్యాయుల శిక్షణా కేంద్రం, సికింద్రాబాద్.
95. వికలాంగుల కోసం ఆంధ్రప్రదేశ్ స్టడీ సర్కిల్, హైదరాబాదు.
96. ఏపిఎస్ఆర్టిసి ఉద్యోగుల త్రిఫ్ట్ మరియు పరపతి సహకార సొసైటి లిమిటెడ్, హైదరాబాదు.
97. ట్రక్ నిర్వహకుల, హైవే సౌకర్యాల సొసైటీ (తోహస్), హైదరాబాదు.
98. నేషనల్ కాడెట్ కార్పస్, డైరెక్టరేట్, సికింద్రాబాద్.
99. శిల్పారామం కళలు, వృత్తి విద్యా, సంస్కృతి సొసైటి, మాదాపూర్, హైదరాబాదు.
100. డా॥ వైఎస్ఆర్ పర్యాటక మరియు ఆతిధ్య నిర్వహణ జాతీయ సంస్థ, హైదరాబాదు.
101. స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కరక్షనల్ అడ్మినిస్ట్రేషను చెంచల్‌గూడ, హైదరాబాదు.
102. ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక, పౌర రక్షణ, శిక్షణ సంస్థ, హైదరాబాదు.
103. శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హేండ్‌లూమ్ టెక్నాలజీ (ఎస్‌పికెఎంఐఎహెచ్‌టి), నెల్లూరు.

104. తెలుగు చేనేత పారిశ్రామిక శిక్షణా కేంద్రం, అనంతపురము.
105. చేనేత కారుల శిక్షణా కేంద్రం కరీంనగర్ (డబ్ల్యుటిసి), కరీంనగర్.
106. మరమగ్గాల సర్వీసు కేంద్రం, సిరిసిల్ల, హైదరాబాదు.
107. ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయ, హైదరాబాదు.

07-05-2015 తేదీగల నోటిఫికేషన్‌లో చేర్చిన అదనపు సంస్థలు

108. ఆంధ్రప్రదేశ్ ఉద్యానవన శిక్షణా సంస్థ (ఏపిహెచ్‌టిఎ) హైదరాబాదు.
109. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టు పురుగుల పరిశోధన & అభివృద్ధి సంస్థ, హిందుపూర్, అనంతపురము.
110. రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, శిక్షణా సంస్థ
111. రాష్ట్ర ఆగ్‌మార్క్ ప్రయోగశాల, హైదరాబాదు.
112. డిఎన్‌ఎ ఫింగర్ ప్రింట్‌లో ట్రాన్స్‌జెనిక్ క్రాప్స్ మానిటరింగ్ లేబరీటరీ, హైదరాబాదు.
113. జీవ-క్రిమి సంహారక పరీక్షల కేంద్రం, హైదరాబాదు.
114. పశువుల జీవ పరిశోధనా కేంద్రం (విబిఆర్ఐ), హైదరాబాదు & జీవ ఉత్పత్తుల కోసం స్టాండరైడేజేషన్ డివిజన్ (ఎస్‌డిబిపి), హైదరాబాదు.
115. ఆంధ్రప్రదేశ్ యోగద్యాయన పరిషత్.
116. ఎంఎన్‌జె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ & ప్రాంతీయ కేన్సర్ కేంద్రం, హైదరాబాదు.
117. ఆరోగ్య శ్రీ ఆరోగ్య సంరక్షణ ట్రస్ట్ (ఎహెచ్‌సిటి), హైదరాబాదు.
118. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రాణాలయం, హైదరాబాదు.
119. ఆంధ్రప్రదేశ్ సైన్స్ అకాడమి, హైదరాబాదు.
120. ప్రవేశాలు & ఫీజు నియంత్రణ కమిటీ (ఎఎఫ్‌ఆర్)
121. ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్, హైదరాబాదు.
122. రాష్ట్ర కళల ప్రదర్శనశాల, బహుళ ప్రయోజనాల సాంస్కృతిక భవన సముదాయం, హైదరాబాదు.
123. ఎఎన్‌జిఆర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాదు.
124. వైఎస్‌ఆర్ హార్టికల్చర్ విశ్వవిద్యాలయం, వెంకటరామన్న గూడెం, పశ్చిమగోదావరి
125. శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం (ఎస్‌విపియు), తిరుపతి.
126. ఎన్‌టిఆర్ హెల్త్ సైన్సు విశ్వవిద్యాలయం (ఎన్‌టిఆర్ యుహెచ్‌ఎస్), విజయవాడ.

127. దామోదర సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం, విశ్వవిద్యాలయం.
128. శ్రీ వేంకటేశ్వర వేదిక విశ్వవిద్యాలయం,తిరుపతి.
129. ఏపి జుడిషియల్ అకాడమి, హైదరాబాదు.
130. భూ ఆక్రమణ ప్రత్యేక కోర్టు (నిషేధం), హైదరాబాదు.
131. ఏపి ఎండోమెంట్స్ ట్రిబ్యునల్, హైదరాబాదు.
132. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, హైదరాబాదు.
133. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కమీషన్, హైదరాబాదు.
134. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్, హైదరాబాదు.
135. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం, హైదరాబాదు.
136. ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ కమీషన్, హైదరాబాదు.
137. లోకాయుక్త సంస్థ, హైదరాబాదు.
138. రాష్ట్ర ఎన్నికల సంఘం, హైదరాబాదు.
139. ఆంధ్రప్రదేశ్ సమాచార కమీషన్, హైదరాబాదు.
140. ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కమీషన్, హైదరాబాదు.
141. ఆంధ్రప్రదేశ్ పరిపాలన ట్రిబ్యునల్, హైదరాబాదు.
142. జాతీయ నిర్మాణ అకాడమీ (ఎన్ఎసి), హైదరాబాదు.

మిస్టర్ స్పీకర్ఃగోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు, from now onwards only single supplementary.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి)ఃఅధ్యక్షా, రాష్ట్ర విభజన అసంబద్ధంగా జరిగిన తరువాత, అనేక సమస్యలు మన రాష్ట్రానికి ఉత్పన్నమైనాయి. ముఖ్యంగా హడావిడిగా విభజన చేసిన పర్యవసానంగా ఉమ్మడి ఆస్తులకు సంబంధించి, ఉమ్మడి సంస్థలకు సంబంధించి స్పష్టమైన విధానం లేకుండా పోవడంతో, ఇవాళ సీమాంధ్రప్రాంతం తీవ్రంగా నష్టపోతోంది. 10 సంవత్సరాలు హైదరాబాదు ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చెప్పబడ్డా కూడా, ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదు మీద సర్వపెత్తనం తమకే ఉందని చెప్పి, ఈ సంస్థలన్నీ తమకే చెందుతాయని ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. 9th Schedule and 10th Schedule లో పేర్కొన్న ఆస్తులు ఇంతవరకు పంపిణీ జరగలేదు. ఉమ్మడి ఆస్తుల్లో కూడా అవతలి ప్రభుత్వం బ్యాంకులలోని ఆస్తుల్ని seize చేయడం, అదేవిధంగా విద్యార్థులకి విద్యావకాశాలను తిరస్కరించడం జరుగుతోంది. Scholarshipల దగ్గరి నుండి మనం చూస్తున్నాం, అనేక సంస్థలను చూస్తున్నాం. రంగా యూనివర్శిటీ దగ్గరి నుండి, పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం దగ్గరి నుండి, అనేక సంస్థల ఏకపక్ష నిర్ణయం వలన ఈరోజు సీమాంధ్రప్రాంతానికి అన్యాయం జరుగుతోంది. అదేవిధంగా NAC సంస్థ ఏదైతే ఉందో, అది ఉమ్మడి ఆస్తి. దాని విభజన జరగలేదు. కానీ, దాన్ని తెలంగాణ ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకుంటున్నారు.

మేము ఒక్కటే అడుగుతున్నాం. 15 నెలల తరువాత కూడా చేయకపోతే, దీని పర్యవసానంగా వేలాదిమంది ఉద్యోగుల భవిష్యత్తు అంధకారమవుతోంది, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు చీకటిమయమవుతోంది. మేము అందుకనే ప్రశ్నిస్తూ ఉన్నాం. కేంద్రం బాధ్యత వహించి వీటిని సరిచేయాలి. గవర్నర్ వ్యవస్థ ద్వారా నడిపేటప్పుడు, Section VIII ని ఎందుకు సక్రమంగా ఉపయోగించడంలేదని మేము అడుగుతున్నాం. ఇది ఉమ్మడి రాజధాని. కానీ ఏకపక్షంగా, రాజధాని తమదేనన్న భావనతో సీమాంధ్రకి తీవ్రంగా అన్యాయం జరిగేలాగా టి.ఆర్.ఎస్. ప్రభుత్వం వ్యవహారం చేస్తూంటే, దానిపైన సరియైన చర్యలు లేవు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా, కేంద్రం స్పందించక పోవడం చాలా దురదృష్టకరం. మేము ఒకటే అడుగుతున్నాం. ఈ సంస్థలన్నీ పనిచేయాల్సిన అవసరముంది. Schedule IX కి సంబంధించి గానీ, Schedule X కి సంబంధించి గానీ, అన్ని ఆస్తుల విభజన జరిగితీరాలి. ఆస్తుల విభజన కూడా ఒక పద్ధతి ప్రకారం కాకుండా అనగా జనాభా ప్రాతిపదికన కాకుండా, కొన్నింటిలో జనాభా ప్రాతిపదికన, కొన్నింటిలో వినియోగం ప్రాతిపదికన, విద్యుచ్ఛక్తికి సంబంధించి వినియోగం ప్రకారం కేటాయింపులు చేసి, ఇవాళ అక్కడ దాదాపుగా 1300 మంది ఉద్యోగుల్ని జీతాలివ్వకుండా బయటకు పంపించేశారు. అనేక పోస్టులలోని సీమాంధ్రవారిని తొలగిస్తూ

ఉన్నారు. విభజన జరగకుండానే ఏవిధంగా తొలగిస్తున్నారని మేము ప్రశ్నిస్తూ ఉంటే దానికి సమాధానం రావడం లేదు. అందుకనే మేము కోరేదేమంటే ఈ రాష్ట్ర విభజన జరిగినప్పుడు మీరు తొందరపాటుగా చేసిన ఈ నిర్ణయాల ఫలితంగా సీమాంధ్ర తీవ్రంగా నష్టపోతోంది. ఇవాళ ఆత్మహత్యలకు గురవుతున్న విషయం మీరు గమనంలోకి తీసుకోవలసిన అవసరమున్నది. మనకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్ విధానంలో వచ్చిన లోటుపాట్లు సరిచేయటానికి అవసరమైన రాజ్యాంగ సవరణ చేయనందువల్ల, అనేక మందికి స్థానికత లభించనందువల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఏలూరులో జరిగిన సంఘటన అదే. మన భవిష్యత్తు ఏమవుతుందో, మన బిడ్డల భవిష్యత్తు ఏమౌతుందన్న బాధతో వాళ్ళు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తోంది. అందుకనే నేను కోరుతున్నదేమంటే మనం ఈ సభ ద్వారా కేంద్రప్రభుత్వాన్నికోరవలసిందేమంటే అవన్నీ మీ పరిధిలో సత్వరం చేయాల్సిన అవసరముంది. మీనమేషాలు లెక్కిస్తూ కూర్చుంటే, ఇక్కడ తీవ్రమైన నష్టం జరుగుతుంది. మా బిడ్డల భవిష్యత్తు అంధకారమవుతుంది, వెనకబడ్డ ప్రాంతాల్లోని బిడ్డలు అన్యాయమైపోయే పరిస్థితి వస్తుంది కనుకనే మేము స్పష్టంగా చెప్తున్నాం. మీరు త్వరగా ఆస్తులు, హక్కులు పంపిణీ చేయడమే కాకుండా 10 సంవత్సరాలు మీరు ఉమ్మడి రాజధాని అని చెప్పారు. దానిలో ఉమ్మడిగా ఉన్న ఆస్తులేమిటన్నది విభజించాల్సిన అవసరముంది. ఎందుకంటే ఆఖరికి మన కరెంటు బిల్లులు కూడా ఆపే పరిస్థితి వస్తుంది. మన కార్యాలయాలను ఖాళీ చేయించే పరిస్థితి వస్తుంది. టూరిజంశాఖలో ఏం జరిగిందో మీరు చూశారు. మన సెక్రటరీని లోపలికి పోనీయకుండా బయటకు పంపించేశారు. ఇవాళ ఏకపక్షంగా తీవ్రమైన అన్యాయం జరుగుతుంది. కనుకనే మేము ప్రశ్నిస్తున్నాం. దీనిమీద సత్వరం నిర్ణయం జరగాల్సిన అవసరముంది. ఇంకా చట్టంలో చెప్పబడిన 37 సంస్థలున్నాయి. 37 సంస్థల విషయంలో కూడా నిర్ణయం జరగాల్సిన అవసరముంది. అందుకనే నేను మీ ద్వారా మంత్రిగారిని కోరేది, మనమందరం కూడా రాజకీయాలకు అతీతంగా ప్రతిపక్షంతో సహా వ్యవహరించాల్సిన అవసరముంది. లేకపోతే సీమాంధ్రకు అన్యాయం జరుగుతోంది, ఇది 10 సంవత్సరాలపాటు ఉమ్మడి రాజధాని, హైదరాబాద్‌లో స్వేచ్ఛగా జీవించే హక్కు మనకుంది. ఈ హక్కు పోతుందనే భావనలో ప్రజలున్నారు.

5/10-00 AM

దయచేసి దీనిని సరిచేయాల్సిన బాధ్యత కేంద్రప్రభుత్వంపై ఉంది. కాని మాకు ప్రమేయం లేదు, రాష్ట్రాల హక్కుల గురించి మేము జోక్యం చేసుకోమంటున్నారు. కాని సీమాంధ్ర ప్రత్యేకమైన పరిస్థితులలో ఉంది. అటువంటి పరిస్థితులలో ఉన్నప్పుడు మీ జోక్యం తప్పనిసరి. ఉమ్మడి ఆస్తులు, ఉద్యోగుల పంపిణీ విభజన సరిగా జరగలేదు. అసంబద్ధ విధానంతో కొనసాగడం దురదృష్టకరం. మీ ద్వారా మంత్రి గారిని కోరేది ఏమంటే దీనిపై ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలోని సీమాంధ్ర ప్రజల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. హైదరాబాదులో పది సంవత్సరాలపాటు సీమాంధ్ర ప్రజల హక్కులను ఏ

విధంగా కాపాడుతారో, దానిపై ఏ విధంగా చర్యలు తీసుకుంటారో కేంద్రానికి తెలియజేయాల్సిన బాధ్యత ఉందని నేను తెలియజేస్తున్నారు.

శ్రీ కాకాని గోవర్ధన్‌రెడ్డి : అధ్యక్షా, ఈరోజు పునర్‌వ్యవస్థీకరణ చట్టంలో 9, 10 షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల వివరాలు దాదాపుగా 142 సంస్థలు ఉన్నట్లుగా మంత్రిగారు తెలియజేయడం జరిగింది. ప్రధానంగా మిగతా అన్ని సంస్థలతోపాటు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీ, తెలుగు అకాడమీలు విద్యార్థులకు సంబంధించినవి. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి దాదాపు 3,50,000 విద్యార్థులు అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో renewal అయితే వారి నుండి ఫీజు కూడా కట్టించుకొనే పరిస్థితి లేదు. దీనివల్ల కోర్సు పూర్తి చేయడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. స్టడీ సెంటర్ల పేర్లను కూడా వెబ్‌సైట్ నుంచి తొలగించడం జరిగింది. 18 సంవత్సరాలు దాటిన వారు డిగ్రీ రాయడానికి అర్హత కలిగి ఉంటే ఏప్రిల్ 12వ తేదీ దానికి సంబంధించి entrance test పెడితే ఇంతవరకు ఫలితాలు ప్రకటించకుండా పెండింగ్‌లో ఉంచారు. మాకున్న సమాచారం ప్రకారం రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్లు వరకు నిధులు ఉన్నాయి. చివరిసారిగా కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేవలం రూ.14 కోట్లు ఉమ్మడి రాష్ట్రానికి ఇస్తే దాదాపు వారి జీతభత్యాలకు సరిపోయింది. ఇప్పటికే జులై నెలకు సంబంధించి time scale employees కు జీతాలు ఇవ్వలేదు. ఆగస్టు నెలకు సంబంధించి permanent staff కు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. తెలుగు విశ్వవిద్యాలయంలో 200 మంది ఉద్యోగులు ఉంటే కూచిపూడిలో, రాజమండ్రిలో, శ్రీశైలంలో దానికి సంబంధించి మూడు సెంటర్లలో 60 మందికి జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. అదేవిధంగా తెలుగు అకాడమీలో కూడా అదే పరిస్థితి నెలకొంది. ఉద్యోగస్తులు అందోళన చెందుతూ వీధిలో పడతామన్న ఆలోచనలో ఉన్నారు. గవర్నర్, ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శిని విద్యార్థులు కలవడం జరిగింది. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ సిబ్బందికి సంబంధించిన కేసును కోర్టు సుమోటోగా స్వీకరించింది. అలాగే తెలుగు విశ్వవిద్యాలయానికి సంబంధించి కూడా ఒక పిటీషన్ ఫైల్ చేయడం జరిగింది.

(బెల్)

కనుక వీలైనంత త్వరగా వీటికి సంబంధించి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : జయనాగేశ్వర రెడ్డి గారూ.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు) : అధ్యక్షా, 9, 10వ షెడ్యూళ్ళలో పేర్కొన్న సంస్థల గురించి ఆస్తుల ప్రకారం, అప్పుల ప్రకారం పంపకాలు చేశారని చెప్పడం జరిగింది.

ఇందులో ముఖ్యంగా గౌరవ సభ్యులు శ్రీ బుచ్చయ్య చౌదరి గారు చెప్పిన విధంగా NAC సంస్థ వెనకాల విశేష కృషి నారా చంద్రబాబునాయుడు గారిదే. ఆ సంస్థ తరఫు నుంచి నా నియోజకవర్గం ఎమ్మిగనూరులో skilled development తో ఉపయోగాలు ఉండే విధంగా మా ప్రాంతంలోనున్న చేనేతకారులకు గాని, విద్యార్థులకు skilled development programmes పెట్టాలన్నా ఇంతవరకు దిశ, దశ, నిర్మాణం కూడా లేదు. నేను మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరేదేమంటే పది సంవత్సరాలుగా, ఉమ్మడి రాజధానిగా రెండు తెలుగు రాష్ట్రాలకు వాటి ఉపయోగాలు అందరికీ అందేవిధంగా చేయాల్సిన కార్యక్రమంపై ఒత్తిడి పెంచాల్సిందిగా కోరుతున్నాను. 142 సంస్థల విభజనపై తగిన చర్యలు తీసుకొని అతి త్వరగా విద్యార్థులకు గాని, మా ప్రాంత బిడ్డలకు గాని అందరికీ వినియోగంలోకి వచ్చే విధంగా చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ः మంత్రి గారూ.

శ్రీ యనమల రామకృష్ణుడు ः అధ్యక్షా, ఈ పునర్‌వ్యవస్థీకరణ చట్టం అనేది చాలా hurry burry గా డ్రాఫ్ట్ చేయడమే కాకుండా, బిల్లులో ఎవరి participation లేకుండా చేసిన సందర్భంలో బిల్లులో చాలా లోపాలు చోటు చేసుకున్నాయి. వాటితోపాటు 9, 10వ షెడ్యూల్‌లో ఉండే వాటిలో చాలా సమస్యలు ఉన్నాయి మరియు కొన్ని అంశాలు సరిగా లేవు, కొన్ని vague గా provisions ఉన్నాయి. వీటన్నింటినీ set right చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం. రెండు మూడు రకాలుగా చేసుకోడానికి మనకు అవకాశం ఉంది. గౌరవసభ్యులందరూ చెప్పిన విషయాలు ఇంచుమించు కరెక్ట్. 9, 10వ షెడ్యూల్‌లో ఏవైనా వివాదాలు వచ్చినపుడు రెండు ప్రభుత్వాలు కూర్చొని mutual agreement ద్వారా సరి చేసుకోవాల్సిన బాధ్యత ఉంది. అయితే మేము తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడినా కూడా వారు ముందుకు రాకపోవడం వల్ల చాలా అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఉదాహరణకు అంబేడ్కర్ యూనివర్శిటీ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ విధంగా కొన్ని అంశాలపై సుప్రీం కోర్టుకు వెళ్ళాం. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వానికి కొన్ని రిక్వెస్ట్ చేశాం.

కనుక విభజన చట్టంలో ఉన్న వివిధ లోపాల వల్ల మనకు clarity లేకపోవడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరుగుతూనే ఉంది. అందుచేత ఉద్యోగుల విభజనలో గాని, de-merger చేయడంలో గాని, company's assets and liabilities లో గాని clarity రావాలి. అదేవిధంగా ఉద్యోగుల విభజన తొందరగా చేయాలని, assets and liabilitiesని కూడా త్వరగా విభజించమని షీలాభిడే కమిటీని రిక్వెస్ట్ చేశాం. ఇప్పుడున్న provisions, system ను చూస్తే ఆంధ్రప్రదేశ్‌కు ఎక్కువగా అన్యాయం జరుగేటట్లుగా ఉంది. Mutual agreement కు తెలంగాణ ప్రభుత్వం అంగీకరించడం లేదు. అందుచేత, కేంద్రప్రభుత్వం రెండు ప్రభుత్వాలను కూర్చోబెట్టి అపరిష్కృతంగా ఉన్న అంశాలను పరిష్కరించవలసిన అవసరం ఉంది. దాని గురించి

ప్రయత్నాలు జరుగుతున్నాయి. Section 8 is a separate one. ఈ సెక్షన్ 8 గవర్నర్ లా అండ్ ఆర్డర్‌కు సంబంధించినది. ఆ అంశం విభజన చట్టానికి సంబంధించినది కాదు అధ్యక్షా.

MR.SPEAKER: Question No.1446, Minister for Social Welfare.

ప్రశ్న నెం.1446 (25)

సర్వశ్రీ / శ్రీమతి

డా.డోల శ్రీబాల వీరాంజనేయస్వామి, కొత్తపల్లి శామ్యూల్ జవహర్, తంగిరాల సౌమ్య, ముప్పిడి వెంకటేశ్వర రావు, మోడియ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ మరియు సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాः

ఎ) ఎస్‌సి కార్పొరేషన్ గత పది సంవత్సరాలలో రాష్ట్రంలోని నిరుద్యోగ ఎస్‌సి యువత అవసరాలను తీర్చడం లేదనే విషయం వాస్తవమేనా ;

బి) అయితే అందుకు గల కారణాలు ఏమిటి?

సి) గత సంవత్సర కాలంలో ఎస్‌సి యువత ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ రావెల కిశోర్ బాబు (సాంఘిక సంక్షేమ మరియు సాధికారత శాఖ మంత్రి) ः

ఎ) లేదండి, గత పది సంవత్సరాల కాలంలో రూ.1084.15 కోట్లు వ్యయంతో 5,81,294 మంది లబ్ధిదారులకు కార్పొరేషన్ సహాయం అందించింది. సంవత్సరం వారిగా వివరాలను అనుబంధంలో చూపడమయింది.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014-15 సంవత్సరానికి షెడ్యూలు కులాల కార్యాచరణ ప్రణాళికను ఆమోదించి, రూ.430.31 కోట్ల సబ్సిడీ వ్యయంతో 53,158 మంది లబ్దిదారులకు సహాయం చేయాలని ఎపిఎస్‌సిసిఎఫ్‌సి లిమిటెడ్‌ని ఆదేశించింది. రాష్ట్రంలో గత సంవత్సరకాలంలో రూ.553.77 కోట్ల వ్యయంతో 47,913 మంది లబ్దిదారులకు మంజూరును ఇవ్వడమయింది.

76,426 మంది ఎస్‌సి లబ్దిదారులకు సహాయం చేయడం కోసం రూ.1001.06 కోట్ల వ్యయంతో 2015-16 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళికను ఆమోదించడమయింది.

పై సంస్థల నుండి 4506 మంది లబ్దిదారుల సహాయం కోసం రూ.31.84 కోట్ల రుణ మొత్తంతో 2015-16 సంవత్సర కాలంలో కార్పొరేషన్ ఎన్‌ఎస్‌ఎఫ్‌డిసి మరియు ఎన్‌ఎస్‌కెఎఫ్‌డిసి పథకాలను పునరుద్ధరించింది.

భూమిని అందించడం కోసం రూ.419.40 కోట్ల వ్యయంతో 8388 ఎస్‌సి కుటుంబాల ప్రయోజనం కోసం భూమి కొనుగోలు పథకానికి ప్రణాళిక రూపొందించడమయింది.

"చంద్రన్న చేయూత" అని పిలిచే నైపుణ్య అభివృద్ధి కార్యక్రమం క్రింద పారిశ్రామికరంగంలోని 10,000 మంది ఎస్‌సి నిరుద్యోగ యువతకు శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించడమయింది.

ఎస్‌సి కుటుంబాల ప్రయోజనం కోసం కూరగాయల సాగు కోసం వృక్ష సంరక్షణ శాల అని పిలిచే ఒక నూతన పథకాన్ని ప్రవేశ పెట్టడమయింది.

మైనర్ ఇరిగేషన్ క్రింద, 5,848 మంది లబ్దిదారులకు లబ్దిచేకురేలా 7,529 ఎకరాలను సాగునీటి సామర్థ్యాన్ని కల్పించడం కోసం రూ.32.35 కోట్ల వ్యయంతో ప్రణాళికలో ప్రతిపాదించడమయింది.

శాసనసభ ప్రశ్న నెం..1446 కి అనుబంధం

2004-05 నుండి 2013-14 సంవత్సరానికి సాధించినది సంవత్సరం వారీగా

(రూ. లక్షలలో)

వరుస సంఖ్య	సంవత్సరం	సాధించినది	
		భౌతిక	ఆర్థిక
1	2004 - 05	72131	9783.92
2	2005 - 06	81618	10588.39
3	2006 - 07	109075	14035.51
4	2007 - 08	103887	11753.63
5	2008 - 09	35562	9048.79
6	2009 - 10	101592	15239.55
7	2010 - 11	17735	6679.24
8	2011 - 12	25132	11354.27
9	2012 - 13	30875	17959.63
10	2013 - 14	3687	1972.09
మొత్తం		**581294**	**108415.02**

గత సంవత్సరం (2014-15) లో సాధించినది

(రూ. లక్షలలో)

వరుస సంఖ్య	జిల్లా	లక్ష్యాలు		సాధించినది (మంజూరు చేసినది)		
		లబ్దాదారుల సంఖ్య	మొత్తం వ్యయం	లబ్దిదారుల సంఖ్య	మొత్తం వ్యయం	సబ్సిడీ
1	2	3	4	5	6	7
1	శ్రీకాకుళం	1776	1820.92	1679	2174.04	1158.04
2	విజయనగరం	1657	1695.89	1481	1912.80	1025.12
3	విశాఖపట్టణం	2239	2140.17	1517	2191.19	1111.45
4	తూర్పు గోదావరి	9133	6122.70	4604	5956.95	3184.65
5	పశ్చిమగోదావరి	5955	4625.52	2698	3162.85	1739.82
6	కృష్ణా	7833	7234.61	6284	6815.47	3804.14
7	గుంటూరు	8673	8295.49	7234	7826.21	4423.80
8	ప్రకాశం	6010	4915.97	3749	4200.95	2391.94
9	నెల్లూరు	6714	5852.89	4248	4813.65	2749.29
10	కర్నూలు	6239	5519.63	4138	5122.18	2692.58
11	కడప	3686	3445.12	2822	2935.26	1651.73
12	అనంతపురము	4836	4827.06	4336	4663.07	2689.98
13	చిత్తూరు	7245	5229.50	3123	3602.07	1988.28
మొత్తం		71,996	61725.47	47913	55376.68	30610.83

రావెల కిషోర్ బాబు

సాంఘీక సంక్షేమ & సాధికారత, గిరిజన సంక్షేమ సాధికారత శాఖ మంత్రి

శ్రీ రావెల కిశోర్ బాబు (సాంఘిక సంక్షేమ మరియు సాధికారత శాఖ మంత్రి) : అధ్యక్షా, (అ) విభాగానికి సమాధానం, గత పది సంవత్సరాల కాలంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు Scheduled Caste un-employees ఎవరైతే ఉన్నారో, వారి అవసరాలు తీర్చడంలో పూర్తిగా విజయవంతం కాలేదు. తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, దాదాపు మూసివేయబడిన ఎస్సీ కార్పోరేషన్‌ను తిరిగి పునరుద్ధరింపచేసి, విధివిధానాలు మార్చి, కొత్త నిధులను సమకూర్చి నిరుద్యోగులు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుంది. 2014-15వ సంవత్సరంలో రూ.430 కోట్లతో 53,158 మంది లబ్దదారులకు లోన్ సదుపాయాలు, సబ్సిడీలు అందించడం జరిగింది. గత సంవత్సరకాలంలో రూ.553.77 కోట్ల వ్యయంతో 47,913 మంది లబ్దిదారులకు అందించడం జరిగింది. ఈ సంవత్సరానికి రికార్డ్ స్థాయిలో రూ.1001.06 కోట్లు 76,426 మంది ఎస్సీ లబ్దిదారులకు ఇస్తున్నాం. ఇది ఎస్సీ కార్పోరేషన్ చరిత్రలో ఒక నూతన అధ్యాయం.

ఎస్సీ కార్పోరేషన్ 1974-1975లో స్థాపించారు. సంవత్సరానికి సరాసరిగా చూసుకుంటే కేవలం రూ.65 కోట్లు మాత్రమే disbursement అయ్యింది. కాని ఈ సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం, మా ప్రభుత్వం చూపిస్తున్న శ్రద్ధ వల్ల గాని, రూ.1,000 కోట్లు మొట్టమొదటగా ఒకే సంవత్సరం లోన్ ద్వారా, సబ్సిడీ ద్వారా NSFDC, NSKFDC 76,000 మంది లబ్దిదారులకు ఇవ్వడం అనేది చారిత్రాత్మక అంశం.

అంతే కాకుండా, land purchasing scheme గతంలో విఫలమయింది. ప్రస్తుతం నూతన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. దానిని SERP ద్వారా Sreenidhi bank కు tie-up చేసి రూ.419.40 కోట్లతో 8,388 ఎస్సీ కుటుంబాలకు pilot basis పై భూమి కొనుగోలు పథకం అమలు చేస్తున్నాం.

అంతే కాకుండా, 'చంద్రన్న చేయూత' అనే కొత్త కార్యక్రమాన్ని తీసుకున్నాం. ఏస్సీ నిరుద్యోగ యువతీ యువకులు, డిగ్రీలు పూర్తి చేసి ఖాళీగా ఉండి నిరుద్యోగులుగా ఉన్నారో వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి, నూతన నైపుణ్యాలను నేర్పడానికి, తద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందింపచేయడానికి, వారికి ఉద్యోగ అవకాశాలు పెంచడానికి ఈ skill development కార్యక్రమం ప్రధాన లక్ష్యం. లక్ష మంది ఎస్సీ నిరుద్యోగులకు నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించడమయింది.

(బెల్)

ఈవిధంగా నిర్వీర్యం అయిన ఎస్సీ కార్పొరేషన్‌ను మరలా పునరుద్ధరింపచేసి, పెద్దఎత్తున నిధులు సమకూర్చి దళితుల మరియు దళిత నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నాం.

6/10-10 AM

డా.డిఎస్.బాల వీరాంజనేయ స్వామిః నమస్తే అధ్యక్షా, ఈ రోజు గత 10 సంవత్సరాల కాలంలో ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం అయినా మాట వాస్తవమేనా అంటే మంత్రిగారు అంగీకరించారు. కానీ అది నిర్వీర్యం కావ్వడానికి కారణాలు ఏమంటే మంత్రిగారు తెలియజేయలేదు. కానీ సంతోషకరమైన విషయం ఏమంటే ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధి చేకూర్చడానికి రూ.1000కోట్లు మనం ఖర్చుచేస్తున్నట్లు తెలియజేశారు. దళితులకు వారసులమని చెప్పుకుంటూ, దళితులని మోసగిస్తూ, దళితుల సంక్షేమం కోసం వస్తున్నామని చెప్పి 2004వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన ఆనాటి ముఖ్యమంత్రిగారు కావచ్చు, గత పది సంవత్సరాలలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాలు దళితుల ఓట్ల మీద, దళితులని మోసం చేస్తూ సంవత్సరానికి రూ.65కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిన కారణాలను మంత్రిగారు వివరంగా తెలియజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా మనకి ఈరోజు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇస్తున్నప్పటికీ గత ప్రభుత్వంలో కొన్ని సంప్రదాయాలు సూచించారు. బినామీల పేర్లతో దళితులకి చెందకుండా రుణాలను స్వాహా పరచుకోవడం గత ప్రభుత్వంలో జరిగింది. ఈ విషయాలన్నీ గౌరవ మంత్రిగారు దృష్టికి వచ్చాయా? లేదా అని అడుగుతున్నాను. ఇదే పరిస్థితి ఇప్పటికీ కూడా బ్యాంకర్స్ ద్వారా ఈ ఆధిపత్యం ఎస్సీ లబ్ధిదారులకు పొందకుండా జరుగుతోంది. బ్యాంకర్స్ కూడా గ్యారెంటీ లేనిదే మీకు లోన్లు ఇచ్చే పరిస్థితి లేదని, వాళ్లను తిరస్కరిస్తున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మన ప్రభుత్వం పేదరికం లేని సమాజం చూడాలని ఉద్దేశంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మనకి నిధులు మంజూరు చేస్తూ, అదేవిధంగా వాళ్లకి యూనిట్‌లను ఇస్తూ, చంద్రన్న చేయూత ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ పథకాలు చేపట్టడం కూడా చాల సంతోషకరం. అయితే దళితులకి ఎవరైతే లోన్లు తీసుకుంటున్నారో వాళ్లకి కావలసినటువంటి బ్యాంక్ గ్యారెంటీ వాళ్ల దగ్గర లేదు కాబట్టి, ఈ విషయంలో ఏదైతే యూనిట్‌ని ఇస్తున్నారో, ఆ యూనిట్‌నే గ్యారెంటీగా తీసుకుని వాళ్లకి నేరుగా సబ్సిడీ అందించే విధంగా, వాళ్లని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. (బెల్)

ఇంకొక విషయం అధ్యక్షా, ఈ రోజు మనం కొన్ని చోట్ల చూస్తున్నాం. కొన్ని బ్యాంకర్లు దళితులని దగా చేస్తున్నాయి. ఇవి గత ప్రభుత్వ సంప్రదాయాలు. వాళ్లు ఏం చేస్తున్నారంటే డైరక్ట్‌గా సబ్సిడీని వాళ్ల ఖాతాలోకి జమ చేస్తున్నారు. మిగిలిన డబ్బులని వాళ్ల డిపాజిట్‌గా స్వీకరిస్తున్నారు. ఈ పరిస్థితులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం కఠినంగా తీసుకుని సబ్సిడీతో సహా, మొత్తం యూనిట్‌ని ప్రభుత్వం యొక్క గ్యారెంటీగా

తీసుకుని మొత్తం అమౌంట్‌ను దళితులకి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజున మన ప్రభుత్వం పేదరికం లేని సమాజం చూడడం కోసం, దళితుల కోసం, యువత కోసం ఎన్టీఆర్ విద్యానిధి పథకం కానీ, డా.బి.ఆర్.అంబేద్కర్ ఓవర్‌సీస్ పథకం ద్వారా ఇంకా 10 దేశాలకు విస్తరించడం కూడా చాలా సంతోషించదగిన విషయం. (బెల్) అయినప్పటికీ కూడా మన...

MR.SPEAKER: Yes, please conclude.

డా.డిఎస్.బాల వీరాంజనేయ స్వామిః దళితులకు చాలా విషయాలు మనం పారిశ్రామిక విధానంలో చేస్తున్నప్పటికీ కూడా వారికి సరైన అవగాహన లేనందువల్ల ఆ యూనిట్‌లు మూతపడుతున్న సందర్భాలు ఉన్నాయి. చంద్రన్న చేయూత పథకం ద్వారా లబ్ధిదారులందరికీ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇచ్చి, ఆ యూనిట్‌లు సక్రమంగా కొనసాగించినపుడు మాత్రమే ఈ పేదరికం లేని సమాజం మనం చూడడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తూ (బెల్) మనకి ఈ సంవత్సరంలో లబ్ధిపొందిన వారి వివరాలను కూడా మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ఃతంగిరాల సౌమ్య గారూ

శ్రీమతి తంగిరాల సౌమ్యఃధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు రూ.5000కోట్లు విడుదల చేసినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గతంలో జరిగినట్లు ఈ నిధులు దుర్వినియోగం కాకుండా ఉండడానికి ప్రత్యేక చర్యలు చేపట్టవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. యువత కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ మేము గ్రామ పర్యటన చేపట్టినపుడు, అవి ఇంకా యువతకు చేరుకోవలసిన స్థానంలో చేరుకోవడం లేదు. వీటికి విస్తృత ప్రచారం కల్పించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే అంబేడ్కర్ విద్యానిధి కింద దాదాపు రూ.15 లక్షలు ఇస్తున్నారు. దీనిని ఇంకా improve చేసే యోచన ఏదైనా ఉందా? అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ఃమినిస్టర్ గారూ

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

శ్రీ రావెల కిషోర్‌బాబుః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు స్వామిగారు, గౌరవ శాసనసభ్యురాలు సౌమ్యగారు ఇద్దరూ అడిగినటువంటి స్వల్ప ప్రశ్నకి సమాధానంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాకముందు ఎందుకు ఎస్సీ కార్పోరేషన్ నిర్వీర్యం చేశారు? కారణాలేమిటి? అని అడగడం జరిగింది.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Be brief please.

శ్రీ రావెల కిషోర్‌బాబుః బ్రీఫ్‌గా చెబుతాను అధ్యక్షా...

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, వాస్తవాలు ఉలిక్కిపడుతున్నాయి. భుజాలు తడుముకోవద్దు దయచేసి (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి)

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

దయచేసి భుజాలు తడుముకోవద్దు. మేము మీ పేరు ఎత్తలేదు. దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నాడట అట్లా ఉంది నీ సంగతి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

MR.SPEAKER: Yes, please.

శ్రీ రావెల కిషోర్‌బాబుః నేను వాస్తవాలు చెబుతా. యదార్థవాది లోక విరోధి. వాస్తవాలు చేదుగా ఉంటాయి.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు....)

MR.SPEAKER: Minister Garu, please address the Chair.

శ్రీ రావెల కిషోర్‌బాబుః మీరు అవునన్నా, కాదన్నా అది వాస్తవమే.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు....)

MR.SPEAKER: Please be seated.

శ్రీ రావెల కిషోర్‌బాబుః 2008వ సంవత్సరంలో మీరు ఎవరైతే మహనీయుడు అంటున్నారో, ఎవరి ఫొటో ఈ అసెంబ్లీలో పెట్టాలంటున్నారో, ఆ మహానుభావుడే ఎస్సీ కార్పోరేషన్‌ను మూసివేశాడు అధ్యక్షా.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం కొనసాగింపు మరియు షేమ్ షేమ్ అని అధికారపక్షసభ్యులచే నినాదాలు)

అంతేకాదు అధ్యక్షా, కేంద్రం నుంచి National Schedule Caste Finance Corporation ద్వారా ...

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు....)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ రావెల కిషోర్‌బాబుః National Safai Karmacharis Finance Corporation ద్వారా వచ్చే లోన్స్ కూడా వాళ్ల నాయకుడు రాకుండా చేసి దళితులను దగా చేశాడు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారు. ఇప్పుడు ఆయన ఫొటో పెట్టమంటున్నారు. ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు.

MR.SPEAKER: Please confine yourself to the answer.

శ్రీ రావెల కిషోర్‌బాబుః ఆ తరువాత ఎస్‌సి కార్పోరేషన్ మొత్తాన్ని నిర్వీర్యం చేసి, ఎస్సీ, ఎస్టీ నిధులన్నింటినీ దారి మళ్లించి ORR కి ఇచ్చి, జలయజ్ఞానికి ఇచ్చి, హుస్సేన్‌సాగర్ ప్రక్షాళనకి ఇచ్చి రూ.45,000కోట్లు ఎస్సీ నిధులను దారి మళ్లించినటువంటి ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది, రాజశేఖర్‌రెడ్డిగారిది. ఇది వాస్తవం. ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు...

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు.....)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

శ్రీ రావెల కిషోర్‌బాబుః దళితులపట్ల చిత్తశుద్ధితోటి, దళితులపట్ల అంకితభావంతోటి ఎస్సీ కార్పోరేషన్‌ని మొత్తం ప్రక్షాళన చేసి, మూసివేయబడిన ఎస్సీ కార్పోరేషన్ మళ్లీ

పునరుద్ధరింపజేసి పెద్దఎత్తున నిధులు సమకూర్చి కొత్త, కొత్త పథకాలను తీసుకువచ్చి ఇవ్వాళ అమలు చేస్తున్నాం అధ్యక్షా. ఇది భారతదేశంలోనే ఏ రాష్ట్రం కూడా, ఏ ముఖ్యమంత్రి గారు కూడా ప్రవేశపెట్టనటువంటి పథకాలను ఇవ్వాళ ప్రవేశపెడుతున్నామంటే ఇది ఒక చరిత్ర అధ్యక్షా. దీనిని దయచేసి ప్రతిపక్షం కూడా గమనించాలని కోరుకుంటున్నాం. చాలామంది ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులు డిగ్రీలు తీసుకుని గవర్నమెంటు ఉద్యోగాలు క్రమేణా తగ్గుతూ, ప్రైవేటు ఉద్యోగాలు పెద్ద ఎత్తున వస్తున్నటువంటి ఈ సమయంలో, ప్రైవేటు ఉద్యోగాలకు కూడా వీళ్లని అర్హులను చెయ్యడానికి, వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే విధంగా స్వయం ఉపాధి పథకాలని కలుగజేయడానికి కొత్త పథకాలను తీసుకువస్తున్నాం. Entrepreneur Development Programme తీసుకువస్తున్నాం. నిరుద్యోగ యువతీయువకులు ఎవరైతే పరిశ్రమలు పెట్టాలనుకుంటున్నారో, వాళ్లకు NSME లో ట్రైనింగ్ ఇచ్చి వాళ్ల చేత పరిశ్రమలు పెట్టిస్తాం. ఎవరైతే కాంట్రాక్టర్లు అవుదామనుకుంటున్నారో, వారి కోసం కాంట్రాక్టర్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామని National Academy of Construction లో తీసుకుని వాళ్లని కాంట్రాక్టర్లుగా నిలబెడతాం. అంతేకాకుండా వాళ్లకి స్కిల్ అప్‌గ్రేడ్ చెయ్యడానికి ఒక కొత్త పథకాన్ని తీసుకువచ్చాం. ఇవ్వాళ 28 యూత్ ట్రైనింగ్ సెంటర్స్ 7లక్షల చ.అ. లలో కట్టాం. ఈ 7 లక్షల చ.అ. లలో లక్షమందికి పైగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ యువతీ, యువకులకి స్కిల్స్ అప్‌గ్రేడ్ చెయ్యడానికి Skill Development Corporation ద్వారా, చంద్రన్న చేయూత ద్వారా పెద్దఎత్తున ఒక పథకాన్ని తీసుకువచ్చాం. అంతేకాకుండా సౌమ్యగారు మాట్లాడుతూ అంబేద్కర్ ఓవర్‌సీస్ పథకం అనేది ... దయచేసి చెపులుంటే వినండి(ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)

(ప్రతిపక్ష సభ్యులచేఅంతరాయం)

భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా ప్రవేశపెట్టనటువంటి పథకం ఇది.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

ఇవ్వాళ 86 మంది దళిత యువతీ, యువకులని విదేశాలకు పంపించినటువంటి ఘనత మా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి దక్కుతుంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా హర్షాతిరేకాలు వ్యక్తపరిచారు)

ఇది ఒక రికార్డు అధ్యక్షా, ఇవ్వాళ భారతదేశంలో అన్నీ రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయి. ఏవిధంగా తెలుగుదేశం పార్టీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 86 మందిని విదేశాలకు పంపించగలిగిందని కేంద్ర ప్రభుత్వం నుంచి మాకు ఎంక్వైరీలు వస్తున్నాయి.

ఆనాడు సాహు మహరాజ్ అంబేడ్కర్‌ని విద్యకోసం విదేశాలకు పంపించినందువల్ల ఆయన విదేశాల్లో విద్యనభ్యసించి వచ్చిన తరువాత, దళితుల కోసం పెద్దయెత్తున ఉద్యమాలు చేసి దళితులను విముక్తులను చేశారు. ఆనాటి సాహు మహరాజ్ లాగా మా గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఇవ్వాళ దళితుల కోసం పెద్దయెత్తున అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకాన్ని తీసుకొచ్చారు. ఆ పథకానికి రూ.పది లక్షలు చాలవేమో అని గౌ.సభ్యులు సౌమ్యంగారన్నారు. తప్పకుండా వారు చెప్పినట్లుగా ఆ పథకానికి రూ.పది లక్షల నుంచి రూ.15 లక్షలకు పెంచడానికి గల అవకాశాలను పరిశీలిస్తాం. ఈ సంవత్సరం 200 మంది ఎస్సీ విద్యార్థినీ విద్యార్థులను అమెరికా, ఆస్ట్రేలియా, రష్యా, కజకిస్తాన్, జపాన్, సింగపూర్ మలేషియా దేశాలకు పంపించడానికి సిద్ధం చేశాం. ఇది ఒక చరిత్ర. దీనిని మీరు కూడా సద్వినియోగమయ్యేలా చేయాలని కోరుతున్నాను. సభ్యులు ఇవ్వాళ స్వామి గారు బ్యాంకులు దగా చేస్తున్నాయన్న విషయాన్ని, బ్యాంకు గ్యారంటీల గురించి ప్రస్తావించారు. వాటి గురించి పరిశీలించడానికి ఈ మధ్యనే ఒక వర్క్‌షాపును నిర్వహించడం జరిగింది. ఏదైతే అవినీతి వ్యవస్థ గత కాంగ్రెస్ పరిపాలనలో, రాజశేఖర రెడ్డి గారి పరిపాలనలో వేళ్లూనుకుపోయిందో అది అన్ని వ్యవస్థలతోపాటు ఎస్సీ కార్పోరేషన్‌లో కూడా ప్రవేశించింది. దానిని ప్రక్షాళన చేసి ఒక నూతన విధానం తీసుకొచ్చి బ్యాంకు గ్యారంటీ లేకుండా ప్రభుత్వమే గ్యారంటీ ఇచ్చి మొత్తం ఎస్సీ నిరుద్యోగులెవరైతే ఉన్నారో వాళ్లందరూ వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. గతంలో దళితులను ఓటు బ్యాంకుగా ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే, కాంగ్రెస్ ప్రభుత్వాలు చూశాయి. కాని మేం మాత్రం వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడడానికి వాళ్ల ఆత్మ విశ్వాసాన్ని పెంచడానికి, వాళ్ల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడానికి, వాళ్లు కూడా ఇతర సామాజిక వర్గాలతో సమానంగా నిలబడడానికి అనేక పథకాలు తీసుకొస్తున్నాం. ఆ పథకాలన్నిటికీ ఇవ్వాళ భారతదేశవ్యాప్తంగా ప్రచారం జరుగుతోంది. అన్ని రాష్ట్రాల వారు కూడా ఈ పథకాలను అమలు చేయడానికి ముందుకొస్తున్నారు. ఇది ఒక చరిత్ర. దీన్ని బట్టి మా ప్రభుత్వానికి దళితుల అభివృద్ధి, సంక్షేమం, ప్రగతి పట్ల ఉన్న చిత్తశుద్ధికి అంకితభావానికి నూటికి నూరుశాతం కట్టుబడి ఉన్నామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారూ, మీకు ఒక సూచన ఏమంటే దళిత యువత అభివృద్ధికి సంబంధించి కేంద్రం నుంచి, రాష్ట్రం నుంచి అలొకేషన్స్ బాగానే ఉన్నాయి. మీరు కూడా వాళ్లకు హెల్ప్ చేస్తున్నారు. అలొకేషన్స్ ఇస్తున్నారు. కాని వాళ్లు బ్యాంకుల దగ్గరకెళ్లినప్పుడు సెక్యూరిటీల కోసం కాని, డిపాజిట్ల కోసం కాని వాళ్లు వేధింపులకు, ఆలస్యానికి గురవుతున్నారు. దానివల్ల ప్రభుత్వం ఆ యువతకు కల్పిస్తున్న ప్రయోజనాలకు భంగం కలుగుతున్న అంశాన్ని దృష్టిలో పెట్టుకొని దానిపై తగిన చర్యలు తీసుకోవలసిన అవసరముందని నేను గుర్తు చేస్తున్నాను.

ప్రశ్న వరుస సంఖ్య 26 రాయచోటి నియోజక వర్గంలో త్రాగునీటి ఎద్దడి

(ప్రశ్న నెంబర్1646) శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎం .ఎల్.ఏ.,

గౌరవనీయులైన పంచాయతీరాజ్ & గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) వైఎస్ఆర్ జిల్లాలోని రాయచోటి నియోజకవర్గంలోని ప్రజలు త్రాగునీటిని పొందలేకపోతున్నందున అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న వషయం వాస్తవమేనా;

ఆ) అయితే, సదరు ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికపై త్రాగునీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం తీసుకునే చర్యల వివరాలు ఏమిటి?

శ్రీ.పెద్ది.అయ్యన్న పాత్రుడు (పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి):

అ) అవునండీ

ఆ) రూ.272.10 కోట్ల అంచనా వ్యయంతో నీటి వనరుగా వెలిగోడు రిజర్వాయరు మరియు అన్నమయ్య ప్రాజెక్టులతో రాయచోటి నియోజకవర్గంలోని 6 మండలాల్లోని 852 జనావాసాలను వర్తింపచేయడానికి శాశ్వత చర్యగా ఒక ప్రాజెక్టును చేపట్టాలని ప్రతిపాదించడమయింది.

అంతేగాక, రూ.40.50 కోట్ల అంచనా వ్యయంతో 42 జనావాసాలను వర్తింపచేయడానికి 2 బహుళ గ్రామ పథకాలు (ఎంవిఎస్) మరియు రూ.2.76 కోట్ల అంచనా వ్యయంతో 22 జనావాసాలను వర్తింపచేయడానికి 17 ఏకగ్రామ పథకాలు రాయచోటి నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి.

153 జనావాసాలలో నీటి ట్యాంకులతో రవాణా చేయడం ద్వారానూ మరియు 89 జనావాసాలలో ప్రైవేటు వనరులను అద్దెమ తీసుకోవడం ద్వారానూ అత్యవసర ప్రణాళిక క్రింద రాయచోటి నియోజకవర్గంలో ప్రస్తుతం తాత్కాలిక చర్యలను చేపట్టడమవుతున్నది.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు సెప్టెంబర్ మాసంలోకి వచ్చాం. వర్షాకాలం దాదాపు అయిపోయినట్లే. మంత్రిగారు 153 హేబిటేషన్లలో వాటర్ ట్రాన్స్పోర్టేషన్ జరుగుతున్నదంటేనే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతున్నది. రాయచోటి నియోజకవర్గంలో ఆరు మండలాలు, ఒక మునిసిపాలిటీ ఉన్నాయి. ఒక్కొక్క మండలంలో పరిస్థితి ఒక్కోరకంగా

ఉంటుంది. ఒక్కో మండలంలో 200 నుంచి 250 హేబిటేషన్స్ ఉంటాయి. వాటిలో కొన్ని చిన్న చిన్న హేబిటేషన్స్ కూడా ఉంటాయి. కాని అక్కడ నీరు అన్నది ప్రధాన సమస్యగా ఉంది. మామూలుగా ఒక గ్రామ పంచాయతీకి ఒక పల్లె, రెండు మూడు చిన్న హేబిటేషన్స్ వుంటే మా దగ్గర ఒక్క గ్రామపంచాయతీలోనే 20, 30 పల్లెలు మరియు కొన్ని హేబిటేషన్స్ కూడా వుంటాయి. శెట్టిపల్లి, దుద్యాల వంటి కొన్ని గ్రామపంచాయతీలలో పల్లెలతో పాటు హేబిటేషన్స్ కూడా ఎక్కువగా వుండే పరిస్థితి వుంది. దాదాపు 54 హేబిటేషన్స్ కూడా వుండే పరిస్థితి వుంది. మంత్రిగారు 153 హేబిటేషన్లలో వాటర్ ట్రాన్స్‌పోర్టేషన్ జరుగుతుందని చెప్పినప్పటికీ దాదాపు 250 పైచిలుకు పల్లెలకు నీళ్లు ట్యాంకర్ల ద్వారా ట్రాన్స్‌పోర్టేషన్ చేస్తున్నాము. ట్యాంకర్ల ద్వారా నీళ్లు ఇవ్వడానికి కూడా సోర్స్ లేని పరిస్థితి ఉంది. ట్యాంకర్‌రుకు రూ.350 చొప్పున గవర్నమెంటు ఫిక్స్ చేసింది. దానికి జీపీఎస్ పెట్టారు. అవన్నీ పారదర్శకంగా జరగాలి. ట్రాక్టర్‌కు గవర్నమెంటు ఫిక్స్ చేసిన రేటు రూ.350 చాలక వాళ్లు వాటర్ ట్యాంకర్లను ప్రతిరోజూ సక్రమంగా సరఫరా చేయకుండా రెండు, మూడు రోజులకొకసారి సరఫరా చేస్తున్నందువల్ల ప్రజలు త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. ఇంతటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ యుగంలో పయనిస్తున్న మనం ప్రజలు త్రాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను అర్థం చేసుకోవలసిన అవసరముంది.

మంత్రిగారు తన సమాధానంలో వెలిగోడు ప్రాజెక్టు అన్నారు. వెలిగోడు ప్రాజెక్టు కాదు. అది వెలిగల్లు ప్రాజెక్టు. గతంలో దివంగత నాయకుడు రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు శాశ్వత పరిష్కారం కింద అన్నమయ్య ప్రాజెక్టు నుంచి బ్యాక్‌వాటర్‌ను ఇప్పుడున్న రాజంపేట నియోజకవర్గంలోని ఒక మండలానికి, రాయచోటి నియోజకవర్గంలోని రెండు మండలాలకు రూ.50 కోట్లతో ఒక పథకం మంజూరు చేశారు. అది దాదాపుగా పూర్తయ్యే దశకొచ్చింది. కాని దానికి సంబంధించి కేవలం ఇన్‌టేక్‌వెల్ పనులు మాత్రమే చేయటం వల్ల విలేజెస్‌కు నీరివ్వలేని పరిస్థితి ఉంది. అందువల్ల మరొక రూ.40 కోట్లు కనుక మంజూరు చేసినట్లయితే ఆ మూడు మండలాలలోనూ నీటి సమస్య పూర్తిగా తీరిపోయే పరిస్థితి ఉంది. ఒక టైంలో రాయచోటి పట్టణంలో నీటి మాఫియా జరిగేది. నీటి కోసం అలమటించే పరిస్థితి ఉండేది. వెలిగల్లు ప్రాజెక్టు వల్ల ఈరోజు రాయచోటి మునిసిపాలిటీలో చాలావరకు నీరివ్వగలుగుతున్నాం. వెలిగల్లు ప్రాజక్టు నెలకొని వున్న మండలానికి సంబంధించిన ప్రజల త్రాగునీటి సౌకర్యం కోసం నాబార్డు కింద రూ.5 కోట్లు మంజూరయ్యింది. ఆ పనులు కూడా దాదాపుగా పూర్తయ్యే స్థితిలో ఉన్నాయి. ఇంకా రూ.20 కోట్లు ఇచ్చినట్లయితే ఆ మండలానికి పూర్తిస్థాయిలో త్రాగునీటి సౌకర్యం కల్పించే అవకాశముంటుంది. అదేవిధంగా అన్నమయ్య ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ నుంచి రాజంపేట నియోజకవర్గంలోని సుండుపల్లి, సంబేపల్లి, చిన మండ్లెం మండలాలకు కూడా త్రాగునీటి సరఫరా కోసం రు.95 కోట్లతో ప్రతిపాదనలున్నాయి. మా నియోజకవర్గానికి మొత్తం రూ.165 కోట్లు కనుక ఇవ్వగలిగితే త్రాగునీటి సమస్యకు శాశ్వతమైన పరిష్కారం దొరికే అవకాశముంటుంది. ఫ్లోరైడ్ సమస్య కూడా వుండడం వల్ల

అన్నం వండితే దాని రూపం కూడా మారిపోయే పరిస్థితి ఉంది. అందువల్ల సర్ఫేస్ వాటర్ ఇవ్వగలిగితే సమస్యను చాలావరకు పరిష్కరించగలుగుతాము.

అదేవిధంగా కొన్ని హేబిటేషన్స్‌లో బోర్‌వెల్ వేయడానికి వెయ్యి అడుగులకు పైగా వెళ్లాల్సి వుంటుంది. ప్రతి గ్రామంలోనూ ప్రజలు బోర్‌వెల్స్ కోసం అడుగుతుంటారు. అందువల్ల గత ఆరు సంవత్సరాలుగా నేను శాసనసభ్యునిగా నాకు సంబంధించిన నిధులన్నింటినీ త్రాగు నీటి సమస్యకోసమే వెచ్చించాల్సి వచ్చింది. బోర్‌వెల్ వేసినవ తరువాత దానికి మోటారు, ఎలక్ట్రిసిటీ కనెక్షన్లకోసం అదనంగా రూ.5 లక్షలు ఖర్చవుతుంది. ఇలాంటి ఖర్చులన్నీ తగ్గించడానికి శాశ్వత ప్రాతిపదికన రూ. 150 కోట్లు ఖర్చు పెట్టి అన్ని మండలాలకు కనెక్టివిటీ ఇవ్వగలిగితే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. నేను ముఖ్యమంత్రి గారి మాటల ద్వారా విన్నదేమంటే ఇండస్ట్రీస్ పెట్టమని నేను పారిశ్రామిక వేత్తలను కలవడానికి న్యూయార్క్ వీధుల్లో వెళ్తున్నప్పుడు.....(మైకు ఆగిపోయింది.)

శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి(మైకు లేకుండా) అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్ఃప్లీజ్.., మీరు క్వశ్చన్‌కు మాత్రమే పరిమితమైతే బాగుంటుంది. మినిస్టర్ ఫర్ పంచాయతిరాజ్,

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడుఃఅధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలోని కరవు మండలాలలో ముఖ్యంగా రాయలసీమలో చాలా ఇబ్బందులున్న మాట వాస్తవం. గౌరవసభ్యులు చెప్పినట్లు మా ప్రాంతంలో 200 నుండి 250 అడుగులలో బోరునీరు వస్తే రాయలసీమ ప్రాంతంలో బోరు వెయ్యాలంటే వెయ్యి నుంచి 1500 అడుగుల లోతుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నది వాస్తవం.

8/10-30 AM

అది వాస్తవం నేను కాదనడం లేదు. అయితే, ఇప్పుడున్న పరిస్థితుల్లో శాశ్వత నిర్మాణం జరిగే వరకు తాత్కాలికమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది కాబట్టి, ఇవాళ ట్రాన్స్‌పోర్టు గానీ, బోరులు **గానీ hike తీసుకువచ్చి**, సభ్యులకు మీకందరికీ తెలుసు మీరు చూస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి గారు గతంలో ఒకసారి నన్ను కలిసినప్పుడు కూడా ఈ స్కీమ్ గురించి నాకు వివరంగా చెప్పడం జరిగింది. వారు చెప్పిన తరువాత అక్కడ ఉన్న ఇంజనీర్లందరినీ కూర్చోపెట్టి చర్చించడం జరిగింది. దానికోసమే తాత్కాలికమైన చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం కావాలనే ఉద్దేశంతోనే ఈ ప్రాజెక్టును తీసుకోవడం జరిగింది. అయితే మేము టేకప్ చేసే ముందు, ఆ ప్రాంతంలో ఉన్న కొన్ని పట్టణాల నుండి రిప్రజెంటేషన్స్ రావడం జరిగింది. దానిలో మా గ్రామాలను కూడా కలపండని అన్నారు. దానిని కూడా కలపడం కోసం ఆలోచన చేస్తున్నాం. ఇది అవసరం ఇది చాలా ఇంపార్టెంట్ అని మాకు తెలుసు కాబట్టి దానిని గుర్తించాం.

తప్పనిసరిగా ఈ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రజలకు ఇబ్బంది లేకుండా చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని, తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఆర్.కె.రోజా (మైకు లేకుండా) : క్లారిఫికేషన్ ఇవ్వకపోతే ఎలా సార్?

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నెం.1365 మినిస్టర్ ఫర్ పంచాయతీరాజ్

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (మైకు లేకుండా) : సార్ క్లారిఫికేషన్ కావాలి.

MR.SPEAKER: You have got your answer.

ఎస్.ఎస్.ట్యాంకులలో పూడిక తీత

ప్రశ్న నెం.1365 (27) **శ్రీ బి.సి.జనార్ధన రెడ్డి, ఎమ్మెల్యే**

గౌరవనీయులైన పంచాయతీరాజ్ & గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) బనగానపల్లె నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యను తీర్చే క్రమంలో 1997లో నిర్మించిన ఎస్.ఎస్. చెరువుల నీటి నిల్వ సామర్థ్యం సదరు చెరువుల నుండి పూడికను తొలగించని కారణంగా తగ్గిపోయిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, పూడికను తొలగించడానికి ప్రత్యేక నిధులను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

పంచాయతీరాజ్ శాఖ & గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగారు
(శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడు) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ః బి.సి. జనార్ధనరెడ్డి గారూ.. ప్లీజ్

శ్రీమతి ఆర్.కె.రోజా (మైకు లేకుండా) ః అన్యాయం సార్..

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (మైకు లేకుండా) ః సార్ క్లారిఫికేషన్ కావాలి.

శ్రీ బి.సి.జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ధన్యవాదాలు సార్. మొదటి ప్రశ్నకు లేదండి అని జవాబు చెప్పారు. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని అంటున్నారు. నా నియోజకవర్గంలో 1997వ సంవత్సరంలో ఎస్ఎస్ ట్యాంకులు నిర్మించడం జరిగింది. దాదాపు 20సంవత్సరాలు కావస్తున్నా అక్కడ ఎస్ఎస్ ట్యాంకులలో పూడిక తీయకపోవడం వలన నీరు నిల్వ చేయడానికి చాలా ఇబ్బందిగా ఉంది. ఇందాకే మంత్రివర్యులు రాయలసీమలో నీటి పరిస్థితి ఏవిధంగా ఉంటుందో చెప్పారు. కరవు వచ్చినప్పుడు ఏవిధంగా ఉంటుందో చెప్పనక్కరలేదు. ఈ ట్యాంకులలో పూడిక తీయకపోవడం వలన అవన్నీ పూడిపోయిన తరువాత నీటిని అతి కొద్ది నిలువ ఉంచుతున్నారు. అందుకే దయచేసి మంత్రివర్యులను ఒక్కటే కోరుతున్నాం. మా ప్రియతమ నాయకుడు, చంద్రబాబునాయుడుగారు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న "నీరు-చెట్టు" కార్యక్రమంలోనే ఈ ఎస్ఎస్ ట్యాంకులను కూడా చేరిస్తే అటు ప్రజలకు బాగుంటుంది. ఇటు ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది. ఈ ఎస్ఎస్ ట్యాంకులలో పూడిక తీయడం వలన, ఎప్పుడైనా వర్షాలు వచ్చినప్పుడు నిల్వ చేసుకున్న నీరును పెట్టుకోవడానికి ఈజీగా ఉంటుంది. కాబట్టి నీరు "నీరు-చెట్టు" కార్యక్రమంలోనే దీనిని కూడా పూడిక తీయడానికి అనుమతి ఇవ్వాలని, అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని నేను మంత్రివర్యులను కోరుతున్నాను. అలాగే 30 సంవత్సరాల క్రితం పెట్టిన ఫిల్టర్ బెడ్లు కూడా పాడైపోయాయి. అవన్నీ ఎప్పుడైతే ప్రభుత్వం ఈ ఫిల్టర్ నీరును ప్రజలకు ఇవ్వాలనే లక్ష్యం కూడా నీరుగారిపోతుంది. ఎందుకంటే మనం గొప్పగా చెబుతున్నాం. ప్రజలకు మంచి నీరు ఇవ్వాలి. అక్కడ ఉన్న నీరును ఫిల్టర్ చేసి ఇవ్వాలని గాకుండా ఎన్నో చోట్ల గ్రామాలకు వెళ్లినప్పుడు ఆ గ్రామాలల్లోని నీరు సీసాలల్లోకి తీసుకువచ్చి చూపిస్తున్నారు. రకరకాల రంగు, మురికి నీరు మాదిరిగా వస్తుంది. దాదాపు 30 సంవత్సరాల క్రిందట వేసిన పైపులన్నీ కూడా అక్కడ పాడైపోయాయి. ఎక్కడ బోరు వేసినా కూడా లక్ష రూపాయలు, రెండు లక్షలు, మూడు లక్షలు ఖర్చు అవుతాయి. ఒకవేళ బోరు ఫెయిల్ అయినా కూడా నిధులు వృథా అయిపోతున్నాయి. మంత్రివర్యులను ఒకటే కోరుతున్నాం. ఈ ఎస్ఎస్ ట్యాంకుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించండి.అలాగే ఫిల్టర్ బెడ్లకు కూడా నిధులు మంజూరు చేసి, ఏర్పాటు చేయాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఆంజనేయులు గారూ.

శ్రీ జి.వి. ఆంజనేయులుః మా డెల్టాలో సమ్మర్ స్టోరేజి ట్యాంకుకు సంబంధించిన ప్రతి ఏరియాలో కూడా మొత్తం చెరువులన్నీ పూడిక తీసే కార్యక్రమం చేయాలి. ఎందుకంటే గోదావరి నుంచి బురద నీరు రావడం వలన ప్రతి సంవత్సరం చెరువులో పూడిక పేరుకు పోతోంది. ఈ పూడిక తియ్యకపోవడం వలన సమ్మర్‌లో స్టోరేజి తక్కువై గ్రామాలలో మంచినీరు ఇచ్చే పరిస్థితి ఉండటం లేదు. ముఖ్యంగా జనవరి, ఫిబ్రవరి నెలలో ఈ పూడిక తీసినట్లయితే సమ్మర్‌లో స్టోరేజి పెట్టుకోవడానికి, ఈ పూడిక తీసే కార్యక్రమంపై మన ఆర్‌డబ్ల్యుఎస్ వాళ్లు ప్రత్యేక చర్య తీసుకోవాలని, లేకపోతే తాగునీరుకు చాలా ఇబ్బందిగా ఉంటుందని తెలియజేస్తున్నాను.మరొకటి గ్రామ ప్రాంతాలలో slow sand filters ఉపయోగించి పంచాయతీలకు మంచినీరు ఇస్తున్నాం. ఏ పంచాయతీ కూడా slow sand filters క్లీన్ చేసి మంచినీరు ఇచ్చే పరిస్థితి లేదు. వాటికి నిధులు సరిపోవడం లేదు. ఈ slow sand filter systems తీసేసి, (బెల్) మైక్రో ఫిల్టర్స్ పెడుతున్నారు, అవి అసలు పనిచెయ్యవు. దీని మీద మంత్రిగారు ప్రత్యేక చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ అయితాబత్తుల ఆనందరావుః అధ్యక్షా, గ్రామ పంచాయతీల్లో slow sand filters కు సంబంధించి వాటర్ ఫిల్టర్‌లు ఉన్నాయి. slow sand filters ని అది rectify చేసుకోవడానికి sand తీసి sand ఆధునీకీకరణ చేయడానికి ఇబ్బందిగా ఉంది. దానికి జిల్లా పరిషత్తు నుంచి నిధులు అడిగితే జిల్లా పరిషత్తు చట్టం ప్రకారం వర్తించవని చెబుతున్నారు. దానితో ZP నిధులతో కేవలం CPWS వంటి పెద్ద స్కీమ్‌లు తప్ప, ఈ స్కీమ్‌లు చేయడం లేదు. 10వేల జనాభా ఉన్న ఊరుకే ఈ స్కీమ్‌లు ఉన్నాయి. దానికి ZP నుంచి నిధులు కేటాయించాలని గౌరవ మంత్రిగారిని కోరుకుంటున్నాను. అలాగే మా నియోజకవర్గం, అమలాపురం టెయిలెండ్ ప్రాంతం. ప్రతి ఎండాకాలంలోను మంచినీటి కొరత ఎక్కువగా ఉంటుంది. సముద్రం పక్కన ఉంది. Overhead tank లు నిర్మాణం చాలా గ్రామాల్లో లేదు. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. గౌరవ మంత్రిగారిని అమలాపురం నియోజకవర్గంలో ఈ Overhead Tank లను మంజూరు చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ఃమినిస్టర్ ఫర్ పంచాయతీరాజ్.

శ్రీ చింతకాయల అయ్యన్న పాత్రుడుఃఅధ్యక్షా, గౌరవనీయులైన జనార్థనరెడ్డిగారు మంచి ప్రశ్న వేశారు. ఈ ప్రశ్న వేసిన తర్వాత కొన్ని డిపార్ట్‌మెంట్‌లలో కదలిక వచ్చిన మాట వాస్తవం. ఎందుచేత అంటే, ఈ సమ్మర్ సుమారు 1272 ఉన్నాయి. ఇవన్నీ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మెయిన్‌టెయిన్ చేయబడతాయి. గౌరవ సభ్యులు చెప్పారు గ్రామపంచాయతీ దగ్గర నిధులు లేవు కాబట్టి వారు మెయిన్‌టెయిన్ చేయడం లేదని, అది వాస్తవం కాదు. 13వ ఫైనాన్స్ క్రింద ఏవైతే నిధులు వచ్చాయో వాటిని ప్రతి గ్రామ పంచాయతీకి కూడా ఈరోజు జనాభా నిష్పత్తిలో రూ.5 లక్షలు, 6లక్షల నుంచి రూ.50లక్షలు వరకూ నిధులు

వచ్చిన సందర్భాలు ఉన్నాయి. అందుచేత గ్రామ పంచాయతీ బాధ్యతగా ఆ గ్రామ పంచాయతీ నిధులతో ఆ ట్యాంకులను రిపేరు చేసుకోవడం గానీ, పూడిక తీయడం గానీ చేసుకోవచ్చని డైరెక్షన్స్ ఇవ్వడం కూడా జరిగింది. మీకు కేటాయించిన నిధుల్లో 30 శాతం మంచినీరు గురించి ఖర్చు పెట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. CPWS schemes 174 మన రాష్ట్రంలో ఉన్నాయి. ఈ స్టోరేజి ట్యాంకులు ఇవన్నీ కూడా జిల్లా పరిషత్తు మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం ఉంది. Recent గా సెంట్రల్ గవర్నమెంట్ ఒక నిర్ణయం తీసుకున్నారు. 14వ ఫైనాన్స్ నిధులు డైరెక్టుగా పంచాయతీలకు ఇవ్వాలనీ, జిల్లా పరిషత్తుకు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నారు. దీనితో జిల్లా పరిషత్తులో నిధులు లేక వాళ్లు ఈ కార్యక్రమం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. అందుచేత ఈ కార్యక్రమం ప్రభుత్వమే చెయ్యాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ఉదాహరణకు మన ఎమ్మెల్యే, జనార్థనరెడ్డిగారు నియోజకవర్గంలో మూడు స్కీమ్స్ ఒక స్కీమ్‌కి రూ.18లక్షల Lingala and other habitationsకి రూ.12లక్షలు, టంగుటూరు మిగతా habitationsకి రూ.25లక్షలు silt clearance కోసం మొత్తం ఈ మూడు స్కీమ్స్‌కి నిధులు మంజూరు చేశారు. అతి త్వరలోనే కార్యక్రమాలను పూర్తి చేస్తామని, మిగతా స్కీమ్స్‌కి కూడా అంచెలంచెలుగా ప్రభుత్వమే గ్రాంట్స్ ఇచ్చి పూడిక తీయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: మినిస్టరు గారూ, ఇది చాలా ముఖ్యమైన అంశం. గ్రామీణ ప్రాంతాలకు మంచి నీటి సరఫరా అంటే అది CPWS కావచ్చు, RWS కావచ్చు వాటర్ సోర్స్ దగ్గర నుంచి ఎస్ఎస్ ట్యాంకుల నుండి ఫిల్టర్ బెడ్స్, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైపులైన్లు దాదాపు నూటికి యాభై స్కీంలు defunct అయిపోయి ఉపయోగం లేకుండా ఉన్నాయి. దయచేసి వివిధ పద్ధతుల్లో పరిష్కారం చేస్తేనే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నీరు అందుతుంది. దయచేసి ఫోకస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

Next question, Deputy Chief Minister for Home.

నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యార్థిని ఆత్మహత్య:

ప్రశ్ననెం. 1454(28)

శ్రీమతి ఆర్.కె.రోజా, శ్రీమతి ఉప్పులేటి కల్పన, కుమారి భూమా అఖిలప్రియ, శ్రీమతి గిడ్డి ఈశ్వరి, శ్రీమతి గౌరు చరితా రెడ్డి, శ్రీమతి విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (హోం వ్యవహారాల శాఖ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఇటీవల నాగార్జున విశ్వవిద్యాలయంలో ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషయం వాస్తవమేనా;

ఆ) సదరు ఆత్మహత్యకు బాధ్యులైన వ్యకులను ప్రభుత్వం గుర్తించిందా;

ఇ) వారిపై ఏదేని చర్య తీసుకున్నారా; అయితే, ఆ వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఉప–ముఖ్యమంత్రి -హోం వ్యవహారాల శాఖ
(శ్రీ నిమ్మకాయల చినరాజప్ప) :

అ) అవునండీ. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మొండి రిషితేశ్వరి, తండ్రిః మురళీకృష్ణ, నివాసంః హనుమకొండ, వరంగల్ జిల్లా,తెలంగాణ రాష్ట్రం, ప్రియదర్శిని లేడీస్ హాస్టలులోని తన ఎస్‌పిఎ, టైపు–III క్వార్టరు గదిలో సీలింగ్ ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది.

ఆ) దర్యాప్తు సందర్భంగా మృతురాలి సూసైడ్ నోట్‌ను మరియు సాక్షుల వాంగ్మూలాన్ని ఆధారంగా చేసుకొని ర్యాగింగు వల్ల ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా నిర్ధారించి రిషితేశ్వరి ఆత్మహత్యకు దిగువ పేర్కొనబడిన ముగ్గురు వ్యక్తులు కారకులని గుర్తించడమైనది.

1) దుంప హనీష, తండ్రిః దామోదర్ గుప్త, 19 సంవత్సరాలు, చెరుకుపల్లి, గుంటూరు జిల్లా, రెండవ సంవత్సరం ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

2) దరావత్ జైచరణ్, తండ్రిః జవహర్‌లాల్, 24 సంవత్సరాలు, అంజనాపురం గ్రామం, బూర్గంపాడు మండలం, ఖమ్మం జిల్లా, 4వ సంవత్సరం ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

3) నరల శ్రీనివాస్, తండ్రిః సూర్యనారాయణ, 22సంవత్సరాలు, చొల్లంగిపేట గ్రామం, తాళ్లరేవు మండలం, తూర్పుగోదావరి జిల్లా, 4వ సంవత్సరం ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

ఇ) పైన పేర్కొనబడిన ముగ్గురు నిందితులనూ 16–07–2015 తేదీన అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపడమైనది. వారు ఇంకా జ్యుడీషయల్ కస్టడీలోనే ఉన్నారు. (27–08–2015 తేదీ నాటికి).

9/10-40 PM

శ్రీమతి ఆర్.కె.రోజాః అధ్యక్షా, హోంమంత్రిగారు సమాధానం ఇస్తూ ఆ అమ్మాయి తెలంగాణకు చెందిన అమ్మాయి, వారు హన్మకొండలో ఉంటారని చెప్పారు. ఒక చిన్న కరెక్షన్. వారు తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించినవారు అయినా హన్మకొండలో సెటిల్ అయ్యారు. ఈరోజు మన రాష్ట్రం మీద నమ్మకంతో నాగార్జున విశ్వవిద్యాలయం గొప్పతనం తెలుసుకొని అక్కడకు వచ్చారు. కానీ నాగార్జున విశ్వవిద్యాలయంలో చేరిన తరవాత అక్కడ జరుగుతున్న అరాచకాలు గానీ, లైంగిక వేధింపులు, అసాంఘిక కార్యకలాపాల గురించి యూనివర్సిటీ అంటే నరకమని తాను రాసుకొన్న లెటర్‌లోని ఆ పదాలు చూస్తే మనకు అర్థమవుతుంది. మనసున్న ఎవరైనా ఆ అమ్మాయి రాసుకున్న నోట్ చూస్తే కంటతడి పెట్టకుండా ఉండలేరు. ఆ విషయాలను బాలసుబ్రహ్మణ్యం కమిటీ కూడా క్లియర్‌గా చెప్పింది. ర్యాగింగ్, లైంగిక వేధింపులే ఆ అమ్మాయిని చంపేశాయని, కేసు సత్వర విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుచేయాలని చెప్పారు. ప్రిన్సిపాల్ అండతోనే హాస్టల్‌లో అరాచకాలు, మద్యపాన సేవనం, డ్యాన్సులని చెప్పారు. కానీ ముగ్గురు నిందితులను అరెస్ట్‌చేసి మా పని అయిపోయిందని చేతులు దులుపుకుంటున్నారే, ఈ రోజు ఇలా చేస్తే విశ్వవిద్యాలయాలలో చదువుకుంటున్న మహిళలకు, విద్యార్థులకు రక్షణ లేకపోతే సామాన్య మహిళలకు, గ్రామాలు, పట్టణాలలోని విద్యార్థినులకు ఏ విధంగా రక్షణ మనం కల్పించగలమో ఒకసారి ఆలోచించాలి. ఎందుకంటే ఎటుచూసినా కూడా ఆ అమ్మాయి ఆత్మహత్యకు కారణం ప్రిన్సిపాల్‌గారేనని స్పష్టంగా తెలుస్తున్నది. విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు ఆ అమ్మాయికి న్యాయం చేయాలని కోరడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా వారితో కలిసి ఎలా పోరాడిందో మీరు కళ్లారా చూశారు.

అధ్యక్షా, మీరు కూడా ఆ జిల్లాకు చెందినవారు కాబట్టి ఒకటి చెప్పదలచుకొన్నాను. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళల మీద అఘాయిత్యాలు, అకృత్యాలు, దాడులు పెరిగిపోయాయని అనడంలో ఎటువంటి సందేహం లేదు. కాలేజీలలో, హాస్టళ్లలో విద్యార్థుల ఆత్మహత్యలు ఎక్కువయ్యాయి. మరలా ర్యాగింగ్ అనే భూతం జడలు విప్పుకుంది. కడపలోని నారాయణ కళాశాల హాస్టల్‌లో ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థినులు మొన్ననే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. నెల్లూరు జిల్లా గూడూరులో దువ్వూరి రమణమ్మ మహిళా కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థిని తన్నీరు రవళి ఉరేసుకొని బలవన్మరణానికి పాలైంది. విజయవాడ కాలేజీలో బి.కాం. చదువుతున్న గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన సాయి శ్రావణి కృష్ణా నదిలో అనుమానాస్పదస్థితిలో శవమై తేలిపోయింది. మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి స్థానంలో ఉన్నందుకు మనం సిగ్గుపడాల్సిన అవసరముంది. ఈ రోజు ఒకటి చెబుతున్నాను. రిషితేశ్వరి తండ్రి తన బిడ్డ మరణించిందని తెలిసిన తరవాత పోలీసుకు ఇచ్చిన ఫిర్యాదులో కూడా చాలా స్పష్టంగా ఉంది. ర్యాగింగ్ చేస్తున్నారని, ఆ అమ్మాయిని లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారని ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు

ఇచ్చినా కూడా ర్యాగింగ్ నిరోధక చట్టం కింద వేధింపులకు పాల్పడుతున్నవారిని పోలీసులకు అప్పగించాల్సిందిపోయి వారితో తాగి తందనాలు ఆడిన ప్రిన్సిపాల్‌ను మీరు కూడా వీడియోలో చూసి ఉంటారు. ఆ ప్రిన్సిపాల్ క్యారెక్టర్ ఎటువంటిదో, అతనిపై ఎటువంటి సర్టిఫికెట్లున్నాయో మీ అందరికీ తెలుసు. గతంలో అతను విశ్వవిద్యాలయ నిధులు దుర్వినియోగం చేశారని అప్పటి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య వియ్యన్నారావు అతని చెక్‌పవర్ రద్దుచేస్తే, ఆ ఉపాధ్యక్షులకు పక్కనపెట్టి కొత్త ఉపాధ్యక్షులను తీసుకొచ్చారు. కె.ఆర్.ఎస్.సాంబశివరావు గారు కొత్త ఉపాధ్యక్షులుగా వచ్చీ రాగానే తిరిగి అతనికి చెక్‌పవర్ ఇచ్చారంటే వారికి ఎవరు కొమ్ముకాస్తున్నారో ఆలోచించాలి. ఇదే బాబూరావు గారు ఫ్రెషర్స్ డేను విశ్వవిద్యాలయ ఆవరణలో కాకుండా ప్రైవేట్ స్థలమైన హాయ్‌ల్యాండ్‌లో పెట్టి అతను తాగి, విద్యార్థులతో కూడా తాగించి అతను ఎలా గెంతుతున్నాడో కూడా మనం చూశాం. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న బాబూరావు గురించి బయటపెట్టాడన్న కోపంతో డేవిడ్ రాజు అనే అతనిని అక్కడనుంచి ఎలా తప్పించారో మనం కళ్లారా చూశాం. ఎంత సిగ్గుచేటంటే విశ్వవిద్యాలయ అడ్రస్‌తో, అకౌంట్‌తో అతను మద్యం కూడా కొంటున్నాడు అంటే అతనికి ఎవరు అండగా ఉన్నారో తెలుగుదేశం పార్టీవారు నాకు చెప్పాల్సిన అవసరముంది.

రిషితేశ్వరి చురుకైన అమ్మాయి, చదువులో గానీ, ఆటల్లో గానీ మొదటిస్థానంలో ఉన్నందుకు ఆ అమ్మాయికి అవార్డు రావడం జరిగింది, మిస్ పర్‌ఫెక్ట్‌గా కూడా అవార్డు వచ్చింది. అలాంటి అవార్డులు ప్రిన్సిపాల్ ఇవ్వాలి గానీ, రిషితేశ్వరి మరణానికి కారణమైన శ్రీనివాస్ అనే అబ్బాయితో అందరికీ ఇప్పించడమే కాకుండా రిషితేశ్వరికి కూడా ఆ అబ్బాయితో ఇప్పించారు. ఆ అబ్బాయి రిషితేశ్వరిని ఎలా వేధింపులకు, ర్యాగింగ్‌కు గురిచేస్తున్నాడని చెప్పిన తరవాత కూడా ప్రిన్సిపాల్ అతనితో సన్నిహితంగా ఉండి ర్యాగింగ్ చేయించి ఆ అమ్మాయి హత్యకు కారణమయ్యారు. ఈ రోజు ఆ అమ్మాయి చనిపోయిందంటే అందుకు కారణం బాబూరావుగారు, ఆయనకు అండగా ఉన్న జిల్లాకు చెందిన మంత్రులు కాబట్టి వారు కూడా సమాధానం చెప్పాలి. ఎందుకంటే రాజధాని కోసం భూములు లాక్కోవడానికి ప్రెస్ మీటింగ్‌లు పెట్టడానికి అన్ని గ్రామాలకు తిరగడానికి సమయమున్న మంత్రులు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఒక అమ్మాయి ప్రాణాలు పోతే ఎందుకు అక్కడకు రాలేదు, ఏమి జరిగిందని ఎందుకు తెలుసుకోలేదు, ఆ ప్రిన్సిపాల్‌ను తప్పించే కార్యక్రమాలు ఎందుకు చేశారని నేనడుగుతున్నాను. (బెల్) ప్రతి విషయానికి నేనున్నానని లేచే ధూళిపాళ్ల నరేంద్ర గారు తన నియోజకవర్గంలో ఆడపిల్ల చనిపోతే పట్టించుకోలేదు అంటే ఆడపిల్ల ప్రాణాలంటే మీకు విలువ లేదా అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీమతి ఆర్.కె.రోజాః అధ్యక్షా, బాలసుబ్రహ్మణ్యం కమిటీ కూడా ప్రిన్సిపాల్ మీద చర్యలు తీసుకోవాలని చెప్పిందనే విషయం గురించి మంత్రి గంటాగారిని అడిగితే బాలసుబ్రహ్మణ్యం గారు ప్రెస్ మీట్‌లో చెప్పారు గానీ మాకు ఆ కమిటీ ఏమీ చెప్పలేదని అంటున్నారు. ఆయన ప్రెస్‌మీట్‌కు ఇచ్చిన పేపర్‌లోనే ఉంది. "To investigate the Principal, Babu Rao as per the provisions laid down in Anti Ragging Act, 1997, Nirbhaya Act and Prohibition of Sexual harassment of women at work place, 2013." అలాంటప్పుడు ఆయనను కాపాడాల్సిన అవసరం ఏముంది? దానిపై యాంటీ ర్యాగింగ్ చట్టంలో కూడా చాలా స్పష్టంగా ఉంది. ర్యాగింగ్‌పై సుప్రీంకోర్టు 2009 మే నెలలో వెలువరించింది. ర్యాగింగ్ భూతాన్ని నిరోధించి అమాయకులైన విద్యార్థుల ప్రాణాలను కాపాడే విధంగా మార్గదర్శకాలు తయారైనపుడు, ఎందుకు ప్రతి విద్యాసంస్థలో యాంటీ ర్యాగింగ్‌కు చర్యలు చేపట్టకపోతే, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్‌లు లేకపోతే, ఫుల్‌టైం వార్డెన్ లేకపోతే మీరెందుకు గమ్మున ఉన్నారు? విశ్వవిద్యాయాల్లో అందరికీ రక్షణ కల్పించే వ్యక్తి ప్రిన్సిపాల్ కావాలి గానీ తాగుబోతు, తిరుగుబోతు, ఆడవారంటే గౌరవం లేని ప్రిన్సిపాల్‌ను నియమించి అతనిని గొప్పవాడని చెప్పడం ఎంతవరకు న్యాయం? 2002లో ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిరోధానికి మార్గదర్శకాలు అప్పటి చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వమే రూపొందించింది. అన్ని వృత్తి విద్యా సంస్థలలో ఈ మార్గదర్శకాలు వర్తించేలా చట్టం రూపొందించారు. వారు చేసిన చట్టాలు వారే ఎందుకు అమలుచేయడంలేదు? ప్రపంచానికి పాఠాలు నేర్పిన చంద్రబాబునాయుడుగారు వీరికి ఎందుకు పాఠాలు నేర్పించలేదని అడుగుతున్నాను.

శ్రీమతి వంగలపూడి అనితఃఅధ్యక్షా, ముందుకు మీకు ధన్యవాదాలు. రిషితేశ్వరి ఆత్మహత్య పట్ల ఈరోజు మనందరం సిగ్గుపడాల్సిన, బాధ పడాల్సిన విషయం. కాకపోతే ఈ రోజు చాలా ఆనందంగా ఉంది. మహిళలే సిగ్గుపడేలా మాట్లాడే మహిళా శాసనసభ్యులు ఈరోజు కొంచెం సంస్కారంగా మాట్లాడడానికి ప్రయత్నం చేస్తుంటే శాసనసభ కూడా బాగానే నడుస్తుందేమోనన్న ధీమా వ్యక్తమవుతుంది. సోదరి రోజా గారు ఇంతకు ముందు మాట్లాడుతూ యాంటీ ర్యాగింగ్ చట్టం తీసుకొచ్చింది చంద్రబాబు నాయుడుగారేనని చెప్పారు. ఒకసారి వెనక్కి తిరిగి ఆలోచించుకొంటే 2004నుంచి పది సంవత్సరాల కాలంలో చూస్తే ర్యాగింగ్ వలన సుమారు 30 మంది విద్యార్థినీ, విద్యార్థులు చనిపోయారు. అంటే గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ర్యాగింగ్‌కు 30 మంది బలైపోయారు. ఆ విధంగా ఇప్పటికీ నలుగుతున్న కేసు విజయవాడలో ఆయేషా హత్య కేసు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రముఖ నాయకుడి మనవడు ఆ అమ్మాయిని హత్య చేశారు. రిషితేశ్వరిది ఆత్మహత్య అయితే ఆయేషాది హత్య, ఆమెను కిరాతకంగా హత్య చేశారు. ఈరోజువరకు ఆ కేసును నామరూపాలు లేకుండా చేశారు. ఇప్పటికీ ఆయేషా తల్లిదండ్రులు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారంటే ఆ ఘనత ఎవరికి దక్కుతుందంటే అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి అయినా, ఆ తరవాత వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి అయినా, whatever it may be, దానికి సంబంధించిన పాపాలు కూడా అనుభవించారు.

10/10-50 AM

ఇంకో విషయం చెప్పాలి. రిపితేశ్వరి ఆత్మహత్య ఎప్పుడైతే జరిగిందో ఏ మంత్రి గారు కూడా అంత అర్జెంటుగా వెళ్లి అక్కడ కూర్చోలేదు. గంటా శ్రీనివాసరావు గారు ఒక మంత్రి హోదాలో నాగార్జున యూనివర్సిటీకి వెళ్లి అక్కడ కూర్చుని ఆ కేసుకి సంబంధించి బాలసుబ్రహ్మణ్యం కమిటీని వేసి కేవలం 5 రోజుల్లో కమిటీ తాలూకు నివేదికను తెప్పించుకుని కూలంకషంగా చర్చించి సంబంధించిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మహిళలకు ఇస్తున్న ఘనత. మహిళల పట్ల చూపించే ఆదరణ. మహిళల పట్ల ఆదరణ తగ్గిందని చెబుతున్న మహిళా సోదరీమణికి ఒక ఉదాహరణ చెబుతున్నాను. మేము ఏ ఐఏఎస్ అధికారినీ జైలుకి పంపించలేదు. ఏ మహిళా ఐఏఎస్ అధికారిణి మీద కక్షసాధింపు చర్యలు తీసుకోలేదు. ఇంకొక విషయం చెప్పాలంటే, దయచేసి ఒక ఆడదానిగా ఆలోచించాల్సిన అవసరం ఏమిటంటే ఒక ఆడపిల్ల ఆత్మహత్యను కూడా రాజకీయం చేయడమనేది ఎంత వరకు సమంజసం? ఈరోజున, ఆ అమ్మాయి ఆత్మహత్యకు కాంపెన్సేషన్ కింద వారి కుటుంబ సభ్యులకు రూ.10,00,000/- గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తే, ఆ ఆడపిల్ల జీవితం పది లక్షల రూపాయలా అన్నారంటే ఆ ఆడపిల్ల జీవితానికి వాళ్లు విలువ కట్టారా, మనం విలువ కట్టామా?

అధ్యక్షా, ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఎంతో బాధపడుతున్నారనే ఉద్దేశంతో ఏదైనా కాంపెన్సేషన్ ఇవ్వాలి అనుకుంటే అది తప్పా? కాకపోతే ఇన్ని ర్యాగింగ్ కేసులు చూసి, ఇన్ని ర్యాగింగ్ కేసుల్లో ఆ నాయకులను తిట్టిన మహిళామణులు కూడా ఈరోజు మాకు తిరిగి సంస్కారం నేర్పుతుంటే మేము సిగ్గుపడాల్సి వస్తోంది. యూనివర్సిటీల్లో కుల రాజకీయాలకు నాంది పలికింది కాంగ్రెస్ ప్రభుత్వం. అలాంటి కుల రాజకీయాలు లేకుండా చేసింది మా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు. మా మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు కూడా కుల రాజకీయాలకు అతీతంగా యాంటీ ర్యాగింగ్ యాక్ట్ కింద ర్యాగింగ్ యాక్ట్ కమిటీని ఏర్పాటు చేసి కళాశాలల్లోగానీ, యూనివర్సిటీల్లో గానీ ర్యాగింగ్ భూతాన్ని కూకటివేళ్లతో పెకిలించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడం పట్ల మేమెంతో గర్వపడుతున్నాం. ఈ విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోవడానికైనా మేమంతా సిద్ధంగా ఉన్నాం. మీద్వారా మంత్రివర్యులకు తెలియజేసేదేమంటే ఈ ర్యాగింగ్ యాక్టుని ఇంకొంచెం కఠినంగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. కళాశాలల్లో ఆడపిల్లలకు రక్షణ కల్పించే ఏర్పాటు కచ్చితంగాజరిపితీరాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

(శ్రీమతి ఆర్.కె.రోజాచే అంతరాయం)

MR.SPEAKER: Do you want to speak? Do you want to speak or not?

(INTERRUPTIONS FROM MEMBERS, YSRCP)

No, you have lost your chance. I asked you repeatedly. Now, please be seated. Yes, Narendra Kumar Garu.

(ఈ సందర్భంలో శ్రీమతి ఆర్.కె.రోజా వెల్‌లోకి వచ్చారు)

No. Please go back to your seat. మీకు తరువాత అవకాశం ఇస్తాను, కూర్చోండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్‌: అధ్యక్షా, రిషితేశ్వరి ఆత్మహత్య అనేది చాలా దురదృష్టకరమైన సంఘటన. కాకపోతే మా అందరికీ బాధ కలిగించే అంశం ఏమిటంటే ఒక విద్యార్థిని యొక్క ఆత్మహత్యని కూడా రాజకీయం చేసి దుమ్ము చల్లే ప్రయత్నం చేస్తున్నారు.

(శ్రీమతి ఆర్.కె.రోజా ఈ సందర్భంలో శ్రీమతి ఉప్పులేటి కల్పన స్థానం వద్దకు వెళ్లి ఆమెకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరారు)

మిస్టర్ స్పీకర్‌: కల్పన గారికి మాట్లాడటానికి అవకాశం ఇస్తాను, మీరు కూర్చోండి.

శ్రీ డి.నరేంద్ర కుమార్‌: అది చాలా బాధ కలిగిస్తోంది, ఆందోళన కలిగిస్తోంది. అధ్యక్షా, నేను అడిగేది ఒక్కటే. ప్రిన్సిపాల్ గారికి ఇక్కడ ఉన్న మేమెవ్వరం సర్టిఫికేట్ ఇవ్వలేదు.

(శ్రీమతి ఆర్.కె.రోజాచే అంతరాయం)

MR.SPEAKER: Please be seated.

శ్రీ డి.నరేంద్ర కుమార్‌: అధ్యక్షా, ఉరిశిక్ష పడ్డ ఖైదీని కూడా మీ చివరి కోరిక ఏమిటని అడుగుతారు. నిజంగా విచారణలో భాగంగా ప్రిన్సిపాల్ పాత్ర ఉందని తేలితే ప్రభుత్వం చర్య తీసుకోమనండి. మాకెవరికీ అభ్యంతరం లేదు. ఎవర్నీ కాపాడవలసిన అవసరం మాకు లేదు. కానీ దురదృష్టం ఏమిటంటే ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 6 కాలేజీలున్నాయి. సైన్స్ కాలేజీ ఉంది. ఆర్ట్స్ కాలేజీ ఉంది, ఇంజనీరింగ్ కాలేజీ ఉంది, ఫార్మసీ కాలేజీ ఉంది.

(శ్రీమతి ఆర్.కె.రోజాచే అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్‌: మీరు కూర్చోరా? దయచేసి కూర్చోండి. ప్లీజ్.....

(ఈ సందర్భంలో శ్రీమతి ఉప్పులేటి కల్పన పక్క స్థానంలో శ్రీమతి ఆర్.కె.రోజా కూర్చున్నారు)

శ్రీ డి.నరేంద్ర కుమార్: ఆ విధంగా 6 కాలేజీలు అక్కడున్నాయి. ఆ సంఘటన ఆర్కిటెక్చరల్ కాలేజీలో జరిగింది. కనుక ఆర్కిటెక్చరల్ కాలేజీలోని విద్యార్థులని పరిగణనలోకి తీసుకునే విధంగా విచారణ జరపాల్సిన అవసరముంది. అందువలన ఆ యూనివర్సిటీలోని ఆర్కిటెక్చరల్ కాలేజీలో ఆడపిల్లల హాస్టల్‌లో ఏమి జరుగుతోంది, ఆర్కిటెక్చరల్ కాలేజీలో ఏమి జరుగుతోందనే విషయాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యకు ఖచ్చితమైన అర్థం దొరికేది. కానీ ఆ హాస్టల్‌లో ఉన్న ఆర్కిటెక్చరల్ కాలేజీతో సంబంధం లేకుండా రకరకాలుగా బయట నుంచి వచ్చిన వ్యక్తులు అక్కడున్న రకరకాలైన విబేధాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయం చేసే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం చేశారు. ఇది చాలా దురదృష్టం.

అధ్యక్షా, నేను హోంమంత్రి గారిని మరో విషయం అడుగుతున్నాను. నేను అప్పుడు ఊరిలో లేను గానీ పేపరులో చదివాను. ఎందుకంటే వారికి బాధ కలిగిందో లేదో గానీ నాకు మాత్రం చాలా బాధ కలిగింది. పాపం చదువుకుంటున్న ఒక ఆడపిల్ల వారు చెప్పినట్లుగా అక్కడున్న సంఘటనల వల్ల ఆ పాప ఆత్మహత్య చేసుకుంది. హోంమినిస్టర్ గారిని నేను సూటిగా అడుగుతున్నాను, ఆ ఆడపిల్లని అర్ధనగ్నంగా వీడియోలు తీశారు, ఆ వీడియోలు కొంత మంది దగ్గర ఉన్నాయని పేపరులో వచ్చిన మాట వాస్తవమా, కాదా? దాని మీద ప్రభుత్వం విచారణ చేసిందా, లేదా అని నేనడుగుతున్నాను. ఎంత సిగ్గుచేటంటే ఆ పాప ప్రాణం కోల్పోతే, ఆ పాప తల్లిదండ్రులు బాధపడ్తుంటే, ఆ ఆడపిల్లకు సంబంధించిన వీడియోలున్నాయని దుష్ప్రచారం చేసినట్లయితే ఆ ఆడపిల్ల ఆత్మ పైనుంచి ఘోషిస్తుంది. నిజంగా ఆ వీడియోలుంటే బయట పెట్టమని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఆ వీడియోలు తీసినవాళ్లు ఎవరు, ఆ వీడియోలు ఎక్కడున్నాయి, అన్ని పత్రికల్లో ప్రచురించింది ఎవరు, వాళ్లను ప్రభుత్వం ఎందుకు విచారించలేదని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

అధ్యక్షా, రోజా గారు ఆశ్రితపక్షపాతం, అవినీతి, దుర్వినియోగం గురించి మాట్లాడారు. నేను ఈ సభలో ఈ మైకు ముందు నిలబడి చెబుతున్నాను. గత 5 సంవత్సరాలుగా ఆ యూనివర్సిటీ నా పరిధిలోకే వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వైస్‌ఛాన్సలర్లుగా పనిచేసిన వ్యక్తులు ఎవరైతే వీళ్లకు దగ్గరగా ఉన్నవాళ్లున్నారో కులాల గురించి, మతాల గురించి కూడా అలాంటి వైస్ ఛాన్సలర్లు మాట్లాడే స్థాయికి వచ్చారు కాని నాలాంటి వాళ్ల దగ్గర మాట్లాడితే తలదించుకున్న సందర్భం కూడా ఉందని నేను తెలియచేస్తున్నాను. చెక్ పవర్ల గురించి అడిగారు. నేను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఎవరైతే కాంట్రాక్టర్ల పరిధిలో ఉన్న వ్యక్తులకి ఏ విధంగా మీరు ప్రిన్సిపాల్‌గా పదవులు ఇచ్చారు, ఏ విధంగా వాళ్లకు చెక్ పవర్లు ఇచ్చి

వాళ్లున్న పది సంవత్సరాల కాలంలో దోపిడీకి ఎందుకు అంకురార్పణ చేశారని నేనడుగుతున్నాను. నేను రోజా గారిని అడుగుతున్నాను. ఎవరైతే మీకు సంబంధించిన వాళ్లు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా ఉన్న వాళ్లకు చెక్ పవర్లు ఇచ్చి మీరు ఎవరైతే ఒక పేరు ఆర్కిటెక్చరల్ కాలేజీకి సంబంధించిన వాళ్లున్నారో వాళ్లకు మీ హయాంలో.... కాంగ్రెస్ పార్టీ హయాంలో చెక్‌పవర్ కూడా ఇవ్వని మాట వాస్తవమని నేను తెలియచేస్తున్నాను. ఇవన్నీ వేరే అంశాలు. చెక్ పవర్లు, ఆశ్రిత పక్షపాతం, అధికార దుర్వినియోగం అవసరమున్నా లేకున్నా కోట్ల రూపాయల భవనాలు తీసుకుని కమీషన్లు తీసుకుని అక్కడున్న ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు తెగనమ్ముకున్న సందర్భాలు కూడా అక్కడున్నాయి. విద్యను వ్యాపారం చేశారు. అధ్యాపకులను అమ్ముకున్నారు.

నేను అడిగేది ఒక్కటే. ఆ అంశాల్లోకి వెళితే నేను చాలా చెబుతాను. నేను మీకే ఒక పుస్తకం తెచ్చిస్తాను అధ్యక్షా. నేను ప్రభుత్వాన్ని కోరేది ఒక్కటే. సంఘటన ఏదైనా ఒక ఆడపిల్ల ఆత్మహత్య చేసుకుంది. కానీ దానిని రాజకీయం చేస్తున్నారు. ఇవాళ కుల సంఘాలు ఎక్కడ నుంచి వచ్చాయి? మా హయాంలో కుల సంఘాలు వచ్చాయా? 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. లేకపోతే మీరు నియమించిన వైస్ ఛాన్సలర్లు ఉన్నారు. ఏ విధంగా వాళ్ల పాలనలో ఇవన్నీ వచ్చాయి? ఇవాళ యూనివర్సిటీలకు సంబంధం లేని వ్యక్తులు ఆ యూనివర్సిటీలోకి వెళ్లి..... నేను వైకాపా పార్టీని మీ వైఖరి ఏమిటని అడుగుతున్నాను. మీరు వ్యవస్థ మీద పోరాటం చేస్తున్నారా, వ్యక్తుల మీద పోరాటం చేస్తున్నారా అని అడుగుతున్నాను. వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది ఈ రాష్ట్రంలో చదువుకునే ఆడపిల్లలు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండే పరిస్థితులు కల్పించాల్సిన ప్రతిపక్షంగా మీమీద బాధ్యత ఉంటే ఇక్కడ వ్యక్తులను టార్గెట్ చేస్తున్నారు. ఎవరైతే డేవిడ్ అనే పేరు మీరు మెన్షన్ చేశారో అతని మీద మూడు సంవత్సరాల క్రితమో, నాలుగు సంవత్సరాల క్రితమో పోలీస్ స్టేషన్‌లో కేసు రిజిస్టర్ అయిన విషయం వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను. ఆ కంప్లైంటు యూనివర్సిటీ తరపున రిజిస్ట్రార్ ఇచ్చారు. ఎవరు ఆ ప్రభుత్వంలో ఉన్నవాళ్లు? ఎవరా వైస్ ఛాన్సలర్లు, మీరు నియమించిన వాళ్లు కాదా (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)?

అధ్యక్షా, నేను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. ఒక విచారణ కమిటీ వేశారు. విచారణ కమిటీ ఎవర్ని విచారించాలి? విద్యార్థులను విచారిస్తుందా, అధ్యాపకులను విచారిస్తుందా? ఆ యూనివర్సిటిలోని అధ్యాపకుల్లో వర్గ విబేధాలు ఉన్న మాట వాస్తవం. మీరు ఔనన్నా, కాదన్నా అది వాస్తవం. అక్కడున్న వర్గ విబేధాలను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం విచారణ కమిటీ వేస్తే ఏ ప్రొఫెసర్ అయితే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వాళ్లు మెన్షన్ చేసిన వాళ్లున్నారో వాళ్లు ఏ విధంగా విచారణ కమిటీ ముందుకు వస్తారు? వాళ్లు ఆ పాలనలో భాగస్వాములు కాదా? జరిగిన అరాచకంలో వాళ్లకు బాధ్యత లేదా? ఎంక్వైరీ కమిటీ ముందుకు విద్యార్థులు రావాలి. ఆర్కిటెక్చర్ కాలేజీలో ఉన్న ఆడపిల్లలు రావాలి. వాళ్లు చెప్పాలి. ఖచ్చితంగా ఆ వాస్తవాలను

ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇవేళ కేవలం వ్యక్తులను టార్గెట్ చేసుకుని ఈ ప్రభుత్వం మీద బురద చల్లాలనే ప్రయత్నం దయచేసి చేయొద్దని వైకాపా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మంచిది కాదు. నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. నిజంగా ఎవరైతే పేపరులో పబ్లిష్ చేశారో, ఎవరైతే చనిపోయిన అమ్మాయి ఉందో ఆ అమ్మాయి యొక్క అర్ధనగ్నమైన వీడియోలు తీశారో ఆ వీడియోలు తీయడం మూలాన ఆ అమ్మాయి చనిపోయిందని చెబుతున్నారు. వాటన్నింటిని మీద ప్రభుత్వం విచారణ చేసిందా, విచారణ చేస్తే వాస్తవాలు ఏమిటి? నిజంగా ఆ వీడియోలు ఉన్నాయా, వీడియోలు లేకపోతే ఏ పత్రికలైతే అవాస్తవాలు చెప్పారో, ప్రజలను తప్పుదోవపట్టించే విధంగా చేశారో వాళ్లమీద మీరు చర్యలు తీసుకుంటారా, లేదా?

11/11-00 AM

అధ్యక్షా నేను కోరేది ఒక్కటే, వ్యవస్థలో లోపాలు ఉన్న మాట వాస్తవం. అది మీ ప్రభుత్వ హయాంలో ఉన్నాయి. మీరు చేసిన పది సంవత్సరాల పాపం అది. పది సంవత్సరాల పాప ఫలితమే రిషితేశ్వరి ఆత్మహత్య. వారు చెప్పారు, సాంబశివరావు గారు అనే వ్యక్తి అక్కడ ఉన్న వియ్యన్న రావు గారు పాపం ఆయన పేరును మెన్షన్ చేశారు. ఆయన రిటైర్ అయ్యారు. టర్మ్ అయిపోయిన తర్వాత ఇన్‌ఛార్జ్ వీసీగా ఉన్నారు. ఆయన వచ్చి మూడు నెలలు అయ్యింది. మూడు నెలల్లోనే జరుగుతాయా? 10 సంవత్సరాల పాటు హరగోపాల్‌రెడ్డి అనే ఆయన పని చేశారు. ఒక టర్మ్ వియ్యన్న రావు అనే అయన పని చేశారు. ఏమి జరిగింది? తీయండి, వాటన్నింటి మీద ప్రభుత్వ చేత విచారణ జరిపించండి. నేను కోరేది ఒక్కటే, దయచేసి రాజకీయం చెయ్యొద్దు. మీకున్న అలవాటు ఏమంటే చని పోయిన శవాల మీద రాజకీయం చేయడమన్నది మీ జన్మహక్కు. ఆ పేటెంట్ ఏదన్నా ఉంటే మీకే ఉంది. మిమ్మల్ని నేను కోరేది ఒక్కటే, యూనివర్శిటీలో జరుగుతున్న ఈ విషయాలన్నీ ఆవేదనతో చెబుతున్నాను. ఇంకా చెప్పాలంటే చాలా చెబుతాను. ఆ వ్యక్తులు ఎవరెవరు ఉన్నారో, ఎవరెవరు దీని తతంగం అంతా నడిపారో, వీటన్నింటికీ ఫైనాన్స్ ఎవరెవరు చేశారో, చెప్పాలంటే చాలా చెబుతాను. నేను కోరేది ఒక్కటే దయచేసి వ్యక్తుల్ని టార్గెట్ చేయకండి. మనం వ్యవస్థ మీద పోరాడదాం. సూచనలు చేయండి. వ్యవస్థను బాగు చేద్దాం. రిషితేశ్వరి లాంటి వాళ్లు మరెవ్వరూ కూడా ఇటువంటి సంఘటనలకు గురికాకుండా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకునే విధంగా మార్పులను తీసుకురమ్మని చెబుదాం. మీరిచ్చే సూచనలను కచ్చితంగా ఆహ్వానిస్తాం. కానీ నేను హోం మినిష్టర్ గారిని అడుగుతున్నాను. ఆ ఆడపిల్ల ఆత్మహత్య నాకు ఎంతో ఆవేదనను కలిగించింది. చనిపోయి ఆమె తల్లిదండ్రులు ఏడుస్తుంటే, లేని వీడియోలను ఉన్నట్లు రాసి, ఆ పాప ఆత్మ ఘోషించే విధంగా చేశారు. నిజంగా ఆ వీడియోలు ఉన్నాయా ప్రభుత్వం విచారణ చేస్తుందో లేదో కూడా సభకు తెలియజేయాల్సిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను.

(ఈ దశలో శ్రీమతి ఆర్.కె.రోజా తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని అభ్యర్థించసాగింది)

శ్రీమతి ఉప్పులేటి కల్పన ः అధ్యక్షా నాగార్జున యూనివర్శిటీలో రిషితేశ్వరి ఆత్మహత్య సంఘటన రాష్ట్రంలోనేకాదు దేశంలోని అందరి హృదయాలను కలచివేసింది. నాగార్జున యూనివర్శిటీలో ఉన్న పరిస్థితిని చూస్తే ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు కూడా చెప్పారు. కులం గురించి ఇప్పుడు ప్రస్తావన వచ్చింది కాబట్టి నేను చెబుతున్నాను. నాగార్జున యూనివర్శిటీ మొత్తం కుల గజ్జితో కుళ్లిపోయింది. యూనివర్శిటీని సందర్శించినప్పుడు అక్కడ ఉన్న బోర్డులను చూస్తే ఆ విషయం అర్థమవుతుంది. అక్కడ ఎస్సీ, బీసీ స్టూడెంట్స్‌కి విలువ లేదు. ఈ సంఘటన జరిగిన వెంటనే ఎవరిని సస్పెండ్ చేశారంటే ఒక ఎస్సీ కేటగిరీకి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్‌ని సస్పెండ్ చేశారు. దానికి పరోక్షంగా కారణమైన బాబురావు గారు అక్కడ ప్రిన్సిపల్‌గా ఉంటే ఆయనను వెంటనే సస్పెండ్ చేయకుండా ఆయనంతట ఆయనే రాజీనామా చేసేశాడని చెప్పి, దాని మీద రిపోర్టు వచ్చేంత వరకు వేచిచూసి, రిపోర్టు వచ్చిన తర్వాత సస్పెండ్ చేశామని చెప్పారు. మంత్రి గారు అక్కడికి వెళ్లినప్పుడు ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేసి, ఆ రిపోర్టులో బాబురావు గారి తప్పేమి లేదని, ఆయన మీద ఎలాంటి చర్యలను తీసుకోవాల్సిన అవసరం కూడా లేదని సభ్యులు సలహా ఇచ్చారని చెప్పడం జరిగింది. ఎస్సీ, బీసీ కేటగిరీలకు చెందిన స్టూడెంట్స్ అక్కడ 80 శాతం మంది ఉన్నారు. ఇలాంటి వేధింపులకు ఆ అమ్మాయి గురయ్యిందంటే, ఆ అమ్మాయి ఒక బీసీ కేటగిరికి చెందిన విద్యార్థిని. మరి అలాంటి విద్యార్థిని మీద లైంగిక వేధింపులు, ర్యాగింగు ఇవి రెండు మాత్రమే కాకుండా కుల వివక్ష కూడా అక్కడ పని చేసిందని నేను తెలియజేస్తున్నాను.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 15 నెలల కాలంలో నారాయణ కళాశాలలకు చెందిన విద్యార్థులే దాదాపు 11 మంది ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. మరి నారాయణ కళాశాలలు విద్యా సంస్థలా లేక చావులకు కర్మాగారాలా అని అడుగుతున్నాను. అంతేకాదు ఇంతకు ముందు గౌరవ శాసనసభ్యురాలు అనిత గారు మాట్లాడుతూ సంప్రదాయాల గురించి, గౌరవాల గురించి, సభ్యత, సంస్కారాల గురించి మాట్లాడారు. మరి వారిని నేను ఒక ప్రశ్న అడగదల్చుకున్నాను. MLA hits Teacher with Sandals. Case booked on MLA for slapping the Teacher. మరి ఎమ్మెల్యే గారు కూడా టీచింగ్ ప్రొఫెషన్ నుంచే వచ్చారు. టీచింగ్ ప్రొఫెషన్ నుంచి వచ్చిన అలాంటి ఆమె, తోటి టీచర్ మీద ఆ మాత్రం గౌరవం కూడా లేకుండా చెప్పు తీసుకొని కొట్టారంటే, వారి సంస్కారం ఎంతో వారే ఒకసారి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

ఈ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన పేద విద్యార్థుల మరణాలు, హత్యలు జరుగుతున్నాయి. వారి ప్రాణాలంటే ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి లెక్కలేదు.

ఇది కచ్చితంగా ప్రభుత్వ హత్యేనని మేము భావిస్తున్నాం. దీని మీద పూర్తి విచారణ జరగాలి. అదే విధంగా ఒక ప్రాణం ఖరీదు రూ.10 లక్షలని చెబుతున్నారు. మరి ఒక నిండు ప్రాణం ఖరీదు రూ.10 లక్షలా అని మేము అడుగుతున్నాము. అంతేకాదు ఇప్పటి వరకు దీని మీద ఏమి చర్యలు తీసుకున్నారని గౌరవ మంత్రిగారిని అడిగితే అంతా అనుమానంగా సమాధానం చెబుతున్నారు. మరి స్పష్టంగా సమాధానం చెప్పాలి. అంతేకాదు ర్యాగింగును రూపు మాపడానికి, లైగింక వేధింపులకు పాల్పడే వారిని నిర్మూలించడానికి ఎటువంటి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను మంత్రిగారు రూపొందించారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు : అధ్యక్షా, దురదృష్టకరమైన ఇలాంటి సంఘటనను కూడా వైఎస్ఆర్సిపీనే కాదు, తెలుగుదేశం పార్టీ అనే కాదు రెండు పార్టీలు కూడా దీనిని రాజకీయం చేయడమనేది దురదృష్టకరం. ఒక విద్యార్థిని మనస్తాపంతో ర్యాగింగ్ అనే పెనుభూతం బారిన పడి ఆత్మహత్య చేసుకుంటే అంతకంటే దారుణం మరొకటి ఉండదు. దీనిని కూడా రాజకీయం చేయడం దురదృష్టకరం. ర్యాగింగుకు ఎవరైతే పాల్పడ్డారో వారిని తప్పనిసరిగా కఠినంగా శిక్షించాలి. దీని మీద హోం మినిస్టర్గారు కూడా ఒక స్టేట్మెంటును ఇవ్వాలి. ఎందుకంటే ఇటువంటి వ్యక్తులు ఇంకా ఎంత మంది ఉన్నారో మనకు తెలియదు. ఆ అమ్మాయి ఆత్మహత్య చేసుకున్న తర్వాత ఈ విషయాలన్నీ బయటకొస్తున్నాయి. అక్కడ జరిగిన సంఘటన విషయంలో స్టూడెంట్స్ మొత్తాన్ని విచారించారా లేదా అనేది ఎప్పుడూ పేపర్లో రాలేదు. అంతకు ముందు ఏమైనా వేధింపులు జరిగినవా లేక వీడియోస్ అంటువంటివి ఏమైనా ఉన్నట్లు భావిస్తున్నారా అనేది మొత్తం యూనివర్శిటీల్లో ఉన్న విద్యారినీ విద్యార్థుల ద్వారా తెలుసుకోవాల్సిన బాధ్యత పోలీసు అధికారుల మీద ఉన్నది. తప్పనిసరిగా ముఖ్యమంత్రి గారు కూడా దీని మీద కలుగజేసుకొని హోం మినిస్టర్ గారి ద్వారా దీని మీద సమగ్రమైన దర్యాప్తును జరిపించాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి వంగలపూడి అనిత : అధ్యక్షా, ప్రతిపక్షం వారి ధోరణి చూస్తుంటే గురివిందగింజ మాదిరిగా తయారయ్యారు. వాళ్ల క్రింద ఉన్న మచ్చ వారికి కనిపించడం లేదు.

(ఈ దశలో కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : అనిత గారూ.. ఒన్ మినిట్ .. ఎస్.. నెహ్రూ గారూ..

శ్రీ జ్యోతుల నెహ్రూ : అధ్యక్షా, ఇప్పుడు సభలో ఏదైతే క్వశ్చన్ అవర్ కింద ఒక ప్రశ్న వచ్చిందో అది చర్చగా మారింది. అయితే దీనికేమి అభ్యంతరం లేదు. ఎందుకంటే ఈ ప్రశ్న యొక్క ప్రాధాన్యత ఆ విధంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ ః చర్చగా మారలేదు నెహ్రూ గారు. ప్రశ్న యొక్క ప్రాధాన్యతను బట్టి గౌరవ సభ్యురాలు కోరినప్పుడు వారికి తగినంత సమయం ఇవ్వడం జరిగింది. It is not discussion.

శ్రీ జ్యోతుల నెహ్రూ ః అధ్యక్షా చర్చ ఎంత సుధీర్ఘంగా సాగినా మాకు అభ్యంతరం లేదు. ఎందుకంటే, దీని మీద ఒక అర్థవంతమైన చర్చ జరగడం చాలా మంచిది. అయితే ఇక్కడ ఆరోపణలకు ప్రత్యారోపణలకు మనం అవకాశం ఇచ్చే పరిస్థితుల్లో, మీరు నరేంద్ర కుమార్ గారికి ఏ విధంగానైతే అవకాశం ఇచ్చారో, అదే విధంగా పాయకరావుపేట గౌరవ శాసనసభ్యురాలు కూడా మా శాసనసభ్యురాలు మీద పేరు పెట్టి అభియోగం చేసిన పరిస్థితి ఉంది.

12/11-10 AM

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట): ఆవిడకు కూడా మీరు ఒక అవకాశం ఇవ్వవల్సిన పరిస్థితి ఉంది. క్వశ్చన్ వేసిందే ఆవిడ.

మిస్టర్ స్పీకర్: నెహ్రూ గారు దయచేసి కూర్చోండి. అనిత గారు, మీరు మాట్లాడండి.

శ్రీమతి వి.అనిత (పాయకరావుపేట): అధ్యక్షా, గౌరవ ఎమ్మెల్యే గారికి ఒక సూచన. కావాలనుకుంటే, రికార్డ్స్ చూసుకోవచ్చు. నేను మహిళా ఎమ్మెల్యేలు అని అన్నాను గానీ ఎక్కడ కూడా పేరు మెన్షన్ చేయలేదు. కానీ, ఆ ఎమ్మెల్యే నా పేరు మెన్షన్ చేశారు కాబట్టి ఇప్పుడు నేను చెబుతున్నాను. గురివిందగింజ మాదిరిగా వాళ్ల క్రింద మచ్చలు వాళ్లకు కనిపించకుండా బయటి వాళ్ల గురించి మాట్లాడటమనేది దయచేసి అవివేకం. అవి మానుకోవాలి. దయచేసి గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులకు ఒక విషయం చెప్పదలిచాను. మీరేమైతే మాట్లాడుతున్నారో, కేసులు పెట్టే విషయమై పేపర్లల్లో వార్తలు వచ్చాయో ఆ వార్తలు కేవలం "సాక్షి" దినపత్రికలో మాత్రమే వచ్చాయి. ఆ పేపర్ వైఎస్ఆర్సిపికి పాపులర్ పేపర్. దానికి సంబంధించిన వార్తా కథనాలు మాత్రమే వస్తున్నాయి. నిజంగానే ఒక విషయాన్ని గురించి గర్వంగా చెప్పగలను. నేను తెలుగుదేశం పార్టీ మహిళా ఎమ్మెల్యేను. తెలుగుదేశం పార్టీలోని మహిళలకు ఆత్మ గౌరవం ఎక్కువ. ఆత్మగౌరవాన్ని ఎక్కడైనా కించపర్చే విధంగా పరిస్థితి ఉన్నదంటే, మేం ఎంతవరకైనా వెళ్తాం, ఎంత వరకైనా సాధించుకోని వస్తామని నేను క్లారిఫికేషన్ ఇస్తున్నాను. థ్యాంక్యు అధ్యక్షా.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా..,

MR SPEAKER: You have taken enough time. Please, be seated. Nehru garu..

Yes, Minister for Home.

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం): అధ్యక్షా, రిపితేశ్వరి ఆత్మహత్యకు సంబంధించిన అంశం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ అంశాన్ని సీరియస్‌గా తీసుకుని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి (ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత, సాంకేతిక విద్య) శాఖ మంత్రి గారిని అక్కడకు పంపించడం కూడా జరిగింది. ఆ అంశానికి సంబంధించి పూర్తిగా ప్రభుత్వం విచారణ కూడా చేయడం జరిగింది. ఆ యూనివర్శిటీ పరిధిలోని సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బాబురావు గారిని పదవి నుంచి తొలగించడమే గాకుండా విచారణలో ఆయన పేరును చేర్చడం జరిగింది. 87 మంది విద్యార్థులతో కేసుకు సంబంధించిన విచారణ జరుగుతోంది. విచారణలో ప్రిన్సిపాల్ శ్రీ బాబురావు గారి పాత్ర కనుక ఉన్నట్టుగా తేలితే తప్పనిసరిగా వారిపైన కేసు నమోదు చేయడం కూడా జరుగుతుందనే విషయాన్ని సభాముఖంగా గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా గారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కళాశాలల్లో గానీ, విశ్వవిద్యాలయాల్లో గానీ ర్యాగింగ్ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు కట్టుదిట్టమైన చర్యలు, నిర్ణయాలు ప్రభుత్వపరంగా తీసుకోవడం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైనప్పుడు తక్షణమే అందుకు బాధ్యులైన వారిపైన సీరియస్‌గా కేసులు నమోదుచేయాలని, అలాగే అందులో ఎవరైతే విద్యార్థులు ఇన్వాల్వ్ అవుతారో ఆ విద్యార్థులను బ్లాక్‌లిస్ట్‌లో ఉంచి టి.సి.లిచ్చి పంపడమే గాకుండా భవిష్యత్తులో మరే విద్యా సంస్థల్లో చదువుకునే అవకాశం లేకుండా చేయాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుందని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అలాగే, ఆ యూనివర్శిటీకి సంబంధించి గత పది సంవత్సరాలుగా ఆ యూనివర్శిటీలో పూర్వ విద్యార్థులు తిష్టవేసి అనేక కార్యక్రమాలను చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే, అక్రమంగా తిష్టవేసిన పూర్వ విద్యార్థులను హాస్టళ్ల నుంచి బయటకు పంపించడం జరిగింది. ప్రస్తుతం యూనివర్శిటీని set right చేయడమే గాకుండా ఆ యూనివర్శిటీకి కొత్తగా వైస్ చాన్స్‌లర్‌ను ప్రభుత్వం నియమించి, అక్కడ పరిస్థితిని చక్కదిద్దమనే ఆదేశాలను ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ప్రసుత్తం యూనివర్శిటీలోకి బయటి వ్యక్తుల ప్రవేశాన్ని నిరోధించడం జరిగింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అనేక యూనివర్శిటీలున్నాయి, అనేక కాలేజీలున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయం ప్రకారం అన్ని కళాశాలల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని ర్యాగింగ్‌ను నిరోధించమని ఆయా కాలేజీ యాజమాన్యాలను మేం కోరడం జరిగింది. ర్యాగింగ్ విషయంలో కాలేజీల మేనేజ్‌మెంట్ గానీ, విద్యార్థులు గానీ, పోలీసులతో సంబంధం పెట్టుకుని ఎప్పటికప్పుడు బాధ్యులైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి ర్యాగింగ్ లాంటి కార్యక్రమాలు జరగనివ్వకుండా నిరోధించమనే ఆదేశాలను గౌరవ ముఖ్యమంత్రి గారు ఇవ్వడం జరిగింది. ఇలాంటి దురదృష్టకరమైన సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. ఎంతో దూరం నుంచి చాలా మంది విద్యార్థులు చదువుకోవడానికి యూనివర్శిటీలకు రావడం జరుగుతుంది.

తెలిసో, తెలియకో తప్పు జరిగితే ఆ తప్పును సరిదిద్దేందుకు గాను సంఘటనను వెలుగులోకి తెచ్చి ప్రచారం చేయాల్సిన అవసరం కూడా అందరిపైన ఉంది. తప్పనిసరిగా అలాంటి కార్యక్రమాలు జరిగినప్పుడు ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకుంటుందనే ఆదేశాలను యూనివర్శిటీ యాజమాన్యానికి ఇవ్వడం జరిగిందనే విషయాన్ని సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చాలా మంది గౌరవ సభ్యులు ఇందాక మాట్లాడారు. చాలా విషయాలను చెప్పడం కూడా జరిగింది. శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గారు ఒక విషయం చెప్పారు. కానీ, విడియో క్లిప్పింగ్స్ ఇంత వరకు ప్రభుత్వానికి అందలేదు. తప్పనిసరిగా ప్రభుత్వం తరపున మళ్లీ విచారణ చేయిద్దాం. ఏ విషయానైనా తప్పనిసరిగా విచారణ జరిపించి, బాధ్యులపైన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అలాగే, ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులపైన తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అధ్యక్షా, రిషితేశ్వరికి సంబంధించిన కేసు విషయంలో శ్రీ నరేంద్ర కుమార్ గారు ఒక విషయం గురించి చెప్పారు. విచారణ జరిపే సమయంలో నేరుగా విద్యార్థులతో కూడా విచారణ జరపాలని నరేంద్ర కుమార్ గారు కోరడం జరిగింది. అందుకు సంబంధించి 87 మంది విద్యార్థులతో నేరుగా విచారణ జరిగింది. అవసరమైతే మరి కొంత మంది విద్యార్థులతో విచారణ జరిపి ఎవరైతే బాధ్యులున్నారో వారందరిపైన కూడా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని సభాముఖంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇప్పటికే యూనివర్శిటీకి సంబంధించిన వైస్ చాన్స్‌లర్‌ను తొలగించడం జరిగింది. అలాగే యూనివర్శిటీల్లో గానీ, కాలేజీల్లో గానీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఆ దిశగా ఇప్పటికే ప్రభుత్వం చర్చించింది. కేవలం ఈ సంఘటనకే పరిమితం కాకుండా రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో గానీ, కళాశాలల్లో గానీ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసేందుకు గానీ, చర్యలు తీసుకునేందుకు గానీ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. పోలీస్ శాఖ కూడా ఎప్పటికప్పుడు డిఎస్పీ స్థాయిలో గానీ, ఎస్పీ స్థాయిలోని అధికారులను యూనివర్శిటీలకు పంపించి విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇప్పించడమే గాకుండా యాజమాన్యంతో చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇది వరకు ఆ పరిస్థితి లేదు. కానీ, ఇప్పుడు పరిస్థితిని చక్కదిద్దడం జరుగుతుందనే విషయాన్ని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

MR SPEAKER: O.K. Minister for Education.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా..,

MR SPEAKER: Let him complete. Please sit down Nehru garu. Yes, Minister for Education.

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి): అధ్యక్షా, ఏదైతే రిషితేశ్వరి ఆత్మహత్య పైన సభలో ఇప్పుడే గౌరవ సభ్యులు మాట్లాడిందంతా విన్నాం. అందుకు సంబంధించి కూడా గౌరవ హోం శాఖ ఉప ముఖ్యమంత్రి గారు చాలా క్లియర్‌గా సమాధానం చెప్పడం జరిగింది.

అధ్యక్షా, ఇందాక మా సోదరుడు శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చెప్పినట్టుగా ప్రతి విషయాన్ని రాజకీయం చేయాలని చూస్తే అది కరెక్టు కాదు, పద్ధతి కాదు. కొన్ని విషయాలను, అంశాలను రాజకీయాలకు వాడుకోవాలే తప్ప ఒక ఆడపిల్ల గురించి రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదు. అందరు చెప్పినట్టుగానే రిషితేశ్వరి మంచి మెరిటోరియస్ స్టూడెంట్. జరిగిన కొన్ని సంఘటనల వల్ల ఆత్మహత్యకు పాల్పడటం జరిగింది. ఆ విధంగా ఆత్మహత్యలను నివారించడానికి ప్రభుత్వపరంగా ఏ విధమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనే విషయంలో గానీ, భవిష్యత్తులో ఆ విధమైన సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు అవసరమైన constructive suggestions కనుక ప్రతిపక్షం ఇచ్చినట్లైతే వాటిని స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ సంఘటన జరిగిన తరువాత ప్రభుత్వం సరిగా స్పందించలేదని, చర్యలు తీసుకోలేదని కొంత మంది సభ్యులు మాట్లాడారు. అదే విధంగా ప్రభుత్వం ర్యాగింగ్‌ను కంట్రోల్ చేయలేదనే విధంగా మరి కొంత మంది మాట్లాడారు. అది కొంత వరకు వాస్తవమే. సంఘటన జరిగే వరకు అక్కడ యూనివర్శిటీలో ఉన్న సిస్టమ్ పూర్తిగా collapse అయింది. మళ్లీ కచ్చితంగా collapse అయిన సిస్టమ్‌ను re-built చేయాల్సిన అవసరముంది. ఇప్పటికే ప్రభుత్వం ప్రక్షాళన చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం కూడా జరిగింది. కచ్చితంగా ర్యాంగింగ్ ఫ్రీ రాష్ట్రంగా చేయడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఏయే చర్యలు తీసుకోవాలో అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంటోంది. భవిష్యత్తులో రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థల్లో కూడా ర్యాగింగ్ అనే పదం విద్యార్థుల నోటి నుండి వినిపిస్తే ఏమవుతుందో అనే విధంగా చట్టాలను ప్రభుత్వం రూపొందించే కార్యక్రమం చేస్తోంది. అందులో భాగంగానే ఈమధ్య జరిగిన రిషితేశ్వరి సంఘటన జరిగిన తరువాత ఏయే చర్యలను ప్రభుత్వం తీసుకున్నదనే విషయం అందరికి కూడా తెలిసిందే.

అధ్యక్షా, సంఘటన జరిగిన తరువాత క్షేత్రస్థాయిలో విచారణ జరిపించడంతో పాటు పోలీస్ విచారణ జరిపించడం జరిగింది. దానితో పాటుగా రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. ఆఫీసర్ ద్వారా సంఘటనపైన విచారణ జరిపించిన సంగతి కూడా అందరికి తెలుసు. విచారణ జరిపే సమయంలో అక్కడ స్థానికంగా ఉండే విద్యార్థులను కూడా విచారించడం జరిగింది. విచారణ జరిపిన కమిటీలు ప్రభుత్వానికి రిపోర్ట్‌ను అందిస్తూ కొన్ని సూచనలను కూడా చేశాయి. ఆ సూచనలన్నింటిని కూడా ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు నివేదించమని విచారణాధికారులు కోరారు. ర్యాగింగ్‌ను నిరోధించడానికి గాను ఫ్రెషర్స్‌డేను ఒక మాసం లోపలే కంప్లీట్ చేయమన్నారు. అది కూడా కాలేజీ క్యాంపస్‌లో నిర్వహించమనే సూచనను చేశారు. టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటుచేయమని, బయోమెట్రిక్, సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలనేటటువంటి

సూచనలను విచారణాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగ అన్నింటి మీద చర్యలు చేపట్టడం జరిగింది. అయితే ఒక విషయాన్ని గౌరవ సభ్యులు గమనించడం లేదు.

అధ్యక్షా, 2007వ సంవత్సరం డిసెంబర్ మాసంలో మా పార్టీ ఎమ్మెల్యే గారు చెప్పినట్టుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "అయేషా" హత్య జరిగింది. ఆ హత్యకు సంబంధించిన విషయంలో ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఊరు, వాడనే గాకుండా మొత్తం రాష్ట్రమంతటా తిరిగారు. మా కుటుంబానికి న్యాయం చేయండి, మా అమ్మాయిది ఆత్మహత్య కాదు, హత్య చేశారని, హత్యలో ప్రముఖ నాయకుడి కుటుంబ సభ్యులు కూడా ఉన్నారని తమకు న్యాయం చేయమని ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఊరు, వాడనే గాకుండా మొత్తం రాష్ట్రమంతటా తిరగడం జరిగింది. అయినప్పటికి కూడా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదు. అలాగే 2008వ సంవత్సరంలో హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మల్లేశ్వరి అనే ఒక అమ్మాయి ఆత్మహత్య చేసుకుంటే ఆనాటి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఆ అమ్మాయి తండ్రి విజయవాడలోని రైల్వేస్ డిపార్ట్‌మెంట్‌లో ఒక కళాసిగా పనిచేసేవాడు. అతడే డైరెక్ట్‌గా వైస్ చాన్స్‌లర్‌కు, రిజిస్ట్రార్‌కు హత్యతో సంబంధం ఉందని చెప్పినప్పటికి కూడా ఆనాడు ప్రభుత్వం నుంచి స్పందన కరువైంది. ఈ విధమైన సంఘటనలు రాష్ట్రంలో జరగడమనేది ఆగాల్సిన అవసరముంది.

అధ్యక్షా, రిషితేశ్వరి సంఘటన జరిగిన తరువాత గవర్నమెంట్ తీసుకున్న చర్యల పైన ఆ అమ్మాయి తండ్రి శ్రీ మురళీకృష్ణ గారు డైరెక్ట్‌గా నా మొబైల్‌కు మెసెజ్‌లు పంపించారు.

(ఆ దశలో మొబైల్ నందలి మెసెజ్‌లను గౌరవ మంత్రి గారు చదివి వినిపించారు)

"1. Thank you Sir, you are taking very good steps for purifying the Universities - Rishiteswari's father.

2. Thank you Sir, you have appointed Madam Smt. Udayalaxmi as Vice-Chancellor.

ఇంకో మెసెజ్‌లో పంపిన సమాచారం ఈ విధంగా ఉంది.

3. Received Rs.10.00 lakhs cheque - Rishiteswari's father".

అధ్యక్షా, ఒక సంఘటన జరిగిన తరువాత ప్రభుత్వం ఎంత proactive గా పనిచేసింది, ఇమ్మిడియేట్‌గా ర్యాంగింగ్‌ను అరికట్టడం కోసం ప్రభుత్వం ఎటువంటి ప్రక్షాళన కార్యక్రమాన్ని చేస్తుంది, యూనివర్శిటీలో బయటి వ్యక్తులు ఏళ్ల తరబడి అక్కడ తిష్ట వేసిన వారందరిని కూడా ఒక స్పెషల్ డ్రైవ్ పెట్టి బయటకు పంపించడం జరుగుతోంది. కచ్చితంగా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ఏం చేయాలో అన్ని చర్యలు తీసుకుంటోంది. గతంలో

ర్యాగింగ్‌లో ఇన్వాల్వ్ అయితే కేవలం టి.సి.లిచ్చి బాధ్యులైన విద్యార్థులను యూనివర్శిటీ యాజమాన్యం పంపించేది. ఇప్పుడు టి.సి.లివ్వడమే గాకుండా బాధ్యులపైన వేరే ఏ విద్యా సంస్థలో కూడా విద్యనభ్యసించకుండా ఉండే విధంగా చట్టాన్ని తీసుకురావడం జరుగుతోంది. అదే విధంగా ర్యాగింగ్ ఇన్సిడెంట్ ఏ విద్యా సంస్థలో జరిగితే ఆ విద్యా సంస్థ యొక్క రికగ్నిషన్‌ను రద్దు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అంతేగాకుండా ఆ విద్యా సంస్థ యాజమాన్యానికి సంబంధించిన వ్యక్తిని కూడా అందుకు బాధ్యుడిని చేసే కార్యక్రమం కూడా జరుగుతోంది. యాంటీ ర్యాంగింగ్ యాక్ట్‌తో పాటు, నిర్భయ మరియు Sexual Harassment Act వంటి అన్ని యాక్ట్‌లను కలిపి ఈరోజున రిషితేశ్వరి విషయంలో కేసును నమోదు చేయడం జరుగుతోంది. ప్రతిపక్షపార్టీ కూడా ప్రభుత్వానికి constructive suggestions ఇవ్వాల్సిన అవసరముంది. దయచేసి సంఘటనను మాత్రం రాజకీయం చేయకండి. మీరు వేరే విషయాల్లో రాజకీయం చేయాలనుకుంటే చేసుకోండి. మాకేమి అభ్యంతరం లేదు. ఒక ఆడపిల్ల ఆత్మహత్య చేసుకున్న సంఘటనను కూడా రాజకీయంగా వాడుకోవాలనే ప్రయత్నాన్ని దయచేసి ప్రతిపక్షపార్టీ చేయొద్దు. సంఘటనలో ఇన్వాల్వ్ అయిన వ్యక్తి బాబురావా, సుబ్బారావా, వెంకటరావా అనేది ప్రభుత్వానికి అవసరం లేదు. ఎంతటి స్థాయి వ్యక్తి అయినా సరే కచ్చితంగా ఉక్కుపాదంతో ప్రభుత్వం బాధ్యులను శిక్షించడం జరుగుతుంది. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఏమేమి చర్యలను ప్రభుత్వం తీసుకోవాలో అన్నింటిని తీసుకుంటోంది. ఇప్పటికే ప్రక్షాళన కార్యక్రమం జరుగుతోంది. ప్రతిపక్షపార్టీ constructive suggestions ఇస్తే, We are ready to accept it.

13/11-20 AM

మిస్టర్ స్పీకర్ ః రోజా గారు..

శ్రీమతి ఆర్‌కె. రోజా ః అధ్యక్షా, మంత్రి గారి సమాధానానికి సంతోషం. ఆయన చెప్పినట్లు అన్నీ జరిగితే మాకన్నా ఎవ్వరూ సంతోషపడరు. ఎందుకంటే, ఈరోజు బాబురావు గారి మీద ఏదైతే కమిటి ఇచ్చిందో "to investigate the Principal Babu Rao, as per the provisions laid down in the Anti Ragging Act, 1997, Nirbhaya Act on Prohibition of Sexual harassment of women at work place", అని ఇచ్చినా కూడా అతను యూనివర్సిటీ బయట Freshers Day, ఏవిధంగా తాగి తందనాలాడినా 15 నెలలు పట్టించుకోకుండా రిషితేశ్వరి తండ్రి నాకు మెసేజ్ పంపించారనడం చాలా హాస్యాస్పదంగా ఉంది. రెండవది రిషితేశ్వరి తల్లిదండ్రులకు ఒకే ఒక్క కూతురు. ఆ కూతురు చనిపోయి దిక్కుతోచక పోలీసు స్టేషన్‌కు, కాలేజీకి రిషితేశ్వరి తల్లిదండ్రులు తిరుగుతుంటే, కనీసం వారిని పరామర్శించకుండా, హోటల్‌లో కూర్చొని బాధలో ఉన్న తల్లిదండ్రులను హోటల్‌కు పిలిపించుకున్నారు అంటే వీళ్ల సంస్కారం ఏమిటో అర్థం చేసుకోండి. ఆ అమ్మాయి చనిపోతే, చనిపోయిన రోజున వెళ్లకుండా, నాలుగు రోజులు తరువాత అక్కడకు వెళ్లి హడావిడిగా, అక్కడ

ఒక అరగంట ప్రెస్‌మీట్ పెట్టి పరుగెత్తుకుంటూ హైదరాబాద్‌కు వస్తే, ముఖ్యమైన కార్యక్రమం ఉందో లేదా క్యాబినెట్ మీటింగ్ ఉందో అనుకుంటే, శ్రీమంతుడు సినిమా ఆడియో ఫంక్షన్‌కు వెళ్లారు. ఆడియో ఫంక్షన్‌ల మీద ఉన్న చిత్తశుద్ధి పిల్లల మీద ఉంటే, ఈరోజు ఇంతమంది చనిపోయేవారా అని అడుగుతున్నాను. ఈరోజు నారాయణ కాలేజిలో 11 మంది విద్యార్థులు చనిపోయారు. మొన్న ఇద్దరు చనిపోయినప్పుడు త్రిసభ్య కమిటీ వేశారు. ఇంతవరకు ఆ నివేదిక లేదు. వాళ్ల వియ్యంకుడని చెప్పి చనిపోయిన 11 మంది విద్యార్థుల సంఘటనపై విచారణ వేయకుండా ఈరోజు వరకు తప్పించుకు తిరుగుతున్నారు.

(ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడింది.)

మిస్టర్ స్పీకర్ : ప్లీజ్.. మినిస్టర్ గారు..

శ్రీ గంటా శ్రీనివాసరావు : అధ్యక్షా, రోజా గారు మాట్లాడిన మాటలకు సమాధానాలు చెప్పడం నాకే కొంచెం బాధగా ఉంది. ఎందుకంటే రిషితేశ్వరి తల్లిదండ్రులను నేను హోటల్‌కు పిలిపించుకున్నానని చెప్పారు. ఆయేషా తల్లిదండ్రుల మాదిరిగా మాకు న్యాయం చేయండంటూ ఊరూ వాడా తిరగలేదు. సంఘటన జరిగిపోయిన రోజు Same day నేను నాగార్జునా యూనివర్సిటికి వెళ్లిన రోజు రిషితేశ్వరి తల్లిదండ్రులు వారి ఊరిలో ఫంక్షన్‌లో ఉన్నారు. యూనివర్సిటీకి మీరు వెళ్లారు, జరిగిన విషయంపై కమిటీ వేస్తున్నారంట కదా ఆ కమిటీలో ఎవరైతే ప్రిన్సిపల్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారో ఆ ప్రిన్సిపల్ పేరు పెట్టారంట, ప్రిన్సిపల్ పేరు తీసివేయండి అని రిషితేశ్వరి తండ్రి నాకు నేను యూనివర్సిటిలో ఉన్నప్పుడే ఫోన్‌చేసి చెప్పారు. వెంటనే ఆ కమిటీ పేర్లు చూస్తే, ప్రిన్సిపల్ ఉన్నారు కాని వారు చెప్పినట్లుగా ఏదైతే అభియోగం మోపబడి ఉన్నారో ఆ ప్రిన్సిపల్ పేరు లేదు. మీరు అటువంటి ఆందోళన పడవలసిన అవసరం లేదు అని రిషితేశ్వరి తండ్రి గారికి చెప్పడం జరిగింది. తరువాత ప్రిన్సిపల్స్, స్టూడెంట్స్, సీనియర్ టీచర్స్‌తో కమిటి వేశాం. ఆ కమిటి కాదు బయటనుండి కమిటి వేస్తే బాగుంటుందని అంటే బాలసుబ్రమణ్యం గారి కమిటి వేశాం. ఆతరువాత మేము తీసుకున్న స్టెప్స్ అన్ని చూసిన తరువాత ఆయన (రిషితేశ్వరి తండ్రి) మళ్లీ నాకు ఫోన్ చేసి నేను విజయవాడకు వచ్చినప్పుడు నేను ఉన్న హోటల్‌కు వచ్చి నన్ను కలిశారు. ఆరోజు క్యాబినెట్ మీటింగ్ ఉంది, ముఖ్యమంత్రిగారు Busy గా ఉన్నప్పటికీ కూడా రిషితేశ్వరి తల్లిదండ్రులను ముఖ్యమంత్రి గారికి కలిపిస్తే వారు ఒకే మాట చెప్పారు, మాకు ఏమి అవసరం లేదు సార్ భవిష్యత్తులో ఇటువంటివి ఏ ఆడపిల్లకు జరగకుండా చర్యలు తీసుకోమని కోరడం జరిగింది.

ఆడియో ఫంక్షన్‌కు వచ్చారంటూ సభ్యులు మాట్లాడారు, నేను ఆడియో ఫంక్షన్‌కు వచ్చిన మాట వాస్తవమే. ఎందుకంటే, ఆ ఫంక్షన్‌కు నన్ను ఆహ్వానించిన వారు close friend, అదొక social cause, village adoption తీసుకున్న మంచి movie అని చెప్పారు.

నాతోపాటు వైఎస్ఆర్ పార్టీ నాయకులు వచ్చారు, వారి నాయకులు వచ్చారు. అయితే నేను జబర్దస్త్ ప్రోగ్రాంకు వెళ్లలేదు.

(ఈ సందర్భంలో ఇరు పక్షాల సభ్యులచే అంతరాయం)

ఈరోజు పిల్లలు ఏదైతే జబర్దస్త్ ప్రోగ్రామ్స్ చూసి చెడిపోతున్నారో ఆ జబర్దస్త్ ప్రోగ్రాంకు నేను వెళ్లలేదు. ఆమె (గౌరవ సభ్యురాలు) మాట్లాడుతూ నేను విమానాల్లో తిరుగుతున్నానని చెబుతున్నారు. రోజా గారి లాగా నేను నగరి నుండి హైదరాబాద్‌కు పాదయాత్ర చేయలేను. కచ్చితంగా ఫ్లైట్ ఉంటే ఫ్లైట్‌లో తిరుగుతాం. ఫ్లైట్‌లో తిరిగితే తప్పని మాట్లాడితే అందుకు ఏమీ సమాధానం చెప్పలేం. మేము జబర్దస్త్ ప్రోగ్రాంలో పాల్గొన లేదు. పాదయాత్ర చేయలేదు. ఏదైనా ఉంటే సలహాలివ్వండి, తీసుకుంటాం.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ ः మంత్రివర్యులకు ఒక విజ్ఞప్తి, ఇటువంటి ఆత్మహత్యలు అనేవి విశ్వవిద్యాలయాల్లో జరగడం దురదృష్టం, చాలా బాధాకరం. ఇటువంటివి మొదటిది కాదు కానీ, చివరిదిగా కావాలని నేను కోరుకుంటున్నాను. ముఖ్యంగా నాగార్జున యూనివర్సిటీలో చూస్తే, బహిరంగంగా ఫ్లకార్డ్స్ పెట్టి, కులసంఘాలు పెట్టుకొని కార్యక్రమాలు నడపడం చాలా దురదృష్టకరం. రెండవదేమంటే, యూనివర్సిటీకి సంబంధించని వాళ్లు Anti Social Elements, వందల మంది తిష్టవేసి యూనివర్సిటీపైన ఆధిపత్యం, పెత్తనం చేయడం చాలా దురదృష్టకరం. అలాంటి వాటిపై దృష్టి సారించి Remedies తీసుకుంటే ఇటువంటి సంఘటనలు ఆపడానికి అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

Now, Question No.1641. Minister for Backward Classes Welfare and Excise.

ప్రశ్న సంబరుः 1641(29)
సభ్యులు సర్వశ్రీ

ధూళిపాళ్ల నరేంద్ర కుమార్,
తెనాలి శ్రావణ్ కుమార్,
బోండా ఉమామహేశ్వరరావు,
కాగిత వెంకట్రావు.

గౌరవ నీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత మరియు ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది ప్రశ్నకు సమాధానం తెలియజేస్తారాः

ఎ) 2004-2014 సంవత్సర కాలంలో రాష్ట్రంలో మద్యం సిండికేట్‌ల గురించి ప్రభుత్వం సిఐడి విచారణను నిర్వహించిన విషయం వాస్తవమేనా?

బి) మద్యంపై విచారణ నివేదిక వివరాలు ఏమిటి?

సి) ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత మరియు ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర) :

ఎ) లేదండి. అయితే, 2012 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ అంతటా మద్యం సిండికేట్‌లలో ఎసిబి అధికార్లు సోదాలు జరిపారని తెలియజేస్తున్నాం.

బి) 2012 వ సంవత్సరంలో మద్యం సిండికేట్ కార్యాలయాలలో ఎసిబి అధికార్లు సోదాలు జరిపి, ప్రభుత్వ అధికార్లతో కలుపుకొని ప్రమేయం ఉన్న వ్యక్తులపై కేసులను నమోదు చేసి, ప్రభుత్వ అధికార్లపై తదుపరి క్రమశిక్షణ చర్యను తీసుకోడానికి నివేదికను సమర్పించారు.

సి) డిజి, ఎసిబి సిఫార్సుల ఆధారంగా ప్రభుత్వ అధికారులపైన మరియు ప్రైవేటు వ్యక్తులపైన ప్రభుత్వం క్రిమినల్/క్రమశిక్షణా చర్యను చేపట్టింది.

మిస్టర్ స్పీకర్ : ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గారు..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పినట్లుగా ఏవైతే ఎసిబి దాడులు మద్యం మాఫియాపై జరిగాయో అవి ఆరోజు రాష్ట్రంలో సంచలనం సృష్టించాయి. ముఖ్యంగా ఎవరైతే ఆనాడు కాంగ్రెస్ పార్టీలో మంత్రులుగా అధికారంలో ఉన్నారో రాష్ట్ర ప్రజలకోసం, రాష్ట్రం కోసం పనిచేయాల్సిన వారు అధికార దుర్వినియోగానికి ఆశ్రిత పక్షపాతానికి పాల్పడి పెద్ద ఎత్తున మద్యం మాఫియా నడిపిన విషయం మనందరికీ తెలిసినదే. దీనిలో ముఖ్యంగా, ఆరోజున మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చెప్పాము. పీసీసీ అధ్యక్షుడుగా, మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ గారు మద్యం మాఫియాకు లీడరుగా ఉండి అయిదు జిల్లాల్లో పెద్ద ఎత్తున మద్యం మాఫియాను నడిపిన విషయంపై విచారణ చేయించారా లేదా? వారికి సంబంధించిన బంధువులు, సన్నిహితులు చాలామంది మద్యం మాఫియాలో భాగస్వాములు అయిన మాట వాస్తవమా కాదా? ప్రభుత్వం ఏమైనా విచారణ జరిపించిందా లేదా చెప్పాలని కోరుతున్నాను. ఎసిబి 350 మద్యం షాపులపై దాడులు చేస్తే ఆషాపుల్లో రెండు

నెలల కాలంలో రూ.12కోట్లు చేతులు మారినవి, పెద్దలకు ముడుపులుగా అందినవి అని నిర్ధారించడం జరిగింది. ఆ విధంగా చూసినప్పుడు అక్కడున్న అయిదు జిల్లాలలో బొత్స సత్యనారాయణకు సంబంధించిన బంధువులు కావచ్చు, స్నేహితులు కావచ్చు పెద్దఎత్తున అక్రమ వ్యాపారానికి పాల్పడిన విషయం వాస్తవమా కాదా అనేది చెప్పాలి. మద్యం సిండికేట్ ఎవరూ కూడా టెండర్లు వేయకుండా అత్యధిక ధరలకు మద్యం విక్రయించడం, ఒడిశా నుండి సెకండ్స్ తీసుకు రావడం ద్వారా పెద్దఎత్తున మద్యం మాఫియా రాష్ట్రం మీద తెగబడిన విషయం ఒక్కసారి గుర్తుచేస్తున్నాను.

నేను మంత్రిగారిని కోరుతుందేమంటే, ఎసిబి విచారణలో ప్రముఖంగా వచ్చింది. ఆనాడు బొత్స సత్యనారాయణ గారే చెప్పారు. ఒకసారి అయిదు శాతం, ఒకసారి పదిహేను శాతం, ఒకసారి 30శాతం షాపులు మాబంధువులకు ఉన్నాయని ప్రెస్ మీట్స్‌లో చెప్పారు, క్లిప్పింగ్స్ కూడా ఉన్నాయి.

మాకున్న సమాచారం ప్రకారం ఆరోజు జరిగిన ఎసిబి దాడుల్లో వీరందరి పాత్ర ఒక వైపు బొత్స సత్యనారాయణ కాని, శ్రీకాకుళం జిల్లాలో ధర్మాన ప్రసాధరావు గారి పాత్రను ఎసిబి నిర్ధారించిన నేపథ్యంలో ఆరోజు, కేంద్రంలో ఉన్న ఢిల్లీ పెద్దలు జోక్యం చేసుకొని వాళ్లకు మినహాయింపు చేసేవిధంగా విచారణ అధికారులను తప్పించడం, విచారణను తప్పుదోవ పట్టించే విధంగా ప్రభుత్వ పరంగా ఢిల్లీ పెద్దలు పంచాయితీ చేశారన్న విషయాన్ని ఒక్కసారి గుర్తు చేస్తున్నాను. గౌరవ మంత్రిగారిని మద్యం మాఫియాలో వాళ్లయొక్క ప్రమేయం ఏమిటి? వాళ్ల బంధువులు ఎవరున్నారు? వాళ్లకు సంబంధించిన వారు ఈ వ్యాపారంలో వారియొక్క పాత్ర నిర్ధారించడం జరిగిందా, ఆరోజు మంత్రిగా ఉన్న బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు గారియొక్క పాత్ర ఏమిటి? ప్రభుత్వం కనుక వాళ్లను తప్పిస్తే... నేను మంత్రి గారిని కోరేదేమంటే, దీనిపై పునర్ విచారణ చేపట్టే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని మత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః శ్రావణ్ కుమార్..

14/11-30 AM

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ః అధ్యక్షా, ధన్యవాదాలు. 2004వ సంవత్సరంలో జరిగినది మంత్రిగారు చెప్పారు. ACB దాడులు దాదాపు 35 షాపులలో చేస్తే, దాదాపు రూ.12 కోట్ల మేర చేతులు మారాయని చెప్పి ఒక వాస్తవాన్ని సభ ముందు ఉంచారు. అయితే దీనిలో ఉన్న వ్యక్తుల యొక్క పాత్రల మీద ఏరకమైన దర్యాప్తూ జరిగినట్టుగా కనిపించట్లేదు. ఎందుకంటే ఉత్తరాంధ్ర జిల్లాలలో ఆనాడున్న ఎక్సైజ్ శాఖామంత్రిగారికి కూడా ముడుపులు అందాయని ఖమ్మం జిల్లా నుంచి ఒక వ్యక్తి స్టేట్‌మెంట్ ఇచ్చిన సంగతిని కూడా నేను సభలో ప్రత్యేకంగా మెన్షన్ చేయదలుచుకున్నాను. అయితే అప్పటి కాంగ్రెస్ నాయకులు, పి.సి.సి. అధ్యక్షులు శ్రీ శ్రీ

బొత్స సత్యన్నారాయణగారి రాజకీయ జీవితం ప్రారంభమైయ్యిందే దొంగసారాతో. (ప్రతిపక్షం నుంచి అభ్యంతరం) దొంగాసారా వ్యాపారానికి అండదండలు నిర్వహిస్తున్న వ్యక్తితో ఆయన రాజకీయ జీవితం ప్రారంభమయింది. అంతేకాదు, ఉత్తరాంధ్రలో అప్పటి మరో ముఖ్యమైన మాజీ మంత్రి శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు కూడా ఉన్నారు. వారి ప్రమేయం కూడా ఉంది. ఆనాటి ఎక్సైజ్ శాఖామంత్రిగారి ప్రమేయం కూడా ఉంది. వీటన్నిటినీ ఒకసారి దృష్టిలో పెట్టుకోవాలి. అయితే ఆ ముగ్గురు వ్యక్తులూ ఎవరైతే అప్పుడు ఎక్సైజ్ శాఖామంత్రిగా పనిచేశారో, శ్రీ బొత్స సత్యన్నారాయణగారు పి.సి.సి. అధ్యక్షులు మరియు మంత్రిగా ఉన్నారో, శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు ఉన్నారో, వారందరూ ఇప్పుడు ఎవరికి ఆదర్శం అంటే వైఎస్సార్ పార్టీకి ఆదర్శం. వైఎస్సార్ పార్టీ నాయకులుగా, ముఖ్యమైన నాయకులుగా వాళ్లు చలామణి అవుతున్నారు.

(ప్రతిపక్షం నుంచి అభ్యంతరం)

MR. SPEAKER: Please.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్: 20.09.2011వ తేదీన మాకు 5 శాతం వాటా ఉందని శ్రీ బొత్స సత్యన్నారాయణగారే స్వయంగా చెప్పారు. (ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ నారాయణస్వామి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

MR. SPEAKERK: Please.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్: అధ్యక్షా, అదే సమయంలో ఎంక్వైరీ కొద్ది కొద్దిగా మెరుగవుతున్న సందర్భంలో, విచారణలో వాస్తవాలు వస్తున్న సందర్భంలో 20.04.2012వ తేదీ నాడు శ్రీ బొత్స సత్యన్నారాయణగారు ఏమి చెప్పారంటే 10 నుంచి 15 శాతం మాకూ, మా కుటుంబాలకు వాటాలున్నాయని. మాది ఉమ్మడి కుటుంబం కదా, ఖచ్చితంగా మేము ఆ వ్యాపారంలో ఉన్నామని బయట పెట్టుకున్నారు.

MR. SPEAKER : Please. Put your question please.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్: అధ్యక్షా, ఇది చాలా పెద్ద కుంభకోణం. ఆ కుంభకోణం మద్యంతోనే కాదు, భూమి, ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా. ఆఖరికి ఈ రాష్ట్రంలో పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు వోక్స్‌వ్యాగన్ అనే ఒక పరిశ్రమ ఈ రాష్ట్రానికి వస్తే, డబ్బులు ఒక వశిష్ట కంపెనీలో జమచేస్తే... ఈ డబ్బులు ఏమయ్యాయని అడిగితే... "సొమ్ములు పోనాయి నానేటి సేత్తాను''? అన్నాడు. ఇప్పుడు ఆ డబ్బుల సంగతేంటి? రాష్ట్రప్రభుత్వం

పోగొట్టుకున్న ఆ డబ్బుల సంగతేంటని నేనడుగుతున్నాను. 20.09.2012వ తేదీన మా కుటుంబానికి 27 శాతం ఉందని ఆయనే ఒప్పుకున్నారు.

MR. SPEAKER: Please. Confine yourself, question please.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్: అధ్యక్షా, కాబట్టి గౌరవ ఎక్సైజ్ శాఖామంత్రిగారిని ఈ సందర్భంగా కోరేదేమంటే, అప్పుడున్న వ్యక్తుల ప్రమేయం మీద తిరిగి మీరేమైనా విచారణ చేస్తారా? ఒక మూడు నెలల కాలంలో పన్నెండున్నర కోట్ల రూపాయలు ముడుపులు చేతులు మారాయంటే, ఇది మొత్తం లెక్కేస్తే దీని వెనుక 10 వేల కోట్ల రూపాయల మాఫియా ఉంది. 10 వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం మరియు ప్రభుత్వానికి రావలసిన డబ్బు దీనికింద ఉంది. అందుకని ఈ బొత్స సత్యన్నారాయణగారు, శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు, అప్పటి ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీ మోపిదేవి వెంకటరమణగారల పాత్రల మీద మరియు ఈ భూములు, కుంభకోణాల గురించి అందరికీ తెలిసిందే. శ్రీ బొత్స సత్యన్నారాయణగారి గురించి, శ్రీ ధర్మాన ప్రసాదరావుగారి గురించి మొత్తం తెలుసు. (బెల్) మద్యం కుంభకోణం, ల్యాండ్ కుంభకోణం మరియు వోక్స్‌వ్యాగన్ కుంభకోణం ఇతర కుంభకోణాలు ఏవైతే ఉన్నాయో..

MR. SPEAKERK: O.k. Confine yourself.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్: ఆ వ్యక్తులకు సంబంధించి ఆ కుంభకోణాల మీద, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన నష్టం మీద తిరిగి విచారణ చేయాలని మంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ కొరముట్ల శ్రీనివాసులుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ కొరముట్ల శ్రీనివాసులు: థాంక్యూ అధ్యక్ష. ఇందాక సభ్యులు చెప్పినట్టు శ్రీ బొత్స సత్యన్నారాయణగారు గానీ, శ్రీ మోపినేని వెంకటరమణగారు గాని, శ్రీ ధర్మాన ప్రసాదరావుగారు గానీ వాళ్లెవరూ ఇప్పుడు సభలో లేరు. నేను ఒకటే అడుగుతున్నాను. ఆరోజు మీ మిత్రపక్షం అయిన కాంగ్రెస్ పార్టే అధికారంలో ఉంది. అప్పుడు మీరేం చేశారు? అప్పుడు వాళ్లకు మేం అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు కూడా మీరు వాళ్లకు మద్దతు పలికారు. అధ్యక్షా, ఆరోజు కాంగ్రెస్ పార్టీని కాపాడింది వాళ్లు. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాపాడింది తెలుగుదేశం పార్టీవాళ్లు. ఆ విధంగా ఇద్దరూ కలిసి అధికారాన్ని పంచుకున్నారు. ఆరోజు మరి ఏం చేశారు? అందులో ముఖ్యమైన విషయం. దివంగతనేత ఎన్.టి.రామారావుగారు రాష్ట్రంలో మద్యపాన నిషేధం పెడితే, మీరు పూర్తిగా మద్యాన్ని ఏరులై పారించి ఆరోజు మద్యపాన నిషేధం తీసేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది కాదా? ఈరోజు చూస్తే పల్లెలలో నీళ్లు లేవు, పల్లెలలో

కనీసం బియ్యం కూడా లేవు. ఇటువంటి పరిస్థితులలో ఈరోజు మద్యం ఏరులై పారుతోంది. ఎందుకంటే పల్లెలలో లిక్కర్ షాపులు పెడుతున్నారు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ కె. అప్పలనాయుడు మాట్లాడేందుకు అవకాశమివ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: Appalanaidu garu, one minute please.

శ్రీ కె. అప్పలనాయుడుః అధ్యక్షా, ఏదైతే 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా కుంభకోణాలు జరిగితే అందులో ఈ లిక్కర్ కుంభకోణం అనేది ముఖ్యంగా విజయనగరం జిల్లా, శ్రీకాకుళం జిల్లాలలో ఎక్కువ శాతం జరిగింది. సుమారు పది వేల కోట్ల రూపాయల వరకు ఈ మద్యం కుంభకోణంలో చేతులు మారాయి. అయితే శ్రీ బొత్స సత్యన్నారాయణగారు ఆ రోజులలో మంత్రిగా ఉండి, పిసిసి అధ్యక్షుడిగా ఉండి ఆయనే స్వయంగా చాలా సందర్భాల్లో పత్రికలతో మాట్లాడుతూ, ఈ లిక్కర్ షాపుల్లో మాకు వాటాలున్నాయి, మా తమ్ముళ్లు, మా కుటుంబ సభ్యులకు కూడా షాపులున్నాయని చెప్పిన విషయం కూడా పత్రికలలో చాలా సందర్భాల్లో వచ్చాయి. మరి ముఖ్యంగా శ్రీ బొత్స సత్యన్నారాయణగారి తమ్ముడు శ్రీ బొత్స ఆదిబాబు విజయనగరంలో సిండికేట్లలో ప్రధానమైన పాత్రను పోషించడం కూడా జరిగింది. అయితే ఆరోజు ఉండే కాంగ్రెస్ ప్రభుత్వం ACB enquiry ఒకటి వేయించడం, ఏదైతే ACB enquiry వేయించారో ఆ enquiry ని మధ్యలోనే తప్పుదారి పట్టించి అతని తమ్ముడైన శ్రీ బొత్స ఆదిబాబుని పక్కకు తప్పించి ఆ enquiry ని కూడా పక్కదోవ పట్టించారని మీద్వారా తెలియజేసుకుంటూ, ఆరోజున జరిగిన మద్యం సిండికేటు కుంభకోణంలో మరలా enquiry ని తిరిగి తీసుకొచ్చి దోషులను శిక్షించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకొంటున్నాను.

(ఈ సందర్భంలో భారతీయ జనతాపార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ పి.విష్ణుకుమార్ రాజుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR. SPEAKER: Raju garu, Yes. You want to say something. Please be brief.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజుః చాలా తక్కువగా మాట్లాడతాను. అధ్యక్షా, ఇదివరకూ ఎ.4 వైన్‌షాప్స్ టైమింగ్స్ ఉదయం 11 గంటలనుంచి రాత్రి 10 గంటల వరకూ ఉండేది. ఇప్పుడు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటలవరకూ చేశారు. ఇట్లా చూస్తూ ఉంటే, ఉదయం 6 గంటల నుంచి మళ్లీ తెల్లవారుజామున 5 గంటల వరకూ పెట్టేసే సిచ్యుయేషన్ ఉంది. ఇదివరకు ఎప్పుడో జరిగిపోయిన సంగతి పక్కన పెట్టి, ఇప్పుడు మద్యం వ్యాపారులచే

జరుపబడుతున్న పెద్ద సిండికేట్ గురించి మాట్లాడుకుందాం. అటువంటి ఇష్యూలపైన దృష్టి పెట్టవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, ఇంకొక్క విషయం మంత్రివర్యులను అడుగుతున్నాను. చాలా సీరియస్ ఇష్యూ. నైట్ టైంలో అమ్మేస్తున్నారు. టైమింగ్స్ ఉండవు. విశాఖపట్నం మా నార్త్ నియోజకవర్గంలో చూస్తే చచ్చిపోతున్నాము. ఉదయం లేచేటప్పటికే మా ఇంటికి కనీసం 100 మంది మహిళలు వచ్చి అయ్యా దయచేసి ఇక్కడ వైన్‌షాపులు తీసేయండి అని చెప్తారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కొరత ఉండి, అధికారులు లేక, పోలీసు యంత్రాంగం లేక, దరిద్రమైన పరిస్థితిలో ఉంది. (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ స్పీకర్: మినిస్టరుగారూ.

శ్రీ కొల్లు రవీంద్ర: అధ్యక్షా, 2012-13వ సంవత్సరంలో ACB రాష్ట్రవ్యాప్తంగా ఆరోజున వచ్చిన ఆరోపణలమీద విచారణ చేస్తే, మొత్తం ACB దాడుల్లో 25 కేసులు నమోదుచేయడం జరిగింది. 12 అవినీతి కేసులు, కొంతమంది రాజకీయనాయకులు గానీ, ఇతరులు గానీ 13 మంది బినామీ వ్యక్తులచేత వ్యాపారం చేసినట్లుగా కేసులు నమోదయ్యాయి. మొత్తం 750 మందిని ఇందులో చేర్చడం జరిగింది. దాంట్లో అధికారులు, పోలీసు శాఖ కాకుండా ఇతరులు 85 మంది ఉన్నారు. రాజకీయనాయకులు 5 మంది ఉన్నారు. గౌరవ సభ్యులు శ్రీ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ చెప్పినట్లుగా దీంట్లో శ్రీ డి. రామ్ మనోహర్ నాయుడు, ఈయన శ్రీకాకుళంకు చెందినటువంటి స్వయాన శ్రీ ధర్మాన ప్రసాదరావుగారి కుమారుడు.

15/11-40 AM

చిన్నాల వెంకట సత్యన్నారాయణ, ఈయన మాజీ మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావు గారి మేనల్లుడు. విజయనగరం జిల్లాలో బొత్స ఆదినారాయణ, ఈయన స్వయాన బొత్స సత్యనారాయణ గారి సోదరులు. విశాఖపట్నంలో చిన్న అప్పలనాయుడు, ఈయన ex-corporator, కర్నూలు జిల్లాలో కె.చెన్నకేశవ రెడ్డి గారు, ఈయన మాజీ శాసనసభ్యులు. 134 మందిలో వీళ్ళందరి మీదా చార్జిషీట్ చేయడం జరిగింది. వీళ్ళందరి మీదా విచారణ చేయడం జరుగుతోంది. చాలా దురదృష్టకరం. ఆరోజున ప్రభుత్వ ఆదాయం కూడా పెద్ద ఎత్తున నష్టపోవడం జరిగింది. దీనిలో కారకులైనవారెవరిని కూడా విడిచిపెట్టేది లేదు. ఈరోజు గౌరవ సభ్యులు కొంతమంది పేర్లను కావాలని తప్పించారని చెప్తున్నారు. ఖచ్చితంగా తిరిగి విచారణ చేసి, వాళ్ళు ఎంతటివాళ్ళైనా సరే, వాళ్ళని వదిలి పెట్టే సమస్యే లేదని ఈ సభకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : O.K., Now Question No.1312, Minister for Rural Development & Housing.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

ప్రశ్న నెం.1312

సర్వశ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డి, రాజన్నదొర పీడిక, కాకాని గోవర్ధన్ రెడ్డి ... ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ మరియు పారిశుద్ధ్య శాఖ మంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా,

ఎ) యూనిట్‌కు రూ.1.50 లక్షల వ్యయంతో కొత్త గృహాలను నిర్మిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా,

బి) రాష్ట్రంలో కొత్త గృహాల కోసం ఇప్పటివరకు అందిన దరఖస్తుల సంఖ్య ఎంత,

సి) గత 7 నెలల కాలంలో ఇప్పటి వరకు ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త గృహాల సంఖ్య ఎంత?

గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణ మరియు పారిశుద్ధ్య శాఖ మంత్రి శ్రీమతి కిమిడి మృణాళినిః

ఎ) లేదండీ.

బి) రాష్ట్రంలో కొత్త గృహాల కోసం ఇప్పటి వరకు మొత్తం 1,95,316 దరఖాస్తులు అందాయి.

సి) గత (7) నెలలలో ప్రభుత్వం 2,08,800 గృహాలను మంజూరు చేసింది. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

1. 29.07.2015 తేదీగల జి.ఓ.ఆర్.టి.నెం.110 ద్వారా గృహాలు కోల్పోయిన హుద్‌హుద్ తుఫాను బాధితుల కోసం ఎన్‌టిఆర్ గృహ నిర్మాణం క్రింద 8,800 గృహాలను మంజూరు చేయడమయింది.
2. 22.08.2015 తేదీ గల జి.ఓ.ఆర్.టి.నెం.125 ద్వారా ఎన్‌టిఆర్ గృహ నిర్మాణం క్రింద గ్రామీణ ప్రాంతాలలో 2.00 లక్షల గృహాలను మంజూరు చేయడమయింది.

ఎన్‌టిఆర్ గృహ నిర్మాణం క్రింద లబ్దిదారులను ఎంపిక చేసి, అమలు చేయడానికి మార్గదర్శకాలను ఖరారు చేయడమవుతున్నది.

యూనిట్‌కు రూ.1.50లక్షల వ్యయంతో కొత్త గృహాలను నిర్మిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా, అని గౌరవ సభ్యులు అడిగారు. కానీ, ఈనాటి ప్రభుత్వం గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబునాయుడు గారు, పేదలకు ఒక మంచి ఇల్లు ఇవ్వాలి, ఒక స్టాండర్డ్ ఇల్లు ఇవ్వాలి, నాణ్యతతో కూడిన ఇల్లు ఇవ్వాలి, ఈ ఇళ్ళ నిర్మాణం transparent గా జరగాలి, in time లో జరగాలి అన్న విధానంలో..., గతంలో 180 sft లో, రూ.70,000లతో ఒక పేదవాడికి ఇచ్చే ఇల్లు, రూ.20,500ల సబ్సిడీ ఇస్తే, ఈరోజు ప్రభుత్వం 275 sft తో, రూ.2.75 లక్షలతో, రూ.1.25లక్షలు ఇతరులకు, రూ.1.75లక్షలు ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీగా ఇస్తూ, ఈరోజు ఒక గొప్ప గృహనిర్మాణ పథకాన్ని, మన రాష్ట్ర ప్రభుత్వం, మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి యొక్క నిర్ణయం ప్రకారం జరిగింది. ఈ విషయాలను ఎందుకు తెలియజేస్తున్నానంటే, గౌరవనీయులైన ఫైనాన్స్ మినిస్టర్ గారి అధ్యక్షతన కమిటీ హౌసింగ్ విషయమై కూర్చున్నప్పుడు, ఏదైతే ఎన్నికల హామీ రూ.1.00లక్ష పేదవాళ్ళకు, అదేవిధంగా ఎస్సీ, ఎస్టీలకు రూ.1.50లక్షలు ఇచ్చారో, ఆ రూ.1.50లక్షలు చొప్పున ప్రతీ ఒక్క ఇంటికి ఇస్తే బాగుంటుందని, కమిటీ రికమెండ్ చేస్తే, గౌరవ ముఖ్యమంత్రి గారు, అందరికీ కూడా రూ.2.75 లక్షలు, 275 sft తో ఇవ్వడమనేది ఒక గొప్ప విషయం. ఈ సగర్వంగా నేను ఈ సభకు మీద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, రాష్ట్రంలో కొత్త గృహాల కోసం ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య 1,95,316 ఉన్నాయి. ఈ గృహనిర్మాణ పథకానికి జి.ఒ.ఎం.ఎస్. నెం.110 ద్వారా హుద్‌హుద్ తుఫానులో బాధితులకు కూడా 8,800 ఇళ్ళను మంజూరు చేయడం జరిగింది. అవికూడా జరుగుతున్నాయి. మరి కొత్త గృహనిర్మాణ పథకం transparent గా జరిగాలి, కొత్త technology తో తీసుకురావాలి, అదికూడా ప్రజామోదంతో తీసుకురావాలి అనే విధానంలో కూడా ప్రభుత్వం ఆలోచించి ముందుకు పోతోంది. అదేవిధంగా గతంలో incomplete గా ఉన్న ఇళ్ళ గురించి కూడా గౌరవ సభ్యులు అనేక దఫాలుగా అడగడం జరిగింది. దానికి కూడా కేబినెట్ ఆమోదం రూ.324 కోట్లను ఇవ్వడం జరిగింది. 2004 సంవత్సరానికి ముందు నిర్మాణం జరిగినటువంటి ఇళ్ళకు, వాటి యొక్క రిపేర్స్ కొరకు ప్రతీ ఇంటికి రూ.10 వేలు చొప్పున రూ.150 కోట్లను గౌరవ ముఖ్యమంత్రిగారు ఇవ్వటానికి ఆలోచనలో ఉన్నారు. అది కూడా జి.ఓ. రూపంలో త్వరలోనే వస్తుందని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ः అమర్‌నాథ్ రెడ్డి గారూ.

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డి ः అధ్యక్షా, మంత్రిగారు రూ.1.50 లక్షలతో కొత్త ఇళ్ళు ఇస్తారా అనంటే, సమాధానం లేదండీ అని చెప్పారు. మరి, ఇప్పుడు ముఖ్యమంత్రిగారి అధ్యక్షతన దాదాపు రూ.2.75 లక్షలతో ఇల్లు ఇస్తామని చెప్తున్నారు. దాదాపు ఈ ప్రభుత్వం వచ్చి, సంవత్సరం దాటి ఆరు నెలలు అవుతోంది. గతంలో మంజూరుకాబడిన ఇళ్ళకి ఈరోజు దాకా

ఒక్క రూపాయి కూడా పెండింగ్ బిల్స్ ఇవ్వలేదు. ఎక్కడికక్కడ నిలిచిపోయిన ఇళ్ళు అదేవిధంగా ఉన్నాయి. దాదాపు ఐదున్నర లక్షల ఇళ్ళకు సంబంధించి రూ.450 కోట్లు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమా. అది ఎప్పటిలోగా ఇవ్వగలరో మంత్రిగారు చెప్పాలి. అదేవిధంగా కొత్త ఇళ్ళకు సంబంధించి, జన్మభూమిలో కావచ్చు, రకరకాలైన సందర్భాలలో ప్రజాప్రతినిధులకు వచ్చినవి కావచ్చు, దాదాపు 7,16,000 applications pending లో ఉన్నాయో వాటిని మీరు ఎప్పటిలోగా ఇస్తారు? ఆ ఇచ్చినవి, ఏ యూనిట్ కాస్ట్ పైన మీరు ఇస్తారో దయచేసి చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. గతంలో దాదాపు 8,81,000 ఇళ్ళు not started క్రింద ఉన్నాయని చెప్పడంజరిగింది. మరి ఎందుకు స్టార్ట్ కాలేదో చెప్పాలి. Cancel చేశారని కూడా చెప్పడం జరుగుతోంది. ఆ 8,81,000 ఇళ్ళు జరగకపోవడానికి కారణం కూడా, ఆరోజు ఎన్నికల మేనిఫెస్టోలో కూడా రూ.1.50 లక్షలు ఇస్తామని మీరు చెప్పారో, అవి వస్తాయనే ఆలోచనతోటి చాలా ఇళ్ళు నిలిచిపోయినటువంటి మాట వాస్తవం. అది ఎప్పటిలోగా చేయిస్తారో చెప్పాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను. ఈ జియోట్యాగింగ్ సిస్టమ్ క్రింద, మొత్తం ఆధార్‌తో అనుసంధానం చేయాలనే కార్యక్రమం, దాదాపుగా సంవత్సరం ఆరు నెలలు పూర్తికావస్తున్నా, ఆ కార్యక్రమం పూర్తి కాలేదు. జియోట్యాగింగ్ చేసేటప్పుడు, గ్రామాల్లోకి వాళ్ళ వెళ్ళినప్పుడు, గ్రామాల్లో వాళ్ళు లేకుండా ఉంటే, వాళ్ళు ఆ ఇంట్లో లేరని చెప్పడం జరుగుతోంది. మా రాయలసీమ ప్రాంతంలో, కరువు ప్రాంతంలో పూర్తిగా వలస వెళ్ళిపోయారు. అటు చెన్నై ప్రాంతం గానీ, ఇటు బెంగళూరుకు గానీ గ్రామాలు, గ్రామాలే తరలిపోతున్నాయి. అలా వెళ్ళిన సందర్భంలో వీళ్ళ ఇంట్లో లేకపోతే, అక్కడ లేరని ఆ ఇళ్ళు cancel చేయడంజరిగింది. అలా వలసలు పోయినటువంటి వాళ్ళను కూడా గుర్తించి, వాళ్ళకి కుడా ఇళ్ళు ఇచ్చేటువంటి అవకాశమేమైనా ఉంటే దయచేసి చెప్పమని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అధ్యక్షా, అదేవిధంగా, మంత్రిగారు కొత్తగా ఇస్తామని చెప్పిన ఇళ్ళు ఏవైతే ఉన్నాయో, వాటిని సెలక్ట్ చేసే విధానం కూడా దయచేసి చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను. ఎందుకంటే, అన్ని కార్యక్రమాలు జన్మభూమి కమిటీ ద్వారానే చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఆవిధంగా ఆ ఇళ్ళను కూడా వారికే అప్పజెప్పి చేయిస్తారా? లేదా గతంలో ఏవిధంగానైతే పారదర్శకంగా చేస్తున్నారో, ఆవిధంగా చేసేటువంటి అవకాశమేమైనా ఉందా అని దయచేసి చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళినిః సర్, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నలోనే correctness లేదు. మమ్మల్ని transparent గా చేయమంటున్నారు. గత ప్రభుత్వం చేసినట్లుగా చేయమని చెప్తున్నారు. గత ప్రభుత్వం చేసింది transparent గా జరగలేదు. ఎందుకంటే అప్పుడు జరిగిన విధానమంతా కూడా ఏ beneficiary కి ఇచ్చారో, ఎవరి ద్వారా ఇచ్చారో, ఏ లెక్కన ఇచ్చారో ఎవరికీ తెలియదు. ఈరోజు కూడా జియోట్యాగింగ్‌లో 14 లక్షల 40 వేల ఇళ్ళు జియోట్యాగింగ్‌లో తేలలేదు. దాని విలువ రూ.4150కోట్లు. మరి అది transparency అని గౌరవ సభ్యులు అనుకుంటే, ఆ విధానంలో మేము వెళ్ళము. చాలా transparent గా,

beneficiary ఎవరైతే below poverty line లో ఉన్నారో, అలాంటి పేదలనూ, నిరుపేదలనూ ఎంపిక చేసి, కుటుంబంలో ఒక్కరికే ఇల్లు ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా అధికారులు తయారుచేసిన ప్లాన్ ప్రకారమే నిర్మించడం జరుగుతుంది. అంతేకానీ, ఒక చిన్న ఇల్లును తీసుకుని, ఐదు అంతస్తుల భవనాలో లేదా ఐదు గదుల ఇల్లో, ధనవంతుల ఇల్లో కట్టేవిధానాన్ని ఈ ప్రభుత్వం ఆమోదించదు. చాలా ఖచ్చితంగా, చాలా కఠినంగా ఉంటూ, పేదవాళ్ళకి న్యాయం జరిగే రీతిలో ఈ ప్రభుత్వం పనిచేస్తుంది, తప్ప గత ప్రభుత్వంలో లాగా కావలసిన, లేని beneficiary ని చూపించి కట్టే విధానంలో ఈ ప్రభుత్వం చేయదని గౌరవ సభ్యులకి తెలియజేస్తున్నాను. అదేవిధంగా, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా, గ్రామస్థాయిలో ఉన్న పేదలను, నిరుపేదలనూ identify చేసే విధి, విధానాలు రూపొందుతున్నాయి. దాని ప్రకారం ముందుకు పోవడం జరుగుతుంది. అదేవిధంగా not started ఇళ్ళకు ఇప్పుడు ఇచ్చే పరిస్థితి లేదు. ఏ ఇళ్ళు అయితే lintel level, roof level లో ఉండి, processలో ఉన్నాయో, అలాంటి 1 లక్షా 15 వేల ఇళ్ళకు ఇవ్వడానికి, రూ.324కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనే విషయం మీద్వారా సభకు తెలియజేస్తున్నాను.

16/11-50 AM

MR.SPEAKER: Short Notice Questions.

Minister for Social Welfare and Empowerment.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.1355-సి

సర్వశ్రీ గొల్లపల్లి సూర్యారావు, ఎమ్మెల్యే,

గౌరవనీయులై సాంఘిక సంక్షేమ మరియు సాధికారత శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాः

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులు, దళిత క్రిస్టియన్లు మరియు ఇతర మైనారిటీలకు ప్రత్యేక స్మశానవాటికలను సమకూర్చడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా;

ఆ) అయితే, వారికి స్మశాన వాటికలను సమకూర్చడానికి, భూమిని కొనుగోలు చేయడానికి తీసుకున్న చర్యలు ఏమిటి;

ఇ) ప్రస్తుతంవున్న స్మశాన వాటికలను విస్తరింపచేసే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఈ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

శ్రీ రావెల కిశోర్ బాబు : అధ్యక్షా, స్వల్ప వ్యవధి ప్రశ్న క్రింద ఆంధ్రప్రదేశ్‌లో క్రిస్టియన్స్‌కు, దళిత క్రిస్టియన్స్‌కు, మైనారిటీలకు సమాధుల ఏర్పాటు గురించి అడిగారు. ఈ అంశాన్ని తమరు (సభాపతి గారిని ఉద్దేశించి) కూడా చాలా సీరియస్‌గా తీసుకొని తమ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ఒక కొత్త పథకాన్ని మొదలుపెట్టారు.

మొదటి ప్రశ్నకు సమాధానంగా దళితులు, దళిత క్రిస్టియన్లు, ఇతర మైనారిటీలకు ప్రత్యేక స్మశానవాటికలు ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద ఒక ప్రతిపాదన ఉంది. దీనికి సంబంధించినంత వరకు కలెక్టర్ గారి తరపున Land Acquisition Act క్రింద సమాధులు ఇవ్వడానికి, భూమి సేకరణకు ఆర్డీవోలకు, ఎమ్మార్వోలకు అధికారాలు ఇవ్వడం జరిగింది. జి.ఓ.ఎం.ఎస్.నెం.1235 తేదిః 25-10-2008 రెవెన్యూ (ఎ1) శాఖ మార్గదర్శకాల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో ఏవైతే స్మశానవాటికలు ఉన్నాయో, పెరుగుతున్న జనాభా దృష్ట్యా గాని, అవసరాల దృష్ట్యా గాని వాటిని ఎంత మందికి కావాలో అంతమంది saturation mode లో improve చేయడానికి సదరు జీవో ద్వారా అధికారాలు, గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా జి.ఓ.ఎం.ఎస్.నెం.715 తేదిః16-07-2009 రెవెన్యూ (ఎ1) శాఖ, ఇందులో ఆ సమాధులను ప్రొటెక్ట్ చేయడానికి కావలసిన మార్గదర్శకాలు, భవిష్యత్తు అవసరాలకు కావలసిన కార్యక్రమాలను చేయడానికి కూడా, expansion, provisions కు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది.

2008 వ సంవత్సరంలో ఇచ్చిన జీవో జి.ఓ. ఎం.ఎస్.నెం.1235 తేదిః 25-10-2008 రెవెన్యూ (ఎ1) శాఖ ప్రకారం ప్రస్తుతం జిల్లాలలో ఉన్న స్మశానవాటికలను ఎలా అభివృద్ధి చేయాలి, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా ఎలా విస్తృత పరచాలి అనే దానికి action plan కూడా జిల్లా కలెక్టర్లను కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్లందరు కూడా ఆ action plan ను submit చేయడానికి ఒక లెటర్‌ను address చేయడం జరిగింది.

MR.SPEAKER: OK, Surya Rao garu.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు : అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన సమస్యగా దళిత, దళిత క్రైస్తవులు, బౌద్ధులు మరణం తరువాత ఆయా మతాల ఆచారాల ప్రకారంగా అంతిమ కార్యక్రమాలు చేసుకొనే సందర్భంలో వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. మంత్రిగారు మొదటి ప్రశ్నకు ప్రతిపాదన ఉందన్నారు. రెండవప్రశ్నకు ఆదేశాలు

జారీచేశామన్నారు. భూములు కొనుగోలు చేయడానికి ఎలాంటి ఆదేశాలు ఇచ్చారో మంత్రి గారు సరిగా చెప్పలేదు.

ప్రతి మనిషి, స్త్రీ అయినా, పురుషుడైనా ఆహారం, వస్త్రాలు, గృహం ఎంత అవసరమో, అదేవిధంగా ఆ మనిషి మరణించిన తరవాత స్మశానవాటిక అనే పేరుతో ఉన్న ఆ స్థలం కూడా ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న నాలుగో అంశం అది. మరణం తరువాత నిర్వహించే అంతిమ సంస్కారాలు ఒక్కో మతానికి ఒక్కో రకంగా ఉంటాయి. కొందరు మృతదేహాలను దహనం చేస్తారు, కొందరు పూడుస్తారు అంటే సమాధి చేస్తారు. ఇలాంటి స్మశానవాటికల కోసం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పదమూడు జిల్లాలలో కూడా బహుశా నాకు తెలిసి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి ఈ స్మశానవాటికల కోసం ఒక్క సెంటీమీటర్ భూమిని కూడా, కనీసం ఒక ఎకరం భూమిని ఎక్కడ కూడా acquire చేసిన దాఖలాలు ప్రభుత్వం దగ్గర లేవు. ఆ పని ప్రభుత్వం చేపట్టలేదు. దీనివల్ల క్రైస్తవులు, ముస్లింలు, బౌద్ధులు, ఇతరత్ర మైనారిటీ వర్గాలు ఉన్నారో వారి సమాధులు ఏ మాదిరిగా ఉన్నాయంటే, ఒక శవాన్ని పూడ్చిన తరువాత, మరలా వాటిపైనే మరొక సమాధి కట్టి, అంతస్తులుగా నిర్మించుకుంటున్న పరిస్థితులు మా తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ, రాజమండ్రి, అమలాపురం, రాజోలు, సఖినేటిపల్లి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అత్యంత ఎక్కువ దళితులు, దళిత క్రైస్తవుల జనాభా కలిగిన నియోజకవర్గం రాజోలు నియోజకవర్గం. ఈ నియోజకవర్గంలో ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. మంత్రి గారు చెప్పినట్లుగా జి.ఓ.ఎం.ఎస్.నెం.1235, జి.ఓ.ఎం.ఎస్.నెం.715 రెండు జీవోలను విడుదల చేశారు. భూములను పరిరక్షించాలనే చట్టం చేసి రెవెన్యూ అధికారులకు ఇచ్చారు. గ్రామాలలో వివాదాలు ఉన్న ప్రదేశాలకు రెవెన్యూ అధికారులు వెళ్ళి దానికి protection ఇవ్వాలనే సందర్భం వచ్చినపుడు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ స్థలంను కాపాడే విషయంలో గాని, ఉన్న స్థలాన్ని అభివృద్ధికరించే విధంగా గాని, బౌండరీస్‌ను సిద్ధం చేసుకున్న తరువాత, ఆయా సామాజికవర్గం వారి కస్టడీలో పెట్టుకొని, వారు సేఫ్‌గా ఉండడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రతిపాదన ఉందా? ఎందుకంటే మాకు కొన్ని నిధులు వస్తుంటాయి. రోడ్లు వేయడానికి, గ్రామాలలో ఉన్న ఇతరత్రా పనులు చేయడానికి ఆ నిధులు ఖర్చు అయిపోతాయి. స్మశానాల నిర్మాణాల కోసం, వాటి పరిరక్షణ కోసం నిధులను వెచ్చించాలంటే ఉన్న నిధులు సరిపోవడం లేదు.

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంబంధించి సబ్ ప్లాన్ నిధులు చాలా ఉన్నాయి. మంత్రి గారు ఇచ్చిన పేపరు ప్రకటన ద్వారా సుమారు రూ.25,000 కోట్లు ఉన్నాయని నాకు తెలియడం జరిగింది. మన హిందూ సంప్రదాయం ప్రకారం మరణించిన తరువాత ఖననం చేస్తాం కాని దళితులు, దళిత క్రైస్తవులు, ముస్లింలు, బౌద్ధులు చనిపోయిన తరువాత పూడుస్తారు అంటే సమాధి చేస్తారు. ఆ స్థలాన్ని ఒక ప్రత్యేకత కలిగిన స్థలంగా, ఒక పుణ్య

ప్రదేశంగా ప్రతి సంవత్సరం ఆ స్థలాన్ని గౌరవిస్తుంటారు. బ్రతికున్నప్పుడు మనుషులకు మనం ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో,

(బెల్)

అంత కన్నా ఎక్కువ బాధ్యతగా ఒక నాలుగో అంశంగా ఇవ్వాలి. స్మశానవాటికల కోసం ప్రతిష్టాత్మకంగా, బాధ్యతగా నిర్వహించడానికి ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? భూమిని కొనుగోలు కూడా చేయాలి. ఇండ్ల స్థలాల కోసం భూములను ప్రభుత్వం ఇస్తుంది. భారీ ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేస్తున్నాం కాని స్మశానవాటికల కోసం ఒక ఎకరా భూమి కాని కొనుగోలు చేయడం జరగలేదు. ఎంతో దీర్ఘకాలిక సమస్యగా ఉన్న ఈ విషయంలో రాష్ట్రంలోనున్న దళితులు, దళిత క్రైస్తవులు, ముస్లింలు, బౌద్ధులను చంద్రబాబు నాయుడు గారు కాపాడతారని, ఆర్థిక వనరులను సమకూరుస్తారని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. మంత్రి గారు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారికి తెలియజేసి తప్పకుండా సహాయం చేస్తారని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రావెల కిశోర్ బాబు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. ఈ సమస్యను పరిష్కరించే దిశగా మేము చర్యలు తీసుకుంటున్నాం. హిందువులు ఒక రకంగా, ముస్లింలు ఒక రకంగా, క్రిస్టియన్లు ఒక రకంగా మరణించిన వారికి అంత్యక్రియలు నిర్వహిస్తారు. వారి వారి మత విశ్వాసాల ప్రకారం అంత్యక్రియలను ఏర్పాటు చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది. ఇంతకు ముందు రెండు జీవోలను కోట్ చేశాను, వాటిని మరలా reiterate చేస్తూ జీవోలను విడుదల చేస్తాం. పంచాయితీ రాజ్ శాఖ మంత్రితో కూడా చర్చించాను. NREGA funds లో సమాధులు improve చేయడానికి platform చేయడానికి కేంద్రప్రభుత్వం ఒప్పుకుంది. అంతేకాకుండా మిగతా అవసరాలకు కూడా NREGA funds వినియోగించుకోవడానికి పంచాయితీరాజ్‌శాఖ మంత్రి గారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆ అనుమతులు వస్తే NREGA funds నుంచి కూడా అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లకు ఆ నిధులు వాడుకోవచ్చు.

అలాగే ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల గురించి సభ్యులు మాట్లాడారు. ఈ సంవత్సరానికి ఎస్సీ సబ్‌ప్లాన్‌కి రూ.5,000 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌కి రూ.1,900 కోట్లు ఉన్నాయి. వాటి నుంచి కూడా కొన్ని నిధులను సమాధులను నిర్మించడానికి ఉపయోగిస్తాం. అయితే ఈమధ్య దీనిపై తీవ్రమైన డిబేట్ అయ్యింది. యూరోపియన్ దేశాలలో క్రిస్టియన్ల సమాధులకు స్థలాలు దొరకకపోవడం వల్ల వారు కొత్త పద్ధతిని కనిపెట్టారు. అడ్డంగా పూడ్చడం కాకుండా, నిలువుగా పూడ్చడం అన్న ఒక కొత్త విధానాన్ని తీసుకొచ్చారు. దీనివల్ల కొంత భూమి ఆదా అవుతుంది.

ఆ విధానాన్ని అందరు ఎం.ఎల్.ఏలు కూడా వారి వారి నియోజకవర్గాలలో అనుసరించి హిందువులకీ, ముస్లింలకీ, క్రైస్తవులకీ సంబంధించినటువంటి సమాధుల్ని ఏవిధంగా ఇంప్రూవ్ చెయ్యాలి, ఏవిధంగా అక్కడ basic necessities ఏవైతే ఉన్నాయో మంచినీరు కానీ, అప్రోచ్ రోడ్లు కానీ, అక్కడ మొక్కలు నాటడం కానీ ఇవన్నీ కూడా చెయ్యాలనే ఆలోచన ఉంది. ఆ విషయంలో గౌరవ సభాపతి గారు ఒక కొత్త విధానాన్ని తీసుకువస్తున్నారు. ఆ విధానాన్ని మనందరం కూడా పాటిస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. (ఆ విధానం ఏమిటో చెప్పండి అని ప్రతిపక్షసభ్యులు అన్నారు) ఆ విధానం గురించి వారు కూడా చెబుతారు. ఆ విధానం ఏమిటంటే మీ నియోజకవర్గంలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులకీ సమాధులు ఎన్ని కావాలి? ఆ అంత్యక్రియలకు మీరు ఏ ఏ ఏర్పాట్లు చెయ్యాలి? ఆ ఏర్పాట్లకు సంబంధించి తెలుసుకోవడానికి గౌరవ సభాపతి చేసినట్లుగా సంబంధిత అధికారులందరినీ పిలిచి ఒక మీటింగు కన్వీన్ చేసి నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాలకు అంత్యక్రియలకు సంబంధించిన అవసరాలన్నింటినీ enumerate చేసి (బెల్) ఒక ప్రాజెక్టు రిపోర్టులాగా తయారుచేసిన తరువాత ఒక్కొక్క అధికారికి ఒక్కొక్క మండలాన్ని ఇంఛార్జ్‌గా పెట్టారు. ఒక జిల్లాలో ఉన్నటువంటి ఒక్కొక్క అధికారి. పి.డి.డి.ఆర్.డి.ఏ ఒక మండలం, ఎస్.సి.పి.ఆర్ ఒక మండలం అలాగే పి.డి.డ్వామా ఒక మండలం, పి.డి.ఎస్సీ కార్పోరేషన్ ఒక మండలం జిల్లాకు సంబంధించినటువంటి అధికారులకు ఒక్కొక్క మండలం ఇచ్చి A to G అనే కార్యక్రమాన్ని తీసుకున్నారు. అంటే basic amenities ఇవ్వడానికి. ఆ విధంగా అందరూ (బెల్) ప్రతిపక్షంలో ఉన్నా, అధికారపక్షంలో ఉన్నటువంటి ఎం.ఎల్.ఏలు అందరూ కూడా దయచేసి గౌరవ శాసనసభాపతిగారి విధానాన్ని అనుసరిస్తే, తప్పకుండా ప్రభుత్వం నుంచి NAREGA funds కానీ, ఎస్సీ,ఎస్టీ నిధులు కానీ, మరొక నిధులు కానీ తప్పకుండా సమకూరుస్తాం. తప్పకుండా అంత్యక్రియలకు కావలసినటువంటి, సమాధులకి కావలసినటువంటి ఏర్పాట్లు అన్నీ కూడా ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Qustion No.145, Minister for Panchayati Raj.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.145

సర్వశ్రీ
ఎం.అశోక్ రెడ్డి, ఎం.సురేష్-ఎం.ఎల్.ఏలు

పంచాయితీరాజ్, గ్రామీణ నీటిసరఫరాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) ప్రకాశం జిల్లాలోని ప్రజలు, త్రాగునీటి సరఫరా లేనందున తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

బి) అయితే, శాశ్వత ప్రాతిపదికపై త్రాగునీటిని సరఫరా చేయడానికి ప్రభుత్వం తీసుకుటున్న చర్యలు ఏమిటి?

**పంచాయితీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి(సీ.హెచ్.అయ్యన్నపాత్రుడు)ఃఃః

గణాంకాలు చెబుతున్నాయో క్రిందటి సంవత్సరానికి, ఇప్పటికీ మా ప్రాంతలలో 100శాతం water table పడిపోయిన పరిస్థితి ఉంది. ఈ పరిస్థితులలో మా జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాబ్లెమ్ కూడా అధికంగా ఉంది. ముఖ్యంగా కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలలో తీసుకుంటే 1.2శాతం పి.పి.ఎం దాటి ఉంటే మాత్రం అది చాలా ప్రమాదకరమైనటువంటింది. మాజిల్లాలో 776 గ్రామాలు ఉంటే 580 గ్రామాలలో 3శాతం పి.పి.ఎం ఉన్నాయి. దాదాపు 190 గ్రామాలకు వచ్చేసరికి 5శాతం పి.పి.ఎం ఉన్నాయి. 30 గ్రామాలు 5శాతం పి.పి.ఎం కంటే పైన ఉన్నాయి. ఇవి ఎక్కువగా కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాలలో ఉండడం జరుగుతుంది. మాకు ముఖ్యంగా త్రాగునీరు అందించే ప్రక్రియలో మా పశ్చిమ ప్రాంతానికి పూర్తి స్థాయిలో, త్రాగునీరు ఇబ్బంది ఉన్న పరిస్థితులలో, మా నియోజకవర్గం విషయానికి వస్తే గిద్దలూరులో, ఈరోజు దాదాపు 40,000పైచిలుకు జనాభా ఉన్న గిద్దలూరు మున్సిపాలిటీలో ఇప్పుడు సంవత్సరన్నర నుంచి ట్యాంకుల ద్వారా నీటిని తోడుతున్నారు. ఈ ట్యాంకుల ద్వారా నీరు అందిస్తుంటే బోర్లు ఎన్ని వేసినా కూడా,700 అడుగులు, 800 అడుగులు, 900 అడుగులకు వెళ్లి బోరు వేసినా కూడా 20రోజులు నీరు అందిస్తుంది. ఆ తరువాత ట్యాంకులకు నీరు అందించని పరిస్థితి. ఈ పరిస్థితి మున్సిపాలిటీలోనే కాదు, నియోజకవర్గంలో, మొత్తం గ్రామాలలో చాలా ఇబ్బందికర పరిస్థితి ఉంది కాబట్టి(బెల్) దయయుంచి మంత్రిగారు సాగర్ జలాలు ఏవైతే రూ.447కోట్ల వేసినా అంచనా ప్రకారం సాగర్ జలాలని గిద్దలూరుకి ఇంతకుముందు ఎస్టిమేషన్ వెయ్యడం జరిగింది. రూ.260కోట్లతో శాశ్వత ప్రాతిపదిక మీద గిద్దలూరు నియోజకవర్గానికి త్రాగునీటి ఎద్దడి తీర్చడం కోసం దానిని తీసుకురావాలని మంత్రిగారిని కోరడం జరుగుతుంది. ఆ శాశ్వత ప్రాతిపదికపై నీరు తీసుకువచ్చే లోపల టెంపరరీగా ఏదైతే మాకు గుండ్లమూరు ప్రాజెక్టు ఉందో, అలాగే సకిలేరు వాగు మీద చెక్‌డ్యామ్స్ కట్టి ముండ్లమూరు ప్రాజెక్టు నుంచి నీరు తీసుకువచ్చి తాగునీటి ఎద్దడి తీర్చవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని నేను కోరడం జరుగుతుంది అధ్యక్షా.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, ఈ రోజు గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. కాదు అని అనడం లేదు. ఈరోజు ప్రకాశం జిల్లాలోనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా 591మండలాలలో ఈ నీటి సమస్య మనం చూస్తున్నాం. దానిని పరిష్కరించడానికి కూడా ప్రయత్నాలు చేస్తున్నాం. ఈరోజు రాష్ట్రంలో 3,279 గ్రామాలకి ట్యాంకుల ద్వారా నీరు సప్లై చేసే పరిస్థితి ఉంది. కారణం మీ అందరకీ తెలుసు. ఈరోజు కొత్త ఏమీ కాదు. ప్రతి సంవత్సరం చేస్తున్నాం. ఇది తాత్కాలికంగా చేస్తున్నాం. నా ఉద్దేశం ఏమిటంటే తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా పరిష్కారం చెయ్యాలి అనే ఉద్దేశంతోటే వరల్డ్ బ్యాంకుతో మాట్లాడి, నాబార్డ్‌తో మాట్లాడి సుమారు రూ.10,000కోట్ల వరకూ ఖర్చు చేసి కొన్ని శాశ్వతమైన పరిష్కారాలు చెయ్యాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రిగారు ఆల్‌రెడీ వారితో మాట్లాడారు. వారు కూడా consent ఇవ్వడం జరిగింది. అందుకే ప్రకాశం జిల్లాలో రూ.475కోట్ల అంచనాతో నాగార్జునసాగర్ కాలువను వనరుగా తీసుకొని, గిద్దలూరుకి, ప్రకాశం జిల్లాలో ఉన్న గ్రామాలకీ

నీళ్లు సప్లై చేయ్యాలనే ఈ కార్యక్రమం తీసుకున్నాం. తప్పనిసరిగా త్వరలోనే నాబార్డ్ వారు అంగీకారం తెలియజేశారు. దీని ప్లాన్స్ తయారుచేసి, రాయలసీమ ప్రాంతానికి గానీ, రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలకు కూడా నీటి సరఫరాకు సుమారు రూ.10,000కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశాం. గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చెయ్యడం కోసం మేము ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: Now, the Question hour is over.

I have an announcement to make.

ANNOUNCEMENT

I am to announce to the House that the Government Bills will be taken up for consideration tomorrow, i.e. 3rd September, 2015.

As such, the House will function without any break tomorrow. Working lunch has been arranged tomorrow in the Members Lounge for the Members. Press is also invited for lunch, near the Members Lounge.

Paper included in the Agenda is deemed to have been laid on the Table.

PAPER LAID:

1. "A copy of the 37th Annual Report of the Andhra Pradesh State Film Television and Theatre Development Corporation Limited for the year 2011-12, as required under Section 619-A(3) of the Companies Act, 1956."

MR, speaker : Now, let us take up the Zero Hour.

(ఈ సందర్భంలో చీఫ్ విప్ గారు తనకు మాట్లడడానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరారు)

మిస్టర్ స్పీకర్ః చీఫ్ విప్‌గారూ.

శ్రీ కాలువ శ్రీనివాసులుః సర్, ఉదయం సభ ప్రారంభమైనప్పుడు వైఎస్సార్‌సీపీ వ్యవహరించిన తీరు మనం చూశాం. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా మరణించినప్పుడు ఆయన మీద వాళ్లకు అభిమానమో లేకపోతే భక్తి భావమో ఉంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు కానీ, పరిధులు దాటి ఈ శాసనసభ ప్రాంగణంలో మెంబర్స్ లాంజ్‌లో కొంతమంది రాజశేఖర్‌రెడ్డిగారి పోస్టర్లు అంటించడం జరిగింది. ఇది చాలా బాధాకరం. ఎందుకంటే శాసనసభ ప్రాంగణం అనేది ఒక పవిత్రమైన ప్రదేశం. ఇక్కడ ఎవరి ఇష్టానుసారం వాళ్లు వ్యవహరించడానికి వీలు లేదు. దీనికి కొన్ని నిబంధనలు, చట్టాలు ఉన్నాయి. నిర్ణయం తీసుకోవటానికి స్పీకర్ గారు, జనరల్ పర్పసెస్ కమిటీ కూడా ఉంది. ఎక్కడైనా, ఏవైనా ఫొటోలు అతికించాలంటే దానికి సంబంధించి కొన్ని నియమాలు ఉన్నాయి. అవన్నీ కూడా కాదని ఈరోజు రాజశేఖర్ రెడ్డిగారి ఫొటోలు అక్కడ అతికించడం అంటే శాసనసభను అవమానించడం తప్ప మరొకటి కాదు. దయచేసి ఫొటోలు అతికించిన వాళ్లపై చర్యలు తీసుకోండి. ఇది మంచి సంప్రదాయం కాదు. రేప్పొద్దున ఎవరి ఫొటోలు పడితే వారి ఫొటోలు ఎక్కడ పడితే అక్కడ శాసన సభ ప్రాంగణంలో అతికించుకుంటారు. దానికి సభ అనుమతిస్తుందా అని మేము అడుగుతున్నాం. రాజశేఖర్ రెడ్డి గారు ఆరు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసి ఉండవచ్చు. కానీ ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా భ్రష్టు పట్టించిన పరిపాలన అది అని మీరు గుర్తు పెట్టుకోవాలి.

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

వ్యవస్థలన్నీ ధ్వంసం చేసి, రూ.లక్ష కోట్లు అవినీతి చేసి, ప్రజా ధనాన్ని దోపిడి చేసి విచ్చలవిడిగా అవినీతి రాజ్యాన్ని స్థాపించిన ఒక అవినీతిపరుడి ఫొటోని అక్కడ పెడతారేమండీ?

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఎట్లా పెడతారు? నిబంధనలు లేవా? చట్టాలు లేవా? మీకు ఏమీ తెలియదా? గౌరవ శాసనసభ్యులు మీరు నిబంధనలు తెలుసుకోకుండా ఇష్టానుసారం ప్రవర్తిస్తారా? ఇది శాసనసభ అనుకుంటున్నారా? ఇంకేమి అనుకుంటున్నారు మీరు?

(అంతరాయం)

ఈ పవిత్రమైన ప్రాంగాణాన్ని పదేపదే అపవిత్రం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోమని మీ ద్వారా మేము డిమాండ్ చేస్తున్నాం.

18/12-10 PM

మిస్టర్ స్పీకర్ః శాసనసభ అనుమతి కాని, శాసన సభాపతి అనుమతి కాని లేకుండా.....

(వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ తనకు మాట్లాడడానికి అవకాశమివ్వాలని కోరగా ఆయనకు అనుమతి లభించింది.)

శ్రీ జ్యోతుల నెహ్రూ ః అధ్యక్షా, చీఫ్ విప్ గారు లేవనెత్తిన అంశం ఏమంటే, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ఫోటోతో కూడిన పోస్టర్లు సభ్యుల లాంజ్‌లో అంటించారని అంటున్నారు. లాంజ్‌లోని ఆయన ఫోటోను తీయడానికి ఏ నిబంధనలు, ఏ సంప్రదాయాలను ఉపయోగించారని నేను అడుగుతున్నాను. దానికి ఈ సభ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

సభాపతి గారి నిర్ణయాన్ని వ్యతిరేకించాలనే ఆలోచన గాని, ఉద్దేశం గాని మాకు లేదు. ఈ రాష్ట్రానికి కరవు కాటకాలు లేని సంక్షేమ పరిపాలన అందించిన దివంగత ముఖ్యమంత్రి గారి వర్ధంతి సందర్భంగా, ఈరోజు లాంజ్‌లో ఆయనకు ఘనమైన నివాళులు మా శాసనసభా పక్షం తరపున మేము అందించిన మాట మాత్రం వాస్తవం. అందులో వెనక్కుపోయే ఆలోచన లేదు.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ ఉద్రేకపూరితంగా మాట్లాడసాగారు) అయితే లాంజ్ నుంచి ఫోటోను ఏ నిబంధన, శాసనసభ ఆమోదంతో తీసివేశారు? గత శాసనసభ సభాపతి ఆదేశంతో లాంజ్‌లో ఏర్పాటుచేసిన ఫోటోను ఏ నిబంధనలు వర్తింపచేసి, ఏ సంప్రదాయాలు అనుసరించి తీసేశారో తెలియజేయాల్సిన అవసరం ఉంది.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

MR.SPEAKER : Yes, Atchannaidu garu.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు ః అధ్యక్షా, ఈ విషయంలో ఎప్పటినుంచో స్పందించాలని అనుకున్నా సమయం, సందర్భం రాలేదు. కాని ఈరోజు సమయం వచ్చింది. శాసనసభ అంటే ఒక గౌరవప్రదమైన సభ.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) అధికారంలో ఉన్నా, మేము అధికారంలో ఉన్నా ఈ సభని సభాపతి ఆధ్వర్యంలో కొన్ని నియమాలు, నిబంధనలు పెట్టుకొని నడుపుకోవలసిన అవసరం అందరు సభ్యులకు ఉంది. రాజశేఖర రెడ్డి మూడుసార్లు పుట్టిన ముఖ్యమంత్రి కాదు. ఒకేసారి పుట్టిన ముఖ్యమంత్రి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి)

ఈరోజు ఆంధ్రప్రదేశ్ అన్నా, తెలుగువారన్నా, దేశంలో, ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు తెచ్చిన ఏకైక వ్యక్తి డా.నందమూరి తారక రామారావు గారు.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఆయన చనిపోయిన ఇరవై సంవత్సరాల తరువాత కూడా ఆయనని మరచిపోలేదు. రాజశేఖర రెడ్డి చనిపోయిన ఆరేళ్లకే మీరందరూ మరచిపోయారు. కాని ఎన్‌టీ రామారావు గారు చనిపోయిన 20 సంవత్సరాల తరువాత కూడా ప్రపంచంలో తెలుగువారెవరైనా ఆయన గురించి అడిగితే మరచిపోయే వారెవరూ లేరు. తెలుగువారికి ఆయనకంటే పేరు తెచ్చినవారెవరూ లేరు. ఆయనా ముఖ్యమంత్రే. ఆయన ఫోటో లేదు. ఈ రాష్ట్రానికి పేరు తెచ్చిన ఎంతో మంది ముఖ్యమంత్రుల ఫోటోలు కూడా లేవు. ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి, వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేసి, ఈ రాష్ట్రాన్ని దోపిడీ చేసిన వ్యక్తి ఫోటో పెట్టారంటే ఒకసారి మనం అర్థం చేసుకోవాలి. మీరు నిబంధనలు చూడండి. పెడితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వచ్చినప్పట్నుంచి ఎంతమందైతే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేశారో వాళ్లందరి ఫోటోలూ పెట్టండి కానీ, ఒకే వ్యక్తి ఫోటో కాదని ఈరోజు మీద్వారా గౌరవసభ్యులను నేనడుగుతున్నాను.

అధ్యక్షా, ఒక విషయం. గత పది సంవత్సరాలు మేమెంత ఆవేదనకు గురయ్యామో ఈ సందర్భంలో సభద్వారా తెలుగు ప్రజలందరూ ఆలోచించాలి. డాక్టర్ ఎన్‌టీ రామారావు గారి పేరు హైదరాబాదులో ఏర్‌పోర్టుకు వుంటే రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత తెలుగువారి పేరు ప్రఖ్యాతులు ప్రపంచమంతా చాటి చెప్పిన ఎన్‌టీ రామారావు గారి పేరు ఆ ఏర్‌పోర్టుకు తీసేసి రాజీవ్‌గాంధీ గారి పేరు పెట్టేటప్పుడు మీకు ఇటువంటి ఆలోచన రాలేదా అని నేనడుగుతున్నాను. ఈ రోజు ఒక రాజ్యసభ సభ్యుడు, కేవీపీ రామచంద్రరావు గారు మీకు ఒక లేఖ రాస్తారు. ఆయన తన లేఖలో అసెంబ్లీలో ఏదో ఘోరాలు జరిగిపోతున్నాయి, అసెంబ్లీలో చట్టాలు వ్యతిరేకంగా జరుగుతున్నాయి, ఎవరికిష్టమొచ్చినట్లు వారు చేస్తున్నారని ఆయన ఒక పెద్ద లేఖ రాస్తారు. కాబట్టి మీరు దయవుంచి ఒక రూలింగ్ ఇవ్వాలి. పెడితే అందరివి కూడా పెట్టాలి. రాజశేఖర రెడ్డి ప్రత్యేకతేమీ లేదు. రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన వ్యక్తి ఫోటో

పెట్టేటప్పుడు ఈ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎంతమందైతే ముఖ్యమంత్రులున్నారో అందరి ముఖ్యమంత్రుల ఫోటోలు పెట్టండి. కాని ఒక్క వ్యక్తి ఫోటోనే పెట్టి, ఈరోజు శాసనసభను, శాసనసభ గౌరవాన్ని కించపరచవద్దని మీద్వారా నేను అందరికీ తెలియజేస్తున్నాను.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి... ప్లీజ్.... మీరు మాట్లాడారు విన్నాను కదా? లెట్ మీ స్పీక్ టు యు ప్లీజ్ బీ సీటెడ్... దయచేసి వినండి. ఈ రోజు సభలో చర్చ జరుగుతుండగా ఏ స్థాయిలో ఉన్నవారైనా సరే వ్యక్తుల ఫోటోలు, సభ నియమాలకు విరుద్ధంగా సభా ప్రాంగణంలో అతికించటం సభా హక్కుల ఉల్లంఘన అవుతుంది. దీనిపై ఎంక్వయిరీ చేసి చర్య తీసుకోవటం జరుగుతుంది.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అభ్యంతరాలు)

రెండో విషయమేమంటే మీరు పొద్దున రాజశేఖరరెడ్డి గారి చిత్రపటం గురించి చెప్పారు. ఒకసారి మీరు దయచేసి కూర్చొని శాసనసభ చరిత్ర చూడండి. కమిటీ హాళ్లలో ఫోటోలున్నాయి కాని లాంజ్‌లో స్పీకర్ల ఫోటోలు తప్ప ఇతరుల ఫొటోలు లేవు.

(వైఎస్సార్సీపీ సభ్యులచే అభ్యంతరాలు)

ప్లీజ్.... జనరల్‌గా మెంబర్స్ లాంజ్‌లో కేవలం స్పీకర్స్ ఫోటోలు తప్ప మరెవరి ఫోటోలు లేవు. స్పీకర్ ఫోటో అయినా సరే స్పెసిఫిక్ సైజ్‌లో ఉంటేనే ఏర్పాటు చేస్తారు గానీ సైజ్‌ను ఉల్లంఘిస్తే మాత్రం మరల తిరిగి వెనక్కు పంపిస్తారు. ఫోటోలన్ని కూడా ఒకటే సైజ్‌లో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అవి కూడా వరుస క్రమంలో ఏర్పాటు చేయాలి. ఏ స్పీకర్ తరువాత ఎవరు స్పీకర్‌గా పనిచేశారో, ఆ వరుస క్రమంలో ఫోటోలను ఏర్పాటుచేయాలి. అవి కాకుండా మాజీ ముఖ్యమంత్రులు, ప్రముఖుల చిత్రపటాలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అన్నింటిని కూడా కమిటీ సమావేశ మందిరాల్లో ఏర్పాటు చేశారు గానీ మెంబర్స్ లాంజ్‌లో ఏర్పాటు చేయలేదు. మొత్తం శాసనసభలో ఉన్న కమిటీ హాల్స్‌లో రాష్ట్ర విభజన తరువాత మన రాష్ట్రానికి రెండు కమిటీ హాల్స్ వచ్చాయి. అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి రెండు కమిటీ హాల్స్ వచ్చాయి.

19/12-20 PM

మన రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు ఫోటోలు కూడా తెలంగాణా కమిటీ హాల్స్‌లో ఉంటే వాటిని తీసి పక్కన పెట్టి, వారు మనకు కబురు చేస్తే, వాటిని తెచ్చి భద్రపరిచాం. తర్వాత స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి గారి చిత్రపటం రిపేరు చేసేటప్పుడు పడిపోయిన

సందర్భంలో అదొక ఆరోపణ అవుతుందని భావించి దానిని కూడా భద్రపరచమని నేనే చెప్పాను.

తర్వాత ఒకసారి చరిత్ర చూస్తే, ఏ నాయకుడి చిత్రపటాన్ని శాసనసభా ప్రాంగణంలో పెట్టాలన్నా, శాసనసభ ఆమోదం అయినా కావాలి, లేదా జనరల్ పర్పసెస్ కమిటీ ఆమోదం అయినా కావాలి, లేకపోతే అసెంబ్లీలో చర్చ జరిగిన తరువాత పెట్టాలి తప్ప, ఏకపక్షంగా పెట్టడం కరెక్టు కాదని నా ఉద్దేశం. అయినా పెట్టారు. పెట్టిన దానిని నేను వివాదం చేయదల్చుకోలేదు. నేను మళ్లీ జనరల్ పర్పసెస్ కమిటీని పిలిచి, అవసరమైతే అసెంబ్లీలో మాట్లాడి, సభ ఆమోదం మేరకు చేయాలని నిర్ణయం తీసుకున్నాను. ఈలోపు మీరు ఐదు ఉత్తరాలు రాశారు. జగన్మోహన్‌రెడ్డిగారు కూడా బహిరంగలేఖ రాశారు. శ్రీ కె.వి.పి. రామచంద్రరావు గారు రెండు లేఖలు రాశారు. అవి కూడా అందాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష కమిటీ సభ్యులు ఇద్దరు, ముగ్గురు రెండు సార్లు వచ్చి మా సెక్రటరీ కార్యాలయం దగ్గర ఆందోళన చేశారు. నా దగ్గరకు వచ్చి చెప్పారు. పరిశీలిద్దాం, అందరి నిర్ణయం ఆమోదం మేరకు చేద్దామని చెప్పాను.

దురదృష్టం ఏమిటంటే, రాజ్యసభ సభ్యులు, శ్రీ కె.వి.పి. రామచంద్రరావు గారు వారి లేఖలో ఈవిధంగా చెప్పారు. "భారత రాజ్యాంగానికి లోబడి ఏర్పడిన వివిధ చట్టసభల్లో అత్యున్నత సభ అయిన రాజ్యసభ సభ్యుణ్ణి. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఎన్నికైన ఆఖరి సభ్యుణ్ణి. నా నియోజకవర్గమైన రాష్ట్ర శాసనసభ ఆవరణలో జరుగుతున్న ఒక అనాలోచిత, అనాగరిక, అక్రమ చర్య గురించి మీకు లేఖ రాశాను". ఇదీ, అసెంబ్లీ పట్ల వారు వాడిన భాష. ఇది మీకు ఆమోదమా? మీరు చెప్పండి.

నేను చిత్రపటాలను గురించి సమగ్రంగా ఆలోచించి, విచారణ చేసి, ఆమోదంతో ఏమి చేయాలో నిర్ణయం తీసుకుందామంటే, ఇలాంటి ఉత్తరాలు రాసిన వాళ్లను మీరు సమర్థిస్తూ ఉంటే, దానిని మీ విజ్ఞతకే వదిలి పెడుతున్నాను. కాబట్టి, ఈరోజు మీరు ఫోటోలు అంటించడం కరెక్టు కాదని మనవి చేస్తున్నాను. మీరందరూ ఆమోదిస్తే, ఎంక్వైరీ చేసి తప్పకుండా విచారణ చేయడం జరుగుతుంది.

(వైఎస్సార్ సీపీ నుంచి అంతరాయం)

Now, ZERO HOUR.

చిరంజీవులు గారూ, సాంబశివరావుగారూ, రామకృష్ణారెడ్డి గారు, ఆకుల సత్యనారాయణ గారూ...

(వైఎస్సార్ సీపీ నుంచి "ఎవరు లేరు సార్" అని వినిపించింది.)

లేకపోతే అవకాశం కోల్పోతారు. మీకు ఏమి బాధ? ఇచ్చిన పేర్లు చదువుతున్నాను.

డా. ఆకుల సత్యనారాయణ ఃఅధ్యక్షా, జీరో అవర్‌లో మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాజమండ్రి పట్టణంలో గత ప్రభుత్వంలో ఏవైతే అర్బన్ హౌసింగ్ IHSDP క్రింద, అంతకుముందు వాంబేస్కీమ్ కింద నిర్మాణం చేసి, కేటాయింపుల్లో అవకతవకలు జరిగి, ఈరోజుకు పూర్తయ్యి కూడా ప్రజలకు అందుబాటులో లేకుండా, పేద ప్రజలు ఇవాళ అద్దె ఇంట్లో ఉన్న పరిస్థితి, అద్దెలు కట్టుకోలేక బాధలు పడుతున్న పరిస్థితి.

(ప్యానల్ చైర్మన్ శ్రీ పీడిక రాజన్నదొర అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

గత ప్రభుత్వంలో ఆరోజు అర్హత కలిగిన పేద వారికి ఇవ్వవలసిన ఇళ్లు సరిగ్గా ఇవ్వక, ఇళ్లు ఉన్న వాళ్లకే ఇళ్లు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో రాజమండ్రి పట్టణంలో సుమారు 4వేల ఇళ్లు నిర్మాణం పూర్తయ్యి, కొన్ని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదుపాయాలు లేక, అర్హత కలిగిన వ్యక్తులను ఐడెన్టిఫై చేయడంలో ఇబ్బందులు... అటువంటి క్రమంలో మన ప్రభుత్వం వచ్చిన తరువాత నుంచి ఎంక్వైరీ చేసి, లిస్ట్ తయారు చేయడం జరుగుతోంది. అవన్నీ కూడా అర్హత కలిగిన పేదవారికి అందేటట్లు చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద, అర్బన్ హౌసింగ్ కింద, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 40పట్టణాలకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పేదప్రజల కోసం గృహ నిర్మాణం పథకం వచ్చిందని మీ అందరకూ తెలిసే ఉంటుంది. వచ్చే కాలంలో బెనిఫిషరీస్‌ని అర్హత కలిగిన వ్యక్తులని సరైన రీతిలో ఎంక్వైరీ చేసి పేద ప్రజలకు గృహాలు ఏర్పాటు చేయాలని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధన్యవాదాలు.

చైర్మన్ ఃమంత్రిగారూ.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిఃఅధ్యక్షా, సభ్యుడు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రికి తెలియజేస్తాం.

శ్రీమతి విశ్వాసరాయి కళావతిఃధన్యవాధాలు అధ్యక్షా, ప్రొటోకాల్ ఉల్లంఘన గురించి మీకు తెలియజేసుకుంటున్నాను. నా నియోజకవర్గంలో మరియు శ్రీకాకుళం జిల్లాలో కూడా నేను గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకూ ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఒక గిరిజన మహిళగా కొత్తగా మహిళా శాసనసభ్యురాలుగా ఎన్నికైనందున నేను అనేక కార్యక్రమాల్లో పాల్గొని నాతోపాటు, ప్రతి ఒక్కరికి సంబంధించిన విషయాలు తెలియచేయాలనుకుంటే, ముఖ్యమైన అధికారిక కార్యక్రమాలకు కూడా నన్ను పిలవకుండా,

నన్నూ, అదేవిధంగా ఎమ్మెల్యే స్థాయినీ అగౌరవ పరుస్తున్నారనేటువంటి సందర్భాలు మీ దృష్టికి తీసుకువస్తున్నాను. గత స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో కూడా ఐ.టి.డి.ఎ. పరిధిలో నన్ను పిలిచి అవమానపరిచారు. అలాగే జిల్లాలో జరిగే కార్యక్రమాల బాధ్యత ఎవరు తీసుకుంటారనే విషయాన్ని నేను జిల్లా కలెక్టరు గారిని అడిగితే ఆయన దగ్గర నుంచి ఎటువంటి సమాధానం రాలేదు.

మొదటిసారిగా కలెక్టరుగారు మా నియోజకవర్గానికి వస్తే ఆ రోజు కూడా పిలవలేదు. అలాగే ఈ ఆగష్టు 15న తేదిన కూడా నన్ను పి.ఓ. గారు ఐ.టి.డి.ఏ పరిధిలో ఎప్పుడూ పిలుస్తున్నప్పటికీ, ఈసారి నన్ను పిలవకుండా అవమానపరిచారు. అలాగే నా నియోజకవర్గంలో ముఖ్యంగా జనవరిలో చంద్రన్న కానుకలకి ప్రారంభోత్సవం చేసేటప్పుడు, అది అధికారకంగా ఆదివారం, అనగా 11.01.2015న రాష్ట్రమంతటా చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తామని ఆర్.డి.ఓ. గారు చెబితే, నేను 11వ తారీఖున ఒక కార్యక్రమానికి హాజరు కావడానికి వెళితే నాకంటె ముందుగా నా నియోజకవర్గంలోని 'భామిని మండలం'లో ఒక ఇంఛార్జ్‌తో 9వ తారీఖునే ఈ ప్రారంభోత్సవం చేశారు అధ్యక్షా.

చైర్మన్‌ః గౌరవసభ్యులు ఏదైనా గౌరవ స్పీకర్‌గారికి ఇవ్వాలనుకుంటే రాతపూర్వకంగా పంపించండి.

శ్రీమతి విశ్వాసరాయి కళావతిః అధ్యక్షా, అవన్నీ రాతపూర్వకంగా ఇస్తాను అధ్యక్షా. అలాగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున కూడా మమ్మల్ని గిరిజనులందరినీ అవమానపరిచారు. ఈ గిరిజనలకు చెందిన ఆహ్వానంలో కూడా గిరిజనులమైన మా ఆరుగురు ఎం.ఎల్.ఏ.ల పేర్లు ఏరకంగానూ ఆహ్వానపత్రికలో లేకుండా, అది గిరిజన ప్రాంతాల్లో కూడా పెట్టుకోకుండా... గిరిజనులకు నేను ఏమీ చెయ్యలేదనే ఉద్దేశంతో... మైదానప్రాంతంలో విశాఖపట్నంలో రెండోసారి కూడా ప్రారంభించి, మమ్మల్ని అవమానపరిచారు. అలాగే జిల్లాకి వచ్చే చైర్‌పర్సన్ మా 13 మండలాలకు కలిపి ఒక కార్యక్రమం చేస్తే అప్పుడు కూడా పిలవలేదు. మొన్ననే ఇంఛార్జ్ మంత్రి సునీతమ్మగారు వస్తే అప్పుడు మా ముగ్గురు ఎం.ఎల్.ఏ.లను కూడా(బెల్) రెవిన్యూ డివిజనల్ పరిధిలో ఉన్న మాకు ఆహ్వానం పంపలేదు అధ్యక్షా.

చైర్మన్‌ః గౌరవసభ్యులు రాతపూర్వకంగా పంపించండి.

శ్రీమతి విశ్వాసరాయి కళావతిః అధ్యక్షా, ఇలాంటి ఒక గిరిజన మహిళగా ప్రాధాన్యత కల్గిన మాకు ఇటువంటి అవమానం చేస్తే, అగౌరవ పరిస్తే మిగతా ప్రజాప్రతినిధులను ఏరకంగా మీరు గౌరవిస్తారని మీ ద్వారా అడుగుతున్నాను. (బెల్) ఇటువంటి చర్యలకు పాల్పడే వారికి గౌరవ స్పీకర్‌గా చర్య తీసుకోమని మీ ద్వారా కోరుకుంటున్నాను.

చైర్మన్: మీరు రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదు ఏదైనా ఉంటే పంపించండి. గౌరవ మంత్రిగారూ...

శ్రీ పల్లెరఘునాథరెడ్డి: గౌరవ శాసనసభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. సంబంధిత శాఖా మంత్రికి తెలియజేస్తాం అధ్యక్షా.

20/12-30 PM

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, ఈ మధ్య ఉభయగోదావరి జిల్లాల్లో ఒక సైకో సూదిబాబు అనే నిక్‌నేమ్‌తో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇంజక్షన్ చేసి పారిపోతున్నాడు. ఇంజక్షన్ చేసిన వెంటనే మత్తులోకి వెళుతున్న వ్యక్తులను కొంతదూరం తీసుకువెళ్లి వదలిపెడుతున్నాడు. నిన్న, మొన్న తూర్పుగోదావరి జిల్లాలో సూదిబాబు అనే ఇంజక్షన్‌బాబు పర్యటన జరుగుతుండడంతో ప్రజలందరూ భయభ్రాంతులుగా ఉన్నారు. పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ జిల్లా సరిహద్దుల్లో కూడా సూదిబాబును పట్టుకోవడంకోసం పహరా కాస్తున్నది. ఆ సంఘటనలతో ప్రజలు భయపడుతున్నారు, వారు కూడా అప్రమత్తమైనారు. కొత్తపేట నియోజకవర్గంలో బొబ్బర్లంక దగ్గర ఒక వ్యక్తిని నిర్బంధంలోకి తీసుకొని విచారిస్తున్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యం నింపాలి. పోలీసు శాఖతోబాటు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి పనిచేయాలి. ఉభయగోదావరి జిల్లాలలోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ పిల్లలను పాఠశాలలకు పంపడానికి కూడా భయపడుతున్నారు. అటువంటి పరిస్థితుల్లో ఉభయగోదావరి జిల్లాల ప్రజలలో మనోస్థైర్యాన్ని కలిగించే విధంగా మంత్రిగారు అధికారులకు ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా చాలా కాలంవరకు బుడగజంగాలను 1974వరకు ఎస్సీలుగా గుర్తించారు కానీ, ఆ తరవాత వారిని ఎస్సీ జాబితా నుంచి తొలగించారు. ఈ విషయమై నేను గత సమావేశంలో కూడా ప్రస్తావిస్తే ఆ విషయంలో కమిటీ వేశామని, ఆ రిపోర్టు వచ్చిన తరవాత వారిని ఎస్సీలుగా గుర్తించాలా, బీసీలుగా గుర్తించాలా అనేది ఆలోచిస్తామని చెప్పారు. ఇప్పటికి ఏడు నెలలైనా ఆ కమిటీ ఇంతవరకు జిల్లాలలో పర్యటించలేదు. తూర్పుగోదావరి జిల్లాలో 20, 30 గ్రామాలలో మాత్రమే బుడగజంగాలు ఉన్నారు. వారికి స్థిరమైన జీవనవిధానం లేదు. గంగిరెద్దులను ఆడిస్తూ గ్రామాలలో పర్యటిస్తుంటారు. వారిది సామాజికంగా గానీ, రాజకీయంగా గానీ పరిపుష్టికరమైన జీవనం కాదు. వారు1974కు పూర్వం ఎస్సీలుగా ఉన్నారు. వారిని ఎస్సీలుగా గుర్తించడంకోసం నియమించిన కమిటీనుంచి తొందరగా రిపోర్టు తెప్పించుకోవాలి. చదువుకునే వారి పిల్లలకి తహశీల్దార్లు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలేదు. బుడగజంగాలను తెలంగాణలో కూడా ఇంతకు ముందు ఎస్సీలుగా పరిగణించారు. మంత్రిగారు వెంటనే ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాతః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఉభయగోదావరి జిల్లాలో సైకో ఎక్కడినుంచి వస్తున్నాడో తెలియదు గానీ సడెన్‌గా వచ్చి సూది గుచ్చి వెళుతున్నాడు. ఇంతవరకూ పట్టబడకపోవడం వాస్తవం. గత కొద్ది రోజులుగా ప్రజలందరూ భయభ్రాంతులకు గురైనారు. వెంటనే ఆ వ్యక్తిని పట్టుకోవాలని, అవసరమైన మందులను వెంటనే పంపించాలని కూడా ముఖ్యమంత్రిగారు పోలీసులను ఆదేశించారు. ఆ వ్యక్తిని అతిత్వరలో పట్టుకుంటాం. బుడగజంగాలకు సంబంధించిన విషయం కూడా సంబంధిత మంత్రిగారి తెలియజేసి దాని మీద చర్యలు తీసుకొంటాం.

శ్రీ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డిః అధ్యక్షా, కావలి నియోజకవర్గంలో మంచినీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా ఇంతకు ముందు పైలట్ ప్రాజెక్టుగా అల్లూరు, కావలి రూరల్ మండలాలలో ప్రారంభించారు కానీ వాటిని అర్ధాంతరంగా ఆపివేసిన పరిస్థితి ఉంది. ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో 40 కిలోమీటర్ల తీరప్రాంతం ఉండడంతో మంచినీరు దొరికే పరిస్థితి లేదు. బోరు వేసినా, బావి తవ్వినా అంతా ఉప్పునీరు వస్తుంది. పైలట్ ప్రాజెక్ట్‌లను ఎందుకు నిలిపివేశారో అర్థం కావడంలేదు. పైప్‌లైన్లు వేశారు, ట్యాంకులు నిర్మించారు గానీ వాటిని ప్రారంభించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా కావలి పట్టణంలో ఓవర్‌హెడ్ ట్యాంకు కట్టి పైప్‌లైన్లు వేశారు గానీ వాటిలో అవకతవకలు జరిగినందున ఓవర్‌హెడ్ ట్యాంకుకు నీరు ఎక్కిస్తుంటే పైప్‌లైన్లలో లీకులు తలెత్తుతున్నాయి. పైప్‌లైన్లలో నీరురాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని కోరుతున్నాను. మునిసిపల్ శాఖ మంత్రిగారికి ఈ విషయమై వినతిపత్రాన్ని ఇచ్చినా, ఇంతవరకు దానిమీద చర్యలు తీసుకోలేదు.

మా కావలి నియోజకవర్గం పక్కన అగ్రికల్చర్ సెజ్‌ను అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ప్రారంభించారు. కానీ, అక్కడ ఎటువంటి పరిశ్రమలు ఇంతవరకు రాలేదు. వ్యవసాయశాఖమంత్రిగారు ఆ సెజ్‌లో పరిశ్రమలు స్థాపించేలా వెంటనే చర్యలు తీసుకోవాలి. అపుడే ఆ ప్రాంతంలో ఉద్యోగావకాశాలు పెరుగుతాయి, రైతులకు కూడా ప్రయోజనం కలుగుతుంది. కాబట్టి, ఆ విషయంలో వెంటనే చర్యలు తీసుకోమని కోరుతున్నాను.

ఇటీవల కాలంలో మా నెల్లూరు జిల్లాకు చాలామంది మంత్రులు వస్తున్నారు. మా జిల్లాకు చెందిన మంత్రి నారాయణగారు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు పోతారో కూడా తెలియడంలేదు. చెప్పకుండా వస్తున్నారు. తక్షణమే దీనిమీద చర్యలు తీసుకోమని చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. మంత్రిగారు జిల్లాకు వచ్చేటప్పుడు కనీసం ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యునికి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖమంత్రిగారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకొంటాం.

శ్రీ బోడే ప్రసాద్ః అధ్యక్షా, మొన్న జరిగిన గోదావరి పుష్కరాలు అత్యంత వైభవంగా జరిగాయి. 4 నుంచి 5 కోట్ల మంది పుష్కరస్నానాలు చేశారు. రాబోయే సంవత్సరంలో కృష్ణా పుష్కరాలు రాబోతున్నాయి. ఆ పుష్కరాలలో సుమారు 5 నుంచి 6 కోట్ల మంది పుణ్యస్నానాలు చేసే అవకాశాలున్నాయి. కృష్ణా పుష్కరాలకు ప్రకాశం బ్యారేజ్ ఎగువన పుష్కరఘాట్లు ఉన్నాయి కానీ దిగువ ప్రాంతమైన మా నియోజకవర్గం, పొరుగున ఉన్న పామర్రు నియోజకవర్గాలలో పుష్కరఘాట్ల ఏర్పాటుకు ప్రతిపాదనాలున్నాయా, లేవా సంబంధిత మంత్రిగారు చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మీ అనుమతితో మరొక విషయం ప్రస్తావిస్తాను. పాన్‌పరాగ్, గుట్కా, ఖైనీలపై నిషేధం ఉందని పోలీసులు దాడులు చేస్తున్నారు. అయినా కొన్నిచోట్ల వాటిని అమ్ముతున్నారు. వాటిపై నిషేధం ఉందా, లేదా? నిషేధం ఉంటే పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. పేద ప్రజలు వాటికి అలవాటుపడి బానిసలవుతున్నారు. మా నియోజకవర్గంలో గుట్కాలకు బానిసైన ఒక వ్యక్తి ఇటీవల బ్రష్ చేసుకుంటుంటే చెంపకు రంధ్రం పడి బ్రష్ బయటికి వచ్చింది. అలాంటి దారుణమైన పరిస్థితులున్నాయి. ఖైనీ , గుట్కా, పాన్‌పరాగ్‌లను అమ్ముతున్నవారిపై కఠిన చర్యలు తీసుకొని నిషేధం అమలుచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖమంత్రిగారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకొంటాం.

శ్రీ పి.అనిల్‌కుమార్ఃఅధ్యక్షా, రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా అగ్రిగోల్డ్ బాధితులు తమ డిపాజిట్ సొమ్ము రాలేదని ఆందోళన చేస్తున్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులను స్వాధీనంచేసుకొని ఒక నెలలో చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నది. ఇప్పటికి డిపాజిట్లు రావడంలేదని ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక కొంతమంది డిపాజిట్ చేసినవారు, డిపాజిట్‌దార్లు వత్తిడి చేయడంతో అగ్రిగోల్డ్ ఏజెంట్లు సుమారు 74 మంది వత్తిడి తట్టుకోలేక చనిపోయారు. ఇటీవల విజయవాడ నగరంలో 65 సంవత్సరాల వృద్ధ దంపతులు తమ డిపాజిట్ సొమ్ము రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు తట్టుకోలేక కృష్ణా నదిలో దూకి చనిపోయారు.

21/12-40 PM

వాళ్లందరికీ ఆస్తులమ్మి ఏదైతే కడుతున్నారో దాంట్లో నుంచే చనిపోయిన కుటుంబాలకు కూడా రూ.10,00,000/– ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే ఏదైతే నెల రోజుల సమయమిచ్చారో అంతకుముందుగానే వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. ఎందుకంటే దాదాపు అందరూ 16, 17

సంవత్సరాలపాటు ఉద్యోగాలు చేసినవారే కనుక ఈ కారణంగా ఈరోజు ఉద్యోగాలు కోల్పోయి వీధినపడితే, మరోవైపు కష్టమర్లు ఏజెంట్లపైన కేసులు పెట్టడం వలన అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని మీద్వారా కోరుతున్నాను.

నెల్లూరులోని సర్వేపల్లి కెనాల్ లైనింగ్ పనుల కొరకు దాదాపు రూ.90 కోట్లతో 2014 మార్చి నెలలో టెండర్ ప్రాసెస్ కూడా పూర్తయింది. కానీ 14 నెలలుగా రూ.90 కోట్ల విలువ చేసే లైనింగ్ పనులు ఆపేయడం జరిగింది. ఇంత వరకూ టెండర్ ఓపెన్ చేయలేదు. అది రద్దు చేశారా, లేక టెండర్లు ఓపెన్ చేస్తారా? ఎందుకంటే దాదాపు నెల్లూరు నగరంలో నా నియోజక వర్గమే కాకుండా రూరల్ నియోజక వర్గం కూడా ఉంది. ఈ రెండు నియోజక వర్గాల్లోని రైతులకి ఆ సర్వేపల్లి కెనాల్ లైనింగ్ ఉపయోగపడుతుంది. మంత్రివర్యులు టెండర్లు క్యాన్సిల్ చేస్తున్నారా, ఒకవేళ క్యాన్సిల్ చేస్తే ఎందుకు క్యాన్సిల్ చేస్తున్నారో తెలియచేస్తే బాగుంటుంది.

శ్రీ పల్లె రఘునాధరెడ్డిః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పిన రెండు విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రిగారికి తెలియచేసి తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ ప్యానల్ ఛైర్మన్ఃసాంబశివరావు గారూ..... (శ్రీ వై.సాంబశివరావు సభలో లేరు)
వి.రమణమూర్తి గారూ.....

శ్రీ కె.వి.రమణమూర్తిఃఅధ్యక్షా, ఇవేళ చెరకు రైతులు రాబోయే సీజన్ నాటికి చాలా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. చెరకు పండించే రైతులు గానీ, కూలీలు గానీ సుమారుగా 3 లక్షల మంది రోడ్డున పడే పరిస్థితి ఉంది. కారణం ఏమంటే ఇవేళ మార్కెట్‌లో పంచదారకు రేటు లేదు. రైతుకి గిట్టుబాటు ధర ఇచ్చే పరిస్థితి లేదు. ఫ్యాక్టరీలు లేవు, ఫ్యాక్టరీలు తెరచే పరిస్థితి చాలా చోట్ల కనబడటం లేదు. అందువలన గౌరవ మంత్రి గారు దానిపైన దృష్టి పెట్టాలి. ఎందువల్లనంటే దాని వలన ప్రభుత్వానికి సుమారుగా రూ.1700 కోట్లు ఆదాయం వచ్చే పరిశ్రమ, అంతేకాకుండా సుమారుగా 3 లక్షల మంది ప్రజలకు ఉపాధి కల్పించే పరిశ్రమ. కాబట్టి రైతులు రోడ్డున పడకుండా ప్రభుత్వం ఒక మంచి ఆలోచన చేసి చెరకు రైతులకు గిట్టుబాటు ధర అందే విధంగా చర్య తీసుకుంటారని మీద్వారా మంత్రి గారికి, ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను.

శ్రీకాకుళం జిల్లాలో చెరకు రైతులకు రావలసిన రూ.60/- పన్ను రాయితీని ఇంకా ఫ్యాక్టరీలు రిలీజ్ చేయలేదు. గత సంవత్సరం హుద్ హుద్ తుపాను వచ్చింది. ఒక పక్క కరవు

పరిస్థితులు నెలకొన్నాయి. కాబట్టి అది కూడా కలిపి రిలీజ్ చేయమని మీద్వారా గౌరవ మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు రమణమూర్తి గారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకోవడం కూడా జరుగుతుంది.

శ్రీ ఎన్.రామకృష్ణారెడ్డిః థ్యాంక్యూ సార్. అధ్యక్షా, మా పల్నాడు ప్రాంతంలో రైతులు పూర్తిగా కరవుతో ఇబ్బంది పడుతున్నారు. ఎక్కువగా మాప్రాంతమంతా మెట్టప్రాంతం. కొద్దో, గొప్పో ఇరిగేషన్ కింద ఉన్నా కూడా ఈ సంవత్సరం నాగార్జునసాగర్‌లో నీరు లేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల్లో మా ప్రాంతంలోని దాచేపల్లిలో ఒక పేకాట క్లబ్బు, డ్యాన్స్ క్లబ్బులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది చాలా దారుణం. పక్క రాష్ట్రాల్లో ఉన్న క్లబ్బులన్నీ మూసేస్తుంటే, మన రాష్ట్రంలో కొత్త క్లబ్బులకి అనుమతులిచ్చి, వాటిని నడిపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. ఎందుకంటే మా ప్రాంతంలో అందరూ చిన్న, సన్నకారు రైతులు. వాళ్ల పిల్లలు ఈ క్లబ్బులకి అలవాటు పడి దుర్వ్యసనాలకు లోనైతే ఆ కుటుంబాలు చితికిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. దయచేసి అలాంటి ప్రయత్నం ఏదైనా ఉంటే దానిని విరమించుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాధరెడ్డిః అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖామంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటాం.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుః అధ్యక్షా, ఈరోజు తమరు ప్యానల్ స్పీకర్‌గా స్పీకర్ గారి స్థానంలో కూర్చున్నందుకు మా అభినందనలు తెలియచేసుకుంటున్నాను.

విశాఖపట్టణంలో sand availability చాలా పెద్ద సమస్యగా ఉంది. రాష్ట్రంలో మిగిలిన జిల్లాల్లో ఏవిధంగా ఉందో నాకు అవగాహన లేదు గానీ, విశాఖపట్టణంలో ప్రత్యక్షంగా చూస్తే ఈరోజు కేజీ బియ్యం రూపాయికే రేషన్ షాపుల్లో ఇస్తున్నారు. కానీ కేజీ ఇసుక రెండు రూపాయలు ఉంది. అదీ పరిస్థితి. మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు. విశాఖపట్టణంకు సంబంధించి దీనిమీద ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. కన్‌స్ట్రక్షన్‌కి ఇసుక చాలా అవసరం. ఇసుక లేకపోవడం వలన మొత్తం కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ పడుకునే పరిస్థితి ఏర్పడింది. మూసేసే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ప్రభుత్వం విధించిన డబ్బు కట్టినప్పటికీ కూడా రెండు రోజుల్లో రావలసిన ఇసుక విశాఖపట్టణంలో 45 రోజులు పడుతోంది. నా దగ్గర అన్ని ఆధారాలున్నాయి. ఎప్పుడెప్పుడు చలానా చెల్లించారు, ఎప్పుడు ఇసుక సరఫరా అయిందనేది కూడా ఉంది. ఉదాహరణగా చెబుతున్నాను, బల్క్‌గా 5000 క్యూబిక్ మీటర్ల ఇసుక కావాలనుకుంటే.., 2269 క్యూబిక్ మీటర్లకు అనుమతి ఇస్తే, అందులో 45 రోజుల

తరువాత 1000 క్యూబిక్ మీటర్లు మాత్రమే వచ్చింది. కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీ పడుతున్న పాట్లు అంతా ఇంతా కాదు. దీనిమీద రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా విశాఖపట్టణానికి సంబంధించి ఒక కమిటీ వేసి ఒక ప్రత్యేకమైన దృష్టి పెట్టకపోతే తీవ్రమైన ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

శాండ్ ర్యాంప్ దగ్గర మాకు వచ్చిన సమాచారం మేరకు శాండ్ మాఫియా ఏర్పడింది. ఇందాక లిక్కర్ మాఫియా అన్నాం. కాని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాండ్ మాఫియా బ్రహ్మాండమైన పురోగతిలో ఉంది. చాలా బ్రహ్మాండంగా తయారవుతోంది. అట్లాగే మనకు ఎప్పుడైతే డబ్బులు కట్టిన తరువాత లారీలను పంపిస్తున్నామో, అక్కడ శాండ్ మాఫియా వాళ్లు లా అండ్ ఆర్డర్ సమస్యను సృష్టిస్తున్నారు. లారీ ఓనర్లు డబ్బులు ఇస్తే గానీ ఇసుక లోడింగ్ జరగడం లేదు. ఎక్కడ చూసినా అనేక ఇబ్బందులు వస్తున్నాయి. చాలా ముఖ్యమైన విషయం ఏమిటంటే శాండ్ ర్యాంప్స్ నుంచి హైవే వరకు రోడ్లను బలోపేతం చేయకపోతే ఆ లారీలన్నీ నాశనమయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి, దయచేసి ఆ రోడ్లను వేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. లారీలకు ఎంతవరకైతే వేమెంట్‌కు అనుమతి ఉందో... ఉదాహరణకు 6 టైర్ల లారీకి 6 క్యూబిక్ మీటర్లు, 10 టైర్ల లారీ అయితే 10 క్యూబిక్ మీటర్లు, 12 టైర్ల లారీ అయితే 12 క్యూబిక్ మీటర్లు, అలాగే 14 టైర్ల లారీ అయితే 14 క్యూబిక్ మీటర్లు శాండ్ తీసుకువెళ్లడానికి అనుమతి ఉంది. (బెల్) అధ్యక్షా, ఇందాకే స్పీకర్ గారికి కూడా చెప్పాను. ఇది చాలా ముఖ్యమైన విషయం. Burning issue in the State. దయచేసి నాకు రెండు, మూడు నిమిషాలు అదనంగా ఇవ్వాలని కోరుతున్నాను.

లారీల వెయిట్‌కు సంబంధించి ఈ విధంగా అనుమతులు ఉన్నా కూడా ప్రభుత్వం ఏమి చేస్తున్నదంటే, 18 క్యూబిక్ మీటర్లకు డబ్బులు వసూలు చేస్తోంది. 18 క్యూబిక్ మీటర్లు లోడ్ చేసుకుని బయటకు వెళ్లిన తరువాత లారీ ఓనర్లు పడే తిప్పలు అంతా ఇంతా కావు. కారణమేమంటే అక్కడ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్ స్క్వాడ్ కలిసి వాళ్ల మీద కేసులు బుక్ చేస్తున్నారు. (బెల్)

మిస్టర్ ప్యానల్ ఛైర్మన్: మంత్రి గారూ....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, చాలా ముఖ్యమైన విషయం. లేకపోతే నేను వాకౌట్ చేయాల్సి వస్తుంది. ఎందుకంటే మొత్తం ఇండస్ట్రీ పడిపోయింది. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, విజిలెన్స్ ఇన్స్పెక్టర్లు అక్కడ వాళ్లమీద కేసులు బుక్ చేస్తూ ప్రభుత్వానికి ఇదొక ఆదాయం తెచ్చే విధంగా ఉంది. దయచేసి దీనిని కరెక్ట్ చేసుకోవలసిన అవసరం ఉంది. మరో విషయం ఏమిటంటే ఈ ర్యాంప్స్ అనేవి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకే ఉంటున్నాయి. ఆ సమయంలో రోజుకి 20 నుంచి 25 లారీలే లోడ్ చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి మీద్వారా నేను కోరేదేమంటే ఉదయం 6.00 గంటల నుంచి సాయంత్రం 7.00

గంటల వరకు దీనిని ఓపెన్ చేయవలసిన అవసరముంది. కేరళలో ఇసుక సమస్య ఉండటం మూలాన కంబోడియా నుంచి..... (మైకు కట్ చేయబడింది)

మిస్టర్ ప్యానల్ ఛైర్మన్ः విష్ణుకుమార్ రాజు గారూ చాలా ఇస్యూస్ ఉన్నాయి. కాబట్టి, మీరు మరలా తరువాత మాట్లాడండి. గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతారు. మీరు మరలా తరువాత మాట్లాడుదురు గాని.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజుः అధ్యక్షా, మైకు ఇవ్వడానికి అభ్యంతరకరమని అనుకుంటే చెప్పండి అధ్యక్షా, రావడం మానేస్తాం. ఇది స్టేట్ బర్నింగ్ ఇస్యూ. ఎందుకూ పనికిరాని శాండ్ ఇది. (ఒక ఫొటో చూపిస్తూ) వాడుకోవడానికి పనికి రాని శాండ్ ఇది.

22/12-50 PM

కాంబోడియా నుంచి చైనా నుంచి కేరళకు శాండ్‌ను ఇంపోర్ట్ చేసుకుంటున్నారు. అందుకని మన విశాఖపట్నానికి కూడా శాండ్‌ను ఇతర దేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకొనేటట్లు దయచేసి చూడాల్సిందిగా కోరుతున్నాము. మరొక అంశం ఏమంటే ఈ శాండ్‌ను కూడా నిత్యావసర వస్తువుగా డిక్లేర్ చేసి, విశాఖపట్నానికి రేషన్ పాపుల్లో అమ్మండి. మీకు నమస్కారం అధ్యక్ష.

శ్రీమతి పీతల సుజాతः అధ్యక్షా గౌరవ సభ్యులు ప్రశ్న రూపంలో వస్తే బాగుండేది. జీరో అవర్‌లో మొదటిసారి ఎక్కువ సమయాన్ని ఇచ్చారు. అయినప్పటికీ గౌరవ సభ్యులు చెప్పినవన్నీ మేము పరిగణనలోకి తీసుకుంటాం. వారు చెప్పినవన్నీ నోట్ చేసుకోవడం జరిగింది. ప్రజల యొక్క అవసరాల రీత్యా ఇసుక ధరను తగ్గించమని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. మేము తగ్గించాము. అదేవిధంగా డిమాండ్ రీత్యా సప్లై చేయాలనే ఉద్దేశంతో కొత్త రీచ్‌లను కూడా గుర్తించాము. కాబట్టి తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పినవన్నీ మేము పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.PANEL SPEAKER: The House is adjourned for tea-break for 15 minutes.

(The House then adjourned for tea-break for 15 minutes at 12-52 p.m.)

23/1-10 PM

(తేనేటి విరామం తరువాత సభ మరల మధ్యాహ్నం గం. 1.10 ని.లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR SPEAKER: Now, Introduction of Bills.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS (AMENDMENT) BILL, 2015.

MR. SPEAKER: Now, I request the Minister for Agriculture on behalf of the Minister for Endowments to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2015.

Sri Prathipati Pulla Rao (Minister for Agriculture, Agri Processing, Marketing and Wareshousing, Animal Husbandry, Dairy Development and Fisheries) on behalf of Minister for Endowments (SRI PYDIKONDALA MANIKYALA RAO) : Sir, with your permission I beg to move:

“That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2015.”

MR. SPEAKER: Motion moved. Now, the question is:

“That leave be granted to introduce the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2015.”

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

GOVERNMENT BILL

SRI VENKATESWARA VETERNIARY UNIVERSITY (AMENDMENT) BILL, 2015.

MR. SPEAKER: Now, I request the Minister for Agriculture to introduce the Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2015.

Sri Prathipati Pulla Rao (Minister for Agriculture, Agri Processing, Marketing and Wareshousing, Animal Husbandry, Dairy Development and Fisheries): Sir, with your permission I beg to move:

"That leave be granted to introduce the Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2015."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Sri Venkateswara Veterinary University (Amendment) Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH VALUE ADDED TAX (SECOND AMENDMENT) BILL, 2015.

MR. SPEAKER: Now, I request the Minister for Agriculture on behalf of Minister for Finance and Planning, Commercial Taxes and Legislative Affairs to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2015.

Sri Prathipati Pulla Rao (Minister for Agriculture, Agri Processing, Marketing and Wareshousing, Animal Husbandry, Dairy Development and Fisheries) on behalf of Minister for Finance and Planning, Commercial Taxes and Legislative Affairs (SRI YANAMALA RAMAKRISHNUDU): Sir, with your permission I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2015."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH (AGRICULTURAL PRODUCE AND LIVESTOCK) MARKETS (AMENDMENT) BILL, 2015.

MR. SPEAKER: Now, I request the Minister for Agriculture to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2015.

Sri Prathipati Pulla Rao (Minister for Agriculture, Agri Processing, Marketing and Wareshousing, Animal Husbandry, Dairy Development and Fisheries): Sir, with your permission I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2015."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets (Amendment) Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH ISSUANCE OF INTEGRATED REGISTRATION AND FURNISHING OF COMBINED RETURNS UNDER VARIOUS LABOUR LAWS BY CERTAIN ESTABLISHMENTS (AMENDMENT) BILL, 2015.

MR. SPEAKER: Now, I request the Minister for Labour and Employment to introduce the Andhra Pradesh Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under Various Labour Laws by Certain Establishments (Amendment) Bill, 2015.

Sri Kinjarapu Atchannaidu (Minister for Labour and Employment): Sir, with your permission I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under Various Labour Laws by Certain Establishments (Amendment) Bill, 2015."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Issuance of Integrated Registration and Furnishing of Combined Returns under Various Labour Laws by Certain Establishments (Amendment) Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

SHORT DISCUSSION

MR SPEAKER: Now, short discussion on utilization of Godavari River Water and Pattiseema Project.

Minister for Water Resources Department to make a statement.

"గోదావరి నదీ జలాలను వినియోగించుకోవడం, పట్టిసీమ ప్రాజెక్టుపై స్వల్ప వ్యవధి చర్చ కోసం జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారు సభలో చేయు వివరణ".

గోదావరి జలాల వినియోగం:

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గోదావరి నది జలాల సగటు వినియోగం 350 టిఎంసిలుగా ఉంది. అంతేగాక, కొనసాగుతున్న ప్రాజెక్టుల క్రింద ప్రణాళికబద్ధ వినియోగం దాదాపు 430 టిఎంసిలుగా ఉంది. గోదావరి నదిలో ప్రస్తుతం వున్న ప్రాజెక్టుల అవసరాలను తీర్చిన తరువాత ప్రతి సంవత్సరం సముద్రంలోకి 2500 టిఎంసిల వరద నీరు వృథాగా పోతున్నది. మరొకవైపున నిర్మించిన అనేక ప్రాజెక్టులు, ఎల్.ఐ. పథకాల ద్వారా కృష్ణానదిని అధికంగా వినియోగించుకోవడమవుతున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తగినంత నీరు చేరుకోవడం లేదు.

నదుల అంతర్గత అనుసంధానం క్రింద మరియు జిడబ్ల్యుడిటి అవార్డు ప్రకారం పోలవరం సాగునీటి ప్రాజెక్టు ప్రధాన కుడికాలువ ద్వారా ప్రకాశం బ్యారేజి పైన కృష్ణానదిలో 80 టిఎంసిల గోదావరి నీటిని మళ్లించాలని ఉద్దేశించడమయింది. నిర్మాణం జరుగుతున్నది. పూర్తయ్యే దశలో ఉంది.

గోదావరి నదీ జలాల వివాదాల ట్రై బ్యునల్ అవార్డులోని 7(ఎ) విభాగాన్ని అనుసరించి, పోలవరం సాగునీటి ప్రాజెక్టు నుంచి 80 టిఎంసిల గోదావరి జలాలను కృష్ణానదిలోకి మళ్లించవచ్చు. పోలవరం సాగునీటి ప్రాజెక్టును జిడబ్ల్యుడిటి అవార్డుకు అనుగుణంగా రూపకల్పన చేయడమయింది. ఇదివరకే కేంద్రప్రభుత్వ మంత్రిత్వ శాఖల నుండి అవసరమున్న అన్ని ఆమోదాలను పొందడమయింది.

పోలవరం సాగునీటి ప్రాజెక్టు ప్రధాన పనులు పూర్తి కావడానికి దాదాపు 4 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ప్రధాన కాలువల నిర్మాణం పూర్తయ్యే దశలో ఉంది. ఒక లిఫ్ట్ సిస్టం ద్వారా దాదాపు పూర్తయిన ఆర్ఎంసిని ఉపయోగించుకొంటూ సత్వరమే మళ్లించడం ద్వారా అధిక నీటిని వినియోగించుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. లేనట్లయితే సముద్రంలోకి వృథాగా

వెళ్లిపోతుంది. సముద్రంలోకి వృథాగా వెళ్లే అధిక నీటిని వినియోగించుకోవడానికి వీలుగా, గోదావరి డెల్టా సిస్టంతో సహా ప్రస్తుతం వున్న ప్రాజెక్టుల క్రింద వినియోగాన్ని ప్రభావితం చూపకుండా పోలవరం సాగునీటి ప్రాజెక్టు ప్రయోజనాలను సత్వరమే సాధించడానికి కుడి ప్రధాన కాలువ వ్యవస్థను వినియోగంలోకి తీసుకుని వచ్చేందుకు పట్టిసీమ వద్ద ఎత్తిపోతల పథకాన్ని ఉద్దేశించడమయింది. ఆవిధంగా కాలువపై పెట్టిన ఈ అధిక పెట్టుబడి సత్వరమే ప్రయోజనాలను పొందడానికి ఫలవంతమయిన వ్యయంగా మళ్లుతుంది. ఈ విధంగా పోలవరం సాగునీటి ప్రాజెక్టు క్రింద ఉద్దేశించిన మొత్తం ప్రయోజనాలలో కొంత భాగం ముందుగా నిర్వహణలోకి వస్తుంది.

కృష్ణానదిలోకి నీటి మళ్లింపు ఏర్పాటు అనేది వరద కాలంలో మాత్రమే సాధ్యమవుతుంది. పోలవరం ప్రాజెక్టు పూర్తయిన తరువాత పోలవరం సాగునీటి ప్రాజెక్టు ప్రధాన పనుల నుండి గ్రావిటీ క్రింద ప్రవహిస్తున్నందున పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి నది నుండి నీటిని ఎత్తిపోసే అవసరం ఉండదు. పంపులు, మోటార్లు, ఇతర పరికరాలు ఇతర క్రొత్త ఎత్తిపోతల పథకాలకు ఉపయోగించడమవుతుంది. ప్రత్యేకంగా ఒక కార్యనిర్వాహక ఉత్తరువు ద్వారా సృష్టిస్తున్న వ్యవస్థ గోదావరి డెల్టా కోసం ధవళేశ్వరం బ్యారేజి క్రింద ప్రస్తుతం వినియోగంతో ఏ విధంగాను రాజీపడకుండా ఉండేలా కట్టుదిట్టం చేయడమవుతుంది.

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా పట్టిసీమ గ్రామం సమీపంలో పోలవరం డ్యామ్‌సైట్ దిగువ ప్రవాహం వైపున అఖండ గోదావరి ప్రధాన కాలువ నుండి నీటిని తోడి పోలవరం కుడి ప్రధాన కాలువలోకి (1.50 కిమీ వద్ద) విడిచిపెట్టాలని ప్రతిపాదించడమయింది. ఆర్ఎంసి మౌలిక సదుపాయాలను వినియోగించుకొంటూ వరద రోజుల కాలంలో గోదావరి నది నుండి 240 క్యూమెక్స్ (8500 క్యూసెక్కులు) అధిక నీటిని తీసుకోవడం ద్వారా విభాజకం గోడతో పంప్‌హౌస్‌ను నిర్మించాలని ప్రతిపాదించడమయింది.

ఏజెన్సీకి 30-03-2015 తేదిన పనిని అప్పగించడం జరిగింది. అన్ని పనులు కొనసాగుతున్నాయి.

పని ప్రధాన అంశాలలో పంప్‌హౌస్, ఎలక్ట్రో మెకానికల్ పనులు, సబ్‌స్టేషను, ప్రెజర్ మెయిన్, డెలివరీ సిస్టర్న్, ఎరక్షన్ ఆఫ్ ట్రాన్స్‌మిషన్ లైను ఉన్నాయి.

9/2015 నుండి ప్రారంభించి దశలలో పంప్‌లను ప్రారంభించాలని మార్చి, 2016 నాటికి పూర్తి పథకాన్ని పూర్తి చేయాలని ప్రతిపాదించడమయింది."

24/1-20 PM

" ప్రాజెక్టు ముఖ్య లక్షణాలు :

మొత్తం విడుదలలో 240 క్యూమెక్స్ (8500 క్యూసెక్కులు),
కనీస నీటి మట్టం +14.00 మీటర్లు,
డెలివరీ స్థాయి +42.50 మీటర్లు.
పంపుల రకాలుః వెర్టికల్ టర్బైన్ పంపులు.
పంపుల సంఖ్య 24,
ఒక్కొక్క పంపు విడుదల 10క్యూమెక్స్ (354క్యూసెక్కులు)
ప్రెజర్ మెయిన్ పొడవు 3.2 మీటర్ల వ్యాసార్థం,
18ఎంఎం మందంతో 12 వరుసలు.
ప్రెజర్ మెయిన్ పొడవు 3.925 కిమీ (ఒక్కొక్క వరుస)
ఒక్కొక్క పంపు సామర్థ్యం 5300 హెచ్.పి(3.95 మె.వా.)
ఒక్కొక్క మోటరు సామార్థ్యం 6300 హెచ్.సి (4.70 మె.వా.)
అవసరమయిన మొత్తం విద్యుత్ 113 మె.వా.

పోలవరం కుడి ప్రధాన కాలువ ఃః

కుడికాలువ పనులను ఏడు ప్యాకేజిలుగా విభజించడం జరిగింది. అవి వివిధ దశలలో ఉన్నాయి. భూ సేకరణ, అనేక ప్యాకేజిలలో ఏజెన్సీల అంశాలపై కోర్టు కేసుల కారణంగా పనులను నిపిపివేయడం జరిగింది. ప్రభుత్వం చొరవ తీసుకొని, కాంట్రాక్టు వివాదాలు పరిష్కరించింది. అంతేకాక, కోర్టు స్టే ఉత్తర్వులు కారణంగా దీర్ఘ కాలంగా 1822 ఎకరాల విస్తీర్ణం మేరకు భూ సేకరణ నిలిచిపోయింది. రైతులతో సంప్రతింపుల ద్వారా సామరస్యంగా పరిష్కరించడమయింది. భూములను జూలై 2015 లో అప్పగించడమయింది. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం ద్వారా గోదావరి నుండి కుడి ప్రధాన కాలువ ద్వారా నీటిని ఎత్తిపోయడం ద్వారా కృష్ణానదికి గోదావరి వరద నీటిని మళ్లించాలని ప్రతిపాదించడం జరిగింది. కాలువ ద్వారా ప్రతిపాదిత లక్ష్యాన్ని సాధించేందుకు 438 ఎక్సేలేటర్లు 1025 టిప్పర్లు మేరకు అదనపు సిబ్బంది యంత్రాలను వినియోగిస్తూ చర్యలను తీసుకోవడమయింది. లక్ష్య సాధన కోసం ఇతర సర్కిల్స్ నుండి అదనపపు శాఖీయ ఇంజనీరులను (ఎస్ఇలు ఇద్దరు, ఇఇలు 12, మంది డిఇఇలు 18 మంది, ఎఇఇ/ఎఇలు53 మంది) మళ్లించడమయింది. కృష్ణానది లోకి నీటి విడుదల కోసం 129.673 లక్షల క్యూబిక్ మీటర్స్ మట్టిపనిని స్వల్ప కాలంలో పూర్తి చేయడం జరిగింది. యావత్ పొడవు కోసం కాలువ పనిని చేయడమయింది"

(ఈసందర్భంలో సభానాయకులు, మరియు గౌరవ ముఖ్యమంత్రి సభలోకి వచ్చి తమ స్థానంలో కూర్చున్నారు.)

పోలవరం ప్రధాన కుడికాలువ పనులు రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో కోర్టు వివాదాలలో పడ్డాయి. ముగ్గురు ముఖ్యమంత్రులు తొమ్మిది సంవత్సరాలుగా పరిష్కారం చేయని తరుణంలో కేవలం సంవత్సరం తిరగక మునుపే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు 1822 ఎకరాలు కృష్ణా, గోదావరి జిల్లాలకు చెందిన రైతాంగాన్ని ఒప్పించి గోదావరి జలాలను పోలవరం ప్రధాన కుడి కాలువ ద్వారా కృష్ణానది (ప్రకాశం బ్యారేజి) లోకి తీసుకువచ్చే గొప్ప సంఘటన సెప్టెంబర్ నెలలో జరగబోతుంది.

ఇది దశాబ్దాల కల. బ్రిటీష్ హయాంలో, కాటన్‌దొర, కేఎల్.రావు గారి హయాంలో ఎంతో మంది ఈ ప్రయత్నం చేశారు. శతాబ్దాలు, దశాబ్దాలు తరబడి గోదావరి జలాలను కృష్ణానదిలో కలపాలన్న కల ఈరోజు నెరవేరబోతుంది. పట్టిసీమ ఎత్తిపోతల పథకం, పోలవరం డ్యాం నిర్మాణం నాలుగు సంవత్సరాలు పడుతుంది. ఈ నాలుగు సంవత్సరాలలో 2018 మార్చి నాటికి పనులు పూర్తి చేయాలనే సంకల్పంతో పోలవరం డ్యాంకు సంబంధించి ముఖ్యమంత్రిగారు ఏజన్సీతో Spill way పనులు కాని Rock fill dam పనులు కాని, అక్కడున్న గ్యాప్–1 గ్యాప్–2, గ్యాప్–3, పనులు కాని, పూర్తి చేయడానికి ఏవిధంగా పనులు వేగవంతం చేయాలో ఆవిధంగా చేస్తాం. ఆగస్టు 22 వ తేది నుండి ఒక ప్రక్క రాజధాని, మరో ప్రక్క పోలవరం పనులు ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నాం. వరద లేని సమయంలో పనులు వేగవంతం చేసేందుకు ప్రణాళికలు రూప కల్పన చేస్తున్నాం.

పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే లోపు కృష్ణా నదిలోకి నీళ్లు రావాలంటే, పట్టిసీమ దగ్గర ఒక లిఫ్ట్ పెట్టాలనే ఆలోచన ముఖ్యమంత్రిగారికి వచ్చింది. వాస్తవంగా ముఖ్యమంత్రిగారి ఆలోచనలకు తగ్గట్టుగా మూడు నెలలు ముందు మేము పరిగెత్తి ఉంటే 80 టిఎంసీల నీరు కృష్ణానదిలోకి ఈపాటికే వచ్చి ఉండేవి. జనవరి ఒకటవ తేదిన మేము పట్టిసీమ ఎత్తిపోతల పథకం ఉత్తర్వులు ఇచ్చాము. ఆ ఉత్తర్వులు ఇచ్చిన సమయంలో ప్రధాన పత్రికలు, మీడియా, ప్రతిపక్షాలు తొమ్మిది నెలలలో టెండర్లు పిలిస్తే చాలా గొప్ప అంటూ మమ్మల్ని విమర్శించారు. ఆ విమర్శలను ఛాలెంజ్‌గా తీసుకొని మార్చి 29కల్లా గోదావరి జిల్లా ప్రజల ఆశీస్సులతో, గోదావరి జిల్లా ప్రజా నాయకుల సహకారంతో మార్చి 29వ తేదీన అఖండ గోదావరి ఒడ్డున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు.

వాస్తవంగా మార్చి2015–16 సంవత్సర కాలం పనులు చేసేందుకు ఏజెన్సీకి సమయం ఇచ్చాము. కానీ, ముఖ్యమంత్రిగారు నాకు వృథాగా పోయే వరద నీరు కావాలి, సుమారు 1000–2000 టిఎంసీల నీరు సముద్రం పాలై పోతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ, ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం నాటికి మొదటిదశ పనులు పూర్తి చెయ్యాలని ఏజన్సీనీ, జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రిగారు అయిదు నుండి ఆరు సార్లు పోలవరం, పట్టిసీమలను సందర్శించారు. ఎప్పటికప్పుడు మమ్మల్ని పరుగులెత్తించినందువల్ల పనులు

పూర్తిచేసుకొని మొట్టమొదటి పంపుతో గోదావరి నీటిని కృష్ణానది (ప్రకాశం బ్యారేజి) లోకి తీసుకువస్తున్నాం. దానికి అనుగుణంగా ఆగస్టు 15న మహాసంకల్పంతో జాతికి అంకితం చేయాలనే ముఖ్యమంత్రిగారి స్ఫూర్తితో ప్రతిసంవత్సరం పనిచేయాలి. ఆ స్ఫూర్తితోనే, తోటపల్లి హంద్రీనీవా, వెలిగండ్ల, గాలేరు నగరి ఫేజ్–I, ఫేజ్–II పనులు పూర్తిచేయాలన్న సంకల్పం, లక్ష్యం ఉండాలనే మహాసంకల్పంతో ఆగస్ట్ 15న జాతికి అంకితం చేశాం. మళ్లీ ఆ పనులన్నీ కూడా ఒకటవ మోటరు, రెండవ మోటర్, మూడు, నాల్గవ, ఎనిమిది మోటర్లుతో లిఫ్ట్ చేయడం జరుగుతుంది.

గోదావరికి చేరుకునే వరద నీటిని కృష్ణానదికి తెచ్చుకుని ఎంతోకొంత పంటల్ని కాపాడుకోవాలన్నదే మన ఉద్దేశం, లక్ష్యం. ఆ లక్ష్యం నెరవేరుతుంది. కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఎగువ నుండి వచ్చే వరద నీటిని వారి డ్యాంలలో నిలుపుకోవడం వలన ఈరోజు 50–60 టిఎంసీల గ్యాప్ ఉంది. తుంగభద్రలో 30–40 టిఎంసీల గ్యాప్ ఉంది. మనకు రావాలంటే దగ్గర దగ్గర 90–100 టిఎంసీల నీరు నిండితే తప్ప శ్రీశైలం డ్యాంకు నీరు వచ్చే పరిస్థితి లేదు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో కృష్ణా , గుంటూరు జిల్లాల్లో రెండు మూడు లక్షలు ఖర్చుపెట్టి మున్నేరు, వైరా, కట్టెలేరు ద్వారా సుమారు 12టిఎంసీల నీటివరద కృష్ణానదికి చేరింది. ఆ వరద నీరు సముద్రంలో కొంత వరకు పోయినా ఏదోవిధంగా ఆనీటిని కాలువలులోకి మళ్లించడం ద్వారా సుమారు 12 టిఎంసీల నీరు మనం ఉపయోగించుకున్నాం. ఈరోజుకి జూన్, జులై, ఆగస్టు నెలలు గడచినా ఇంకా వరదనీరు రాలేదు. సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో రావాలని కోరుకుంటున్నాం ఈలోపలే పోలవరం కుడి కాలువ ద్వారా వరద ప్రవాహాల్ని అక్కడున్న ఆయకట్టు, చెరువులకు నష్టం జరుగకుండా మిగులు వరద నీటిని మనం తెచ్చుకోవాలి. పట్టిసీమ మొదటిదశ పంపుల పనులు కూడా వేగవంతం చేయాలని ముఖ్యమంత్రిగారు ఈనాటి సమీక్షా సమావేశంలో కూడా ఆదేశించడం జరిగింది.

ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో గోదావరి నుండి సుమారు 957 టిఎంసిల నీరు సముద్రంలోకి చేరుకుంది. గోదావరి డెల్టాకు 1028 టిఎంసీల నీరు వస్తే మనం వాడుకుంది 71టిఎంసీల నీరు మాత్రమే. సముద్రంలోకి వెళ్లింది 957టిఎంసీల నీరు. రెండవ ప్రక్క కృష్ణా బేసిన్‌లో రాయలసీమ నాలుగు జిల్లాలు కాని, ఇటు కృష్ణా గుంటూరు ప్రకాశం నెల్లూరు జిల్లాలోని పెన్నాబేసిన్ కాని, సుమారు 35లక్షల ఎకరాలు కృష్ణానది నీరు కోసం ఎదురు చూస్తున్నాయి.

25/1-30 PM

ఒక విచిత్రమైన పరిస్థితి. ఒకపక్క గోదావరి సముద్రంలోకి వెళ్తోంది. ఒకపక్క కృష్ణమ్మ తల్లి కర్ణాటక, మహారాష్ట్రల అడ్డంకులు దాటి మనకు రావల్సిన పరిస్థితి ఉంది. ఇవాళ ఇటువంటి పరిస్థితిలో పట్టిసీమను తొందరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో ఆరోజు రాష్ట్రప్రభుత్వం ఒక మహా

సంకల్పం తీసుకొని ఈ ప్రాజెక్టు ప్రారంభం చేస్తే, ఆరోజు కూడా ఇక్కడే ఇదే సభలో ప్రతిపక్షనాయకుడు మాట్లాడిన మాటలు కూడా కొన్ని మీకు వినిపిస్తాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

"చెబుతాను వినండి అధ్యక్షా, వివరణ ఇవ్వండి అధ్యక్షా, అదేవిధంగా ఈ 3 నెలలలోనే కృష్ణా నదిలో 40 రోజులు వరదలు వస్తాయి. అంటే ఈ 90 రోజులలో ఒకపక్కన గోదావరికి, కాస్త అటూ ఇటూగా కృష్ణా నదికి 40 రోజులు వరదలు వస్తాయి. మరి చంద్రబాబునాయుడుగారు నీరు ఇక్కడనుంచి తీసుకెళ్లి అక్కడ కలుపుతారంటారు. కానీ మధ్యలో ఎక్కడ కూడా స్టోరేజ్ లేదు. మధ్యలో స్టోరేజ్ అనేది నిజంగా పెట్టి ఉంటే ఎవరం కూడా అబ్జెక్షన్ చెప్పే వాళ్లం కాదు. కానీ మధ్యలో ఎక్కడా స్టోరేజ్ లేదు. ఇక్కడ నుంచి నీళ్లను తీసుకొని వెళ్తారంట. అక్కడ కూడా అదే సమయంలో వరదలు వస్తాయి. అంటే ఇక్కడ సముద్రంలో కలిసిపోయే బదులు ఇక్కడనుంచి తీసుకెళ్లి అక్కడ సముద్రంలో కలిపేస్తారంట. ఇదీ అధ్యక్షా ఈ స్కీము. పట్టిసీమ స్కీము. Majority of the days కనీసం 40 రోజులు కృష్ణాలో వరదలు వస్తున్నాయి, 60 రోజులు గోదావరిలో వస్తున్నాయి, Majority of the days ఇక్కడ్నుంచీ నీళ్లను తీసుకెళ్లి అక్కడ కలుపుతారంట". ఇవన్నీ కూడా ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పట్టిసీమ ఎత్తిపోతల పథకం మీద చెప్పిన మాటలను నేను చెప్పాను అధ్యక్షా. నేనూ ఆరోజు చెప్పిన మాటలను మీకు వినిపిస్తాను అధ్యక్షా, "మొట్టమొదటిసారి మీరు శాసనసభ్యులయ్యారు. అయ్యా జూన్, జూలై, ఆగష్టులో గోదావరికి వరదలు వస్తాయి. కర్నాటక, మహారాష్ట్ర వాళ్లు అక్రమ ప్రాజెక్టులు కట్టారు. వచ్చిన నీళ్లన్నీ వాళ్లు వినియోగించుకుంటున్నారు. వాళ్ల డ్యామ్‌లు నిండిన తర్వాతనే మనకు వదులుతూ ఉన్నారు. మీరు తెలుసుకోండి. లేకపోతే తెలిసిన వాళ్లతో చెప్పించుకోండి, మనకు ఇబ్బందులున్నాయి, పట్టిసీమ ద్వారా ఆ నీళ్లను మనం ఎత్తిపోసుకుంటే కనీసం 80 టి.ఎంసీలు తెచ్చుకోగలిగితే మనం మన ప్రాంతాన్ని కాపాడుకోగలం, ఇక్కడ వినియోగించుకున్న నీళ్లు రేపు కృష్ణమ్మ తల్లి దయతలచి వచ్చినప్పుడు హంద్రీనీవా దగ్గర మనం ఫేజ్-1 అక్కడ మోటార్లు ఆన్ చేసుకున్నట్లయితే, మంచినీళ్లు కర్నూలుకు, అనంతపూరుకు వెళ్తాయి. కర్నూలు, అనంతపురం ఈ రెండు జిల్లాలను మనం కాపాడుకునే అవకాశం ఉందని ఆరోజు చెప్పాను''. అందుకనే పట్టిసీమ ద్వారా ప్రకాశం బ్యారేజీలో మనం ఏమేరకు ఆ నీళ్లను వాడుకుంటామో, ఆ నీళ్లను మనం శ్రీశైలం డ్యామ్ దగ్గరనుంచి హంద్రీనీవా ద్వారా గాని, గాలేరు నగరి ద్వారా గానీ పంటలను కాపాడుకున్నట్లయితే రాయలసీమను కూడా మనం కాపాడుకునే అవకాశం ఉంది. కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారు చేసిన ఈ మహా సంకల్పానికి, ఈ జలదీక్షకు అందరం కూడా ధన్యవాదాలను తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకొంటున్నాను. (అధికారపక్షం వైపు నుంచి హర్షధ్వానాలు)

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, ఈరోజు నూతనంగా ఏర్పడ్డ ఆంధ్రరాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల యొక్క నీటి సమగ్రతను కాపాడుకోవాలని అనుకున్నప్పుడు అన్ని జిల్లాలయొక్క నీటి పరిరక్షణను అన్ని జిల్లాలకూ సంరక్షించుకోవాలి అనుకున్నప్పుడు ఇవాళ గోదావరి, కృష్ణ, నాగావళి, వంశధార, అలానే రాయలసీమలో ఉన్న గాలేరునగరి ఇటువంటి ప్రాజెక్టులన్నిటినీ మనం సమగ్రంగా రూపకల్పన చేసుకొని ఎంత తొందరగా పూర్తిచేసుకుంటే అంత మంచిది. ఈరోజు పట్టిసీమ ఎత్తిపోతల పథకం అనేదాని మీద గోదావరి నుంచి కృష్ణాకు నీటిని అనుసంధానం చేసేటువంటి విధాన ప్రకటన మరి గౌరవ ఇరిగేషన్ శాఖామాత్యులుగారు చేసినటువంటి పరిస్థితి.

(ఈ సందర్భంలో పాయింట్ ఆఫ్ ఆర్డరు చెబుతానంటూ గౌరవ మంత్రి శ్రీ అచ్చెన్నాయుడు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR. SPEAKER: Nehrugaru garu.. One minute please, అచ్చెన్నాయుడుగారూ మాట్లాడండి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, వైఎస్సార్ పార్టీవాళ్లు పట్టిసీమ మీద మాట్లాడే ముందు ఒక విషయం చెప్పదలచుకున్నాను. గత ఆరేడు నెలల నుంచి చూస్తుంటే వాళ్ల అధ్యక్షుడు పట్టిసీమకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. నెహ్రూ గారు చర్చలో పాల్గొనే ముందు పట్టిసీమకు మీరు అనుకూలమా, వ్యతిరేకమా, అని చెప్పి మాట్లాడితే దీనిమీద ఒక క్లారిటీ వస్తుంది. ఆరకంగా ముందు చెప్పి మాట్లాడాలని కోరుతున్నాను. (అధికారపక్షం చప్పట్లు)

మిష్టర్ స్పీకర్: నెహ్రూగారు.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మాట్లాడిన మాట ఏరకంగా ఉందంటే దానికన్నా బెటర్ ఏమంటే, మేమేమి మాట్లాడాలో కూడా వారే డిక్టేట్ చేసి చెప్పేస్తే, అదే మాట్లాడేసి మమ అనిపించేస్తాం. ఎందుకంటే సభలో అర్థవంతమైన చర్చ జరగాలి. ఆ చర్చ ద్వారా ఉత్పన్నమైనటువంటి సారాంశం ఈ రాష్ట్రానికి ఉపయోగపడాలి. ఆ సారాంశం ఉపయోగపడాలి అనుకునేటప్పుడు నేను ఏదైతే మాట్లాడుతున్నానో అదే నా పాలసీ అవుతుంది, మా పార్టీ పాలసీ అవుతుంది. ఇక్కడ గోదావరీ జలాలను ఉపయోగించుకోవడానికి ఎవరికీ ఇబ్బంది ఉండదు. గోదావరీ జలాలను ఉపయోగించే విధానంలో అవలంబించేటువంటి కార్యక్రమాల మీదే ఇబ్బందులుండే పరిస్థితులుంటాయి. ముఖ్యంగా చూసుకుంటే ఈ పట్టిసీమ ఎత్తిపోతల పథకం గురించి ఒకటికి పదిసార్లు మనం చర్చించుకుంటున్నాం. గత శాసనసభ సమావేశాల్లో మా నాయకుడు మాట్లాడిన మాటలను గౌరవ మంత్రిగారు ఉచ్చరించారు. దానికి కూడా నేను సమాధానం చెబుతాను. ఇవాళ కూడా మేము అదే స్టాండ్‌కి కట్టుబడి ఉన్నాం.

(ఈ సందర్భంలో అధికార పార్టీ సభ్యులు మైకు లేకుండా మాట్లాడుతూ పట్టిసీమకు మీరు వ్యతిరేకమా కాదా అని అన్నారు) అరే, నా ఉద్దేశం మీరు బలవంతంగా చెబితే ఎలా అండి?

MR. SPEAKER: Please address the Chair, O.K. Please proceed.

శ్రీ జ్యోతుల నెహ్రూ: వినే ఓపిక ఉండాలి. అధ్యక్షా, ఇక్కడ అతి కీలకమైన ప్రధానమైనటువంటి విషయమేమంటే ఆంధ్రరాష్ట్రం వ్యవసాయ రాష్ట్రం. ఈ రాష్ట్రం వ్యవసాయకంగా sustainability కి రావాలనుకున్నప్పుడు ఇక్కడ మనం గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసుకోవలసిన అవసరం ఉంటుంది. మరి అటువంటి పరిస్థితిలలో ఈ వెటకారాలు, హేళనలు ఏంటో నాకేం అర్థం కావటంలేదు. ప్రధానమైన అంశం మీద చర్చ జరుగుతున్నప్పుడు ఒక ప్రధాన ప్రతిపక్షంగా మా బాధ్యతను మేము నిర్వర్తించే క్రమంలో మా అభిప్రాయం చెబుతున్నప్పుడు ఒక్క అరగంట మీరు ఓపిక పడితే మంచిదని మీద్వారా నేను అభ్యర్థిస్తున్నాను. (అధికార పక్షం నుంచి అభ్యంతరం) మీ తెలివితేటలు నాకు తెలుసు. నన్ను చర్చనుండి పక్కదోవ పట్టించాలని ప్రయత్నం చేస్తున్నారని నేను ఇక్కడ ఫింగర్ టిప్స్ మీద చెప్పగలను.

MR. SPEAKER: Please address the Chair. Nehru garu, please don't answer them, Please address the Chair.

శ్రీ జ్యోతుల నెహ్రూ: దయచేసి మీరు ఆ మాట అక్కడ చెప్పాలి సర్.

మిస్టర్ స్పీకర్: అది అందరికీ వర్తిస్తుంది.

(అధికార పక్షం నుంచి అభ్యంతరం)

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, ఈరోజు ఏదైతే పట్టిసీమ ఎత్తిపోతల పథకం మీద మీకున్నటువంటి ఈ interest ఏంటో నాకర్థం కావడం లేదు. ఒక ఎత్తిపోతల పథకం కోసం తాత్కాలికంగా ఒక నాలుగు సంవత్సరాలు పనిచేయడం కోసం రూ.1300 కోట్ల రూపాయలు ఖర్చు చేసే ఆలోచన చేస్తున్నారు. రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని ఒకవైపు చెబుతూ, ఇంత ఇబ్బంది అవుతున్న పరిస్థితిలో (ఈ సందర్భంలో గౌరవ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.) అసలు ఈ రూ.1300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో మీరు చేపడుతున్న ఏదైతే పోలవరం ఎత్తిపోతుల ప్రాజెక్టు ఉందో, ఆ ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ మీద మనం ఖర్చుపెట్టడానికి ప్రయత్నం చేస్తే ఒకవైపు కేంద్రం రీయింబర్స్ చేస్తానంటుంది. మనం పోలవరం ప్రాజెక్టుని ఎంత

త్వరితగతిన నిర్మాణం చేసుకుని ముందుకెళ్తే అంత త్వరితగతిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి నిధులు వచ్చే పరిస్థితి ఉంటుంది. జాతీయ ప్రాజెక్టుగా గుర్తించారు. ఇక్కడ ఏదైతే మీరు ఫలితాన్ని ఆశించి, కావాలని, పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని మీరు చేయాలని చెప్పి ఒక నూతన పథకాన్ని సృష్టించారో దానిని అవసరం అనుకుంటే అక్కడ ఆలోచన చేసుకోండి. కానీ పట్టిసీమ ఎత్తిపోతల పథకం నీటిమట్టం 14 అని ఇక్కడ చెబుతున్నారు. ఎక్కడండీ ఇది? గోదావరి బ్యారేజ్ వద్దా లేదా పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ దగ్గరా? (ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ తోట త్రిమూర్తులు గోదావరి బ్యారేజ్ వద్ద అని (మైకు లేకుండా) అన్నారు) సర్ మీరు కాదు, గౌరవ మంత్రిగారు చెబితే బాగుంటుంది. అది చెప్పాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ఎందుకంటే గోదావరి బ్యారేజ్ అన్నది ఆనాడు మహనీయుడు కాటన్ మహాశయుడు ఒక వర ప్రసాదాన్ని ఉభయగోదావరి జిల్లాలకు ఇచ్చినటువంటిది.

26/1-40 PM

అటువంటి పరిస్థితుల్లో, ఈరోజు ఒక్క సంవత్సరం ఉన్నటువంటి పరిస్థితుల్నే మంత్రి గారు చాలా గొప్పగా చెబుతున్నారు. నీటి లభ్యత గురించి. కృష్ణా నదిలో ఈరోజు నీటి కొరత వచ్చినటువంటి పరిస్థితులు. కరెక్టే. ఇవాళ దీనికి ఎవరు బాధ్యులండీ? ఈ గోదావరినదికి, కృష్ణానదికి అనుసంధానం చేయకముందే, (మీరు కూడా బాధ్యులే అంటూ అధికారపక్ష సభ్యులు కొందరు అన్నారు) అవును, నేను కూడా బాధ్యుడినే. గత మన పాలనలో మనం కర్నాటక రాష్ట్రానికి కృష్ణానదిని అనుసంధానం చేశాం. గోదావరినదిని మహారాష్ట్రకు అనుసంధానం చేశాం. ఆ ఫలితంగానే, ఇవాళ కృష్ణాలో...

(నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు తమకు ఒక్క చిన్న అవకాశమివ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ, చెప్పండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు(మైలవరం): అధ్యక్షా, మేము కృష్ణానదిని కర్నాటకకూ, గోదావరినదిని మహారాష్ట్రకూ అనుసంధానం చేశామని గౌరవ సభ్యులు మాట్లాడుతున్నారు. 10 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీ రాజశేఖర రెడ్డి గారూ, కాంగ్రెస్ ముఖ్యమంత్రులూ అధికారంలో ఉన్నారు. 2004 సంవత్సరంలో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అమలులోకి వచ్చింది. ఆ 10 సంవత్సరాలూ అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడిగా శ్రీ చంద్రబాబునాయుడు గారు ప్రకాశం బ్యారేజి మీద మహాధర్నా చేశారు. మీరు నిదురపోతూ ఉన్నారు. మీరు తప్పు చేస్తూ ఉన్నారు. మమ్మల్ని కూడా confidence లోకి తీసుకోండి. మీకు తెలియకపోతే మేము చెప్తాం. మమ్మల్ని అడగకపోయినా ఫర్వాలేదు. తెలిసిన వాళ్ళని పెట్టుకోండి. మంచి అడ్వొకేట్స్‌ని పెట్టుకోండి.

జడ్జ్‌మెంట్ వస్తోందని చెబితే, ఇవాళ ఆల్మట్టి ఎత్తును పెంచడానికి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో తీర్పు వచ్చిందంటే, మీ అసమర్థ పరిపాలన కాదా అని అడుగుతున్నాను.

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

రాజశేఖర రెడ్డి గారూ, కాంగ్రెస్ ముఖ్యమంత్రులూ, మొత్తం కలిసి 10 సంవత్సరాల పాటు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో సరిగ్గా కేసులను వాదించలేదు. మన వాదనలు చెప్పకుండా, అక్రమ ప్రాజెక్టులు చెప్పకుండా వాళ్ళు నిదురపోవడం వల్ల, ఇవాళ బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌లో తీర్పు వచ్చింది. దానిమీద సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్‌కు మూడు రాష్ట్రాలు వెళ్ళాయి. నాలుగో రాష్ట్రం తెలంగాణ వచ్చింది. పునర్విభజన చట్టం కింద, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ మీద మళ్ళీ నాలుగు రాష్ట్రాలు వాదనలు వినిపిస్తున్నాయి. దానిమీద సుప్రీంకోర్టు నుండి కూడా కొన్ని ఆదేశాలు వచ్చాయి. ఇటువంటి పరిస్థితుల్లో బాధ్యత గల ప్రతిపక్ష సభ్యులు... మేము కృష్ణా నదిని కర్నాటకకు అనుసంధానం చేయడమేమిటి? గోదావరిని మహారాష్ట్రకు అనుసంధానం చేయడమేమిటి అధ్యక్షా. మీరు (గత ప్రభుత్వం) పదేళ్ళు నిద్రపోయి, ఏం చేయకుండా, తీర్పు వస్తోంటే పట్టించుకోకుండా, మేము ప్రాజక్టులు కడతాం, జలయజ్ఞం చేస్తాం, ధనయజ్ఞం చేస్తాం, మేం నడిస్తే నీళ్ళు వస్తాయి... ఏం మాట్లాడారండీ మీరు? మేము పదేళ్ళ పాటు అసెంబ్లీలో నిలదీశాం.

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట) : అధ్యక్షా, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ఏమీ కొత్తేమీ కాదు. అది వచ్చింది. తీర్పు చెప్పింది. అసలు ఆల్మట్టి కట్టింది ఏ ప్రభుత్వంలోనండీ? ఏ ప్రభుత్వ పాలనలో ఉన్నప్పుడు ఆల్మట్టి నిర్మాణం చేపట్టింది? నారాయణపూర్ డ్యామ్‌ని ఏ ప్రభుత్వం పాలనలో ఉన్నప్పుడు కట్టడం జరిగింది? ఇవన్నీ మన అసమర్థత కారణంగా జరిగినటువంటి కార్యక్రమాలు కాదా? (అధికారపక్ష సభ్యులచే స్వల్ప అంతరాయం) అయినా, ఒక దురదృష్టం. ఇవాళ తీవ్ర వర్షాభావ పరిస్థితిలో ఉన్నామండీ. Catchment areaలో సరైన వర్షం పడనటువంటి పరిస్థితుల్లో , కృష్ణాలో ఈ ఒక్క సంవత్సరం నీళ్ళు ఇబ్బంది వచ్చినటువంటి పరిస్థితులుంటే, ఇవన్నీ ముందుగా మీకు తెలియవా? ఇక్కడున్నటువంటి పులిచింతలని ఎందుకు మర్చిపోయారు మంత్రిగారూ? పులిచింతల ప్రాజెక్టు పూర్తి అయిపోయి, నిర్వాసితులకు కేవలం రెండు వందల కోట్ల రూపాయలు మీరు ఖర్చు పెడితే, వరద వచ్చినప్పుడు 40 టి.ఎం.సి.ల నీళ్ళు నిలువ ఉంచుకోవడానికి వీలుండేటువంటి పరిస్థితులున్నాయే, మరి దాన్నెందుకు మర్చిపోయారు? రూ.1300 కోట్లు ఖర్చు పెట్టి ఇక్కడ, ఒక తాత్కాలికమైన, temporary basis మీద నిర్మాణం చేసే ఒక Lift Irrigation కి ఇంత ప్రాధాన్యత ఇచ్చిన ఈ ప్రభుత్వం, ఒక శాశ్వత పరిష్కారమైన, ఆనాడు దివంగత నేత రాజశేఖర రెడ్డి గారు (అధికార పక్ష సభ్యులు ఒక్కసారిగా 'ఓ' అంటూ బిగ్గరగా అనసాగారు) జలయజ్ఞం అనే కార్యక్రమం ద్వారా, పులిచింతలని ఒక Fast Track Project గా నిర్మాణం చేసిన

పరిస్థితులుంటే, మీ ప్రభుత్వం వచ్చిన తరువాత, మీరు చేసిన ఘనకార్యమేమిటి అని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు నిజంగా రెండు వందల కోట్ల రూపాయలు, అక్కడి నిర్వాసితులకు ఇచ్చివున్నట్లైతే, పునరావాసం కార్యక్రమాన్ని పూర్తి చేసివున్నట్లైతే, 40 టి.ఎం.సి.ల నీళ్ళు అక్కడ నిల్వ చేసుకోవడానికి అవకాశం ఉండే పరిస్థితులున్నాయి. ఎందుకు ఆ కార్యక్రమాలు చేయడం లేదు? దాని వల్ల మీకు లబ్ది లేదు. లబ్దిలేని కార్యక్రమాన్ని చేసేటువంటి సంస్కృతి మీకు లేదు. ఆ కారణంగానే దాన్ని మీరు నిర్వీర్యం చేస్తూ వస్తున్నారు. ఇకపోతే, ఉభయ గోదావరి జిల్లాలకి ఏ రకమైన నష్టముండదు. వాళ్ళు త్యాగధనులు. ఆ రైతాంగాన్ని, నాయకులని మేము ఒప్పించాం, మెప్పించామని చెప్తున్నారు. ఇదే పరిస్థితి గానీ, ఈరోజు కృష్ణానది catchment area లో అనుకున్న రీతిలో వర్షాలు పడనటువంటి దుర్భిక్షం ఏర్పడినటువంటి పరిస్థితులున్నాయో, అదే పరిస్థితులేగానీ, గోదావరి catchment area లో వచ్చిన పరిస్థితులను, ఒక్కసారి మనం వంద సంవత్సరాల cycling ని గనుక చూసుకున్నట్లైతే, మీకు తెలుస్తుంది. ఆలోచన చేయండి. ఇదే గోదావరి నీటి పరీవాహక ప్రాంతంలో కూడా నీటిలభ్యత లేనటువంటి కరువు కాటకాన్ని మనం ఎదుర్కొన్నటువంటి పరిస్థితులున్నాయి. తొలకరి పంటకు కూడా నీళ్ళు ఇవ్వలేని పరిస్థితులు ఎన్నో సందర్భాల్లో ఉన్నాయి. ఆనాడు, పైనున్నటువంటి ప్రాజెక్టుల నుండి నీళ్ళు తెచ్చుకొని మనం తొలకరి పంటలను సంరక్షించుకున్న పరిస్థితులున్నాయి. అదే పరిస్థితులు రాబోయేటువంటి ఈ నాలుగు సంవత్సరాల కాలంలో వచ్చినట్లైతే, ఆ రైతాంగం యొక్క పరిస్థితులేమిటో ఒక్కసారి ఆలోచన చేశారా? (అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడింది) ఈనాడు మీరు చెప్తున్నారు. గతంలో మా నాయకుడు జగన్మోహన్ రెడ్డిగారు మాట్లాడినటువంటి మాటల్ని మీరు ఉచ్చరించారు. Yes, correct. ఆ నష్టాన్ని భవిష్యత్తులో మాత్రం ఇదేరకమైనటువంటి విధానంతో, పోలవరం ప్రాజెక్టుని నిర్వీర్యం చేసే ఆలోచనతో ఈనాడు మీరు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాన్ని, పట్టిసీమ అనేటువంటి కార్యక్రమం ద్వారా, ఏదైతే ఒక్క ప్రాంతానికే పరిమితమైనటువంటి పరిస్థితిలో చేస్తూ, ఇక్కడి నీటిని తరలించుకుపోయేటువంటి ఆలోచన చేస్తున్నారో, ఆ ఆలోచన మాత్రం దుర్మార్గమని నేను మీకు మనవి చేసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయబడింది.)

(గౌరవ ముఖ్యమంత్రిగారు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

MR. SPEAKER: Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం) : అధ్యక్షా, సాధారణంగా ఇరిగేషన్ సబ్జెక్ట్ అనేది కొంత స్టడీ చేస్తే గానీ అర్థం కాదు. అంతేకాకుండా, ఇప్పుడు వారు figures చూసి ఉంటే, వారికే అర్థమయ్యేది. రూ.200 కోట్లు పెట్టుంటే పులిచింతల అయిపోతుందన్నారు. తప్పకుండా

అధ్యక్షా, దానికి డబ్బుల కొరత లేదు. పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం కలిసి రూ.246.78 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాము. తెలంగాణ ప్రభుత్వం land acquisition పూర్తి చేస్తే..., పూర్తిగా ఒకేసారి నీళ్ళు పెట్టలేము. 40 TMC రెండు, మూడు సంవత్సరాల్లో నిలువ పెడతారు. First time 10 TMC, రెండవసారి 20 TMC, తరువాత 30 TMC... ఆవిధంగా gradual గా pickup చేస్తారు, కొత్త ప్రాజెక్టు కాబట్టి. అది చూసుకొని మాట్లాడితే correct గా తెలుస్తుంది. మీరేదో East Godavari, West Godavari గురించి మాట్లాడుతున్నారు. మీ అందరి కంటే ఎక్కువ బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వానికుంది. తెలుగుదేశం పార్టీని ఆదరించిన జిల్లాలు. West Godavari లో 15 సీట్లు గెలిపించారు. East Godavari లో రెండు, మూడు తప్ప అన్నీ గెలిపించారు. నేను పదే, పదే చాలాసార్లు చెప్పాను, ఏదైతే ప్రాధాన్యత ఇస్తే, మొదటి ప్రాధాన్యత గోదావరి జిల్లాకు ఉంటుందని, చాలా స్పష్టంగా చెప్పాను. అనంతపూర్ జిల్లాకు కూడా. దానిలో సెకండ్ thought లేదు. రెండవది, రెండవ పంటకు నీళ్ళు ఇచ్చింది ఎవరు? ఎన్టీ రామారావుగారు ఉండగా ఒకే పంటకు నీళ్ళిస్తే కాదూ, రెండవ పంటకు కూడా నీళ్ళివ్వవచ్చని, మొట్టమొదటిసారిగా గోదావరి జిల్లాల్లో రెండవ పంటకు కూడా నీళ్ళిచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వంది. వీళ్ళు ఇవన్నీ మాట్లాడుతున్నారు. చాలా మందికి అర్థం చేసుకుంటే ఒక అవగాహన వస్తుంది. 'సీలేరు' ప్రాజెక్టు... 7 మండలాలు కూడా మనకి వచ్చిన తరువాత, సమ్మర్‌లో కూడా నీళ్ళిచ్చే అవకాశం వచ్చింది. అందుకనే రేపు రాబోయే రోజుల్లో పోలవరం వచ్చే దాకా కూడా, గోదావరి దగ్గర సీలేరు నీళ్ళిచ్చి, రెండు పంటలు తప్పకుండా కాపాడే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. రెండవ ఆలోచన లేదు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే, మూడవ పంటకూడా వేసుకోమని చెప్పాం. అవసరమైతే గోదావరి జిల్లాలో మూడవ పంట కూడా వేసుకోగలిగితే, వేసుకోమని కూడా చెప్తున్నాం.

27/1-50 PM

నేను ఒకటే అడుగుతున్నాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'పట్టిసీమ' ప్రాజెక్ట్‌కు అనుకూలమా, వ్యతిరేకమా? ఆ మాట చెప్పిన తరువాత మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మాట్లాడండి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మీ నాయకుడు కూడా ఇలాగే చేసేవాడు. కృష్ణా జిల్లాకు వెళ్ళి కృష్ణా డెల్టా గురించి మాట్లాడేవాడు. మహబూబ్ నగర్ జిల్లాకు వెళ్ళి జూరాల ప్రాజెక్ట్ గురించి మాట్లాడేవాడు. కర్నూలు జిల్లాకు వెళ్ళి శ్రీశైలం ప్రాజెక్ట్ గురించి మాట్లాడేవాడు. అందరిని ఎక్కడికక్కడ రెచ్చగొట్టి లబ్ధి పొందాలని ప్రయత్నం చేశారు.

(అంతరాయం కొనసాగింపు)

'పట్టిసీమ' అవసరమా, కాదా అని నేను straight గా మిమ్మల్ని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దానిపై మీ స్టాండ్ ఏమిటి? అది చెప్పిన తరువాత మీరు మాట్లాడండి. నేను ఒప్పుకుంటాను, ఆ తరువాత ప్రజలు నిర్ణయిస్తారు. 'పట్టిసీమ'పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటి?

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

శ్రీ జ్యోతుల నెహ్రూ : అధ్యక్షా, నా విధానాన్ని నేను చెబుతాను. నేను చెప్పిన మాటల ద్వారా నా విధానాన్ని మీరు (అధికారపక్షం సభ్యులనుద్దేశించి) అర్థం చేసుకోండి గానీ, శాసించడానికి మాత్రం హక్కు లేదు.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

నా ఒపీనియన్ నేను చెబుతాను.

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

గోదావరి జలాల్ని కృష్ణా నదికి అనుసంధానం చేయడంలో మాత్రం ఎటువంటి అభ్యంతరం లేదు. ఆ అనుసంధానం చేసే విధానంలో మీ (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) వ్యక్తిగత లబ్ది కోసం వ్యవహరించే విధంగా తాత్కాలిక ప్రాజెక్ట్ నిర్మాణం చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం మాత్రం అన్యాయం.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

నేను ఒక రైతుగా నీటి యొక్క ఈతి బాధలు తెలిసినటువంటి వ్యక్తిగా, నిత్య పారిశ్రామికుడిగా...

(అధికారపక్షం నుంచి సభకు తీవ్ర అంతరాయం)

ఎక్కడ నీటి వనరులు ఉంటే వాటిని ఉపయోగించుకొని వ్యవసాయం చేయాలని, రైతు sustainability కి రావాలనే ఆలోచనతో నేనుంటాను.

(అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, సభను ఆర్డర్‌లో పెట్టాలి. వారి (అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి) ఆలోచనలు బలవంతంగా మాపై రుద్ది, మమ్మల్ని confuse చేయడం పద్ధతి కాదు.

(ఈ సందర్భంలో కొందరు అధికారపక్ష సభ్యులు తమ తమ సీట్ల నుంచి లేచి "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'పట్టిసీమ' ప్రాజెక్ట్‌కు అనుకూలమా, వ్యతిరేకమా?" అని పదే పదే ప్రతిపక్ష సభ్యులను అడగసాగారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా మైక్ లేకుండా మాట్లాడుతూ 'ముందు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయండి' అని అన్నారు)

(ఈ సందర్భంలో భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతి గారిని కోరసాగారు)

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్త్) : అధ్యక్షా, పట్టిసీమ ప్రాజెక్ట్‌పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటని గౌరవముఖ్యమంత్రి గారు క్లియర్‌గా అడిగారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'పట్టిసీమ' ప్రాజెక్ట్‌కు అనుకూలమా, వ్యతిరేకమా? చెప్పమనండి అధ్యక్షా.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

శ్రీ జ్యోతుల నెహ్రూ : అధ్యక్షా, ఇది ఎలా ఉందంటే 'ఈ సభలో మీరు ఏమి మాట్లాడినా కుదరదు, మేము చెప్పిందే మీరు మాట్లాడండి' అని అధికార పార్టీ వారు అంటున్నారు. దానికి తోక పార్టీ (బీజేపీ పార్టీని ఉద్దేశించి) కూడా దానికి 'సై' అంటోంది.

(సభకు అంతరాయం కొనసాగింపు)

ఏదైతే పులిచింతల ప్రాజెక్ట్ ఉందో. . .

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో సభా నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతి గారిని కోరసాగారు)

MR. SPEAKER: Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ः అధ్యక్షా, మేము, బీజేపీ పార్టీ పట్టిసీమ ప్రాజెక్ట్‌ను సమర్థిస్తున్నాం. ఆ ప్రాజెక్ట్ అవసరమంటున్నాం. 'పట్టిసీమ'పై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటో చెప్పమనండి. దానిపై మీకు స్టాండ్ ఉందా, ఒక పద్ధతి ఉందా, పట్టిసీమ ప్రాజెక్ట్ కావాలా, వద్దా, దానికి అనుకూలమా, వ్యతిరేకమా చెప్పండి. తరువాత అన్ని విషయాలు మాట్లాడుదాం.

(ఈ సందర్భంలో సభా నాయకుడు నవ్వుతూ కనిపించారు.)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ మరియు శ్రీకాంత్ రెడ్డి గారు ఇరువురూ వారి వారి సీట్లలో మాట్లాడుకుంటూ కనిపించారు)

ఇంకా మీరు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) పార్టీలో మాట్లాడుకున్నట్టు లేరు. Legislature Party meeting పెట్టుకొని మాట్లాడుకొని రండి. (ఈ సందర్భంలో సభా నాయకుడు నవ్వుతూ మాట్లాడారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

(ఈ సందర్భంలో సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పల్లె రఘునాథ రెడ్డి తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతిని కోరసాగారు)

శ్రీ జ్యోతుల నెహ్రూ ः అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు హేళన చేయడమన్నది విధానం కాదు. మాకు ఒక పార్టీ ఉంది.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

(ఈ సందర్భంలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ గారు కోపంగా 'హే.. కూర్చోండి, ఏం, ఏం అది' అని అధికారపక్ష సభ్యులనుద్దేశించి అన్నారు)

(ఈ సందర్భంలో అధికార, విపక్షాల నడుమ తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్, కూర్చోండి.

(సభకు తీవ్ర అంతరాయం)

ప్లీజ్, దయచేసి కూర్చోండి. నెహ్రూ గారు మీరు మాట్లాడాల్సింది అయిపోయిందా?

(ఈ సందర్భంలో అధికారపక్షానికి చెందిన కొందరు సభ్యులు "వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 'పట్టిసీమ' ప్రాజెక్ట్‌కు అనుకూలమా, వ్యతిరేకమా? 'పట్టిసీమ'పై స్టాండ్ ఏమిటి?" అని పదే పదే ప్రతిపక్ష సభ్యులను అడగసాగారు)

Please be seated.

శ్రీ జ్యోతుల నెహ్రూ ః అధ్యక్షా, ప్రధానంగా ఈ సభ గుర్తించాల్సింది, గోదావరి జలాల్ని కృష్ణా నదికి అనుసంధానం చేయాలని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు పోలవరం ప్రాజెక్ట్‌ను ప్రారంభించినపుడు.....

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

నదుల అనుసంధానాలకి శ్రీకారం చుట్టిన ఏకైక ముఖ్యమంత్రి ఈ రాష్ట్రంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు మాత్రమే.

(మైక్ కట్ చేయబడింది)

(ఈ సందర్భంలో సభా నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతి గారిని కోరసాగారు)

MR. SPEAKER: Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, నెహ్రూ గారిని నేను అడిగింది straight question, అడ్డదార్లు వద్దు. 'పట్టిసీమ' ప్రాజెక్ట్‌కు అనుకూలమా, వ్యతిరేకమా? Yes or No చెప్పండి తరువాత మాట్లాడండి.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

లేకపోతే మా పార్టీలో (వైఎస్సార్ పార్టీని ఉద్దేశించి) జిల్లాకు ఒక స్టాండ్ ఉంది. నేను తూర్పు గోదావరి జిల్లాలో ఉన్నాను నేను 'పట్టిసీమ' ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తాను, కడప జిల్లాలో ఉన్నాను కనుక 'పట్టిసీమ' ప్రాజెక్ట్ కావాలి, కృష్ణా జిల్లాలో ఉన్నాను కనుక ఎటూ చెప్పలేకపోతున్నాను, దానిపై ఏదో ఒక స్టాండ్ చెప్పండి.

(ఈ సందర్భంలో ముఖ్యమంత్రి నవ్వుతూ మాట్లాడారు)

ఏ స్టాండ్ లేకుండా పార్టీ ఏమిటి?

(ఈ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఆ పార్టీ దివాలాకోరుతనం ఇప్పుడు అర్థమవుతుంది.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా మైక్ లేకుండా మాట్లాడుతూ 'ముఖ్యమంత్రి గారు ఏం మాట్లాడుతున్నారు, ఏం మాట్లాడుతున్నారు' అని పదే పదే అన్నారు)

You have to stand on that point, you have to clarify, I am asking you ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు సభలో జరుగుతున్న పరిణామాలను చూసి ఆలోచిస్తున్నారు. మీకు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) నీళ్లు కావాలా, వద్దా, మదనపల్లిలో త్రాగడానికి నీరు లేవని ఆయన (మదనపల్లి ఎమ్మెల్యేను ఉద్దేశించి) అంటారు, పుంగనూరుకు నీరు కావాలని ఆయన (పుంగనూరు ఎమ్మెల్యేను ఉద్దేశించి) అడుగుతారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా మైక్ లేకుండా మాట్లాడుతూ 'ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాల పాలనలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదు' అని అన్నారు)

రాయచోటి ఎమ్మెల్యే హంద్రీ–నీవా ప్రాజెక్ట్ పూర్తి చేయాలని కోరుతాడు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

మీకు (ప్రతిపక్ష సభ్యులను ఉద్దేశించి) ఒక స్టాండ్ అనేదే లేదు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా మైక్ లేకుండా మరలా మాట్లాడుతూ 'చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాల పాలనలో రాయలసీమలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదు' అని అన్నారు)

అయిదు సంవత్సరాలు, పది సంవత్సరాలు తర్వాత అయినా పర్వాలేదు అంటున్నారు. నేను అడిగింది పట్టిసీమ ప్రాజెక్టుకు మీరు అనుకూలమా? వ్యతిరేకమా? చెప్పండి. ప్రజలు అర్థం చేసుకుంటారు.

(ఈ సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య మరలా తీవ్ర వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి)

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా తనసీట్లో నుంచి మైక్ లేకుండా మరలా మాట్లాడుతూ 'చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా 9 సంవత్సరాల తన పాలనలో ఒక్క ప్రాజెక్ట్ కూడా పూర్తి చేయలేదు' అని అన్నారు)

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, ఇక్కడ గౌరవ ముఖ్యమంత్రిగారు పార్టీ పరంగా ఒక పనికిరాని పార్టీ అనో, ఇది వ్యక్తులని కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థనే అవమానం చేసే విధానంలో మాట్లాడడం మాత్రం విధానం కాదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి సభకు అంతరాయం)

కూర్చోండి (అధికారపక్షం సభ్యుల నుంచి ఉద్దేశించి) కూర్చోండయ్యా.

(అంతరాయం కొనసాగింపు)

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి 'పట్టిసీమ' ప్రాజెక్టుపై మీ స్టాండ్ చెప్పండి అని పదే పదే అడగసాగారు)

(ఈ సందర్భంలో కార్మిక ఉపాధి శాఖ మంత్రి శ్రీ అచ్చెన్నాయుడు గారు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని సభాపతి గారిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి, కూర్చోండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, నేను ఒక్కటే సూటిగా ప్రశ్నిస్తున్నా? ఏదైతే మేము చెప్పింది, నదీ జలాల్ని కృష్ణానదిలో అనుసంధానం చేయడం ద్వారా రాయలసీమకు నీరు వస్తాయని, ఆరోజు అన్ని ప్రాంతాలను సమతుల్యంతో, నీరు అవసరమున్న అన్ని ప్రాంతాలకు నీరు ఇవ్వాలనే ఆలోచనతో దివంగత ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర్ రెడ్డి గారు 'జలయజ్ఞం' ద్వారా ప్రాజెక్టులను ప్రారంభించిన పరిస్థితులను మరచిపోకూడదు.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఈరోజు ఆ ప్రాజెక్టులతో, ఆయన ఇచ్చిన నిధులతో ఈనాడు లక్షలాది ఎకరాలకు నీరు వస్తున్న పరిస్థితి ఉంది.

(అధికారపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ గోదావరి జలాలకు నీరు తక్కువ వస్తే, సీలేరు నుంచి నీరు ఇస్తామంటున్నారు. అయ్యా నేను ఒకటే అడుగుతున్నాను. సీలేరు ప్రాజెక్ట్ ఎందుకోసం నిర్మాణం చేసారు. Electricity peak hour management కోసం ఏర్పాటు చేయడం జరిగింది.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు 'పట్టిసీమ' ప్రాజెక్టుపై మీ స్టాండ్ చెప్పండి అని పదే పదే సభలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ గారిని అడగసాగారు)

ఆ సీలేరు ప్రాజెక్ట్ నుంచి అవసరం మేరకు మనం చాలా సందర్భాలలో గోదావరి డెల్టాను పరిరక్షించడానికి నీరు తీసుకొస్తున్న విషయం వాస్తవం.

(ఈ సందర్భంలో అధికారపక్షానికి చెందిన కొంతమంది సభ్యులు తమ సీట్లలో నుంచి లేచి 'పట్టిసీమ' కావాలా, వద్దా; కావాలా, వద్దా అని పదే పదే సభలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ గారిని అడగసాగారు)

నీరు తెచ్చుకోడానికి అవకాశముంటుంది. అయితే మీ dispute దేనికి? ఈ రోజు పోలవరం ప్రారంభించడానికి గాని, పనులు చేయడానికి గాని కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇచ్చిన తరువాత, కేంద్ర ప్రభుత్వంతో మీరు (అధికారపక్ష సభ్యులనుద్దేశించి) సమన్వయం ఏర్పాటు చేసుకొని, ఆ ప్రాజెక్టుకు హెచ్చు మొత్తంలో నిధులు తెచ్చి ఆ ప్రాజెక్టును మూడు లేదా నాలుగు సంవత్సరాలలో పూర్తి చేసి, పూర్తి చేసిన ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు, కృష్ణా డెల్టాను sustainability చేయవచ్చు.

(ఈ సందర్భంలో అధికారపక్షానికి చెందిన కొంతమంది సభ్యులు 'పట్టిసీమ' కావాలా, వద్దా; కావాలా, వద్దా అని పదే పదే సభలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ గారిని మరలా అడగసాగారు)

28/2-00 PM

జ్యోతుల నెహ్రూ(కం)ః అటువంటి పరిస్థితి చెయ్యకుండా కేవలం మీ లబ్ధి కోసం ఇక్కడ...

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Please be seated.

జ్యోతుల నెహ్రూః ఇవ్వాళ ఎన్నో అనుమానాలున్నాయి. మీరు పులిచింతల గురించి చెబుతున్నారు. ఇక్కడ పులిచింతలనే చూసుకుంటే 2014-15 సంవత్సరంలో పులిచింతలకి ఇక్కడ రూ.273.56కోట్లు ఈ బడ్జెట్లో కేటాయించిన మాట వాస్తవమే. కానీ ఖర్చు పెట్టిన నిధులు రూ.20.11కోట్లు. అదే 2015-16 సంవత్సరంలో చూసుకుంటే... మీరు కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చుపెడుతున్నారా? అన్న దానిపై మనం ఆలోచన చేసుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షా...

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Please be seated.

జ్యోతుల నెహ్రూః అసలు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత పోలవరం ప్రాజెక్టు మీద, రాయలసీమ మీద మీకు అమితమైన ప్రేమ ఉందని మీరు చెబుతున్నారు. రాయలసీమ ప్రాంతానికి మీరు ఇచ్చిన నిధులెన్ని? తెలుగుదేశంలో...

(అధికార పక్ష సభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Please.

జ్యోతుల నెహ్రూః ఒక్కసారి మీరు ఆలోచన చేసుకోండి. రూ.4,500కోట్లు ఇచ్చినట్లైతే రాయలసీమ ప్రాజెక్టుల్లో గాలేరు-నగరి కానీ, అదేరకంగా హంద్రీ-నీవా కానీ..

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి.

జ్యోతుల నెహ్రూ: అవన్నీ కూడా పూర్తవ్వడానికి అవకాశం ఉండేటటువంటి పరిస్థితులు ఉంటాయి. ఆ స్థాయిలో మీరు ఎక్కడైనా బడ్జెట్లో నిధులు పెట్టినటువంటి పరిస్థితులున్నాయా?

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం)

MR.SPEAKER: Please co-operate. Please be seated.

జ్యోతుల నెహ్రూ: ఇక పోలవరం మీద మీరు ఖర్చు పెట్టినటువంటి ఖర్చులెన్నో చూసుకున్నట్లైతే మీకు అర్థం అవుతుంది. మీ మనస్సాక్షికి, మీకే తెలుస్తుంది. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టినటువంటి పరిస్థితులు ఉన్నాయి. గొప్పగా మీరు రూ.1032 కోట్లు పోలవరానికి కేటాయించినా, కేవలం అక్కడ పనులు జరిగినటువంటి పరిస్థితి కానీ, ఖర్చు పెట్టిన పని కానీ చూసుకున్నట్లైతే కేవలం రూ.200 కోట్లు మాత్రమే.

(అంతరాయం)

ఇదా మీ చిత్తశుద్ధి. గోదావరి జలాలని, కృష్ణా నదిలో అనుసంధానంచేసేటటువంటి చిత్తశుద్ధి ఇదా? రెండు బడ్జెట్లు అయిపోయాయి. రెండు బడ్జెట్లో కూడా నిధులు కేటాయించ లేకపోయారు, ఖర్చుపెట్ట లేకపోయారు. ఈ పరిస్థితులలో...

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం)

మిస్టర్ స్పీకర్: మీకు అవకాశం వస్తుంది. కూర్చోండి.

జ్యోతుల నెహ్రూ: ఎక్కడ మీకు చిత్తశుద్ధి ఉందిని నేను ప్రశ్నిస్తున్నా. అధ్యక్షా, పట్టిసీమ గురించి మాట్లాడుతున్నారు. పట్టిసీమ అనే కార్యక్రమం కేవలం మీరు ధనార్జన కోసం చేసుకునేటటువంటి కార్యక్రమమే తప్పించి.

(తీవ్ర అంతరాయం)

ఎక్కడా కూడా ఈ ప్రాజెక్టు వల్ల మాత్రం ఉపయోగం లేదు లేదు. ఇవ్వాళ సూటిగా ఈ ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నా ...

MR.SPEAKER: Yes, Leader of the House.

(ప్రతిపక్షసభ్యులచే అభ్యంతరం)

నెహ్రూగారూ సబ్జెక్ట్‌కి confine కండి. Provoke చేస్తే ఇట్లాగే ఉంటుంది. ప్లీజ్.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, బాధ్యత కలిగి మాట్లాడవలసిన అవసరం ఉంది. సభలో ఏదంటే అదే మాట్లాడతాం. చెల్లుబాటు అవుతుందని అనుకోవడం కరెక్టు కాదు. ఈరోజు పులిచింతల ప్రాజెక్టుకి మొత్తం కలిసి 2014-15, 2015-16 రెండు సంవత్సరాలలో రూ.246 కోట్ల 79 లక్షలు ఖర్చు పెట్టాం. నేను ఆ విషయమే చెప్పాను. ఆ విషయమే చెప్పినా మళ్లీ దానిగురించే మాట్లాడుతున్నారు. ఇంకొక పక్క రాయలసీమలో డబ్బులు ఖర్చు పెట్టలేదని వాస్తవం తెలియకపోయినా మాట్లాడుతున్నారు. ఒక్క హంద్రీ-నీవాకి 665 కోట్ల 66 లక్షల రూపాయలు ఖర్చు పెట్టాం. That is our commitment.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచి హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.)

రెండవది గాలేరు-నగరికి రూ.276.70 కోట్లు ఖర్చు పెట్టాం. పోలవరం చూస్తే పెద్ద ఎత్తున ఈరోజు రాష్ట్రంలో ఎప్పుడూ ఖర్చుపెట్టని విధంగా పోలవరానికి... అధ్యక్షా, ఈరోజు మొత్తం పోలవరం ప్రాజెక్టులో 1822 కోట్ల 46 లక్షల రూపాయలు ఈ సంవత్సరంలో ఖర్చు పెట్టాం. దీని తరువాత పట్టిసీమకు రూ.705.00కోట్లు ఖర్చు పెట్టాం. మొత్తం ప్రాజెక్టులకి చూస్తే ఇరిగేషన్‌కి రెండు సంవత్సరాలలో 8567 కోట్ల 19 లక్షల రూపాయలు ఖర్చు పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచి హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు.)

మీ మాదిరిగా ఆరోజు టెండర్ల కోసం, డబ్బుల కోసం పిలవలేదు. మీరు పిలిచింది అంతా ధనయజ్ఞం చేశారు తప్ప, జలయజ్ఞం చెయ్యలేదు మీరు. పది సంవత్సరాలలో ఒక్క ఎకరానికీ నీళ్లు ఇవ్వలేదు మీరు. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. ఒకటిన్నర సంవత్సరంలో గర్వంగా చెప్పగలుగుతున్నాం. ఈరోజు నీళ్లు ఇచ్చే బాధ్యత తీసుకున్నాం. కృష్ణా, గోదావరి అనుసంధానం చేసిన చరిత్ర ఒక్క తెలుగుదేశం ప్రభుత్వానిది తప్ప ఇంకొకటి కాదు. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి మీరు.

(షేమ్, షేమ్ అని ప్రతిపక్షసభ్యులచే నినాదాలు)

నేను ఇప్పుడు కూడా ఒకటే అడుగుతున్నా. మీరు అవినీతి అని పట్టిసీమను విమర్శిస్తున్నారు. ఆ రోజు శక్తి ఉంటే మిమ్మల్నీ రమ్మన్నాను టెండర్లలో పాల్గొనడానికి. కాని మీరు రాలేదు. నేను ఇప్పుడు మళ్లీ సవాలు విసురుతున్నా మీకు. మీ పార్టీ పరిస్థితే ఇది. ప్రతీది అడ్డం పెట్టడం. ఏదో ఒక ఆరోపణ పెట్టడం. మీరు పట్టిసీమకు అనుకూలమా? వ్యతిరేకమా? చెప్పండి. మీరు అవినీతి గురించి మాట్లాడకండి. దానికే నేను సవాలు విసురుతున్నా. అది మీ చరిత్ర. మా చరిత్ర కాదు. తప్పకుండా అవినీతి ఎక్కడ ఉన్నా సరే యాక్షన్ తీసుకుంటాం. ఏదో గుడ్డ కాల్చేసి విసిరెయ్యడం కాదు. ఈరోజు అవినీతి గురించి మాట్లాడే అర్హత మీ పార్టీకి ఉందా?

(ప్రతిపక్షసభ్యులచే అంతరాయం)

ఆలోచించుకోండి. ఇరవై నాలుగు గంటలు మా గురించి మాట్లాడతారా మీరు? తోటపల్లిలో నేనే ఆరోజు ఫౌండేషన్ వేశాను. మళ్లీ 10వ తారీఖున తోటపల్లి inauguration మేము చేస్తున్నాం. మీరు అవి అన్నీ వదిలిపెట్టి ఇలా మాడ్లాడుతున్నారు. మీరు ఏదైనా నిర్దిష్ట సమాచారముంటే మాట్లాడాలి తప్ప తెలిసీ తెలియని సమాచారంతో ఇరిగేషన్ పైన మాట్లాడే అర్హత మీకు లేదు. పులివెందులకు 2 టి.ఎం.సీల నీటిని మేము ఇచ్చి, చెట్లు కాపాడాం. మీరు గుర్తుపెట్టుకోవాలి. 2 టి.ఎం.సీల నీటిని ఇస్తే పులివెందులలో చీని చెట్లను కాపాడుకొని రైతులు ఆనందంగా ఉన్నారు. రైతుల బాధలు మాకు తెలుసు. ఇప్పుడు మాట్లాడారు మీరు. మీ పార్టీ వాళ్లు ఇప్పుడు నీళ్లు అవసరం లేదు. నాలుగు సంవత్సరాల తరువాత తెమ్మని అంటున్నారు. నాలుగు సంవత్సరాలు రాయలసీమలో ఎక్కడా నీళ్లు లేకపోతే త్రాగేందుకు మదనపల్లికి అయితే ఏడు రోజులకు పదిసార్లు నీళ్లు ఇచ్చాం. కనీసం నేను ఎంత డబ్బైనా ఫర్వాలేదు అని చెప్పాను. నీళ్లు ఇవ్వలేకపోతే ఈ సంవత్సరం పుంగనూరు వరకూ హంద్రీ-నీవా నీళ్లు తీసుకువెళ్లాలని ఒక సవాలుగా తీసుకుని ఆ పనులన్నీ పూర్తి చేస్తున్నాం. ప్రాజెక్టుల దగ్గర పడుకున్నాం. ఇంజనీర్లందరికీ చెప్పాం. పది సంవత్సరాలలో మీరు చేసిన అవినీతి మొత్తం ప్రక్షాళన చేసి తిరిగి ప్రాజెక్టులు పరిగెత్తించే పరిస్థితికి తీసుకువచ్చామంటే, దీనిని appreciate చెయ్యకుండా మీరు మళ్లీ మాట్లాడుతున్నారు. నేను ఒకటే మిమ్మల్ని అడుగుతున్నా. మీ పార్టీ తరపున మీరు ఒకటే చెప్పాలి. ఇప్పటికీ కూడా చెప్పలేకపోతే, ఈరోజు adjourn చెయ్యండీ, రాత్రంతా ఆలోచించుకోండీ, రేపు కూడా రండీ నాకు ఏ బాధ లేదు మీరు పట్టిసీమకి అనుకూలమా, వ్యతిరేకమా? పట్టిసీమ విషయం చెప్పకుండా ఈ సభలో మీరు మాట్లాడేందుకు అర్హత లేదు. లేదు మేము పారిపోతామంటే మీ ఇష్టం. మేము ఏమీ మాట్లాడం.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, సబ్జెక్ట్‌కి confine అవ్వమంటారు. అటునుంచి provoke చేస్తారు. మళ్లీ దానికి నేను సమాధానం చెప్పవలసి వస్తుంది.

MR.SPEAKER: Please address the Chair.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

జ్యోతుల నెహ్రూ: ఛైర్‌తోటే నేను మాట్లాడుతున్నాను అధ్యక్షా, కానీ అటునుంచి మాట్లాడుతున్న మాటలను కూడా ఒక్కసారి పరిశీలన చెయ్యండి. మా అర్హతను నిర్ణయించడానికి వారు ఎవరు అధ్యక్షా?

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

మాకు ఉండే స్టాండ్ మాకు ఉంటుంది. నీతి, నిజాయితీలతో ఎవరు బతికారో, ఏరకంగా బతికారో అన్నది అందరికీ తెలుసునన్నటువంటి పరిస్థితులే అధ్యక్షా. దీంట్లో దానికి పోదల్చుకోలేదు నేను. అయితే అతి కీలకమైనటువంటి ఈ సమయంలో సభను ఆర్డర్‌లో పెట్టండి అధ్యక్షా,

(అంతరాయం)

MR.SPEAKER:Yes please.

జ్యోతుల నెహ్రూ: అతి కీలకమైనటువంటి అంశం ఏదైతే నీటివనరుల సమీకరణ ఉందో..

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

MR.SPEAKER: Please be seated.

జ్యోతుల నెహ్రూ: ఏం మాట్లడను అధ్యక్షా, వాళ్ల ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుంటే?

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్: మీరు మాట్లాడండి.

(అంతరాయం)

That does not go to the record.

జ్యోతుల నెహ్రూ: నా మాట పోవాలి కదా సార్.

మిస్టర్ స్పీకర్: మీ మాట వెళుతుంది. కానివ్వండి.

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరాలు)

జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారూ,

(అంతరాయం)

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారూ మీ స్టాండ్ ఏమిటి అని చెబుతున్నటువంటి పరిస్థితులు ఉన్నాయి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, నేను ఒకటే మాట్లాడదలుచుకున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: Please be seated. Please listen to them.

(తీవ్ర అంతరాయం)

శ్రీ జ్యోతుల నెహ్రూ: ఏరకంగానైనా కానివ్వండి నిధులు దుర్వినియోగం కానటువంటి పరిస్థితులలో గోదావరి జలాల్ని , కృష్ణా నదిలో అనుసంధానం చెయ్యాలి అన్నదే మా పార్టీ యొక్క స్టాండ్. అది పట్టిసీమా, పోలవరమా అన్నది కాదు.

29/2-10 PM

అధ్యక్షా, మొన్నటి రోజున గౌరవ ముఖ్యమంత్రి గారు పట్టిసీమ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం జరిగింది. అయితే ఇవ్వాళ మంత్రిగారు మరొకటి మాట్లాడుతున్నారు. (అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్ఃనో ప్లీజ్.., ప్లీజ్ లిజన్.., బీ సీటెడ్ ప్లీజ్...

శ్రీ జ్యోతుల నెహ్రూ: అధ్యక్షా, మంత్రి గారు ఇవ్వాళ మేం పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేయబోతున్నామని చెబుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుఃనెహ్రూ గారూ, ఒకటి వినండి. మీకొక ఇన్ఫర్మేషన్ ఏమంటే మీరు డేటా చూసుకొని మాట్లాడివుంటే చాలా బాగుండేది. అందుకనే మీకొక ఇన్ఫర్మేషన్ ఇస్తున్నాను. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాల్లో పులిచింతల మీద ఖర్చు పెట్టింది రూ. 258 కోట్లు. 2014-15లో 15 నెలల్లో తెలుగుదేశం పార్టీ ఖర్చు పెట్టింది రూ.246 కోట్లు. పది సంవత్సరాల్లో మీరు ఖర్చు పెట్టింది రూ.258 కోట్లయితే 15 నెలల్లోనే మేం ఖర్చు పెట్టింది 246 కోట్లు. దీనికి ఎన్టీఆర్ ఉండగా ఫౌండేషన్ వేయటం జరిగింది. నేనే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చాను. ఇది ఫస్ట్ ఈపీసీ ప్రాజెక్టు. ఆ రోజున మీ పది సంవత్సరాల కాలంలో మీరు చేయలేకపోయారు. మేం 15 నెలల్లో నీళ్లు పూర్తిగా నిలబెట్టడానికి... అంటే కొత్త ప్రాజెక్టు కాబట్టి, స్టాండర్డైజేషన్ చూసుకోవాలి కాబట్టి, ఏ నీళ్లొచ్చినా సరే నిలబెట్టడానికి మేం ఈ రోజున ముందుకుపోయాం. తెలంగాణా ప్రభుత్వం కంప్లెయింట్ చేస్తే మొత్తం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కూడా ఇచ్చేశాం. 40 టిఎమ్‌సీల నీరు పెట్టుకోవడానికి కూడా అబ్జెక్షన్ వుండదు. అదే మేం ఫాలోఅప్ చేస్తున్నాం. కాబట్టి మీరు గుర్తు పెట్టుకోవలసింది సబ్జెక్ట్ కనుక స్టడీ చేసుకుంటే మీకు కూడా ఒక అవగాహన వస్తుంది. ఏదో చెప్పేయడం కాదు. దయచేసి మీరు ఫిగర్స్ అన్నీ స్టడీ చేసుకుని వస్తే బెటర్ ఇన్ఫర్మేషన్ ఉంటుంది. పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం మీద మీ స్టాండ్ ఏమని మా వాళ్లు మళ్లీ అడుగుతున్నారు. కాబట్టి దానిపై మీ స్టాండ్ ఏమిటో క్లియర్‌గా చెప్పండి. మళ్లీ అడగం, మీ స్టాండ్ ఏమిటో చెప్పండి.

(వైఎస్సార్సీపీ సభ్యులనుంచి అభ్యంతరాలు)

శ్రీ జ్యోతుల నెహ్రూఃనేను ఒకటే చెబుతున్నాను. మంత్రిగారేమో పట్టిసీమ ప్రాజెక్టు దశలవారీగా పూర్తవుతుందని చెబుతున్నారు. సెప్టెంబర్‌లో ఒక పంపు ఇస్తాం, నవంబర్‌లో ఒక పంపు ఇస్తామని చెబుతూపోతున్న పరిస్థితుల్లో, ఇక్కడ మాకు అర్థం కాని విషయమేమంటే గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని జాతికి అంకితం చేశారు. అయితే ఏ ప్రాజెక్టునైనా పూర్తయిన తరువాతనో లేదా కనీసం 20 శాతమో, 30 శాతమో లేదా 50 శాతమో నీళ్లు ఇవ్వడానికి అవకాశం కలిగిన తరువాత జాతికి అంకితం చేయడం కానీ,

ప్రారంభోత్సవం కానీ చేస్తారు. అయితే పట్టిసీమ విషయానికి కొస్తే ఈనాటి వరకు కూడా హెడ్ వర్క్సుకూడా పూర్తిచేయని పరిస్థితి ఉంది. దీన్నేమంటారు అధ్యక్షా? పూర్తయిందంటారా లేక అసంపూర్తిగా ఉందంటారా? మీ చిత్తశుద్ధి ఏంటన్నది దీనిని బట్టే అర్థమవుతుంది. మీకు నిజంగా రాయలసీమ ప్రాంతానికి నీళ్లివ్వాలనే తాపత్రయముంటే, ఒక పక్క మీరు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకుంటూ ఇంకోపక్క టెంపరరీ మెజర్ కింద చేపట్టిన ఈ ప్రాజెక్టుకు ఇంత ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. టెంపరరీ మెజర్ కింద చేపట్టిన అలాంటి ప్రాజెక్టును తక్కువ ఖర్చుతో కూడా చేయవచ్చు. హెడ్‌వర్క్స్ కూడా కంప్లీట్ కాని ప్రాజెక్టును మీరు ఏవిధంగా జాతికి అంకితం చేశారో దీనికి సమాధానం చెప్పాలని నేను కోరుతున్నాను. మీరు రాయలసీమ ప్రాంత ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారా లేక రాష్ట్ర ప్రజలను మోసం చేయాలనుకుంటున్నారా?

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావుః అధ్యక్షా, మార్చినెల 29వ తేది, 2015వ తేదీన పట్టిసీమ ప్రాజెక్టు పనులు ప్రారంభమయ్యాయి. సంవత్సరకాలం సమయం ఇచ్చినప్పటికీ స్వాతంత్ర్యదినోత్సవ స్ఫూర్తితో ఆగస్టు 15వ తేదీనాటికి మొదటి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయమని గౌరవ ముఖ్యమంత్రిగారు మా డిపార్టుమెంటును పరిగెత్తించడం వల్ల ఆ పనులను వేగంగా పూర్తిచేయిస్తూ, సెప్టెంబర్ పది నుండి పదిహేనవ తేదీ లోపల పట్టిసీమ మొట్టమొదటి పంపు ద్వారా గోదావరి తల్లి నీళ్లు పోలవరం రైట్‌కెనాల్‌కు వస్తాయి. మొదటి దశ ఎనిమిది పంపులను వేగంగా పూర్తి చేయమని ఆదేశాలివ్వడం జరిగింది. త్వరలో పనులు పూర్తి చేస్తాం, తప్పకుండా నీళ్లు తీసుకొస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ జ్యోతుల నెహ్రూః అధ్యక్షా, చాలా చిత్రంగా ఉంది. ఆగస్టు 15 నాటికి కచ్చితంగా కృష్ణానదిలోకి నీళ్లు వదులుతామని ఈ ప్రాజక్టును ప్రారంభించేటప్పుడు చాలా ఆర్భాటంగా చెప్పిన పరిస్థితులున్నాయి. అలా చెప్పిన పరిస్థితుల్లో దానిని నెరవేర్చే క్రమంలో వెస్ట్ గోదావరి జిల్లాలోని తాటిపూడి ఎత్తిపోతల పథకం కింద ప్రయోజనం పొందే రైతాంగం నోట్లో మట్టి కొట్టి ఆ నీళ్లు కృష్ణానదిలో పారించే ప్రయత్నం చేశారు. కాని ఆ నీళ్లు ఒక కిలోమీటర్ దూరం కూడా దాటి బైటికి వెళ్లని పరిస్థితి ఉంది. ఏదైతే 30, 40 కిలోమీటర్ల రైట్ కెనాల్ ఇంకా బ్యాలన్స్ ఉందో, దాని సామర్థ్యాన్ని తగ్గించి త్రవ్వే పరిస్థితులెందుకొచ్చాయని నేను అడుగుతున్నాను. ఈ విధంగా కుడికాలువ సామర్థ్యాన్ని తగ్గించి 80 టిఎమ్‌సీల నీటిని కృష్ణానదిలో ఏవిధంగా తీసుకెళతారని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఈ విషయాన్ని విజ్ఞత కలిగిన పెద్దలు ఈ సభలో చెప్పాలని కోరుతున్నాను. మీ చిత్తశుద్ధిని మేమెందుకు అనుమానిస్తున్నామన్నదానికి ఇవన్నీ నిదర్శనాలు.

నిజంగా రాయలసీమ ప్రాంతానికి నీళ్లివ్వాలన్న తపన గనుక మీకుంటే కుడి కాలువ నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో, పూర్తి సామర్థ్యంతో చేపట్టవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది

కదా? ఇవ్వాళ మీరు ల్యాండ్ అక్విజిషన్ ప్రాబ్లమ్ తీరిపోయిందని చాలా గొప్పగా చెప్పుకుంటున్న పరిస్థితి ఉంది. 1800 ఎకరాలు అక్వైర్ చేశామని చెబుతున్నారు. చేశారు, పరిష్కరించారు. చాలా సంతోషం. నీటి నిల్వ సామర్థ్యాన్ని తగ్గించిన పరిస్థితుల్లో మీరు 80 టిఎమ్‌సీల నీరు కృష్ణానదిలోకి ఏవిధంగా తీసుకెళ్తారో చెప్పాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇక అనుసంధానం మీద ఒక క్లారిటీ ఇవ్వాల్సిన అవసరముంది. గోదావరినది నుండి ఒక బకెట్ నీరు తీసి కృష్ణానదిలో పోసి మమ అనిపిస్తారేమోనన్న అనుమానం నాకుంది. ఈ విధంగా చేసి అనుసంధానం చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవాలనుకుంటున్నారా మీరు అని నేను అడుగుతున్నాను.

(వైఎస్సార్సీపీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

హెడ్ వర్క్స్ కూడా కంప్లీట్ కాని పరిస్థితుల్లో, మీకున్న యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇవ్వాళ్టికి కూడా మీరు పూర్తి చేయలేరు. ఎందుకంటే మీలో ఆ చిత్తశుద్ధి లేదు. మీలో చిత్తశుద్ధి ఉంటే ఏ పనైనా చేయవచ్చు. యాంత్రీకరణ కూడా అవసరం లేకుండా నాలుగు బోల్టులు, నట్లు, రెండు పంపులు ఉపయోగించి టెంపరరీ మెజర్ కింద చేపట్టగలిగిన దానికి 1800 ఎకరాలు ఎక్వైర్ చేశారే...? అంత పర్మనెంట్ స్ట్రక్చర్ కింద చేయాల్సిన అవసరమెందుకొచ్చిందో నాకు అర్థం కావడం లేదు. **గోదావరిలో ఒక ఫంట్ పెట్టి, ఆ ఫంట్ మీద** ఎనిమిది మోటార్లు పెట్టి నీటిని మళ్లించుకునే అధునాతన సాంకేతిక పరిజ్ఞానమున్న ఈ రోజుల్లో వాటిని ఉపయోగించుకోకుండా తాత్కాలికంగా నష్టపోతున్న కృష్ణా రైతాంగాన్ని ఆదుకోవలసిన పరిస్థితుల పేరుతో రాయలసీమ ప్రాంతానికి నీరివ్వవలసిన పరిస్థితుల పేరుతో నిధులను దుర్వినియోగం చేసే విధానంలో ఒక స్టాండర్డైజ్డ్ స్ట్రక్చర్ చేయాల్సిన అవసరమేముంది? ఇవ్వాళ 301 టిఎమ్‌సీల సామర్థ్యంతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణమవుతున్న పరిస్థితుల్లో నాలుగు సంవత్సరాల్లో పూర్తవుతుందని మీరే చెబుతున్నారే?

ఉదాహరణకు చూస్తే, ఏలేరు రిజర్వాయర్ నుండి విశాఖపట్నానికి నీటిని ఫంటుల ద్వారా తీసికెళ్తున్న పరిస్థితులున్నాయి కదా? మన దగ్గర అలాంటి సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్నప్పటికీ దానిని వినియోగించుకోకుండా నిధులు దుర్వినియోగమయ్యే ఇలాంటి పర్మనెంట్ స్ట్రక్చర్ చేపట్టాల్సిన అవసరమేముందని నేను అడుగుతున్నాను. టెంపరరీ మెజర్ కింద తక్కువ ఖర్చుతో స్ట్రక్చర్స్ చేపట్టివుంటే నిధులు దుర్వినియోగమయ్యే పరిస్థితి కాని, ఇంత ఎక్కువ సమయం పట్టే పరిస్థితి కాని వచ్చే అవకాశముండేది కాదు.

30/2-20 PM

ఇవాళ ఇంత కాలం పట్టే పరిస్థితి ఉండేది కాదు. ఈ తొలకరి సీజన్‌కు కృష్ణాలో నీరు మీరు ఇచ్చే పరిస్థితి ఉండదు. అటువంటి పరిస్థితిని వదిలి కేవలం అక్కడ స్టాండర్డ్ కార్యక్రమాన్ని

పెట్టి అక్కడ వచ్చే నిలువ సామర్థ్యం పెంచుకునే పులిచింతల్ని పక్కన పెడతారు. ఇక్కడ రాయలసీమ నీరు వెళ్లే పరిస్థితులు, పాతిరెడ్డిపాడు head regulator నుంచి బనకచర్ల వెళ్లే కాలవ పరిస్థితి ఏంటో ఒక్కసారి ఆలోచన చేయండి.(బెల్) ఇవాళ ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. చిత్తశుద్ధి లేని మీ ప్రకటనలతో, పనులు నడుస్తున్న తీరుపై మాకున్న అనుమానాలను దృష్టిలో పెట్టుకొని, మేము ప్రభుత్వ తీరును అనుమానిస్తున్నాం. ఎక్కడ కూడా రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వడానికి గానీ, కృష్ణా ప్రాంతాన్ని ఆదుకోవడానికి గానీ, గోదావరి జిల్లాలను నష్టపోకుండా పరిరక్షించుకోవడానికి గానీ ఈ ప్రభుత్వానికి ఏరకమైనటువంటి రెండో ఆలోచనా లేదు. చాలా చిత్తశుద్ధితో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఈ ప్రాంతాల అన్నింటి యొక్క నీటి వనరుల సమీకరణకు చిత్తశుద్ధితో ఉంది. ఖచ్చితంగా అన్ని ప్రాంతాలకు సమగ్రంగా నీరు ఇవ్వడానికి, ఇచ్చేటువంటి ప్రయత్నంలో మేము భాగస్వాములం ఖచ్చితంగా అవుతామని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః ఓ.కే

శ్రీ జ్యోతుల నెహ్రూః అధ్యక్షా, మరీ రాయలసీమ ప్రాంతం మీద మాట్లాడి, వివరణ ఇవ్వవలసిన అవసరం ఉంది. శ్రీకాంత్‌రెడ్డిగారు మాట్లాడుతారు ఒక్క పది నిమిషాలు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, మా సోదరుడు నెహ్రూ గారు చాలా గందరగోళంలో ఉన్నారు. ఆయన ఏమి మాట్లాడారో, ఏమి చెప్పారో ఎవరికీ అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రిగారు, ఇరిగేషన్ మంత్రి గారు అడిగారు అసలు పట్టిసీమ కావాలా, వద్దా అని అడిగారు. ఆయన ఏమి చెప్పారో ఆయన పార్టీ విధానం ఏమిటో మాకు అయితే అర్థం కాలేదు. నేను ఒకటే చెబుతున్నాను. తమ్ముళ్లు మీరు రాయలసీమలో చాలామంది ఉన్నారు.

MR.SPEAKER : Please address the chair.

ఈరోజు రాష్ట్రంలో కరవు పరిస్థితి ఉంది. అనేక జిల్లాల్లో తాగునీరు లేకుండా ఉన్న పరిస్థితి ఉంది. మరొవైపు వర్షాభావం వలన కృష్ణా నీరు రాని పరిస్థితి ఉంది. ఒకనాడు కృష్ణా విజయవాడ బ్యారేజి దాకా పారుతూ వచ్చేది. ఈరోజున అప్పర్ కృష్ణా ప్రాజెక్టులు అనేకం కట్టడం, మహారాష్ట్రలో ప్రాజెక్టులు కట్టడం, ఆల్మట్టి, నారాయణ్‌పూర్ ప్రాజెక్టులు కట్టడం, ఆ తరువాత మన దగ్గర కూడా శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు వచ్చిన తరువాత పైనుంచి వచ్చే నీరు ఎక్కడికక్కడ అగుతూ రావడంతో కృష్ణాలో నీటిలభ్యత తగ్గిపోతోంది. నారాయణ్‌పూర్ కట్టినా, ఆల్మట్టి కట్టినా ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం వారు ఇచ్చిన కేటాయింపుల్లో కట్టిన్నప్పుడు,

వారు ఎత్తు పెడుతున్నప్పుడు అభ్యంతరం చెప్పారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు అభ్యంతరం చెప్పారు. మరచిపోకండి. ఆరోజు తీవ్రమైన అభ్యంతరం చెప్పి, ముఖ్యమంత్రులతో కమిటీ వేయించి దేవేగౌడ గారు ప్రధానమంత్రిగా ఉన్నా కూడా ముఖ్యమంత్రులతో కమిటీ వేసి దానిని అడ్డుకున్న విషయాన్ని నెహ్రూగారు మరచిపోయారా అని నేను అడుగుతున్నాను. మేము ఒకటే చెబుతున్నాం. ఈరోజు Low contour లో ఉన్న కృష్ణా మీద ప్రాజెక్టులు వచ్చాయి. High contour లో గోదావరి ఉంది. ఎక్కువ భారీ ప్రాజెక్టులు కట్టడానికి, తక్కువగా ఉన్నది గోదావరి. ఇవాళ ఏదైతే గోదావరి జలాలు సద్వినియోగం చేసుకునే పరిస్థితిలో ఉన్నాం. మీరు ప్రాజెక్టులు కడతామన్నారు. నీరు ఎక్కడ వచ్చింది.? ఏ ప్రాజెక్టులో నీరు వచ్చింది? జలయజ్ఞం అన్నారు. మీరు మొదలు పెట్టిన ప్రాజెక్టు ఏదైనా పూర్తి అయ్యిందా? దాని వలన ఒక 50 వేల ఎకరాలు సాగులోకి వచ్చిందా అంటే జీరో. హంద్రీనీవా కావచ్చు, గాలేరు–నగరి కావచ్చు. పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి, మీ నాయకత్వం క్రింద జలయజ్ఞం అని ఖర్చు పెట్టిన డబ్బు అంతా దోపిడి అయ్యి, ఇవాళ జైలు పాలైన పరిస్థితి వచ్చిందన్న విషయాన్ని మనం మరచిపోవద్దు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా 'అన్ని అబద్ధాలు చెబుతున్నారు' అని అన్నారు.)

ఏవిధంగా దోపిడి అయ్యిందో తర్వాత మాట్లాడుదాం. ఇవాళ స్పష్టంగా చెబుతున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా "నువ్వు అపు" అన్నారు.)

రన్నింగ్ కామెంటరీ అపవమ్మా, ఇది జబర్‌దస్త్ ప్రోగ్రాం కాదు.

MR. SPEAKER: Don't be disturbed.

ఇవాళ ఏదైతే కృష్ణానది over burden అయ్యి నీటిలభ్యత లేకుండా పోయిందో దాని వల్ల గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలి. పోలవరం ప్రాజెక్టును ఇవాళ కేంద్రప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా తీసుకుంది. ఇవాళ జాతీయ ప్రాజెక్టుగా తీసుకున్నా కూడా అక్కడ ఉన్న ముంపు మండలాలను తరలించి, కొన్ని లక్షల ఎకరాల్ని మనం ప్రాజెక్టులోనికి తీసుకునే పరిస్థితిలో ఉన్నాం. RR act కింద కొన్ని మండలాలు మన దగ్గరకు రాలేదు. ఇవాళ కేంద్రం నష్టపరిహారం చెల్లించాలి. కొత్త భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం భారీగా ఇస్తే గానీ, అక్కడ భూసేకరణ సాధ్యం కానీ పరిస్థితిలో మనం ఉన్నాం. ఇవాళ ఏదైతే మీరు జలయజ్ఞంలో మొదలుపెట్టినా పోలవరం కుడి కాలవ ఎందుకు పూర్తి కాలేదని మేము అడుగుతున్నాం. ఇవాళ ఏదైతే ఈ పోలవరం ప్రాజెక్టు ఉందో పూర్తి కావటానికి రాబోయే నాలుగు సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది. ఎవరూ కాదన్నా, అవునన్నా పోలవరం ప్రాజెక్టు

పూర్తి కావడానికి నాలుగు సంవత్సరాలు పడుతుంది. ఇలాంటి కరవు పరిస్థితుల్లో మనకు ఉన్న హక్కును ఉపయోగించుకొని వృథాగా పోతున్న నీటిని మనం లిఫ్ట్ ద్వారా తీసుకువెళ్లాలనే బృహత్ ప్రయత్నమే ఈ పట్టిసీమ ప్రాజెక్టు. ఇవాళ కృష్ణా డెల్టాలో సాగునీరు లేదు. ఇవాళ మూడు నెలలుగా దాదాపు 1000టిఎంసీలు, నెలకు 350టిఎంసీలకు తక్కువ కాకుండా సముద్రానికి పోయింది. కృష్ణా, గోదావరి పరివాహక ప్రాంతంలో మాకు అవసరమైంది రోజుకు 20వేల క్యూసెక్కులు. ఇవాళ పంట కాల్వలకు గానీ, ఎత్తిపోతలకు గానీ మాకు కావలసింది 20వేల క్యూసెక్కులు. Average గా 60వేల క్యూసెక్కుల పైనే వెళ్లింది. ఈరోజున రాజమండ్రి, ధవళేశ్వరం దగ్గర 3లక్షల క్యూసెక్కులు వెళ్తున్నాయి. మరచిపోకండి. రాయలసీమ సోదరులారా దయచేసి గమనించుకోండి. 3లక్షల క్యూసెక్కులు సముద్రానికి పోతున్నాయి. ఇవాళ కనీసం పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే లోపల నాలుగు సంవత్సరాలపాటు మనం 8500 క్యూసెక్కులు చొప్పున నీరు కనుక కొంత కృష్ణా డెల్టాకు తీసుకురాగలిగితే, ఆపైన చుక్క వచ్చినా అది రాయలసీమ ప్రాంతానికి లేక నాగార్జునాసాగర్ ప్రాంతానికి అనుకూలంగా ఉండే పరిస్థితి ఉన్నప్పుడు ఎందుకు వ్యతిరేకిస్తున్నారని మేము అడుగుతున్నాం.

(వైఎస్సార్ సీపీ సభ్యులు శ్రీమతి రోజా 'మీ అవినీతి, అక్రమాలు' అని అన్నారు)

అవినీతి ఎవరో, అక్రమాలు ఎవరో...

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్.

...కేసులు చెబుతున్నాయి. ఈరోజు ఈ ప్రాజెక్టు కనుక పూర్తి అయితే, మేము క్లియర్‌గా చెబుతున్నాం... ఇవాళ మొత్తం కలిపి సాగులోకి వచ్చేది. పట్టిసీమ ఎత్తిపోతల పథకం పూర్తయ్యి, నాలుగు సంవత్సరాలు గనుక నీరు ఇవ్వగలిగితే 7లక్షల ఎకరాలు సాగవుతాయి. 7లక్షల ఎకరాలల్లో 30బస్తాల చొప్పున సాగులోకి తీసుకున్నా కూడా దాదాపు రెండు కోట్ల పైచిలుకు ధాన్యం దిగుబడి అవుతుంది. బస్తా రూ.850 ల చొప్పున లెక్క వేసిన కూడా రూ.1750కోట్లు విలువైన పంట సాలీనా రానుంది. దానివలన రాబోయే నాలుగు సంవత్సరాలల్లో రూ.6వేలకోట్లు సంపద వస్తుంది. మనం ఖర్చు పెట్టేది రూ.1300కోట్లు. అది కూడా ఈరోజున 1822ఎకరాలు పెండింగ్‌లో పెడితే ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని, ఆ కాలవలకు సహకారం అందించి, ఆ కాలవలను పూర్తి చేస్తున్నారు. అయితే ఇది వెంటనే పూర్తికాకపోవచ్చు. నెహ్రూగారు అన్నట్టుగా, ఎందుకు 20 మీటర్లు చేస్తున్నారు? 40 మీటర్లు ఎందుకు చేయడంలేదని? సత్వరం నీరందించాలంటే, ప్రాజెక్టుని వెంటనే పూర్తి చేయాలంటే ముందు సకాలంలో నీరందించాలంటే 20 టి.ఎం.సీ.లు చేస్తాం. ఎప్పుడైతే గోదావరిలో నీరు లేదో, ఎండాకాలం వస్తుందో 40 మీటర్లు పూర్తిచేస్తాం. ఏదైతే ఆర్కిటెక్ట్‌లు పూర్తయిన తరువాత గానీ అనుసంధానం చేసుకుంటాం. అందుకని అపుకోవాలా ఈ ప్రాజెక్టుని? నాలుగు సంవత్సరాలు వరకు ఆగే బదులు ఇవాళ

రూ.6వేల కోట్లు మనం సంపాదించడానికి వీలవుతున్న పరిస్థితుల్లో ఎందుకు అడ్డుకుంటున్నారని అడుగుతున్నాం.

ఇవాళ రాయలసీమలో గాలేరు-నగరి, హంద్రీనీవా చేపట్టటానికి ఎక్కడుంది నీరు? ఇవాళ ముఖ్యమంత్రిగారు నీరు ఇచ్చారు. అనంతపూర్‌కి గానీ లేక పులివెందులకు గానీ నీరివ్వగలిగారా మీరు? మేమిచ్చామంటే అది ముఖ్యమంత్రిగారి చొరవ.

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

ఇవాళ నీరు లేదు. నీరు లేని పరిస్థితి. ఇవాళ శ్రీశైలంలో నీరు లేదు. నాగార్జునసాగర్‌లో నీరులేదు. తుంగభద్రలో కూడా నీరులేని పరిస్థితి. ఇవన్నీ ఆలోచన చేయకుండా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం చేపడుతున్న ఈప్రాజెక్టును గుడ్డిగా వ్యతిరేకించడం మూర్ఖత్వం అవుతుంది. మీరు దేంట్లో సహకరించారు కనుక? రాజధానికి మీరు సహకరించారా? రాజధానికీ మీరు సహకరించలేదు. పట్టిసీమకూ వ్యతిరేకం. అభివృద్ధికీ వ్యతిరేకం. అవినీతికి మాత్రం చాలా పెద్దపీట వేసే పార్టీగా మిగిలిపోతున్నారు. మేము అడుగుతున్నాం. మీరు స్పష్టం చేయండి. మీరు ఒక పక్కన అనుసంధానం అంటారు కదా? మరి పోలవరం ప్రాజెక్టు కనుక వస్తే 80 టి.ఎం.సీ.లు గ్రావిటీలోకి వెళుతుంది. అదే ఈరోజున మూడు నెలల్లో 8500 క్యూసెక్కులు గనుక తీసుకువెళ్లగలిగితే కనీసం కృష్ణా డెల్టాలో సాగైనా అయ్యేది. మరి ఎందుకు ఒప్పుకోవడం లేదు? గోదావరి అంటున్నారు. గోదావరిలో ఈరోజు పరిస్థితిని నిత్యం చూస్తున్నాం. సీలేరు గురించి మీరన్నారూ, అదేదో పవర్ స్టెబిలిటీ కోసం అన్నారు. అవును. పవర్ విషయంలో ఇవాళ మిగులు రాష్ట్రంగా వచ్చాం. పవర్ ప్రాజెక్టులు వచ్చాయి. థర్మల్ ప్రాజెక్టులని గానీ, అన్నీ వచ్చాయి. అది కేవలం హైడల్‌ప్రాజెక్టుగా ఉండడంలేదు. రేపు జలాల్ని ఉపయోగించుకోవడానికి కూడా అవకాశముంటుంది.

31/2-30 PM

ఆ నీరు కూడా తరలించుకొని వినియోగించుకోవడానికి వీలవుతుంది. మొదటి పంటను కాపాడడానికి అవకాశముంటుంది. బోడిగుండుకు మోకాలికి ముడిపెట్టవద్దు నెహ్రూ గారూ. దానివలన మనకే నష్టం. గోదావరి డెల్టా రైతాంగం హక్కులను పరిరక్షించడం, ఆ పంటలను కాపాడడం తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ముఖ్యమంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద నీరు 13.67 మీటర్లకు మించి వస్తే, ఆ నీరు సముద్రంలోకి పోతుంది. అంతకు మించి ఒక్క అడుగు నీరు కూడా నిల్వచేయలేం. ధవళేశ్వరం బ్యారేజ్‌కు ఎగువన పట్టిసీమ ప్రాజెక్టును కడుతుంది 14 మీటర్ల పైన. ఆ విధంగా 14 మీటర్లకు మించి నీరుంటే సముద్రంలోకి వృథాగా వెళ్లే ఆ నీటిని పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా తరలించే కార్యక్రమం చేపట్టారు. ఆ విధంగా నీటిని ఎత్తిపోతలకు కూడా ఎస్.ఈ., ఐ.డబ్ల్యు.ఏ. ఆధ్వర్యంలోని కమిటీ

అనుమతివ్వాలి. నీరు వృథాగా వెళుతుందని భావించినపుడే నీటిఎత్తిపోతలకు ఆ కమిటీ అనుమతిస్తుంది. నెహ్రూ గారు ఫంటులు పెట్టమని అడిగారు. 8500 క్యూసెక్కులకు ఫంటులను పెట్టడానికి వీలులేదు. పట్టిసీమలో స్థాపించే యంత్రాలు కానీ, పైప్‌లు కానీ, మోటార్లు గానీ మరొక ప్రాజెక్టుకోసం ఉపయోగించుకోవడానికి వీలవుతుంది. తాటిపూడి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదు? జలయజ్ఞం ప్రాజెక్టులలో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు, దోచుకున్నారు. పుష్కర ఎత్తిపోతల పథకం ఎంతవరకు పూర్తయింది? మన జిల్లాలో ఉన్న చాగల్నాడు ప్రాజెక్టు లక్ష్యం 60 వేల ఎకరాలైతే, కనీసం 30 వేల ఎకరాలకు కూడా అందలేదు. మనం గుడ్డిగా ద్వేషించడం సరైనది కాదు. రాష్ట్రాన్ని సస్యశామలం చేయగలిగిన, జనజీవనాన్ని ప్రభావితం చేయగలిగిన ఈ ప్రాజెక్టును అడ్డుకోవడం సరైనది కాదు. దయచేసి ఆలోచించండి. రాయలసీమవాసులకు కూడా నీరు అందించవచ్చు. తెలుగుదేశమా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయా అని చూడకుండా, పార్టీలను పక్కన పెట్టి ప్రజల గురించి మీ పార్టీ నాయకులు ఆలోచించండి. రాజకీయాలను విద్వేషాలుగా మార్చుకోవడం కాదు. అభివృద్ధికి సహకరించండి. ప్రతి నీటిబొట్టును సద్వినియోగం చేసుకోవాలి. కట్టిన చాలా ప్రాజెక్టులు వినియోగానికి నోచుకోలేదు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి, ఇంజనీరింగ్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనకు తెలుగుగంగ ప్రాజెక్టులో అనేక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లున్నాయి. తద్వారా ఆ ప్రాంతం సస్యశామలం అయింది. దురదృష్టవశాత్తు మనకు గోదావరి నది ప్రాజెక్టులపై కుడి, ఎడమ కాల్వలపై ఎక్కడా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు లేవు. సాంకేతిక అనుభవం నాకు లేదు కాబట్టి ఆ కారణాలు నాకు తెలియదు. కనీసం 5, 10 టీఎంసీలు నిల్వచేసే అవకాశం కూడా లేదు. అలా నిల్వచేసేందుకు ఏమైనా అవకాశముందా? ముఖ్యమంత్రిగారితో మాట్లాడితే, అవసరమైతే ఎడమ కాల్వకింద రిజర్వాయర్లు నిర్మించి విశాఖపట్నం జిల్లాకు కూడా నీరు అందించడానికి వీలుంటుంది. కాబట్టి ఆ ఆలోచన చేయడం మంచి కార్యక్రమం. వెనుకబడిన ప్రాంతాలకు ఒక వరం. కాబట్టి దయచేసి పట్టిసీమ ప్రాజెక్టును అడ్డుకోవద్దు. (బెల్) అభివృద్ధిని అడ్డుకుంటే నష్టపోయేది రాష్ట్ర రైతాంగమే. రాయలసీమలో కరవుకాటకాల వలన మదనపల్లిలో ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. చిత్తూరు, అనంతపురం జిల్లాలలో తాగునీరు కూడా దొరకని పరిస్థితి ఉంది కాబట్టి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతాలకు వరమవుతుంది. కాబట్టి దీనిని సహృదయంతో సమర్థించండి, వ్యతిరేకించవద్దు. వ్యతిరేకిస్తే నష్టపోయేది మీరే. మీకు ఇటీవల ఎన్నికలలో రాయలసీమ ప్రాంతంలో మెజారిటీ వచ్చింది. మీరిలా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికలలో డిపాజిట్లు కూడా రావు. మరచిపోకుండా ఆ విషయాలను జగన్మోహన్‌రెడ్డిగారికి కూడా చెబుతున్నాను.

పట్టిసీమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తే రాయలసీమ జిల్లాలలో డిపాజిట్లు గల్లంతయ్యే పరిస్థితి వస్తుంది. రాయలసీమకు నీరందించడానికి చంద్రబాబునాయుడుగారు చేస్తున్న కృషిని

హర్షించండి. అంతేగాని గుడ్డిగా వ్యతిరేకించవద్దని, పట్టిసీమ ప్రాజెక్టు అత్యవసరమని తెలియజేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి, పునరావాసం కల్పించడానికి, పరిహారం చెల్లించడానికి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులివ్వాలి. ఇప్పటికే వెచ్చించిన రెండు వేల కోట్ల రూపాయలు వెంటనే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ముగిస్తున్నాను. నమస్కారం.

డా.ఆకుల సత్యనారాయణ: అధ్యక్షా, పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం, నదీజలాల వినియోగంపై చర్చలో మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ముందుగా ప్రతిపక్ష నాయకులు జ్యోతుల నెహ్రూగారు మా పార్టీని తోకపార్టీ అన్నందున దానిని వెనక్కి తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మాది జాతీయ పార్టీ. రెండోది నదుల అనుసంధానం చేసి జలవనరులను సద్వినియోగం చేసుకొనేందుకు నాటి ప్రధానమంత్రి వాజ్‌పేయి గారు ముందున్నారు. నేటి ప్రధాని మోదీగారు కూడా ముందున్నారు. అటువంటి పార్టీ మా పార్టీ. కాబట్టి రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాలలో భారతీయ జనతా పార్టీ తరపున పర్యటించినపుడు ఒక మహిళ వారానికి ఒకసారి స్నానం చేస్తే చాలా గొప్పగా ఉందని చెప్పారు. ఒక మహిళ అయ్యా, మీరేమీ ఉపాధి పథకాలు కల్పించక్కరలేదు. పొలాలకు సాగునీరు, గృహాలకు రోజూ నీరు ఇవ్వగలిగితే చాలు, మేం అభివృద్ధి చెందుతామని చెప్పిన విషయం ఇప్పటికీ నాకు గుర్తుంది. ఎందుకంటే గోదావరి నీరు వృథాగా సముద్రంలోకి వెళుతోంది. ఇజ్రాయిల్‌లో నీటివనరులు లేవు. But they are able to cultivate so many crops. ఎక్కడినుంచో ఉప్పునీటిని తరలించి ఫిల్టర్ చేసుకొని తాగడానికి, సాగుకు వినియోగించుకుంటున్నారు. మన దేశంలో గంగ, గోదావరి లాంటి పెద్ద నదులున్నా కూడా రాయలసీమ జిల్లాలో కరవు ఉంది. మేం అక్కడ పర్యటించినపుడు రైతులు మాట్లాడుతూ, 1500 అడుగుల లోతుకు బోర్లు వేసినా నీరు పడుతుందో, లేదో తెలియదని చెప్పారు. నీరు అందక చీనీ తోటలు ఎండిపోయి, రైతులు పడుతున్న కష్టాలు చూశాం. వారి కష్టాలను తీర్చడానికి కేంద్ర జలసంఘం ఆమోదం తెలిపిన పోలవరం ప్రాజెక్టును నిర్మించడం, రాష్ట్ర విభజన తర్వాత పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం తీసుకోవడం జరిగింది. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత మనం తీసుకోవాలని, ముఖ్యమంత్రిగారు పలుమార్లు చెప్పారు. ఈ తరుణంలో పట్టిసీమ ప్రాజెక్టు గానీ, మరో ఎత్తిపోతల పథకం గానీ పూర్తి చేస్తే ప్రజలకు మనం మేలు చేసినవారమవుతాం. ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయడానికి భారీ మొత్తం ఖర్చు అవుతుంది. కానీ ఆ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించినచో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే ఖర్చు తగ్గుతుంది. నీటివనరుల గురించి వారికి తెలియదు. ప్రకాశం జిల్లా శాసనసభ్యులు ఫ్లోరోసిస్ గురించి చెప్పారు. ఒక జబ్బు వచ్చిన తరవాత నయం చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో మీరు కూడా డాక్టరు కాబట్టి మీకు తెలుసు. అదే జబ్బు రాకుండా చేయగలిగితే ఎంత డబ్బు ఆదా చేయగలమో తెలుస్తుంది. అందుకే ఇవాళ ముఖ్యమంత్రిగారు, జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారు ఇపుడున్న స్ఫూర్తితో ఆ ప్రాజెక్టును పూర్తిచేసి, రానున్న

మూడు, నాలుగు సంవత్సరాల కాలంలో పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తి చేస్తే మా పార్టీ తరపున, రాష్ట్ర ప్రజల తరపున అభినందనలు తెలియజేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం.

మిస్టర్ స్పీకర్: సభా నాయకుడు మాట్లాడతారు.

(వైఎస్సార్‌సీపీ ఉపనాయకులు శ్రీ జ్యోతుల నెహ్రూ, సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా, చెవిరెడ్డి భాస్కరరెడ్డి, శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు తమకు మాట్లాడే అవకాశమివ్వాలని కోరసాగారు)

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు: (మైక్ లేకుండా) అధ్యక్షా, మా పార్టీని తోక పార్టీ అన్నారు. వారి తోకలను కట్ చేస్తాం. వారు నోటికి వచ్చినట్లు మాట్లాడితే వారి తోకలను కట్ చేస్తాం.

(అంతరాయం)

(శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు తమకు మాట్లాడే అవకాశమివ్వాలని పదేపదే కోరసాగారు)

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారూ, మాట్లాడండి.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు: అధ్యక్షా, ప్రతిపక్షపార్టీ సభ్యులు ఆవేశంతోగానీ, ఉద్దేశపూర్వకంగా గానీ మా పార్టీని తోక పార్టీ అన్నారు. మాది తోక పార్టీ కాదని, మాది జాతీయ పార్టీ అని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మేం తలచుకుంటే వారి తోకలు కట్ చేయడానికి రెండు నిమిషాలు కూడా పట్టదు. మంచి చేసినపుడు అప్రిషియేట్ చేయాల్సిన బాధ్యత ఉందని ప్రతిపక్ష పార్టీని కోరుతున్నాను. ఆ విజ్ఞత ఉండాలి కానీ ఏదేదో మాట్లాడడం కాదు. నేను వారు చెప్పిన దాని మీద మాట్లాడదలచుకుంటే రెండు గంటలు మాట్లాడతాను. నేను ఇంజనీరింగ్ పూర్తిచేసి 32 సంవత్సరాలైనది. I am a National Merit Scholarship holder. I have completed Civil Engineering. గందరగోళంలో ఏదేదో మాట్లాడతారు. వారేమి మాట్లాడతారో వారికే తెలియదు. వారి అభిప్రాయాన్ని అస్పష్టంగా చెప్పడంద్వారా సభా సమయం వృథా చేయడం తప్ప ఇంకొకటి కాదు. Anyway, on behalf of the Bharatiya Janatha Party, I would like to appreciate the Hon'ble Chief Minister of Andhra Pradesh and the concerned Minister for completing the project within a record time of eight months.

32/2-40 PM

Another thing Sir. I want to propose the name of this project as 'Chandranna Pattiseema Pathakam'. ఇది సామాన్యమైన విషయం కాదు.

ఎందుచేతనంటే ప్రతిపక్ష నేతలకు సివిల్ ఇంజనీరింగ్ అంటే అపహాస్యమై పోయింది. రూ.1300 కోట్ల ప్రాజెక్టుని **ఒక బార్జ్ మీద పెట్టి, పంపులు పెట్టి తోడేస్తే అయిపోతుందా?** ఇంతకన్నా దౌర్భాగ్యం లేదు. సివిల్ ఇంజనీరింగ్‌ని అపహాస్యం చేసే పరిస్థితి ఇవేళ ఈ శాసనసభలో ఉందనుకుంటే వారి విజ్ఞత ఎంతుంది అనేది ప్రతిపక్ష నేతలకు తెలియాలి. మాట్లాడేటప్పుడు ఏమి మాట్లాడుతున్నామో తెలుసుకోవలసిన అవసరముంది. అధికారపక్షం వారు ఏదన్నా తేడా చేస్తే విమర్శించండి. తప్పు లేదు. తప్పనిసరిగా విమర్శించాలి. ఇందాక విశాఖపట్టణం శాండ్ గురించి నేను విమర్శించాను. తప్పనిసరిగా కరెక్ట్ చేయవలసిన అవసరముంది. అంతేగానీ బ్రహ్మాండంగా చేసిన పట్టిసీమ ప్రాజెక్టుని మీరు అపహాస్యం చేస్తున్నారంటే, నేను ఇంజనీరింగ్ పూర్తి చేసిన తరువాత ఈ 32 సంవత్సరాల్లో ఇంత అపహాస్యం చేసిన వాళ్లను చూడటం ఇదే ప్రథమం. ఇది చాలా దారుణం.

(శ్రీ జ్యోతుల నెహ్రు మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరసాగారు – వైసీపీ సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి సభకు అంతరాయం కలిగించసాగారు)

MR.SPEAKER: Nehru Garu, please listen. మినిస్టర్ గారి స్టేట్‌మెంటు తరువాత మీరు ఒకరు మాట్లాడారు, టిడిపి నుంచి ఒకరు మాట్లాడారు, బిజెపి నుంచి ఒకరు మాట్లాడారు. That's all. Please be seated. Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా.....

MR.SPEAKER: Be seated. Yes, what do you want to say? అమ్మా మీరు దయచేసి కూర్చోండి (శ్రీమతి ఆర్.కె.రోజా నుద్దేశించి).

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడారు. వాళ్ల పార్టీ అభిప్రాయాలు చెప్పారు. ఇప్పటికే మధ్యాహ్నం 2.43 గం.ల సమయమైంది. పార్టీకి ఒక స్టాండ్ ఉంటుంది. ఏ ప్రాంతం వాళ్లు మాట్లాడినా సమగ్రంగా అన్ని ప్రాంతాల గురించి మాట్లాడాలి. విష్ణుకుమార్ రాజు గారు విశాఖపట్టణంలో ఉన్నా, రాయలసీమ విషయంపై వారు మాట్లాడారు. అదే విధంగా సత్యనారాయణ గారు గానీ, బుచ్చయ్య చౌదరి గారు గానీ అన్ని సమగ్రంగా మాట్లాడారు. అంతే గానీ మేము ఒక్కొక్క ప్రాంతం కాబట్టి ఊరికొకటి మాట్లాడుతామంటే కరెక్ట్ కాదు. దయచేసి వాళ్లు అర్థం చేసుకోవాలి. వాళ్ల పార్టీలో వాళ్లకేమన్నా సమస్యలుంటే వాళ్ల పార్టీలో మాట్లాడుకోమనండి. కానీ ఇక్కడ కాదు. We are very clear. మీరిక్కడ మాట్లాడటానికి అవకాశం లేదు. పార్టీ పరంగా స్టాండ్ తీసుకోవాలంటే మీరు మీ పార్టీ ఆఫీసుకు వెళ్లి మాట్లాడుకోండి.

(ఈ సందర్భంలో వైసీపీ సభ్యులు వెల్‌లోకి వచ్చి "పోలవరం వ్యతిరేకి చంద్రబాబు నాయుడు గారు డౌన్ డౌన్ " అని నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, ఈ సంవత్సరం రాష్ట్రంలో.....(అంతరాయం కొనసాగింపు) వీళ్లకు సబ్జెక్ట్ ఉందా? మహిళలంటే మాకు అపారమైన గౌరవం ఉంది గానీ వీళ్లకు సబ్జెక్ట్ ఉందా అని అడుగుతున్నాను (శ్రీమతి ఆర్.కె.రోజా నుద్దేశించి).

MR.SPEAKER: Be seated please.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, వీళ్లు ఒక పద్ధతి లేకుండా మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి ప్లీజ్...

(ఈ సందర్భంలో వైసీపీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి నినాదాలు కొనసాగించారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ः అధ్యక్షా, ఇది సభ్యులకు మర్యాద కాదు. పద్ధతి లేకుండా ప్రవర్తించడం, మాట్లాడటం వీళ్లకు మర్యాద కాదు. కనీసం సభలో మాట్లాడే విధానం అర్థం చేసుకోవాలి. వీళ్ల ఇష్టప్రకారం మాట్లాడలేరు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి.

(నినాదాల కొనసాగింపు)

MR.SPEAKER: Leader of the House is on his legs. Please be seated. మీకు సంప్రదాయాలు తెలియాలి. రూల్స్ తెలియాలి. దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, అది వాళ్ల అంతర్గత సమస్య. వాళ్ల పార్టీలో ఎవరు మాట్లాడాలో వాళ్ళే ఆలోచించుకోవాలి.

MR.SPEAKER: Please go back to your seats.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అది మీ అంతర్గత సమస్య. అది మాది కాదు. మీకు ఎందుకు ఇవ్వాలి? అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో వర్షాలు కూడా..... (వైసీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

శ్రీ జ్యోతుల నెహ్రు (పోడియం వద్ద) ः అధ్యక్షా, నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః నో.... మీరు కూడా అర్థం చేసుకోవాలి. ఇంత వరకూ ఇలాంటి దౌర్భాగ్యమైన ప్రతిపక్షాన్ని మేమెప్పుడూ చూడలేదు. ఇదెక్కడిది? మీ బాధలేమైనా ఉంటే మీ పార్టీలో చూసుకోండి. పద్ధతి లేకుండా చేస్తున్నారు. ఒక పార్టీ వ్యవహారం అంటే ఏ విధంగా ఉండాలి?

(పోడియం వద్ద సభ్యుల నినాదాల కొనసాగింపు – సభకు తీవ్ర అంతరాయం –
ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు తమ స్థానాల ముందు నిలబడి వైసీపీ సభ్యులు సభకు
అంతరాయం కల్గించడం పట్ల తమ నిరసనను వ్యక్తం చేయసాగారు)

33/2-50 PM

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి " పోలవరం వ్యతిరేకి..
చంద్రబాబు" అంటూ నినాదాలను చేయసాగారు)

SRI N.CHANDRABABU NAIDU: What is the demand? డెప్యూటీ లీడర్‌ని మాట్లాడమనండి. వారికి ఏమి కావాలో చెప్పమనండి. వాళ్ల స్టాండ్ ఏమిటో ప్రజలకు తెలుస్తుంది.

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ గో బ్యాక్, మీరు (శ్రీ జ్యోతుల నెహ్రూను ఉద్దేశించి) డెప్యూటీ లీడర్ కదా, మీరు మాట్లాడండి.

(ఈ దశలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నుండి బయలుదేరి వారి స్థానాల్లోకి వెళ్లి
కూర్చున్నారు, శ్రీ జ్యోతుల నెహ్రూ వారి స్థానంలో నిలబడి ఉన్నారు)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా ఈ సభలో ఒక హుందాతనం అవసరమా లేదా? ఇప్పుడు వాళ్లు మాట్లాడాలి అన్నారు. వాళ్లు మాట్లాడాలి కాబట్టి ముఖ్యమంత్రిని విమర్శించాలా? ఎక్కడికి పోతున్నారు మీరు? మీరు ఒకటి మాట్లాడారు. మా వాళ్లు ఒకటి మాట్లాడారు. బీజేపీ సభ్యులు ఒకటి మాట్లాడారు. బీజేపీ వారు క్లారిఫికేషన్ ఇచ్చారు. మీరు తోక పార్టీ అన్న దానికి వారు క్లారిఫికేషన్ ఇచ్చారు. ఒక జాతీయ పార్టీని ఉద్దేశించి మాట్లాడేటప్పుడు సంస్కారంగా మాట్లాడాలి. ఒక జాతీయ పార్టీ క్లియర్ మెజారిటీతో ఈరోజున దేశంలో అధికారంలో ఉన్న పార్టీని పట్టుకొని ఇష్టానుసారంగా మాట్లాడితే ఎవరైనా విమర్శ చేయరా? సమాధానం చెప్పాల్సిన పని లేదా? మీరు క్లారిఫికేషన్‌కి ఇచ్చారు. ఈరోజు మీ అంతర్గత సమస్య అది. నెహ్రూగారు మాట్లాడారు సంతోషం. మేము అడిగాం, మీరు సమాధానం చెప్పలేకపోయారు. మళ్లీ ఇంకొకరితో మాట్లాడించాలనే ఉద్దేశంతో మీరు హౌస్‌ను స్టాల్

చేయడమేమిటీ? ఇదెక్కడి నాగరికత? కొత్త కొత్త సంప్రదాయాలను తీసుకురాకండి. మీరు మాట్లాడండి. మీకేమి కావాలో చెప్పండి. నోరుందని అడ్డంగా మాట్లాడితే ఎలా? నేను మిమ్మల్ని అడుగుతున్నా నెహ్రూ గారూ..... లేదూ మేము గొడవంతా చేసింది మైక్ కోసమని చెప్పండి. నిన్న కూడా గొడవ చేశారు. హౌస్‌లో మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. నేను చాలాసార్లు చెప్పాను. ఈ హౌస్‌లో ఎట్లా ఉందంటే ఏదో ఒకటి మాట్లాడుతున్నారు. అది కూడా మనకు అసహ్యం వేసే పరిస్థితి వస్తోంది. ఇది మంచిది కాదు. ఒక హుందాతనం ఉండాలి. ఒక పద్ధతి ఉండాలి. ప్రజలు అప్రిషియేట్ చేసే విధంగా ఉండాలి. నోరుంది కదా అని ఎట్లంటే అట్లా మాట్లాడితే ఇక్కడ పడటానికి ఎవరు సిద్ధంగా లేరు. ఒక పద్ధతి ఉంటుంది దాని ప్రకారం మాట్లాడండి. నెహ్రూ గారిని అడగండి. మీరు డెప్యూటీ లీడర్‌గా హౌస్‌ను స్టాల్ చేశారు. What is your problem? ఎందుకు హౌసును స్టాల్ చేశారు. What is your problem? You tell me.

MR.SPEAKER: Nehru Garu, you are the Deputy leader. You have got the opportunity. మీకు అవకాశం వచ్చింది మీరు మాట్లాడండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ : అధ్యక్షా ఇక్కడ నాకంటే ముందు మాట్లాడిన సభ్యులు సభలో తప్పుడు సమాచారాన్ని ఇచ్చిన పరిస్థితి ఉంది. ఒకటి.... చాగల్నాడు ఎత్తిపోతల పథకం అన్నది 35 వేల ఎకరాలకు సంబంధించినది. దానిని 60 వేలు అంటున్నారు. ఎక్కడ నుంచి వస్తుందో నాకు అర్థం కావడం లేదు. దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖరరెడ్డి గారు ఒక్క ఎకరానికి కూడా నీళ్లివ్వలేదంటారు. ఒక్క మా జిల్లానే తీసుకుంటే ముసిరివెల్లి ప్రాజెక్టును గానీ బొప్పరపాలెం ప్రాజెక్టును గానీ పూర్తి చేసిన ఘనత దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖరరెడ్డి గారిది. పుష్కర ఎత్తిపోతల పథకాన్ని మేము ప్రారంభించినా ఆయన హయాంలోనే లక్షా 20 వేల ఎకరాలకు నీరిచ్చిన పరిస్థితి ఉన్నది. అయితే వీటన్నింటి గురించి కాదు. బీజేపీ వారు మాట్లాడిన పరిస్థితి ఉంది. మేమన్న సందర్భమేమంటే ఇక్కడ ప్రధానంగా అందరూ కూడా మాట్లాడుతూ రాయలసీమ మీద ఎనలేని ప్రేమ మాకుంది, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి లేదు అనే విధంగా ఒక నిర్ణయాన్ని మీరే తీసుకొని దానిని బలవంతంగా మా మీద రుద్దుతున్న పరిస్థితి ఉంది. రాయలసీమ ప్రాంతాన్ని పరిరక్షించాలని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ఎన్ని ప్రాజెక్టులను ప్రారంభించి పనులను పూర్తి చేసిన సందర్భాలు ఉన్నాయో అందరికీ తెలుసు. ఇంతకు ముందు కొంత మంది సభ్యులు మాట్లాడుతూ కడపకు రెండు టిఎంసీల నీరిచ్చామని గొప్పగా చెబుతున్నారు. ఆ నీటిని ఎక్కడ నుంచి ఇచ్చారండీ? ఆ మహనీయుడు రాజశేఖరరెడ్డి గారు పూర్తి చేసిన ప్రాజెక్టు ద్వారా ఆ నీటిని మీరు తెచ్చి ఇచ్చారు. ఆనాడు సోర్సెస్‌ని ఆయన క్రియేట్ చేస్తే ఆ సోర్సెస్‌ను ఉపయోగించి తెచ్చిన పరిస్థితి ఉంది. ఇకపోతే, గౌరవ సభ్యులు మాట్లాడుతూ 80 టిఎంసీల నీరు రాయలసీమకు వస్తుందని అన్నారు. ఇక్కడ సభను తప్పుత్రోవ పట్టిస్తున్న పరిస్థితులు ఉన్నాయి. 80 టిఎంసీల నీరు ఎలా వస్తుందండీ? 80 టిఎంసీలు కృష్ణా నదిలోకి మనం అనుసంధానం చేసుకుంటే మనకు, మన

పైన ఉన్న రాష్ట్రాలకు 40 శాతం పైబడి నీళ్లు పోయిన తర్వాత, మిగిలిన 35 శాతం నీళ్లు మనకు, తెలంగాణ ప్రాంతానికి వచ్చే పరిస్థితి ఉంది. వాస్తవాలను చెప్పండి. వాస్తవాలను కాకుండా మబ్బుల్లో నీరు చూపెట్టి రాయలసీమ అమాయక ప్రజానీకాన్ని మోసం చేసే ప్రకటన చేయడం ఏ మాత్రం న్యాయం కాదు. ఇంకొకటి.... రాయలసీమ ప్రాంత అభ్యున్నతిని సాధించే విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా కట్టుబడి ఆ ప్రాంతం యొక్క అభ్యున్నతిని సాధించడానికి, ప్రాజెక్టులను తీసుకురావడానికి, పోలవరం ద్వారా గోదావరి జలాలను కృష్ణానదికి అనుసంధానం చేసి, అది మీరు పట్టిసీమ ద్వారా చేసినా మాకు అభ్యంతరం లేదు. కానీ ఈ పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ చేసే సందర్భంలో మాత్రం అభ్యంతరకరమైన పరిస్థితులు ఉన్నాయి. నిధులు దుర్వినియోగ మవుతున్నాయని చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ः ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ జ్యోతుల నెహ్రూ ः రాయల సీమ ప్రాంతానికి ఎట్టి పరిస్థితుల్లో కూడా నీరు తీసుకు పోవాలనే ఉద్దేశంతో మేము 65 మంది శాసనసభ్యులం మా నాయకుడుతో కలిసి ఆనాడు బస్సు యాత్ర చేసి, ఆ ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టులన్నీ చూశాం. వాళ్ల కడగండ్లను చూశాం. కచ్చితంగా మోసపూరితమైన విధానంలో ఇక్కడ అన్యాయం జరుగుతోంది. ఆ అన్యాయాన్ని ఆదుకోవాలనుకున్నప్పుడు ఆ ప్రాంతానికి నీరు ఇవ్వవలసిన నైతిక బాధ్యత ప్రతి ఒక్క ప్రజాస్వామ్య వాది మీద ఉన్నదనే ఆలోచనతోటే మా పార్టీ పరిస్థితులూ ఉన్నాయి. మేము చెబుతున్నాం, ఖచ్చితంగా దోపిడీని అరికట్టండి. న్యాయమైన విధానంలో వాస్తవాలను వక్రీకరించకుండా చెప్పి పోలవరం ద్వారా ఈనాడు శాశ్వత పరిష్కారం ద్వారా రాయలసీమను పరిరక్షించండి. అది మీ బాధ్యత. మీరు నిద్రపోతే ఆ బాధ్యతను మేం తీసుకొని ముల్లుకర్రతో పొడిచైనా సరే మీ చేత ఆ పని చేయించే బాధ్యత మాదని తెలియజేసుకుంటూ రాయలసీమ తర్వాతే ఈ ఆంధ్రరాష్ట్రంలో ఉన్న వెనుకబడిన ప్రాంతాలను.. (మైక్ కట్ అయ్యింది)

మిస్టర్ స్పీకర్ ः లీడర్ ఆఫ్ ది హౌస్..

శ్రీ జ్యోతుల నెహ్రూ ः (మైక్ లేకుండా) మా గొంతు నొక్కుతారేమిటి అధ్యక్షా?...

మిస్టర్ స్పీకర్ ः ప్లీజ్ బీ సీటెడ్..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ः అధ్యక్షా, నెహ్రూ గారు బాగానే మాట్లాడారు. దయచేసి కూర్చోండి. ఇప్పుడు మా విష్ణుకుమార్ రాజు గారిని మీ దగ్గరకు పంపించాలి. ఆయన ఇంజనీరింగ్ చేశారు. పాపం ఆయన ఇంజనీరింగ్ చేసి కూడా, మీరు ఎంత బాగా మాట్లాడారంటే, ఆయన ఇంజనీరింగ్ చదివిన వ్యక్తి, **బార్జ్‌పైన ఈ లిఫ్ట్ ఇరిగేషన్** పెట్టి నీళ్లు లిఫ్ట్

చేయవచ్చని చెప్పారు. అదేదైనా ఉంటే ఆ పనిని మీకే అప్పజెప్పాల్సింది. ఇప్పుడు మాకైతే మా ఇంజనీర్లు అంటున్నారు, మేము చదువుకొని కూడా ప్రయోజనం లేదు నెహ్రూ గారైతే బెటర్ అనుకొంటున్నారు.

(ఈ దశలో గౌరవ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ ఇంకా వారి స్థానంలో నిలబడే ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ ః నెహ్రూ గారూ.. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః వాస్తవమే మీకు అంత నాలెడ్జ్ ఉంది. చాగల్నాడు ప్రాజెక్టును కట్టినప్పుడు నా దగ్గర మీరు ఉన్నారు. బార్జ్ పెట్టామో ఏమి పెట్టామో మీరు చూశారు.

(అంతరాయం)

ఒకే.. చెప్పారు కదా! నెహ్రూ గారు కూర్చోండి.

శ్రీ జ్యోతుల నెహ్రూ ః(మైక్ లేకుండా) మీరు కూర్చోమంటే కూర్చోవాలా? అది అధ్యక్షుల వారు చెప్పాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః సరే వారే చెబుతారులేండీ..

మిస్టర్ స్పీకర్ ః నెహ్రూ గారూ.. దయచేసి కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా ఏదైతే అతి ముఖ్యమైన సమస్య ఉందో, ఈ సంవత్సరం సౌత్ ఇండియా మొత్తంలో ఎక్కడా వర్షాలు లేక ప్రాజెక్టులన్నీ నీళ్ల లేక చాలా ఇబ్బంది పండే పరిస్థితి వచ్చింది. కరువు చాలా తీవ్రంగా ఉంది. త్రాగే దానికి నీళ్లు లేవు. ఇంకొక ప్రక్కన మన రాష్ట్రంలో చూస్తే, మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ ద్వారా 68 లక్షల 34 వేల ఎకరాలకు నీళ్లివాల్సి వస్తే ఇప్పటికి 18 లక్షల ఎకరాలకు మాత్రమే నీళ్లివ్వగలిగాము. అంటే సమస్య ఎంత తీవ్రంగా ఉందో దీనిని బట్టి మనం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇంకొక ప్రక్క మన రిజర్వాయర్లన్నింటిలో దాదాపు 509 టిఎంసీల నీళ్లు పట్టే ఖాళీ ఉంది. ఒకటి, ఈరోజు పులిచింతల ప్రాజెక్టులో 42 టిఎంసీలు, నాగార్జున సాగర్ 180 టిఎంసీలు, శ్రీశైలం 187 టిఎంసీల చొప్పున నీటిని నింపవచ్చు. మన రిజర్వాయర్లన్నీ ఖాళీ అయిపోయాయి. పైన ఆల్‌మట్టి రిజర్వాయర్ ఇంకా పుల్ కావాలి, 63 టిఎంసీలు రావాలి.

తుంగభద్రకు ఇంకా 25 టిఎంసి నీళ్లు రావల్సి ఉంది. అప్పటికి కూడా 94 టిఎంసి నీళ్లు వస్తే తప్ప అక్కడి నుండి మనకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. అన్ని విషయాలను పరిశీలించి చూసినట్లైతే మరోవైపున ఎప్పుడు లేని విధంగా ఈ సంవత్సరం పరిస్థితి మరొక విధంగా ఉంది. 2002-03 సంవత్సరానికి మన రాష్ట్రానికి 224 టిఎంసిల నీళ్లు వచ్చాయి. 2003-04 సంవత్సరంలో 156 టిఎంసిల నీళ్లు వచ్చాయి. అదే 2012-13 సంవత్సరానికి 235 టిఎంసి నీళ్లు పైనుంచి మన రాష్ట్రానికి రావడం జరిగింది. అయితే ఈ సంవత్సరం అన్ని పరిస్థితులను చూసినట్లైతే మన రాష్ట్రానికి ఇంతవరకు ఒక టిఎంసి నీరు కూడా పై నుంచి రాలేదు. ఇంకా సెప్టెంబర్ మరియు అక్టోబర్ మాసాలున్నాయి. ఈ రెండు మాసాల్లో కనుక వర్షాలు కురిస్తే కొంత వరకు మన రాష్ట్రానికి నీళ్లు వచ్చే అవకాశం ఉంది.

అధ్యక్షా, ఒకవైపు కృష్ణా నదికి నీళ్లు రాలేదు. గోదావరి నది నుంచి మాత్రం ఇప్పటి వరకు 1,029 టిఎంసిల నీళ్లు సముద్రంలోకి పోయాయి. అంటే, ఈ సంవత్సరం ఈరోజు వరకు 1,029 టిఎంసి నీళ్లు సముద్రంలోకి పోయే పరిస్థితి వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆలోచించింది. 20 సంవత్సరాల యావరేజ్ తీసుకుంటే పట్టిసీమ ద్వారా మన గోదావరి నదిలో యావరేజ్‌గా 3 వేల నుంచి 5 వేల టిఎంసి నీళ్ల వరకు, యావరేజ్‌గా 3,000 టిఎంసి నీళ్లు వస్తున్నాయి. ఒక్కొసారి వెయ్యి, రెండు, మూడు మరియు ఐదు వేల టిఎంసిల నీళ్లు కూడా సముద్రంలోకి పోయే పరిస్థితి వచ్చింది. ఒకవైపు పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయాలి. అందులో ఎక్కడ కూడా రాజీ లేదు. అయితే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రణాళికా బద్ధంగా ప్రభుత్వం ముందుకుపోతోంది. ప్రస్తుతం మూడు వేల టిఎంసిల నీళ్లు వస్తుంటే, ఒక్కొసారి 30 లక్షల క్యూసెక్కుల నీళ్లు కూడా వచ్చే పరిస్థితి వస్తుంది. అంత పెద్దయెత్తున నీళ్లు వచ్చే సందర్భంలో మనం కనుక పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని మూడు, నాలుగు సీజన్లలో పూర్తిచేయగల్గితే చాలా చరిత్ర సృష్టించిన వాళ్లమవుతాం. అలాంటి పెద్ద ప్రాజెక్టు నిర్మాణం నాలుగైదు సంవత్సరాల్లో పూర్తిచేయగల్గినప్పుడు రాయలసీమ ప్రాంతానికి కూడా మనం మేలు చేసిన వాళ్లమవుతాం.

అధ్యక్షా, రాయలసీమ ప్రాంతం విషయానికొస్తే, చాలా ప్రమాదకరమైన పరిస్థితి రాయలసీమ ప్రాంతంలో ప్రస్తుతం నెలకొని ఉంది. ఈ సంవత్సరం కృష్ణా నదిలో కూడా మనం చూసినట్లైతే నీళ్లు లేనందున, రైతులు వేసుకున్న నారుమళ్లు కూడా ఎండిపోయే పరిస్థితి నెలకొని ఉంది. కారణం సకాలంలో నీరు ఇవ్వనందున ఆ విధమైన పరిస్థితి దాపురించింది. ఒకవైపున నారుమళ్లు నీళ్లులేక ఎండిపోతున్నాయి. మరోవైపు తాగునీటి అవసరాలు తీరని కారణంగా రాయలసీమ ప్రజానీకం అవస్థలు పడుతోంది. రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయి. మామూలుగా ప్రజలు దాహార్తిని తీర్చడానికిగాను రవాణా ద్వారా తాగునీటిని అందించేందుకు చర్యలను ప్రభుత్వం తీసుకుంటోంది. పండ్ల తోటలను కాపాడటం కోసం అవసరమైతే రూ.50.00 కోట్లు ఖర్చు అయినా పర్వాలేదని భావించి ప్రభుత్వం ద్వారా

పండ్ల తోటలకు నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. పండ్ల తోటలకు సకాలంలో ఒక తడి గానీ, రెండు మూడు తడుల నీళ్లు అందిస్తే, ఆ పంట బాగుపడుతుందని భావించి అవసరమైతే రవాణా ద్వారా నీటిని పండ్ల తోటలకు అందించి పంటలను కాపాడమని చాలా స్పష్టమైన ఆదేశాలను ప్రభుత్వం అధికారులకు ఇచ్చింది.

అధ్యక్షా, ఈ సంవత్సరం మనం ప్రభుత్వపరంగా కరవు పైన ఖర్చు పెట్టిన మొత్తం రూ.693.00 కోట్లు. రూ.693.00 కోట్లు ఖర్చు చేసి రైతులకు కావల్సిన ఇన్‌పుట్ సబ్సిడిని ఇచ్చాం. కానీ, ప్రభుత్వం ఇచ్చేది ఏ పదో, ఇరవై శాతమో ఉంటుంది. రూ.693.00 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడి ప్రభుత్వం ఇస్తుందంటే, తద్వారా మొత్తం మీద రైతులకు ఏ ఐదు లేదా ఆరు వేల కోట్ల రూపాయల నష్టం వచ్చే పరిస్థితి ఉంటుంది. అన్ని అంశాలను బేరీజు వేసుకుని చాలా సార్లు ఆలోచన చేయడం జరిగింది. చాలా లోతుగా ప్రభుత్వం డిస్‌కస్ చేసింది. ప్రస్తుత ప్రాజెక్టులను ఒకసారి చూసినట్లైతే ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఆనాడు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు ప్రారంభించిన ప్రాజెక్టులు హంద్రీ-నీవా సుజల స్రవంతి, గాలేరు-నగరి, తెలుగుగంగ ప్రాజెక్టు వంటి వాటిని కూడా పూర్తిచేయలేని పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఉంది. అంటే పది సంవత్సరాల కాలం పూర్తయింది. ఇప్పడు కూడా చాలా మంది చెబుతున్నారు. జలయజ్ఞం చేశామని ప్రతిపక్షపార్టీ సభ్యులు చెబుతున్నారు. ఆరోజున కనుక మీరు సిన్సియర్‌గా జలయజ్ఞం చేసి ఉంటే కొన్ని ప్రాజెక్టుల నిర్మాణానైనా పూర్తి చేయగలిగేవారు. ఆనాడు పుష్కర ఎత్తిపోతల పథకాన్ని నేనే ప్రారంభించాను. 18 మాసాల్లో ఆ పథకాన్ని పూర్తి చేయాలనే టార్గెట్‌ను ఆనాటి ప్రభుత్వం పెట్టుకోవడం జరిగింది. అదే విధంగా తాటిపూడి ఎత్తిపోతల పథకాన్ని కూడా 18 మాసాల్లో పూర్తి చేయాలనే టార్గెట్‌ను పెట్టుకోవడం జరిగింది. ఇంకోవైపున తోటపల్లి రిజర్వాయర్ నిర్మాణం. తోటపల్లి రిజర్వాయర్‌కు గ్రావిటీతో నీళ్లు వచ్చే పరిస్థితి ఉంది. విజయనగరం జిల్లా వెనుకబడిన ప్రాంతం. చాలా వరకు ప్రజలు విజయనగరం జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. అలాంటి ప్రాజెక్టు నిర్మాణం పది సంవత్సరాలైనా పూర్తికాలేదు. అది కూడా గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి చేసిన నాసిరకం పనులను చూసినట్లైతే చాలా బాధేస్తుంది. మొన్న కూడా ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక బ్రీచ్ పడిపోయే పరిస్థితికి వచ్చింది. ఈ ప్రభుత్వం ఆ బ్రీచ్ నిర్మాణాన్ని పూర్తిచేయడమే గాకుండా ఈ నెల 10వ తారీఖున ప్రారంభించే పరిస్థితికి వచ్చిందంటే అది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పట్టుదల.

అధ్యక్షా, ఈరోజున ఇంకో ముఖ్యమైన ప్రాజెక్టు పట్టిసీమ ప్రాజెక్టు. పట్టిసీమ ప్రాజెక్టు పైన ఇంకా చాలా మంది కూడా మాట్లాడుతున్నారు. ఈరోజున ప్రభుత్వం పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకుంది. ఈ సభ ద్వారా ప్రజలకు అర్థం కావాల్సిన అవసరముంది. Right Main Canal, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే Right Main Canal ద్వారా 80 టిఎంసిల నీటిని కృష్ణానదికి మళ్లించవచ్చు. ఆ నీటిని కృష్ణా డెల్టాలోని రైతులు

ఉపయోగించుకుంటే ఆ flexibilityతో పైన మనం శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా నీటిని తీసుకుని హంద్రీ-నీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు నీళ్లిచ్చే అవకాశం వస్తుంది. అయితే, తొమ్మిది సంవత్సరాలకంటే ముందు Right Main Canal లో land acquisition వద్దని రైతులు కోర్టుకు వెళ్లారు. నేను ఈ సందర్భంగా ఒకటి ప్రతిపక్షపార్టీ నాయకులను అడుగుతున్నాను. ఈరోజున సభలో మాట్లాడిన వ్యక్తులు తొమ్మిది సంవత్సరాల కాలం ఎక్కడ ఉన్నారని నేను అడుగుతున్నాను. గత ప్రభుత్వాలు ఏం చేశాయని కూడా నేను ప్రశ్నిస్తున్నాను. 1810 ఎకరాలు రూ.700.00 కోట్లు ఈరోజున ఈ ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం క్రింద చెల్లించడం జరిగింది. అది కూడా ఎక్కడా ఒక పైసా అవినీతి జరగకుండా ఉండేందుకు గాను నేరుగా రైతుల బ్యాంక్ అకౌంట్లకు ప్రభుత్వం డబ్బును జమ చేయడం జరిగింది. తద్వారా ఒకవైపు రైతులకు డబ్బు అందిందనే తృప్తి మరోవైపున ప్రభుత్వం ల్యాండ్‌ను తీసుకుని, ఆ భూమిలో పామాయిల్ చెట్లను కూడా కొట్టించి కాలువలను ప్రభుత్వం త్రవ్వించింది. ఇప్పుడే నాకు ఒక విషయం తెలుస్తోంది.

అధ్యక్షా, సభ్యులకెవరికైనా సబ్జెక్ట్ తెలియకపోతే కొంతవరకు స్టడీ చేస్తే చాలా సంతోషం. మీరు పెద్ద కాలువలను తీయాలి, కాలువలనెందుకు చిన్నగా త్రవ్వారని కొంత మంది సభ్యులు అడుగుతున్నారు. 15 వేల క్యూసెక్కుల నీళ్లు రావాలి, ఎందుకు తక్కువ క్యూసెక్కుల నీళ్లు వచ్చాయని కూడా సభ్యులు ప్రశ్నిస్తున్నారు. కానీ, ఈరోజున ప్రభుత్వం ఆలోచించేది కరవు విపరీతంగా ఉంది. నీళ్లు లేవు. మళ్లీ నవంబర్, డిసెంబర్ మాసాలొస్తే గోదావరి నదికి నీళ్లు వచ్చే అవకాశం ఉండదు. ప్రతి ఒక డ్రాప్‌ను, ఎంత వీలైతే అంత నీటిని మనం తీసుకోగల్గితే మనకు ప్రయోజనం చేకూరడమే గాకుండా ఆ నీరు కృష్ణా డెల్టాకు వచ్చినట్లైతే, ఆ నీటిని కృష్ణా డెల్టా దగ్గర ఆదా చేసుకుని శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా హంద్రీ- నీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు నీళ్లు అందించే అవకాశం ఉంటుంది. పోయిన సంవత్సరం ఒక చిన్న ప్రయత్నాన్ని అనంతపురం జిల్లాలో ప్రభుత్వం చేసింది. 16 టిఎంసిల నీటిని అనంతపురం జిల్లాకు అందించాం. చరిత్రలో మొట్టమొదటిసారిగా జిల్లాకు నీళ్లివ్వడం జరిగింది. ప్రస్తుతం 11.5 టిఎంసిల నీటిని అనంతపురానికి ఇచ్చాం. 46 చెరువులకు నీళ్లిచ్చాం. 23 వేల బోర్లు చార్జ్ అయినాయి. తద్వారా 79 వేల ఎకరాల్లో పంట రైతుల చేతికి వచ్చే పరిస్థితి వచ్చింది. కేవలం 11 టిఎంసి నీటికే ఇలాంటి ఫలితాలొస్తే ఈరోజున 80 టిఎంసిల నీళ్లొచ్చి, దేవుడు కూడా కరుణించి, పై ప్రాంతంలో కూడా వర్షం కురిసిన పక్షంలో అన్ని రిజర్వాయర్లకు కనుక నీటిని తీసుకురాగలిగితే అనంతపురం జిల్లాలో గానీ, మొత్తం రాయలసీమ వంటి కరవు ప్రాంతంలో నీటి యెద్దడి తగ్గుతుంది. కరవు కారణంగా ప్రభుత్వం ఇంతవరకు రూ.700.00 కోట్లు పంట నష్టం క్రింద రైతులకు చెల్లించే పరిస్థితి దాపురించింది. అందుకే ప్రభుత్వం ఒక చాలెంజ్‌గా తీసుకుంది. నిన్న కూడా గౌరవ సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు ఒక విషయాన్ని సభలో ప్రస్తావించారు. మీరు పట్టిసీమ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేయగల్గితే "భగీరథుడు" గా చరిత్రలో మిగిలిపోతారని అన్నారు.

వాస్తవంగా మేం చేసేది "భగీరథ ప్రయత్నం" చేస్తున్నాం. తప్పకుండా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయడం కోసం ఎంత డబ్బులైనా పర్వాలేదు. ప్రభుత్వం వెనకడుగు వేయదు.

అధ్యక్షా, మీరు చూశారు. అధికారం చేపట్టిన ఈ పదిహేను మాసాల్లో ఏదైనా ఒక డిపార్ట్‌మెంట్లో నేనేదైనా మాగ్జిమమ్‌గా టైమ్ స్పెండ్ చేశానంటే, అది ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పైనే. చాలా సమయం నేను ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పైనే స్పెండ్ చేశాను. తోటపల్లి రిజర్వాయర్ వద్ద నేను ఒకరోజు పడుకోవడం జరిగింది. కర్నూలు జిల్లాలో ఒకరోజు నిద్ర చేయడం జరిగింది. అదే విధంగా మదనపల్లిలో నిద్రించడం జరిగింది. నేను ప్రాజెక్టుల వద్ద ఎందుకు పడుకున్నానంటే, అధికారులకు ఒక సీరియస్‌నెస్ రావాలి. ఈ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో కూడా అనుకున్నది అమలు చేసే వరకు వదలిపెట్టే ప్రసక్తే ఉండదు అనే మెసెజ్ అధికారులకు ఇవ్వడం కోసం క్షేత్రస్థాయిలో ఉన్నాను. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ఎన్నో రివ్యూ మీటింగులను ప్రభుత్వం నిర్వహించింది. ఈ సందర్భంగా నేను మా ఎమ్మెల్యేలను కూడా అభినందిస్తున్నాను. ఇక్కడే ప్రభాకర్ ఉన్నాడు. ఆయన దెందులూరులో రైతులు తమ భూమిని ఎన్నో సంవత్సరాలుగా ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వానికి ఇవ్వకపోతే నేను గట్టిగా చెప్పిన తరువాత రైతులను ప్రభాకర్ గారు ఒప్పించి ఏకతాటిపైన, ఏకాభిప్రాయంగా సమిష్టిగా అందరిని తీసుకునివచ్చి మొత్తం భూ సేకరణకు సహకరించారు. అదే విధంగా గన్నవరం ఎమ్మెల్యే గారున్నారు. అక్కడ కూడా రైతులు అడ్డుపడగా నేను చెప్పిన కారణంగా ఆ ఎమ్మెల్యే రైతులను ఒప్పించే ప్రయత్నం చేశారు. కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లారు. అందుకు ఎవరు కారణమో, ఏ పార్టీ ఆ విధంగా చేసిందో, మీరే ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరముంది. మీరు ఏ విధంగా అడ్డుకునే ప్రయత్నం చేశారో మీరు కూడా ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి.

అధ్యక్షా, నేను ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నానంటే మీ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడిని పంపించి అంటే తూర్పు గోదావరి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం అధ్యక్షుడిని పంపించి అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ అధ్యక్షుడు రైతుల వద్దకు పోయి, ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఈ రెండు జిల్లాలకు నీళ్లు రావని, ఉభయ గోదావరి జిల్లాలు ఎడారిగా మారిపోతాయని రైతులను రెచ్చగొట్టారు. మా ఎమ్మెల్యేలందరు కూడా ఒకటే ఆలోచించారు. మాకు నీళ్లిచ్చినంతవరకు ఇచ్చిన తరువాత సముద్రంలోకి పోయే నీటిని రాయలసీమ ప్రాంతానికి తీసుకుపోయి, ఆ ప్రాంతాన్ని కాపాడితే మేం ఆనందపడతామని ఎమ్మెల్యేలందరూ కూర్చొని ఒక నిర్ణయం చేశారు. ఆరోజున మన ఎమ్మెల్యేలందరూ కలిసి ఒక మాట చెప్పారు. ఎమ్మెల్యేలనందరిని కూర్చోబెట్టి చెప్పడం జరిగింది. వాళ్లకేమి ఇబ్బంది కల్గకుండా ఉండేందుకు లెవెల్స్‌ను కూడా అందుకు తగ్గట్టుగా పెట్టడం జరిగింది. తద్వారా ఆ ప్రాంతానికి నీటి వల్ల ఎటువంటి వ్యత్యాసం కల్గకుండా ప్రాజెక్ట్ లెవెల్స్‌ను ఫిక్స్ చేయడం జరిగింది. ఉభయ గోదావరి జిల్లాలోని రైతుల పంటలకు పూర్తిగా నీళ్లు వచ్చిన తరువాత, ఏ ఒక్కరికీ అపోహ లేకుండా పైన

వచ్చే నీటిని తీసుకుని కృష్ణా నదికి తీసుకురావడం జరుగుతోంది. అదే విధంగా ఫారెస్ట్ క్లియరెన్స్‌లు కూడా లభించడం జరిగింది. ఎన్నో సంవత్సరాలుగా మీరు పట్టించుకున్న పాపాన పోలేదు. హంద్రీ- నీవాలో గానీ, గాలేరు- నగరి లో గానీ, తెలుగుగంగలో గానీ, స్వర్ణముఖి, సోమశిలలో గానీ లేకుంటే Right Main canal వంటివాటికి కూడా మీరు ఆనాడు ఫారెస్ట్ క్లియరెన్స్‌లు తెప్పించే పరిస్థితి లేకుండా పోయింది. వాటన్నింటిని క్లియర్ చేయించాం. ఇవన్ని కూడా రియల్ టైమ్‌లో క్లియర్ చేయించిన ఘనత మాకే దక్కింది. జలవనరుల శాఖ మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారు ఒకసారి కాదు వంద సార్లు ప్రాజెక్టు వద్దకు వెళ్లి ఉంటాడు. అందుకు గాను మా అధికారులను కూడా అభినందిస్తున్నాను. దీనినొక సవాలుగా అధికారులు తీసుకున్నారు. ఎట్టిపరిస్థితుల్లో రాయలసీమ ప్రాంతానికి నీళ్లివ్వాలని, ఒక సవాలుగా తీసుకుని ముందుకుపోతుంటే మళ్లీ మీరు చౌకబారుగా అవినీతి ఆరోపణలని, ఇంకొకటని మాట్లాడుతున్నారు. బాధేస్తుంది. ఒక మంచి పని చేసినప్పుడు మన బి.జె.పి. ఫ్లోర్ లీడర్ గారు చెప్పినట్టుగా మీరు అభినందించాలనుకుంటే అభినందించండి గానీ ఒకవేళ అభినందించడానికి మీకు వీలులేకపోతే, ఆ ఉదార స్వభావం లేకుంటే గమ్మున ఉంటే పర్వాలేదు గానీ రాళ్లేసే ప్రయత్నం చేయొద్దని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని కోరుతున్నాను.

35/3-10 PM

అధ్యక్షా, మీరు అన్ని ప్రయత్నాలను చేశారు. ఒక ప్రయత్నం కాదు, ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలూ చేశారు. ఎన్ని ప్రయత్నాలు చేసినా ధృడ సంకల్పంతో ఉన్నాం. ఆరోజు మీ మాట నేను విని ఉంటే, ఈరోజు పట్టిసీమ వచ్చేది కాదు. రాయలసీమకు నీళ్లు వచ్చేవి కావు, రాయలసీమ ఇబ్బందులు తగ్గేవి కాదు. ఇప్పటికి కూడా మీరొక నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. ఇంత సమయం మాట్లాడినా, నెహ్రు గారికి రెండవ సారి మైకు ఇచ్చినా ఇంకా కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. ఏం చెప్పాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు తప్ప, మీకు క్లారిటీ వచ్చినట్లు లేదు. ఒక వేళ మీరు చెప్పినట్లు బాధ్యత మా మీద పెట్టి వాటర్ పట్టమంటే, మీకే ఆపని అప్పగిస్తాం. అదేదో చేసి చూపించండి, నేను ఒప్పుకుంటాను. లేనిపోని అపోహలు వచ్చే విధంగా మీరు మాట్లాడటం కరెక్ట్ కాదు.

మీరు ఏలేరు లిఫ్ట్ కెనాల్ అని ఇంకొక మాట మాట్లాడారు. ఏలేరును కూడా ఆరోజు నేను అధికారంలో ఉండగానే శాంక్షన్ చేశాను. మీకూ ఐడియా ఉంది. చాగల్‌నాడు ఆరోజు శాంక్షన్ చేశాం. ఈరోజు మీరు చూస్తే 8000 క్యూసెక్స్, ఆరోజు 150 క్యూసెక్స్, నూటయాభై ఎక్కడా ఎనిమిది వేలు ఎక్కడా-అది కూడా మీరు ఆలోచించుకోవల్సిన అవసరం ఉంది. కాలువలు త్రవ్వాం. చాలా ఎక్సర్‌సైజ్ చేశాం. ఈరోజు ఒక్కొక్క చోట 500 పొక్లెయిన్స్, 1200 టిప్పర్స్ పెట్టాం. కలెక్టర్స్‌ను, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ మొత్తాన్ని అక్కడే పెట్టాం. రాత్రింబవళ్లూ

అక్కడే పడుకున్నారు. అక్కడుండే, ఎర్రకాలువ, రామిలేరు, కందలేరు, బుడమేరు, కొవ్వాడ ఇవన్నీ కూడా యాక్విడెక్ట్స్ కట్టాలంటే యాక్విడెక్ట్స్ కట్టాం. కొన్నిచోట్ల తాత్కాలికంగా పైప్ లైన్స్ వేసి బైపాస్ రోడ్ కూడా ఇప్పించాం.

ఇవన్నీ ఎందుకు చేశామంటే, ఈ సంవత్సరం 20 నుండి 30 టిఎంసీల నీరు తీసుకు రాగలిగితే, ఆ 20–30 టిఎంసీల నీరు అదనంగా అటు ఇవ్వగలిగితే, కొంతవరకు అయినా రిలీఫ్ వస్తుందని మేము చేశాం. తాటిపూడి లిఫ్ట్ ఇరిగేషన్ నేను అధికారంలో ఉన్నప్పుడే ప్రారంభించాం. అందులో స్థానిక జిల్లాకు నీరు ఇచ్చిన తరువాత మిగిననీరును వినియోగించాం. అక్కడ పంప్స్ ఉపయోగిస్తుంటే, స్థానిక మీ శాసనసభ్యుడు అపోజ్ చేశాడు. అక్కడకు మా శాసనసభ్యుడు వస్తే, నేను మీటింగ్‌లో చెప్పాను వీళ్లు ఎక్కడికక్కడ రాజకీయం చేస్తున్నారు, స్థానికంగా అక్కడ అవసరమైన నీటిని నినియోగించుకున్న తరువాతనే మిగిలిన నీళ్లు ఇతర ప్రాంతానికి వాడుకుంటాం తప్ప స్థానికంగా ఏ ఒక్క ఎకరా పంట కూడా నీరులేక ఎండిపోకూడదని చెప్పాను. ఇప్పటికైనా సరే మీరు కొంత మంచిగా ఆలోచించండి. రాజకీయాలొద్దు, చెడు ఆలోచనలు వద్దు, చెడగొట్టాలని ప్రయత్నం చేస్తే చెడిపోయేది మీరే. ఆ విషయం కూడా మీరు గుర్తుంచుకోండి. మొన్న కూడా ఆ సమస్య వస్తే చెప్పాను. మళ్లీ మళ్లీ చెప్పాల్సి వచ్చింది. అందుకే మీకు దుష్ట ఆలోచనలు ఉన్నాయి కాబట్టి, మళ్లీ చెబుతున్నాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో ఒక్క ఎకరా పంట కూడా నీరు లేక ఎండిపోకూడదు.

అక్కడ పంటలు నీరందక ఎండిపోకుండా పూర్తిగా కాపాడిన తరువాతనే, ఆనీరు వేరే ప్రాంతానికి వెళ్తాయి తప్ప, ఆ జిల్లాకు అన్యాయం చేసే సమస్యే లేదని నేను మీకు తెలియజేస్తున్నాను. మీరు మాట్లాడుతున్నట్లు పబ్లిసిటి కోసం మేము చేయడం లేదు. ఏదో 50 నుండి 100 క్యూసెక్స్ నీటిని కృష్ణానదిలో కలుపడం ద్వారా వినియోగించుకో గలిగితే నదుల అనుసంధానం జరిగిందని చెప్పుకోవచ్చు అనే ఆలోచనతో మాట్లాడుతున్నారు. మా ఉద్ధేశ్యం అది కాదు. వీలైనంత తొందరలో పూర్తి చేస్తాం. మార్చి 29వ తారీకు తెలుగుదేశంపార్టీ పెట్టిన రోజున ఇది ప్రారంభించాం. అదేరోజు ప్రజలకు చెప్పాం. ఆగస్టు 15వ తేదీన జాతికి అంకితం చేస్తామని చెప్పాం. నేను జాతికి అంకితం చేస్తున్నానే తప్ప, నీళ్లు ఇస్తామని ఎక్కడా చెప్పలేదు. దానిని కూడా మీరు విమర్శిస్తున్నారు.

నేను ఆరోజు చెప్పాను. అంకితం చేసిన తరువాత మొదటి వారంలో అంటే, సెప్టెంబర్ రెండవ వారంలో నీళ్లొస్తాయని ఆరోజే చెప్పాను. దానికే నేను ప్రయత్నం చేస్తున్నాను. ఇంకొక ప్రక్క తాడిపూడి ద్వారా ఏనీళ్లు వస్తున్నాయో ఆనీళ్లను మూడు రోజుల క్రిందే కాలువలకు వదిలాం, వస్తున్నాయి. ఈ మధ్య ఉండే వాగులు, వంకల నుండి వచ్చే నీటిని కలుపుకుంటున్నాం. ఆ జిల్లాలో కొల్లేరు సరస్సు ఉంది, అక్కడ నీళ్లు కావాలి. పశ్చిమ గోదావరికి కొంత వరద నీరు కా వాలి.

అక్కడ మిగిలిన నీళ్లు కుడి కాలువకు మళ్లించి, ఆ నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ ద్వారా వచ్చే నీటిని మెత్తాన్ని ఉపయోగించుకొని ఇక్కడకు పంపిస్తాం. ఈ నీళ్లలోనుంచి కొన్ని నీళ్లు వేరే రాష్ట్రాలకు పోతాయంటూ మాట్లాడారు. ఇక్కడొక విషయం గుర్తుంచుకోవాలి 80 టిఎంసీల నీరు వస్తే, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు పోతాయి. అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు వచ్చినప్పుడు మనకు ఒక సెక్యూరిటీ వస్తుంది. ఒకవేళ మనకు షార్ట్‌ఫాల్ నీరు అందేది ఉంటే, కృష్ణానదికి నీరు తక్కువ వస్తే, ఆ తరుగు నీటిని పూర్తి చేసుకునే అధికారం, అవకాశం గోదావరి నీటిని పూర్తిగా వాడుకునే స్వేచ్ఛ మనకుంది, అది ముఖ్యమైన విషయం అని మీరు గుర్తుంచుకోవాలి.

కొన్ని వేల టిఎంసీల నీళ్ళు సముద్రంలోకి పోతున్నాయి. కొన్ని వందల టిఎంసీల నీరు మనం తెచ్చుకోగలిగితే సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితి వస్తుంది. చైనాను చూస్తే పశ్చిమం నుండి ఉత్తర చైనా వరకు ఉన్న మొత్తం నదులు అనుసంధానం చేశారు. నదుల అనుసంధానం ప్రారంభించింది ఆనాటి ప్రధాని వాజ్‌పాయ్ గారు. ఈనాటి రైల్వే మంత్రి శ్రీ సురేష్ ప్రభును ఆనాడు ఛైర్‌పర్సన్‌గా నియమిస్తూ, నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారు. కాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ విషయంపై అశ్రద్ధ చూపించారు. గత పది సంవత్సరాలుగా నదుల అనుసంధానంపై శ్రద్ధ వహించి అనుసంధానం జరిగి ఉంటే మనకు ఈ సమస్య ఉండేది కాదు. మీరు ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోవాలి. ఇటీవల సుప్రీం కోర్టు "నదులు అనుసంధానం చేయండి, దీనిపై ఏ మాత్రం ఏమరుపాటు తగదు" అంటూ డెసిషన్ ఇచ్చింది. దీనిపై మీరేమి చర్యలు తీసుకుంటున్నారో ఎప్పటికప్పుడు చెప్పమని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చే పరిస్థితి వచ్చింది.

దేశంలో మొట్టమొదటిసారిగా నదుల అనుసంధానం గోదావరి నుండి కృష్ణానదికి జరుగుతుంది. ఇది ఒక చరిత్ర. చరిత్ర ఉన్నంత వరకు చెప్పుకోవలసిన విషయం ఇది.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు.)

గోదావరికి కృష్ణానదిని అనుసంధానం చేసుకున్న తరువాత, నీరు సముద్రంలోకి పోకుండా పెన్నా నదిని కూడా అనుసంధానం చేసుకోవల్సిన అవసరం ఉంది. సోమశిలకు నీళ్ళు తెచ్చుకొనే అవకాశం ఉంది. అక్కడ నుండి కండలేరుకు నీరు తీసుకుపోయే అవకాశం ఉంది. ఇందుకు కొంత డబ్బు ఖర్చు అయినా పనులు చేయడానికి ముందుకు పోతామని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను. ఈ సంవత్సరం గోదావరి నుండి వచ్చే నీరు, పట్టిసీమ, తాడిపూడి, మధ్యలో వచ్చి కలిసే నీరు 20–30టిఎంసీల వరకు వచ్చే నీటిని ఉపయోగించుకునేందుకు ఆలోచిస్తున్నాం. ఆ నీరు తెచ్చుకునేందుకు ఒక టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టుకున్నాం. అందుకు ప్రణాళికలు ఏర్పాటు చేసుకున్నాం. సెప్టెంబర్‌లో నాలుగు, అక్టోబర్‌లో ఏడు, నవంబర్ నెల నాటికి ఎనిమిది పంప్స్ పెట్టాలని మొత్తం 14టిఎంసీల నీటిని లిఫ్ట్ చేయాలనీ, ఇది కాకుండా

తాడిపూడి నుండి మూడు టిఎంసీల నీటిని ఇవి కాకుండా మధ్యలో 10 నుండి 15 టిఎంసీల నీరు వస్తే, దగ్గర దగ్గర 30 టిఎంసీల నీటిని తీసుకు రావాలని ఆలోచిస్తున్నాం.

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు అన్యాయం జరుగుతుందని చెడుగా ప్రచారం చేస్తున్నారు. అందుకే మళ్లీ చెబుతున్నాను. నా జీవితంలో ఆ రెండు జిల్లాలకు అన్యాయం చేసే పరిస్థితి ఉండదు. అక్కడ ఉన్న ప్రజానీకం నన్ను అర్థంచేసుకున్నారు. మీ రాజకీయ పార్టీలు-మీరు కావాలని అర్థం చేసుకోకుండా మీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు. ఆ రెండు జిల్లాల ప్రజలు నామీద వారికున్న నమ్మకంతో ఇప్పుడు కూడా పూర్తిగా సహకరిస్తున్నారు. అందుకు వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ఈరోజు మీరు డబ్బులు ఖర్చుపెట్టలేదని మాట్లాడారు. నాకు కొన్ని ప్రాధాన్యతలున్నాయి. ఉత్తరాంధ్ర బాగుపడాలి. వంశధార పూర్తిచేయాలి. వంశధార ద్వారా సముద్రంలోకి పోయే నీరు ఉంది. దానిపై కూడా ప్రాధాన్యత పెట్టాను. అందుకు మొన్ననే ఒక ప్రాజెక్టు కూడా ఆలోచించాము.

36/3-20 PM

Investigation చేస్తున్నాం. వంశధార నుంచి సోంపేట నియోజకవర్గానికి ఇచ్ఛాపురం వరకూ ఒక బ్యారేజీని కట్టి అక్కడ నీళ్లు ఇవ్వగలిగితే, అదనంగా 3 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. దానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నాం. నాగావళి, తోటపల్లి ఇవన్నీ కూడా పూర్తి చేసి ఆ రెండు జిల్లాలను పూర్తిగా ఆదుకోవడానికి ఆలోచన చేస్తున్నాం. కాబట్టి ఏవిధంగా అవకాశముంటే ఆవిధంగా వంశధార, నాగావళిని పూర్తిచేయడం, ఇంకా అవసరమైతే పోలవరం ప్రాజెక్టు ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి ఆ జిల్లాలకు శాశ్వతంగా నీటి పరిష్కారం చేస్తాం, దాంట్లో అనుమానం లేదు అని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఈ రెండు సంవత్సరాల్లో వంశధారకు రూ.33 కోట్లు, తోటపల్లికి రూ.42 కోట్లు పెట్టాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.1,222 కోట్లు, అదేవిధంగా పట్టిసీమకు రూ.725 కోట్లు ఖర్చు పెట్టాం. కొంతమంది మాట్లాడుతున్నారు. ఏమనాలో నాకైతే అర్థం కావడం లేదు. నేను పోలవరానికి వ్యతిరేకమట. పోలవరం ఇదొక కల. తప్పకుండా ఇప్పటికే నాలుగైదు సార్లు పోలవరం ప్రాజెక్టు దగ్గరకు వెళ్లాను. పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే వరకు గ్రావిటీతో 2018వ సంవత్సరానికి నీళ్లు తెచ్చేవిధంగా అన్ని కార్యక్రమాలూ చేపడతాం. దీంట్లో అనుమానం అవసరం లేదు. (అధికారపక్షం నుండి చప్పట్లు) పట్టిసీమకు ఎంత స్పీడుతో పనిచేశామో, దీనికంటే స్పీడుతో పనిచేసి పోలవరం పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకొంటుంది. మీరు చేసిన చాలా అవకతవకలు, ఆరోజు చేసిన తప్పుడు విధానాలు మా వెనకాల పడే పరిస్థితి వస్తోంది. అయినా కూడా ఒక్కోదానిని పరిష్కారం చేసుకుంటూ వస్తున్నాం. పరిష్కారం చేసుకొని ఎవరైతే కాంట్రాక్టరున్నారో వారికి కూడా హెచ్చరిక చేశాను. ఎవరైనా ఈ రాష్ట్రంలో పనిచేయకపోతే మీరు ఉండడానికి అర్హత లేదు. మీరు గానీ అడ్డం తిరిగి కోర్టుకు పోయి కావాలని లిటిగేషన్ పెట్టి కూర్చుంటే, అవసరమైతే బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని చాలా స్పష్టంగా చెప్పి వాళ్లతో కూడా పని చేయిస్తున్నాం. దానివల్లనే ప్రతీ ఒక్క పనిని పూర్తి చేసే ఆలోచన చేస్తున్నాం. మీరు చూస్తే

ఈరోజు చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.120 కోట్లు ఇచ్చాం, పులిచింతలకు రూ.246.79 కోట్లు ఖర్చు పెడుతున్నాం, నాగార్జునసాగర్ ఆధునికీకరణ కోసం రూ.402 కోట్లు, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు రూ.368 కోట్లు, ఇంకోవైపు సోమశిల స్వర్ణముఖికి రూ.222 కోట్లు,అదేవిధంగాసోమశిల హై లెవెల్ లిఫ్ట్ కెనాల్‌కు రూ.222 కోట్లు ఖర్చు పెట్టాం. గాలేరు నగరికి రూ.268 కోట్లు, హంద్రీనీవాకు రూ.666 కోట్లు, SRBC కు రూ.74 కోట్లు, PABR కు రూ. 50 కోట్లు, తారకరామ తీర్థసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టుకు రూ.55 కోట్లు, గోదావరి డెల్టా ఆధునికీకరణ కోసం రూ.342 కోట్లు, కృష్ణా డెల్టా ఆధునికీకరణ కోసం రూ. 425 కోట్లు ఖర్చు పెట్టాం. పోయిన సంవత్సరంలో మీరందరూ కూడా బడ్జెట్ మొత్తం తక్కువ ఉందని అన్నారు. ఆరోజు రూ.3,210 కోట్లు పెట్టాం. అయితే మేం ఖర్చు పెట్టినది రూ.3,910 కోట్లు. ఈ సంవత్సరం మేం రూ.4,675 కోట్లు బడ్జెట్‌లో పెట్టి, ఇప్పటికి 5 నెలల్లో రూ.4,656 కోట్లు ఖర్చు పెట్టాం. మీరు capacity పెంచుకోండి అని నేను ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కి ఒకటే చెప్పాను. అవసరమైతే బడ్జెట్ లేకపోతే అప్పు తీసుకొస్తాం. ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇస్తాం. ఈ రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తయారుచేసే వరకూ నిద్రపోమని చాలా స్పష్టంగా చెప్పాం. దీనికి మేము కట్టుబడి ఉన్నాం. ఈ రెండు సంవత్సరాలలో మీరు చూస్తే 15 నెలలో మేం ఖర్చు పెట్టినది మొత్తం రూ.8,567 కోట్లు. మీరు ఈ విషయం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది.

ఇంకోపక్కన పోలవరం ప్రాజెక్టు ఉంది. దీనికి అన్ని క్లియరెన్స్‌లూ వచ్చాయి. మొన్ననే పార్లమెంట్‌లో మంత్రిగారు సమాధానం చెప్పినప్పుడు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఇప్పటికి మీరు చూస్తే, Site Clearance from Minister of Environment and Forests Ðèþartment¨, Environment clearance from MoEF అది కూడా రావడం జరిగింది. Papikonda Wild Life Sanctuary Area clearance from MoEF ఆ క్లియరెన్స్ కూడా వచ్చింది. Clearance of resettlement and rehabilitation plan for Scheduled Tribe Project effected families from Ministry of Tribal Welfare ఇది కూడా క్లియరెన్స్ వచ్చింది. In principle Approval for diversion of forest area from MoEF ఇది కూడా వచ్చింది. Techno economic Approval of Advisory Committee CWC Minister of Water Resources కూడా వచ్చింది...¨. Investment clearance కూడా వచ్చింది. ఇది కాకుండా Final Approval on Forest Clearance ఇది కూడా రావడం జరిగింది. The Polavaram Authority has been constituted. Recent గా అది కూడా 28.05.2014 లో Constitute చేశారు. జనవరి 2015 నుంచి వర్క్ ప్రారంభమయ్యింది. ఈ ప్రాజెక్టుని 2018కి పూర్తి చేస్తామని, Government of India కూడా commit అయ్యే పరిస్థితికి వచ్చారు. అటు Government of India గాని, ఇటు రాష్ట్రప్రభుత్వం గాని ఎట్టి పరిస్థితిలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలి అని చాలా స్పష్టంగా ఉన్నాం. నేను మిమ్మల్నందర్నీ ఒకటే కోరుతున్నాను. ప్రభుత్వం నీరు-చెట్టు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. అన్ని చెరువులలో

పూడికలు తీయడం, అదేవిధంగా water bodies ను establish చేయడం ఇవన్నీ కూడా తీసుకొచ్చాం.

రెండు నదుల అనుసంధానానికి ప్రాధాన్యత ఇచ్చాం. మూడు కాలువలు ఏవైతే ఉన్నాయో, ఇవన్నీ వార్‌ఫుటింగ్‌లో చేయిస్తున్నాం. నేను మా అధికారులకు ఒకటే చెప్పాను. వర్షాకాలం అని వదిలిపెట్టొద్దండీ. ఎంత సమయం మనం పనిచేయగలిగితే అంతవరకూ పనిచేయించండి. కాంట్రాక్టర్లకు కూడా ఇబ్బంది లేకుండా నేను చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చాను. అవసరమైతే వాళ్లు చేసిన పనికి వారానికి ఒకసారి, 15 రోజులకొకసారి బిల్లు ఇవ్వండి. ఎవరైనా పని చేయను అంటే మాత్రం వదిలిపెట్టే సమస్య లేదు. అవసరమైతే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, వాళ్లని ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా ఎక్కడా పనులు చేయనీయకుండా చేస్తామని చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చాం. మేం ఇలాంటి ఆదేశాలిచ్చి పనులు చేయిస్తూపోతూ ఉంటే, మీకు దిక్కు తోచని పరిస్థితిలో మీరు మామీద విమర్శలు చేస్తున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వ్యవస్థలో ఒక కదలిక తీసుకొచ్చాం. ప్రాధాన్యతలు లేకుండా, ఇష్టానుసారంగా మీరు పనులు చేసి ఏ ప్రాజెక్టూ పూర్తిచేయకుండా, ఏవైతే మేము ఆరోజు ఆరోపణలు పెట్టామో అవి నిజమని మీరు నిరూపించారు. మీ చిత్తశుద్ధిని మేం శంకించాల్సిన అవసరం వచ్చింది. ఎందుకంటే ఏ ప్రాజెక్టును కూడా ఒక time bound programme లో మీరు పూర్తి చేయలేదు. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మేం సంతోషపడేవాళ్లం. కాలువల్లో డబ్బులు పెట్టారు. పక్కపక్కనే రెండు రెండు కాలువలు తవ్వారు. ఈరోజు మనం చూస్తున్నాం. ఒకపక్క పోలవరం కాలువ ఉంది. Right Main Canal. ఇంకోపక్క తాటిపూడి ఉంది. ఇంకో వైపు చూస్తే పుష్కర ఉంది. Left Main Canal వచ్చింది. దీనివల్ల రెండు వైపులా మళ్లీ culverts రావాలి. దారులు రావాలి. రైతులు పొలాలకు పోవాలంటే ఇబ్బందులు వచ్చాయి. అన్ని సమస్యలూ మీరు క్రియేట్ చేసే పరిస్థితికి వచ్చారు. అయితే ఈరోజు ఈ ప్రభుత్వం వాళ్లు చేసే విమర్శలు పట్టించుకుంటే పని ఆగిపోతుంది కాబట్టి, ఎట్టి పరిస్థితిలో పనులన్నీ పూర్తి చేయాలని ఒక ప్రాధాన్యతా క్రమంలో పెట్టుకుని పూర్తి చేస్తున్నాం. ఈరోజు మీరు చూస్తే హంద్రీనీవా ద్వారా ఈ సంవత్సరం పుంగనూరు వరకూ నీళ్లు తీసుకుపోవాలని ఒక ప్రణాళిక పెట్టుకుని ముందుకుపోతున్నాం. రాబోయే సంవత్సరంలో చిత్తూరు వరకూ పోవాలని, కుప్పానికి కూడా తీసుకుపోవాలని ఇంకో ప్రణాళిక తీసుకొని దానిని పూర్తి చేస్తున్నాం. ఇంకోపక్క మీరు చూస్తే గాలేరునగరి ఈ సంవత్సరం కనీసం గండికోటకు నీళ్లు తీసుకుపోవాలని, ఎట్టి పరిస్థితిలో జరగాలని దానికొక ప్రణాళిక పెట్టుకున్నాం. దానికి ఎంత డబ్బులు కావాలన్నా ఇస్తున్నాం. మీరు Land Acquisition ను oppose చేస్తారు. మీ అందర్నీ నేను అడుగుతున్నాను. మీరు Land Acquisition ను oppose చేస్తే మీ ఊరికి నీళ్లు రావాలంటే ఎక్కడ్నుంచి వస్తాయని అడుగుతున్నాను. ఆకాశంలో నుంచి వస్తాయా మీకు నీళ్లు? నీళ్లు రావాలంటే ల్యాండు కావాలి. కాలువలు తీయాలి. పైనుండే వాళ్లు మాత్రం మీకు ల్యాండ్ ఇవ్వాలి, మీ రాజకీయాల కోసం మాత్రం మీరు ల్యాండ్ ఇవ్వొద్దు అని రెచ్చగొట్టాలి. ఇదెక్కడి

న్యాయమండీ ఇది? ఈ దేశం ఏ దారిలో పోతుందని మిమ్మల్ని అడుగుతున్నాను. దిల్లీలో అదే జరిగింది. ఇక్కడా ఇలాగే చేస్తున్నారు. Land Acquisition ను oppose చేసే వ్యక్తులు ప్రాజెక్టులు కావాలని అడిగే అర్హత కూడా లేదు. ఆ విషయం మనం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఇంకోపక్కన రాబోయే సంవత్సరం గండికోట నుంచి నీళ్లు అన్నీ కూడా తిరుపతికి తీసుకుపోవడానికి ఆలోచన చేస్తున్నాం. అది కూడా బాలాజీ రిజర్వాయరు. అక్కడ చూస్తే, ఆ హిల్స్ అన్నీ కూడా టన్నల్స్ తీయాల్సిన అవసరం ఉంది. బాలాజీ రిజర్వాయరు పూర్తి చేయవలసిన అవసరముంది. బాలాజీ రిజర్వాయర్‌కు కొంత సమయం పడుతుంది. అందుకనే రిజర్వాయర్‌ను ఈ సంవత్సరం పూర్తి చేస్తాం. ఈ టన్నల్ కొట్టాలంటే కనీసం 18 నెలలు లేదా 2 సంవత్సరాలు పడుతుంది. దానికోసం ఆలోచించి ఎట్టి పరిస్థితిలోనైనా సోమశిల, స్వర్ణముఖి నీళ్లు తీసుకొచ్చి బాలాజీ రిజర్వాయర్‌లో పెట్టడం జరుగుతుంది. అది కూడా ఈ సంవత్సరం అవుతుంది. దానికి కూడా డిసెంబర్‌కు టార్గెట్ ఇచ్చి పూర్తి చేస్తున్నాం. వెలిగొండ ప్రాజెక్టు విషయానికొస్తే దీనికి నేనే foundation వేశాను. ఆరోజున అది కరవు ప్రాంతం. ప్రకాశం జిల్లా ఇబ్బందుల్లో ఉంది. దానిని కూడా వార్‌ఫూటింగ్ లో చేస్తున్నాం. ఈ సంవత్సరం దానిని పూర్తి చేసి వచ్చే సంవత్సరానికి కొన్ని నీళ్లు తీసుకురావడం, భవిష్యత్‌లో పూర్తి చేస్తే కరవు ప్రాంతాలైన ప్రకాశం జిల్లాలోని మెట్ట ప్రాంతాలు, నెల్లూరు జిల్లాలో ఉదయగిరి, కడపజిల్లాలోని బద్వేలు ప్రాంతాలకు కూడా నీళ్లు వచ్చే అవకాశం ఉంటుంది.

37/3-30 PM

నేను మొత్తం సమగ్రంగా ఆలోచిస్తున్నాను. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలూ, అన్ని జిల్లాల గురించీ ఆలోచిస్తున్నాను. ఈరోజు అనంతపూర్ జిల్లాలో కరువు వచ్చిందంటే , రైతాంగం, రైతు కూలీలు వలసపోతున్నారంటే, దానికి కారణం మనమే. రాయలసీమలో నీళ్ళు ఇవ్వగలిగితే, బ్రహ్మాండమైన Horticulture crops వస్తాయి. ఆంధ్రా కంటే బ్రహ్మాండంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఒక్క అనంతపూర్ జిల్లాలో 20, 25 Horticulture crops ను పండిస్తున్నారు. బ్రహ్మాండమైన ఆదాయాన్ని రాబట్టే పరిస్థితికి వచ్చారు. ఇవన్నీ కూడా సమగ్రంగా మేము ఆలోచించినప్పుడు, మీరు కూడా వీలైతే సహకరించండి. రాళ్ళు వేసేది మానండి. అడ్డుపడడం మానండి. ఒకటి మాత్రం నేను హామీ ఇస్తున్నాను. మీరు ఎంత మంది, ఎన్ని విమర్శలు చేసినా, మేము అనుకున్న మంచిపనిని logical గా తీసుకుపోయే వరకు వదిలి పెట్టే పరిస్థితి లేదు. భయపడే సమస్య అంతకంటే లేదు. ఆ ఫలితాలే మీరు ఈరోజు చూస్తున్నారు.

పట్టిసీమ గురించి మీరు ఎగతాళి చేశారు. అసాధ్యమన్నారు. ప్రజల్ని కూడా మభ్యపెట్టారు. ప్రజల్ని కూడా confuse చేశారు. War-footing లో చేశాం. ఐదారు సార్లు అక్కడికి నేను వెళ్ళాను. కాంట్రాక్టర్లకు చెప్పాను. అక్కడుండే అధికారులకి చెప్పాను. ఇది మీ బాధ్యత. ఏ పని ఎప్పుడు చేయాలో, చాలా స్పష్టంగా ఆదేశాలిచ్చాను. దాన్ని పర్యవేక్షించాం. దాని ఫలితమే ఇప్పుడు మీరు చూస్తున్నారు. సంవత్సరంలోపల అది చేయడం వీలు కాదని, ఈ

ప్రభుత్వం చేయలేదని మీరు విమర్శలు చేసినప్పటికీ మేం పట్టించుకోకుండా ఆరేడు నెలల్లో నీళ్ళు తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ జ్యోతుల నెహ్రూ ః (మైకు లేకుండా) నీళ్ళు ఎక్కడ?

శ్రీ నారా చంద్రబాబునాయుడుః వస్తున్నాయ్. నువ్విట్లనే అనుకుంటూ ఉంటే ఏమీ ఉండదు కదా నెహ్రూ? వస్తున్నాయ్ నీళ్ళు. నీకు కళ్ళుంటే నీ ప్రక్కనే ఉంటాయి చూడొచ్చు. రేపు సెప్టెంబరు 10వ తారీఖునాడు అక్కడికెళ్ళు. ఏంజరిగిందో నువ్వు చూడు. అక్కడ నీళ్ళొస్తాయో, లేదో చూడు. లేకపోతే నీకంత తెలివుంటే, (నవ్వుతూ) ముందుగానే వెళ్ళి, ఆ నీళ్ళు లిఫ్ట్ చెయ్యి. దానికి నేను సంతోషపడతా. ఊరికే విమర్శించడం కాదు. It is happening. అదేమాదిరిగా కాలువలు అన్నావు. ఏంటి కాలువ గురించి నేను చెప్పేది? కాలువలు తవ్వుతున్నాం. నీళ్ళు రావాలి. మొత్తం కాలువలు తవ్వడానికి టైమ్ పడుతుంది. ముందు నీళ్ళు రావడానికి కాలువలు సగం తవ్వేశాం. ఆ సగంలో నీళ్ళు వస్తాయ్. మళ్ళీ నీళ్ళు అయిపోయిన తరువాత టైం ఉంటుంది. మిగిలిన కాలువ తవ్వుకుంటాం. ఆ తరువాత మళ్ళీ వర్షాకాలంలో నీళ్ళు తెస్తాం. మళ్ళీ సమ్మర్‌లో లైనింగ్ చేస్తాం. ఒక పద్ధతి ప్రకారం పోతాం. నువ్వు అది అర్థం చేసుకోకుండా విమర్శించాలని విమర్శిస్తే ఆ కాలువంతా తవ్వే వరకు నీళ్ళే రాకూడదు, పోలవరం పూర్తయ్యేవరకు రాయలసీమను ఎండబెట్టాలంటే, రాయలసీమలో ఉండే ప్రజానీకం చనిపోయిన తరువాత మీరు నీళ్ళిస్తారా? అంటే మీరు శవయాత్ర చేయాలనుకుంటున్నారా? నాకు అర్థం కాలేదు. నేనడుగుతున్నాను మిమ్మల్ని. వాళ్ళకు తాగేందుకు నీళ్ళివ్వాలి అంటే ఐదేళ్ళు వద్దండి అంటే మీ ఆర్గ్యుమెంట్ ఏంటి? పోలవరం పూర్తయ్యే వరకూ రాయలసీమకు నీళ్ళివ్వద్దంటున్నారు.

ఇప్పుడే బుచ్చయ్యచౌదరి గారు చెప్పారు. 80 TMC నీళ్ళు, 8 లక్షల ఎకరాల్లో పంటలు వస్తాయి. 8 లక్షల ఎకరాల్లో పంట వస్తే, ఎకరానికి రూ.15000లు లాభం వేసుకున్నా, రూ.1200 కోట్లు. త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుంది. మళ్ళీ ఈ పంపులు వేస్ట్ కావు. ఆ విషయం కూడా మీరు గుర్తుపెట్టుకోవాలి. ఈ పంపులను నేను తీసుకువెళ్ళి, ఎక్కడ water lift చేయాలన్నా, నేను ఉపయోగించుకుంటా. కాబట్టి, ఆవిధంగా ఎక్కడికక్కడ అనుసంధానం జరుగుతున్నప్పుడు, ఏ ఒక్క పైసా కూడా వేస్ట్ అయ్యే పరిస్థితి లేదు. నాకు ఒక స్పష్టత ఉంది. మీకు confusion ఉంది. దానికి కారణం, issue మీద మీకు క్లారిటీ లేదు. ఇది జరిగిపోతే, (నవ్వుతూ) మీ భవిష్యత్తు ప్రశ్నార్థకం అయిపోతుంది. అందుకని మీరు ఇది జరగనీయకుండా, ఎన్ని అడ్డంకులు పెట్టాలో అన్ని అడ్డంకులు పెడుతున్నారు. కానీ, మీరు ఎన్ని అడ్డంకులు పెట్టినా ఒకటే చెప్తున్నా, ప్రజలు మామీద నమ్మకం పెట్టుకున్నారు. మీరు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. తరతరాలుగా ఎన్నో సంవత్సరాలుగా మోసాలు చేశారు. ఎన్టీ రామారావు గారు తెలుగుగంగ నీళ్ళు తీసుకువచ్చి రాయలసీమ కోసం, చెన్నై కోసం నీళ్ళు తీసుకుపోవాలని

ఆయన పట్టుదలతో ముగ్గురు ముఖ్యమంత్రుల్ని ప్రధానమంత్రి గారి వద్దకు పంపించి 'తెలుగుగంగ' (పథకం) ఆరోజు ప్రారంభించారు. తెలుగుగంగ విషయంలో ఆయన ఆలోచించింది, నీళ్ళు under ground pipe లో పోతే, రాయలసీమకు ఇబ్బంది వస్తుంది, అందుకని open canal రావాలి, రాయలసీమకు నీళ్ళు ఇవ్వాలి, నెల్లూరుకు నీళ్ళు ఇవ్వాలి అని తలపెట్టిన వ్యక్తి, దూరదృష్టితో వ్యవహరించిన వ్యక్తి, ఎన్టీరామారావు గారు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాలి. ఆరోజు ఆయన అలా చేశాడు కాబట్టి, ఈరోజు నీళ్ళు వచ్చాయి. అదేమాదిరిగా ఎంతోమంది నాయకులు, ఎన్నో సార్లు మాట్లాడారు. అదిగో మీ నీళ్ళు తెస్తున్నాం, ఇదిగో మీ నీళ్ళు తెస్తున్నాం, ఆడ(అక్కడ) కాలువ తవ్వాం, ఇక్కడ చెరువు పూడ్చాం అనిచెప్పి మాట్లాడారు. కానీ, ఎప్పుడూ కూడా ఇంత పెద్దఎత్తున కార్యక్రమాలు చేయలేదు. గోదావరి నీళ్ళు కృష్ణాకు తీసుకువచ్చి, కృష్ణాపై భాగం నుండి, శ్రీశైలం నుంచి, ఆ నీళ్ళు రాయలసీమకు తీసుకువెళ్ళి పూర్తిగా కరవు నివారించాలని ఒక మహా సంకల్పాన్ని చేశాం. నాకు అనుమానం కూడా లేదు. తప్పకుండా ఈ మహా సంకల్పం నెరవేరుతుంది. ఇంకో పదివేల కోట్లు అవుతుందా, మరో ఇరవైవేల కోట్లు అవుతుందా ఫరవా లేదు. ప్రతీ ఒక్క ప్రాంతానికీ నీళ్ళు ఇచ్చే వరకు, పూర్తిగా ఈ రాష్ట్రంలో కరువు నివారించే వరకు అంకితమైన భావనతో చేస్తాం. మీరు విమర్శిస్తూనే ఉండండి. మేము చేస్తూనే ఉంటాం. కడాన (చివరకు) మీరు ముక్కుమీద వేలు పెట్టుకునే పరిస్థితి వస్తుంది. అది ఎక్కువ రోజులు లేదు. ఎక్కువ విమర్శిస్తే, మీరే ఎక్కువ నష్టపోతారు. తప్ప, ఇంకొకటి కాదు. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. దయచేసి విజ్ఞత కలిగిన ఎమ్మెల్యేలను కోరుతున్నాను. అనవసరంగా అడ్డు పడొద్దండి. గమ్మున ఉంటే పరువైనా మిగులుతుంది మీకు. కానీ, ఈ పరిస్థితి మాత్రం మీరు తీసుకురాకండి. ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేస్తాం. ఈ సంకల్పాన్ని వదిలిపెట్టే సమస్యే లేదు. దయచేసి అందరూ సహకరించవలసిందిగా మిమ్మల్ని కోరుకుంటూ..., ఇదొక historical సమయం, ఈ రోజు ఈ అసెంబ్లీలో నేను ఏదైతే చెప్పానో, దీన్ని తూచా తప్పకుండా అమలు చేసే బాధ్యత, అవసరమైతే రాత్రింబగళ్ళు పనిచేసి ఒక చరిత్ర సృష్టించే బాధ్యత మాది.

వ్యవసాయం రంగంలో ఈ సంవత్సరం చూసినట్లైతే, first quarter లో మాకు 12.05% GSDP contribution వచ్చింది. నీళ్ళుంటే, వ్యవసాయం బాగుంటుంది. నీళ్ళుంటే, Horticulture crops బాగా వస్తాయి. నీళ్ళుంటే వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడిపరిశ్రమ గానీ, చేపల పెంపకం గానీ, గొర్రెల పెంపకం గానీ బాగా వచ్చే పరిస్థితి వస్తుంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి వస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో సంపదే కాకుండా, వారిలో కూడాసంపద సృష్టించే పరిస్థితి వస్తుంది. మెరుగైన జీవన ప్రమాణాలు వస్తాయి. అదేకాకుండా, రాయలసీమలో ఇండస్ట్రీస్ కూడా వస్తాయి. నీళ్ళుండి, కరెంట్ ఉండి, రోడ్లు బాగుంటే బ్రహ్మాండమైన ఇండస్ట్రీస్ వచ్చే పరిస్థితి వస్తుంది. దీనికి మేము నిన్న శ్రీకారం చుట్టాం. నేను నిన్న చూశాను, మన 'డోన్' (నియోజకవర్గం) ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ చెప్తున్నారు. ఏంటి మీరు ఇవన్నీ చేసేస్తున్నారు, పట్టిసీమ తీసుకొస్తున్నారని. కడాన 'డోన్'లో, రాయలసీమలో 46 శాతం

వర్షపాతం తక్కువ పడింది. ఈ సంవత్సరం కర్నూలులో అయితే 50 శాతం తక్కువ. Highest rainfall deficit ఉండేది. అలాంటిది నేను పట్టిసీమ ద్వారా నీళ్ళు తీసుకువస్తానంటే, అభినందించవలసిన వ్యక్తి, దాన్ని కూడా విమర్శిస్తున్నారంటే, మీరు రాజకీయ ప్రాధాన్యతను తప్ప, ప్రజాసమస్యలు పట్టించుకోవడం లేదు.

ఏదేమైనా, నేను మళ్ళీ ఒకసారి మిమ్మల్ని కోరుతున్నా ఇప్పుడే మీరు చూశారు, మా ఎమ్మెల్యేలందరమూ ఉన్నాం. మీరు సగం కూడా లేరు, 5 మంది కూర్చున్నారు. మీకు ఎంత శ్రద్ధ ఉందో, దీన్ని బట్టి అర్థం చేసుకోవాలి. నీళ్ళు లేవక్కడ. తాగేదానికి నీళ్ళు లేవని అడుగుతూ ఉంటే, ఏం సమాధానం చెప్పాలా అని బాధపడే వ్యక్తులు, ఇక్కడ అతి ముఖ్యమైన సమస్యను చర్చిస్తోంటే, రాయలసీమకు సంబంధించిన ఎమ్మెల్యేలు కూడా లేరంటే, ఏవిధంగా అన్వయించుకుంటారో మీరే ఆలోచించండి. నేను ఇది విమర్శించడం కాదు. నేను మీ అందరికి చెప్తున్నాను. మీలో ఒక ఆలోచన రావాలి. ఒక positive thinking రావాలి. ఒక మంచి ఆలోచన కనుక వస్తే, దాని వల్ల ఫలితాలు ఉంటాయి. ఏది, ఏమైనా మీ అందరికీ మరొక్కసారి విజ్ఞప్తి చేస్తూ, ఈ ప్రభుత్వం తలపెట్టినటువంటి, ఈ నదుల అనుసంధానం గానీ, ప్రాజెక్టులు పూర్తి చేయడం గానీ, ultimate గా ఈ రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తయారు చేయడం కోసం, ప్రతీ ఒక్కరూ కలిసి రావలసిందిగా మరొక్కసారి కోరుకుంటూ, కలిసి వస్తారని ఆశిస్తూ, అందరికీ నమస్కారాలు. జైహింద్.

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 9-00 AM tomorrow.

(The House then adjourned at 3.38 PM to meet again at 9-00 a.m. on Thursday, the 3rd September, 2015)

* * *